అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
గురువారం 06-03-2025 సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 11 | సంచిక : 64 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

భారత్‌లో 85వేల మంది సంపన్నులు



గతేడాది 6 శాతం పెరుగుదల
2028 నాటికి
94 వేల మందికి చేరొచ్చు
కుబేరులు 191 మందికి చేరే అవకాశం :
నైట్‌ఫ్రాంక్ ఇండియా రిపోర్ట్

వివరాలు 3లో..

ఫీజుల మోత

ఎల్‌కేజీకే ఏకంగా రూ.4 లక్షల వరకు వసూలు


- పుస్తకాలు, యూనిఫామ్, రవాణా చార్జీలు అదనం
- ప్రయివేటు, కార్పొరేట్ స్కూళ్ల నిలువు దోపిడీ
- ఏటా 10 నుంచి 30 శాతం వరకు ఫీజు పెంపు
- యథేచ్ఛగా విద్యావ్యాపారం
- ఏడాది ఫీజు ఒకేసారి కట్టాలంటున్న కొన్ని యాజమాన్యాలు
- తల్లిదండ్రులపై మోయలేని భారం
- చట్టం చేయాలని విద్యాకమిషన్ సిఫారసు
- కట్టడి ఎలా చేయాలనే దానిపై ప్రభుత్వ సమాలోచనలు



బొల్లె జగదీశ్వర్

రాష్ట్రంలో ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ఫీజులను వసూలు చేస్తున్నాయి. ట్యూషన్ ఫీజులే లక్షల్లో దండుకుంటున్నాయి. విద్యార్థులకు చదువుకునే పరిస్థితి నుంచి చదువుకొనే దుస్థితి దాపురించింది. హైదరాబాద్ నగరం ఐటీ, ఫార్మా రంగానికి హబ్‌గా ప్రఖ్యాతిగాంచింది. అదే సమయంలో ప్రయివేటు విద్యావ్యాపారానికి కూడా కేంద్రంగా ఉన్నది. ఎల్‌కేజీ చదువుకే ఏకంగా రూ.నాలుగు లక్షల వరకు ఫీజు వసూలు చేసే స్కూళ్లు హైదరాబాద్‌లో ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. రాష్ట్రంలో బడ్జెట్, ప్రయివేటు, కార్పొరేట్, ఇంటర్నేషనల్ అంటూ వివిధ కేటగిరీలుగా స్కూళ్లున్నాయి. సీబీఎస్‌ఈ, ఐసీఎస్‌ఈ, ఐబీ వంటి సిలబస్‌ల పేరుతో అధిక ఫీజులను గుంజుతున్నాయి. ఏసీ తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, లైబ్రరీ, ఆటస్థలం వంటి పేరు చెప్పి తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయి. ఈ-టెక్నో, టెక్నో కరికులమ్, ఒలంపియాడ్, కాన్సెప్ట్ వంటి రకరకాల పేర్లతో అందిన కాడికి దోచుకుంటున్నాయి. పాఠశాల స్థాయిలోనే ఐఐటీ, నీట్ ఫౌండేషన్ చదువుల పేరుతో మోసం చేస్తున్నాయి. నర్సరీ (కిండర్‌గార్టెన్), ఎల్‌కేజీ (పీపీ-1), యూకేజీ (పీపీ-2) చదువులకే రూ.లక్షల ఫీజులను వసూలు చేస్తుండడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కార్పొరేట్, ఇంటర్నేషనల్ స్కూళ్లు డొనేషన్ల పేరుతోనే ...6లో

ఫీజుల నియంత్రణ చట్టం వచ్చేనా?



కార్పొరేట్ విద్యావ్యాపారాన్ని నియంత్రిస్తామని మాజీ సీఎం కేసీఆర్ ఉద్యమ సమయంలో చెప్పినా అధికారంలోకి వచ్చాక అందుకోసం చర్యలు చేపట్టలేదు. కార్పొరేట్ విద్యావ్యాపారాన్ని ప్రోత్సహించారనే విమర్శ ఉన్నది. దీంతో అధిక ఫీజులను తగ్గించాలంటూ రాష్ట్రంలో పెద్దఎత్తున తల్లిదండ్రులు ఉద్యమించారు. స్పందించిన నాటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం తూతూమంత్రంగా తిరుపతిరావు నేతృత్వంలో కమిటీని వేసింది. ఆ కమిటీ నివేదిక ఇచ్చినా, సిఫారసులను అమలు చేయలేదు. అమలు పర్చకపోగా బహిరంగపర్చలేదు. దీంతో బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఫీజులను నియంత్రించాలని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతున్నది. అందుకే రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి నేతృత్వంలో విద్యాకమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. రాష్ట్రంలో ఫీజుల కట్టడికి చట్టం చేయాలని ఆ కమిషన్ సిఫారసు చేసింది. ఫీజులను ఎలా కట్టడి చేయాలనే దానిపై పాఠశాల విద్యాశాఖ కసరత్తు చేస్తున్నది. ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలతో సమాలోచన చేస్తున్నది. త్వరలోనే మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలో ఉన్న మంత్రివర్గ ఉపసంఘానికి నివేదికను ...6లో



ఏప్రిల్ 2 నుంచి
భారత్‌పై సుంకాలు

అమెరికా మార్కెట్ నుంచి తరిమేస్తాం
ప్రతినిధుల సభలో ట్రంప్ హూంకరింపులు

వాషింగ్టన్/న్యూఢిల్లీ : భారత్ విధిస్తున్న దిగుమతి సుంకాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కన్నెర్ర చేశారు. అమెరికా కాంగ్రెస్ ఉభయ సభలను ఉద్దేశించి బుధవారం ఆయన తొలిసారిగా ప్రసంగిస్తూ ఆటోమొబైల్ దిగుమతులపై భారత్ విధిస్తున్న సుంకాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆ సుంకాలు వంద శాతం కంటే ఎక్కువగా ఉన్నాయని విమర్శించారు. వచ్చే నెల 2వ తేదీ నుంచి తాము కూడా సుంకాలు విధిస్తామని పునరుద్ఘాటించారు. దాదాపు ప్రతి దేశం దశాదబ్దాల తరబడి అమెరికాపై దిగుమతి సుంకాలు విధిస్తూ ఇబ్బంది పెడుతోందని, ఇక వాటి ఆటలు సాగనీయబోమని స్పష్టం చేశారు. 'ట్రంప్ ప్రభుత్వ పాలనలో మీరు అధిక సుంకాలు చెల్లించాల్సి ఉంటుంది. ఇతర దేశాలు దశాబ్దాల తరబడి సుంకాలు విధిస్తూ మమ్మల్ని ఇబ్బంది పెట్టాయి. ఇప్పుడు మా వంతు వచ్చింది. ఆయా దేశాలపై ఆ సుంకాలనే ప్రయోగిస్తాం. చైనా, బ్రెజిల్, భారత్, మెక్సికో తదితర దేశాలు మేము వసూలు చేస్తున్న సుంకాల కంటే అధికంగానే వసూలు చేస్తున్నాయి. అది సమంజసం కాదు. భారత్ ఆటో సుంకాలను వంద శాతానికి పైగా విధిస్తోంది' అని ట్రంప్ తన ప్రసంగంలో మండిపడ్డారు. యూరోపియన్ యూనియన్, చైనా, బ్రెజిల్, మెక్సికో విధిస్తున్న సుంకాలను ఆయన ప్రస్తావిస్తూ అవి ...13లో

అమెరికా పై డబ్ల్యూటీఓకు కెనడా ఫిర్యాదు 13లో..

టూ వీలర్లు కొనట్లే..

తగ్గిన వాహన అమ్మకాలు

రుణాల్లో మందగింపు
ఆదాయాలు సన్నగిల్లడమే ప్రధాన కారణం



న్యూఢిల్లీ : సైకిల్ రోజుల నుంచి బైకులు..ఆ తర్వాత కార్లు వచ్చేశాయి. స్థోమత లేకపోయినా వాయిదాల పద్ధతిలో కొనుగోలు చేయటానికి మధ్యతరగతి కుటుంబాలు ఆసక్తి చూపేవి. కానీ నిత్యం పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, జీఎస్టీ, ఇంటి అద్దెలు, పిల్లలఊ చదువులు భారమయ్యాయి. వచ్చే ఆదాయానికి ...పెరిగిన ధరలకు ఏ మాత్రం సంబంధం లేకపోవడం, జీతాలు పెరగకపోవడంతో.. నెల వచ్చిందంటే చాలు అప్పులు ఎలా తీర్చాలనే బెంగపట్టుకుంటోంది. దీనికి తోడు మళ్లీ అప్పుల చక్రంలోనే బతుకు తెల్లారిపోతోంది. మోడీ 3.0 వచ్చాక.. బతుకులు మరింత దుర్భరమయ్యాయి. కనీసం ద్విచక్రవాహనం కొనే పరిస్థితి కూడా లేకుండా పోతుంది. దీంతో మెట్రో నగరాల్లో సర్కారు సిటీ బస్సులపైనే ఆధారపడక తప్పటం ...13లో

ఏం చేద్దాం...

సీఎం రేవంత్‌తో మీనాక్షి నటరాజన్ భేటీ
ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై చర్చ



వివరాలు 13లో..

కానరాని కార్మికుల ఆచూకీ

టన్నెల్‌లో తోడిన కొద్దీ పైనుంచి పడుతున్న మట్టి



- 24 గంటలూ రెస్క్యూ టీమ్‌ల సాహస చర్యలు
- సొరంగంలో రోబోటిక్ అధికారుల పరిశీలన
- ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ సహాయక చర్యల పురోగతిపై సమీక్ష
- రెండ్రోజుల్లో కొలిక్కి వచ్చే అవకాశం..

నవతెలంగాణ-
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో మట్టిని బయటకు తోడేస్తున్న కొద్దీ పైనుంచి పడుతోంది. రెస్క్యూ టీమ్‌లు 24 గంటలు పనిచేస్తున్నా కార్మికుల ఆచూకీ తెలుసుకోవడంలో అడుగు ముందుకు పడటం లేదు. కన్వేయర్ బెల్ట్ మరమ్మతు తర్వాత.. గంటకు 800 టన్నుల మట్టిని బయటికి తరలిస్తున్నా అంతకుమించి మన్ను పైనుంచి పడుతోంది. మరోవైపు టన్నెల్ బోరింగ్ మిషన్ చివరలో కార్మికులు ఇరుక్కున్నారేమోనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బోరింగ్ మిషన్ చివరి వరకు విడగొట్టి దానిని బయటకు పంపాలనే యోచనతో రెస్క్యూ టీమ్‌లు ...6లో

హిందీకే జై.. మరో భాషకు నై

ఉత్తరాదిలో కొన్ని రాష్ట్రాల తీరిది | హిందీయేతర రాష్ట్రాల్లో పరిస్థితి భిన్నం

హిందీయేతర రాష్ట్రాలు...ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో త్రిభాషా సూత్రాన్ని వ్యతిరేకిస్తూ చాలా కాలం నుంచే ఉద్యమాలు నడుస్తున్నాయి. త్రిభాషా సూత్రం పేరుతో హిందీని తమపై రుద్దేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందన్న అనుమానాలు ఆయా రాష్ట్రాల్లో వ్యక్తమవుతున్నాయి. హిందీ మాట్లాడే వారు ఆంగ్లాన్ని నేర్చుకుంటుంటే హిందీయేతర భాషలు మాట్లాడేవారు హిందీని నేర్చుకుంటే తప్పేమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని గణాంకాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది.



న్యూఢిల్లీ : హిందీయేతర భాషలు మాట్లాడే వారు సాధారణంగా కొత్త భాషలు నేర్చుకునేందుకు ఆసక్తి చూపుతుంటారు. అదే హిందీ మాట్లాడేవారు ఇతర భాషలు నేర్చుకోవడానికి అంతగా ఇష్టపడరు. కొన్ని రాష్ట్రాల ప్రజలు మాతృభాషను మాత్రమే మాట్లాడతారు. మరికొన్ని రాష్ట్రాల వారు ఒకటి కంటే ఎక్కువ భాషలు మాట్లాడేందుకు ఇష్టపడతారు. ఉదాహరణకు 1991లో తమిళనాడులో తమిళం మాట్లాడే వారిలో 84.5 శాతం మంది కేవలం ఆ భాషనే మాట్లాడే వారు. 2011 నాటికి వీరి సంఖ్య 78 శాతానికి తగ్గింది. అదే విధంగా ఒడిశాలో ఒడియా భాషను మాత్రమే మాట్లాడే వారి సంఖ్య అదే కాలంలో 86 శాతం నుంచి 74.5 శాతానికి తగ్గింది. మహారాష్ట్రలో మరాఠీ, పంజాబ్‌లో పంజాబీ, గుజరాత్‌లో గుజరాతీ, ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు మాట్లాడే వారు ఇతర ...13లో



ఇండియాను హిందియా గా మార్చే యత్నం

కేంద్రంపై నటుడు కమల్‌హాసన్ ఆగ్రహం



చెన్నై : త్రిభాషా విధానంపై కేంద్రంలోని మోడీ సర్కారుకు, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య గత కొన్నేండ్లుగా వివాదం నడుస్తోంది. ఈ వివాదంపై తాజాగా 'మక్కల్ నీది మైయం (ఎంఎన్‌ఎం)' పార్టీ అధ్యక్షుడు, నటుడు కమల్ హాసన్ స్పందించారు. ఇండియాను 'హిందియా' గా మార్చే ప్రయత్నం జరుగుతోందంటూ ఆయన కేంద్రంపై ...13లో

మద్యంపైనే భారం

ఈ ఏడాది లక్ష్యం రూ.60 వేల కోట్లు




బడ్జెట్లో 20 శాతం ఆదాయం లిక్కర్ ద్వారానే...
జిల్లాల వారీగా టార్గెట్లు
ధరల పెంపు, కొత్త కంపెనీల అనుమతికి నిర్ణయం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాబోయే ఆర్థిక సంవత్సరానికి(2025-26) రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదిత బడ్జెట్లో 20 శాతం (రూ.60 వేల కోట్లు) ఆదాయం మద్యం ద్వారా రాబట్టాలని సర్కార్ నిర్ణయించింది. గతేడాది ఈ రూపంలో రూ.39.500 కోట్ల ఆదాయం సమకూరగా ఈ సారి మరో రూ.20 వేల కోట్ల వరకు అదనంగా లిక్కర్ ద్వారా సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇటీవల అబ్కారీ శాఖపై సమీక్ష నిర్వహించిన ఆ శాఖ మంత్రి ఆదాయమార్గాల పెంపుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధరల నిర్ణయ కమిటీ సిఫారసులను పరిగణనలోకి తీసుకున్న ఆ శాఖ మూడు ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించింది. ధరల పెంపు, కొత్త కంపెనీలకు అనుమతి, సాధారణ బార్లతో పాటు ఎలైట్ బార్లు, వైన్స్‌ల సంఖ్య పెంచాలని ప్రతిపాదించింది.



రాష్ట్రంలో ప్రస్తుతం 2,620 మద్యం దుకాణాలు, వెయ్యికి పైగా బార్లు, క్లబ్బులు, టూరిజం హోటళ్లు ఉన్నాయి. 12,769 గ్రామ పంచాయతీలు ఉండగా...ఒక్కో గ్రామంలో అనధికారికంగా 5 నుంచి 10 వరకు బెల్ట్ షాపులున్నాయి. మొత్తంగా చూస్తే తెలంగాణ వ్యాప్తంగా దాదాపు లక్షకు పైగా బెల్ట్ షాపులుంటాయని గణాంకాలు చెబుతున్నాయి. వీటి ద్వారా ఖజానాకు అన్ని శాఖలకంటే ఎక్కువ మొత్తంలో ఆదాయం సమకూరుతోంది. గత పదేండ్లలో దాదాపు రూ.2.5లక్షల కోట్లకు పైగా ఆదాయం ఈ విభాగం నుంచే సర్కారుకు వచ్చింది.కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఆదాయం పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇందుకు సంబంధించి తగు చర్యలు తీసుకోవాలని అబ్కారీ శాఖ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఆదాయం ...13లో

2015 నుంచి తెలంగాణ లిక్కర్ ఆదాయ వివరాలు

క్రసం	సంవత్సరం	ఆదాయం(కోట్లల్లో)
1).	2015-16	12,706.35
2).	2016-17	14,184.83
3)	2017-18	17,597.00
4).	2018-19	20,859.26
5).	2020-21	27,288.72
6).	2021-22	30,783.26
7)	2022-23	35,145.10
8).	2023-24	36,493.12
9)	2024-25	39,500.00
10).	2025-26	60,000.00 (టార్గెట్)

బీజేపీ విధానాలు
ఎండగట్టాలి

కాంగ్రెస్, బీఆర్ఎస్ విఫలం

బీజేపీపై పొలిటికల్ ఫైట్ జరగాలి
ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి ప్రభుత్వ వైఫల్యమే కారణం : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని



నవతెలంగాణ- మిర్యాలగూడ

రాష్ట్రానికి ప్రమాదకరంగా మారబోతున్న బీజేపీ విధానాలను ఎండగట్టడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ విఫలమయ్యాయని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో బుధవారం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్‌తో కలిసి తమ్మినేని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాయ మాటలతో, మతోన్మాదంతో ప్రజలను రెచ్చగొట్టి ఎన్నికల్లో గెలుపొందాలని బీజేపీ చూస్తోందని, అందుకు ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు నిదర్శనమని అన్నారు. బీజేపీకి తామే ప్రధాన శత్రువు అని, దాని విధానాలను తమ పార్టీ మాత్రమే అడ్డుకుంటుందని చెప్పుకుంటున్న కాంగ్రెస్.. రాష్ట్రంలో బీజేపీని అడ్డుకోలేకపోతోందని విమర్శించారు. కేవలం బీఆర్ఎస్‌ని విమర్శించడమే తప్ప బీజేపీ విధానాలను ఎండగట్టడం లేదన్నారు. బీఆర్ఎస్ కూడా అదే విధంగా వ్యవహరిస్తోందన్నారు. బీజేపీకి బీఆర్ఎస్ సహకరిస్తోందని ...13లో

తొలిరోజు 96.58 శాతం హాజరు

ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు
పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కార్యదర్శి కృష్ణ ఆదిత్య



వివరాలు 13లో..

పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం

- ఉమ్మడి కరీంనగర్- ఆదిలాబాద్- నిజామాబాద్- మెదక్ నియోజకవర్గ
- చివరి ఎలిమినేషన్ ప్రక్రియ వరకూ కాంగ్రెస్, బీజేపీ మధ్య పోటాపోటీ
- రెండో స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి వీఎన్ఆర్, మూడో స్థానంలో 'ప్రసన్న'
- అంచనాలకు అందని ఓటమితో కలత చెందిన నరేందర్‌రెడ్డి
- కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకొస్తూ శ్రేణుల మధ్య కన్నీటిపర్యంతం
- బీసీలను అణగదొక్కేందుకే నన్ను ఓడించారంటూ హరికృష్ణ భావోద్వేగం
- ఫలితాలపై ప్రభావం చూపని స్వతంత్రులు

6లో..





రైతుల మార్చ్.. పోలీసుల బ్రేక్

- ఎస్కేఎం 'చండీగఢ్ చలో'కు అడ్డంకులు
- ఎక్కడికక్కడ భద్రత కట్టుదిట్టం
- అదుపులోకి పలువురు రైతు నాయకులు

చండీగఢ్ : పలు డిమాండ్ల సాధన కోసం సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్కేఎం) బ్యానర్ కింద జరిగిన 'చండీగఢ్ చలో' మార్చ్‌ను పంజాబ్ పోలీసులు అడ్డుకున్నారు. పలు వాహనాలతో బయలుదేరిన రైతులను చండీగఢ్ చేరుకోకుండా నిరోధించారు. ఈ మార్చ్ బుధవారం ప్రారంభమై.. చండీగఢ్‌కు చేరుకున్న తర్వాత అక్కడ వారం పాటు ధర్నాకు రైతులు నిర్ణయించారు. అయితే, పోలీసులు అడ్డుకోవటంతో వారి ర్యాలీకి మధ్యలోనే బ్రేకులు పడ్డాయి. పంజాబ్ అంతటా బహుళ బారికేడ్లు, చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. పలువురు రైతు నాయకులను అదుపులోకి తీసుకున్నారు. కేంద్రపాలిత ప్రాంత(యూటీ)మైన చండీగఢ్‌లోని అన్ని ప్రవేశ ద్వారాల వద్ద కూడా పోలీసులు భద్రతను పెంచారు. దీనితో వాహనాలు పెద్ద ఎత్తున బారులు తీరాయి.

బుధవారం ఉదయం ట్రాక్టర్-ట్రాలీలు, ఇతర వాహనాలలో చండీగఢ్‌కు బయలుదేరిన రైతులను పంజాబ్ పోలీసులు అనేక చోట్ల ఆపారు. రాష్ట్ర పోలీసులు వారిని అడ్డుకోవడానికి చాలా చోట్ల హైవేలపై టిప్పర్లను నిలిపివేశారు. రహదారులను తప్పించుకునేందుకు గ్రామీణ లింక్ రోడ్ల ద్వారా చండీగఢ్‌కు చేరుకోవడానికి తాము ప్రయత్నిస్తున్నామని రైతు నాయకులు తెలిపారు. రాష్ట్రంలో అతిపెద్ద రైతు సంఘమైన బీకేయూ ఏక్తా-ఉగ్రహన్ అధ్యక్షుడు జోగిందర్ సింగ్ ఉగ్రహన్‌ను సంగ్రూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనను ఘరాచోన్ గ్రామం సమీపంలో అరెస్టు చేసి చాజ్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఆయన సహచరుడు జగ్తర్ కలాఝర్ తెలిపారు. పంజాబ్‌లోని రెండో అతిపెద్ద రైతు సంఘమైన బీకేయూ డకొండా... తమ అధ్యక్షుడు మంజీత్ సింగ్ ధనేర్‌ను పోలీసులు హింసించారని ఆరోపించింది. రాయ్‌కోట్‌లోని భైని ధరేరా గ్రామం సమీపంలో ధనేర్‌ను అరెస్టు చేయడానికి పోలీసులు ప్రయత్నించగా రైతుల నుంచి ప్రతిఘటన ఎదురైంది. అనేక మంది రైతులు గుమిగూడి, ఆయనను తీసుకెళ్లడానికి అనుమతించలేదు. ఈ గందరగోళంలో, పోలీసులు, రైతులకు మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. దీంతో ధనేర్ అక్కడి నుంచి తప్పించుకోగలిగాడు.

మంగళవారం సాయంత్రం ఫిరోజ్‌పూర్‌లోని మఖు బ్లాక్ నుంచి ప్రయాణాన్ని ప్రారంభించిన భారతీయ కిసాన్ యూనియన్ (బీకేయూ) పంజాబ్.. తమ సభ్యులను తీసుకెళ్తున్న మొదటి బ్యాచ్ ట్రాలీలను బుధవారం ఉదయం లూథియానాలోని హెడాన్ గ్రామం సమీపంలో నిలిపివేశారు. పాటియాలా-చండీగఢ్ రహదారిపై పోలీసులు ఇసుక టిప్పర్లను ఉంచడంతో పాటియాలా నుంచి వచ్చిన మరో రైతుల బృందం చండీగఢ్ వైపు కదలకుండా ఆగిపోయింది. ఫజిల్కా నుంచి దాదాపు 20 వాహనాల కాన్వాయ్‌ను జగ్రాన్ సమీపంలో ఆపారు. మోగాలో క్రాంతికారి కిసాన్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జతీందర్ సింగ్ మాట్లాడుతూ.. చండీగఢ్‌కు వెళుతున్న తమ బృందాన్ని మోగా జిల్లాలోని అజిత్వాల్ వద్ద పోలీసులు ఆపారనీ, కొంతమందిని అదుపులోకి తీసుకున్నారని అన్నారు. సంగ్రూర్ సహా పలు ప్రాంతాలలో రైతులను కూడా అదేవిధంగా ముందుకు సాగకుండా ఆపారు. చండీగఢ్‌లోకి ప్రవేశించకుండా నిరోధించినందుకు అక్కడి ఆప్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చెలరేగాయి.

మొహాలీలోని అంబ్ సాహిబ్ గురుద్వారా వద్ద గుమిగూడిన దాదాపు 50 మంది రైతులను కూడా అదుపులోకి తీసుకున్నారు. 30కి పైగా రైతు సంఘాల కూటమైన ఎస్కేఎం.. తమ వివిధ డిమాండ్లకు మద్దతుగా మార్చి 5 నుంచి చండీగఢ్‌లో ధర్నాకు పిలుపునిచ్చింది.

నగరంలోని సెక్టార్ 34 వద్ద రైతులు తమ ధర్నాను నిర్వహించడానికి చండీగఢ్ పాలనా యంత్రాంగం ఇప్పటికే అనుమతిని నిరాకరించింది. నిరసన తెలుపుతున్న రైతులను ఎట్టి పరిస్థితుల్లోనూ చండీగఢ్ చేరుకోవడానికి అనుమతించబోమని రోపర్ రేంజ్ డీఐజీ హర్‌చరణ్ సింగ్ భుల్లార్ తెలిపారు. చండీగఢ్ పోలీసులు చండీగఢ్-మొహాలి సరిహద్దు వద్ద నిరసనకారులు నగరంలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి బారికేడ్లను ఏర్పాటు చేశారు. అన్ని ప్రవేశ మార్గాల వద్ద భద్రతను ముమ్మరం చేశారు. పోలీసు సిబ్బంది అన్ని వాహనాలను తనిఖీ చేసింది. అల్లర్ల నిరోధక వాహనాలు, అంబులెన్స్‌లు, అగ్నిమాపక దళాలు, ఇసుకతో నిండిన టిప్పర్లను అన్ని సరిహద్దు పాయింట్ల వద్ద మోహరించారు. ఈ తీవ్రమైన భద్రతా చర్యల కారణంగా, సరిహద్దు క్రాసింగ్‌ల వద్ద వాహనాల పొడవైన క్యూలు ఏర్పడ్డాయి, దీనివల్ల ప్రయాణికులకు ఇబ్బంది కలిగింది.

కులగణనే తప్పుల తడక

- దీనిపై చర్చకు సిద్ధం
- బీజేపీని రేవంత్‌రెడ్డే గెలిపిస్తున్నారు
- చల్లా వంశీచంద్‌రెడ్డిని ఓడించిందీ ఆయనే : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన తప్పుల తడకని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆరోపించారు. బీసీల సంఖ్యను తగ్గించి చూపారని విమర్శించారు. ఈ అంశంపై తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని సీఎంకు సవాల్ విసిరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కొనసాగుతున్నదంటే, అందుకు సీఎం రేవంత్‌రెడ్డే కారణమని చెప్పారు. తెలంగాణలో ఆ పార్టీని గెలిపించే పనిలో పడ్డారని ఆరోపించారు. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి ఓటమికి రేవంతే కారణమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష ఓట్లు కూడా రాని బీజేపీకి, ఎంపీ ఎన్నికల్లో ఆరు లక్షల ఓట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. బుధవారం హైదరబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంఘాల నేతలతో కలిసి మల్లన్న విలేకర్లతో మాట్లాడారు. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారంటూ ఆయన్ను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. దీనిపై మల్లన్న మాట్లాడుతూ తనను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయించి రేవంత్‌రెడ్డి చాలా పెద్ద పొరపాటు చేశారన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో.. చూస్తామన్నారు. 'నన్ను సస్పెండ్ చేస్తే.. బీసీ ఉద్యమం ఆగిపోతుందన్న భ్రమలోంచి రేవంత్ బయటకు రావాలి. నాలాంటి వాళ్ళు పక్కన ఉండొద్దని సీఎం కోరుకుంటున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదన్న ఉద్దేశంతోనే కులగణనను తప్పుగా చూపారు. 90 ఏండ్ల తర్వాత కుల గణన చేస్తే.. చప్పట్లు కొట్టేటోడు కూడా లేడు. టీపీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి నన్ను సస్పెండ్ చేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానన్న రాహుల్ గాంధీ హామీతోనే కాంగ్రెస్‌లో చేరా. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానం. సొంత మంత్రులకే ముఖ్యమంత్రి పేరు గుర్తుకు రావటంలేదు' అని ఎద్దేవా చేశారు. నాటి ప్రధాని మన్మోహన్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను రాహుల్ గాంధీ చించలేదా? అదేపని తాను చేశానన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఒక న్యాయం.. మల్లన్నకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. ఒక ప్రథకం ప్రకారం కాంగ్రెస్‌ను ఖతం చేసే పనిలో సీఎం ఉన్నారని ఆరోపించారు. 'నా రెక్కల కష్టంతోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఆ పార్టీ అధికారంలోకి రావటానికి నా పాత్ర కూడా ఉంది' అన్నారు. అధికారంలోకి వచ్చి 15 నెలలైనా కాంగ్రెస్ కార్యకర్తలు సంతోషంగా లేరని వ్యాఖ్యానించారు.

తెలంగాణపై కేంద్రం వివక్ష

- రిటైర్డ్ జస్టిస్ చంద్రకుమార్ విమర్శ
- కృష్ణా జలాల కోసం మరో ఉద్యమం తప్పదేమో : ప్రొఫెసర్ హరగోపాల్
- కేంద్రం పెద్దన్న పాత్ర పోషించాలి : అద్దంకి దయాకర్



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంపై మోడీ సర్కారు వివక్ష చూపుతున్నదని రిటైర్డ్ జస్టిస్ బి.చంద్రకుమార్ విమర్శించారు. ఇది అన్ని అంశాల్లో కొనసాగుతున్నదని వ్యాఖ్యానించారు. కృష్ణా జలాలతోపాటు నిధుల విషయంలో అంతులేని వివక్ష చూపుతున్నదని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర బీజేపీ నాయకత్వం కేంద్రంతో సంప్రదింపులు చేసి తెలంగాణకు అన్యాయం జరగకుండా చూడాలని సూచించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు హోటల్‌లో పలు నీటి సంఘాలు, రైతు వేదికల ఆధ్వర్యంలో 'కృష్ణా నదీ జలాలు-సవాళ్లు, అవకాశాలు' అనే అంశంపై రాష్ట్రస్థాయి సదస్సు జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన చంద్రకుమార్ మాట్లాడుతూ కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయా కోర్టులు, సంస్థల్లో నిపుణులైన న్యాయవాదులచేత వాదనలు చేయించాలని కోరారు. దేశంలోనే పెద్దనదుల్లో కృష్ణా నదీ కూడా ఒకటని అభిప్రాయపడ్డారు. నీళ్లపై నిర్లక్ష్యం చేస్తే పుట్టగతులు ఉండవన్నారు. ఒకే ఒక్క నదితో ఇజ్రాయిల్ అన్ని అవసరాలను నెరవేర్చుకుంటున్నదని గుర్తుచేశారు. నీటి విలువ అంతటిదని వ్యాఖ్యానించారు. సముద్రంలో కలిసే నీళ్లను వినియోగించుకోవడం తప్పేలా అవుతుందనే చంద్రబాబు వ్యాఖ్యలను ఖండించారు. ముఖ్యమంత్రుల స్థాయిలో పొరపాట్లు చేస్తే ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. రెండు రాష్ట్రాలు రెండు కండ్లు అన్న చంద్రబాబు, ఇప్పుడు కేంద్రంపై పెత్తనం చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు మద్దతుతోనే కేంద్రంలో మోడీ ప్రభుత్వం నడుస్తున్నదన్నారు. బీహార్, ఏపీకి నిధులు ఎన్ని వెళుతున్నాయి, తెలంగాణకు ఎన్ని వస్తున్నాయనే సంగతిని ప్రజలు గమనించాలని చెప్పారు. గత పదినెలల కాలంలో మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, నల్లగొండ, మెదక్ తదితర జిల్లాల్లో 10 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. రైతులకు కనీస మద్దతు ధర దక్కడం లేదనీ, మార్కెట్‌లో అన్యాయం జరుగుతున్నదనీ, నీళ్లు అందుబాటులో లేవని చెప్పారు. ఒక్క ప్రాజెక్టు కోసం లక్ష కోట్లు ఖర్చు చేస్తారా ? అని ప్రశ్నించారు. కమీషన్ల కోసమే ప్రాజెక్టు కట్టారా అని నిలదీశారు. పాలకులు అవినీతిపరులు కాకూడదనీ, అలా జరిగితే ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం త్వరగా అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా కృష్ణా జలాల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

మరో పోరాటం తప్పదేమో..? :ప్రొఫెసర్ హరగోపాల్

తెలంగాణ ఉద్యమం తరహాలో మరో పోరాటం చేస్తేనే కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా దక్కుతుందని ప్రొఫెసర్ హరగోపాల్ అభిప్రాయపడ్డారు. సంప్రదింపులతో లాభం లేదన్నారు. జలాల విషయంలో చంద్రబాబు వ్యాఖ్యలను తప్పుబట్టారు. తెలంగాణ ఉద్యమంలో జైశంకర్, కోదండరామ్ తదితరుల పాత్ర కీలకమని చెప్పారు. చంద్రబాబును కాదని కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. కృష్ణా జలాల విషయంలో బాగా ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉందన్నారు. 1851 నుంచి నీళ్ల కోసం ఉద్యమాలు జరుగుతూనే ఉన్నాయని అభిప్రాయపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును కడితే బీఆర్‌ఎస్ ఎన్నికల్లో ఓడిపోయేది కాదన్నారు. కాళేశ్వరం కట్టి ఇబ్బందుల పాలయ్యారని గుర్తు చేశారు. ఇప్పటికీ కృష్ణా జలాల్లో మనకు రావాల్సిన న్యాయమైన వాటా రానేలేదని వివరించారు. పున:పంపిణీ కోసం ఉద్యమించాల్సిందేనని గుర్తు చేశారు. తెలంగాణలో వెనుకబడ్డ జిల్లా మహబూబ్‌నగర్ అని చెప్పారు.

కేంద్రం పెద్దన్నపాత్ర పోషించాలి : అద్దంకి దయాకర్

జలాలతోపాటు ఇతర విషయాల్లోనూ కేంద్రం పెద్దన్న పాత్ర పోషించాలని సీనియర్ కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ అన్నారు. నదుల అనుసంధానం విషయంలో ఏపీ, తెలంగాణ కలిసి ఉండాలని అభిప్రాయపడ్డారు. ఒప్పంద జలాల వాడకంలోనూ తెలంగాణ వెనుకబడే ఉందన్నారు. పెన్నా బేసిన్‌కు కృష్ణా జలాలను తరలించే ఆలోచన సరికాదన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రులు కూర్చుని మాట్లాడుకోవాలని సూచించారు. చంద్రబాబు సంయమనం పాటించాలని వ్యాఖ్యానించారు. ప్రముఖ న్యాయవాది పి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కృష్ణాజలాల పంపిణీకి సంబంధించి కేఆర్‌ఎంబీలో పని జరగడం లేదన్నారు. సమయం వృధా చేస్తున్నారని గుర్తు చేశారు. పరిశ్రమలకు తెలంగాణలో నీరులేకుండా పోయిందన్నారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు స్వార్థం వీడి కృష్ణా జలాల కోసం పనిచేయాలని సూచించారు. ఈమేరకు ఆయన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సదస్సులో ప్రొఫెసర్లు రమేష్‌రెడ్డి, గోనారెడ్డి, ఆయా పార్టీల నేతలు ప్రకాష్‌రెడ్డి, భవానిరెడ్డి, రైతు సంఘాల నాయకులు విజయపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్వాహకుల నిరుత్సాహం

కృష్ణా జలాల విషయమై నిర్వహించిన సదస్సుకు తొలుత సీఎం రేవంత్‌రెడ్డి వస్తారని ఆశించామని నిర్వాహకులు తెలిపారు. సీఎం ఆయా కార్యక్రమాలతో తీరికలేకుండా ఉండటంతో ఆయన రాలేకపోయినట్టు తెలిపారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతరులను కూడా ఆహ్వానించామనీ, అయినా ఎవరూ రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతులు సొంతంగా ఖర్చుపెట్టుకుని ప్రత్యేకంగా ఓ వేదికను ఏర్పాటు చేస్తే, దాన్ని కూడా ప్రజాప్రతినిధులు వినియోగించుకోకపోవడం అన్యాయమే అవుతుందని అభిప్రాయపడ్డారు.

మల్లన్నా... నీ తీరు మార్చుకో...

కాంగ్రెస్ నేతల హెచ్చరిక





నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్‌పైనా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పైనా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలకు హస్తం పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తీరు మార్చుకోవాలంటూ హితవు పలికారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మంత్రి సీతక్క మాట్లాడుతూ కార్యకర్తల శ్రమతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కొందరు నేతలు బీజేపీ, బీఆర్‌ఎస్ గొంతుకలై మాట్లాడుతున్నారని మల్లన్నను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. పదేండ్లలో బీఆర్‌ఎస్ చేయలేని కార్యక్రమాలను తమ ప్రభుత్వం చేస్తున్నదన్నారు. దీనిపై అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తారా? అని ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో పోల్చుకునే స్థాయి మల్లన్నది కాదని చెప్పారు. కులగణనపై అభ్యంతరాలు ఉంటే శాసనసమండలిలో మాట్లాడాలని సూచించారు. కులగణనకు 50 రోజుల సమయం ఇచ్చామనీ, అది సరిపోదా? అని ప్రశ్నించారు.

నా ఓటమికి రేవంత్‌రెడ్డి కారణం కాదు : వంశీచంద్ రెడ్డి

మహబూబ్‌నగర్‌లో తన ఓటమికి సీఎం రేవంత్‌రెడ్డి కారణం కాదని ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి గుర్తు చేశారు. మల్లన్న చేసిన వ్యాఖ్యలు కేవలం తన ఉనికి కోసమేనని చెప్పారు. తాను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది అధిష్టానం నిర్ణయమన్నారు. తన గెలుపు కోసం సీఎం ఎంతో శ్రమించారని చెప్పారు. బీఆర్‌ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే మహబూబ్‌నగర్‌లో బీజేపీ గెలిచిందన్నారు. ఎమ్మెల్సీ కవిత జైల్లో ఉండటంతో ఆమెను బయటకు తీసుకురావడం కోసం బీఆర్‌ఎస్ బీజేపీకి అమ్ముడుపోయిందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ లాంటి నేతలు ఎంపీగా పని చేసిన మహబూబ్‌నగర్ సిట్టింగ్ సీట్‌లో బీఆర్‌ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీకి మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నుంచి గ్రామ స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ తన గెలుపు కోసం సమష్టిగా కృషి చేశారని తెలిపారు.

కులగణనలో నా పాత్రేమీ లేదు : కె జానారెడ్డి

కులగణన అంశంలో తన పాత్రేమీ లేదని సీనియర్ నేత కె జానారెడ్డి స్పష్టం చేశారు. గాలి మాటలు మాట్లాడితే కుదరదని మల్లన్నను హెచ్చరించారు. తప్పు చేసిన వాడిని క్షమించే గుణం తనదని తెలిపారు. తనను ఎవరూ తిట్టినా తాను పట్టించుకోనని చెప్పారు. ప్రత్యక్ష రాజకీయాలకు తాను దూరమనీ, సలహాలు అడిగితే ఇస్తానన్నారు. పరిపాలన చేసే వారు సైతం అడిగితేనే సలహాలు, సూచనలు ఇస్తానని చెప్పారు. తీన్మార్ మల్లన్న అంశంతో తనకు సంబంధం లేదని మాజీ ఎంపీ వీ. హనుమంతురావు అన్నారు.





ఢిల్లీ అంబేద్కర్ యూనివర్సిటీలో ఎస్‌ఎఫ్‌ఐ ఘన విజయం

ఆరేండ్ల తర్వాత ఎన్నికల నిర్వహణ

45 స్థానాల్లో రెండింటికే పరిమితమైన ఏబీవీపీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ అంబేద్కర్ యూనివర్సిటీ (ఏయూడీ) విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్‌ఎఫ్‌ఐ ఘన విజయం సాధించింది. బీజేపీ అనుబంధ ఏబీవీపీ ఘోర పరా జయాన్ని చవిచూసింది. కేవలం రెండు స్థానాలకే పరిమితమయింది. ఏయూడీ విద్యార్థి సంఘం ఎన్నికలకు సంబంధించి మంగళవారం పోలింగ్ నిర్వహించగా, బుధవారం ఓట్ల లెక్కింపు పూర్తయింది. మొత్తం 45 స్థానాలకు నిర్వహించిన ఎన్నికల్లో ఎస్‌ఎఫ్‌ఐ 24 స్థానాలను సొంతం చేసుకుంది.

ఏఐఎస్‌ఏ-5, ఏబీవీపీ-2, స్వతం త్రులు-14 స్థానాల్లో గెలుపొందారు. కాశ్మీర్ గేట్ క్యాంపస్‌లో 28 కౌన్సిలర్ సీట్లలో 18 స్థానాల్లో పోటీ చేసి 16 స్థానాల్లో విజయఢంకా మోగించింది. కరంపురా క్యాంపస్‌లో 12 కౌన్సిలర్ సీట్లలో 7 స్థానాల్లో పోటీ చేసి 5 స్థానాలు, లోధి క్యాంపస్‌లో మూడు కౌన్సిలర్ సీట్లలో ఒక్క స్థానంలో పోటీ గెలుపునందుకుంది. కుతుబ్ ఇన్‌స్టిట్యూషనల్ ఏరియాలో పోటీ చేసిన రెండు స్థానాల్లోనూ విజయం సాధించింది.

చారిత్రాత్మక విజయం : ఎస్‌ఎఫ్‌ఐ

ఆరేండ్ల తర్వాత నిర్వహించిన స్టూడెంట్ యూనియన్ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సొంతమైందని ఎస్‌ఎఫ్‌ఐ ఢిల్లీ అధ్యక్ష, కార్యదర్శులు సూరజ్ ఎలామోన్, ఐషే ఘోష్ హర్షం వ్యక్తం చేశారు. ఏయూడీఎస్‌సీ - 2025లో సాధించిన ఈ విజయం ఢిల్లీలోని విశ్వవిద్యాలయాల్లో ఎస్‌ఎఫ్‌ఐ బలోపేతానికి నిదర్శనమన్నారు. జేఎన్‌యూ, రాంజాస్ కళాశాల, డీయూ-ఐసీసీలో అఖండ విజయాలు సాధించిన తర్వాత, డీయూఎస్‌యూలో ఎస్‌ఎఫ్‌ఐ ఓట్లు గణనీయంగా పెరిగినట్టు వారు వెల్లడిం చారు. క్యాంపస్‌లలో 'స్వాతంత్ర్యం, ప్రజా స్వామ్యం, సోషలిజం' బ్యానర్ కింద గెలిచిన సహచరులందరినీ ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ అభినందిస్తోందని తెలిపారు. ఇది విద్యార్థుల విజయమని ఎస్‌ఎఫ్‌ఐ ఏయూడీ కాశ్మీర్ గేట్ క్యాంపస్ యూనిట్ కార్యదర్శి షెఫాలి అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ అనుబంధ ఏబీవీపీ క్యాంపస్‌లలో పట్టు సాధించేందుకు చేసిన ప్రయత్నాలన్నింటిని తిప్పికొట్టినట్ట యిందని హర్షం వ్యక్తం చేశారు. కొత్తగా ప్రారంభమైన విభాగాల్లో సమర్థులైన ప్రొఫె సర్లను నియమించుకునే విధానాన్ని తుంగలో తొక్కి ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన అధ్యాపకులతోనే నింపి, విద్యార్థులను ప్రభావితం చేయడానికి ఏబీ వీపీ చేసిన ప్రయత్నాన్ని తిప్పికొట్టినట్ట యిందని ఎస్‌ఎఫ్‌ఐ కరంపుర గేట్ క్యాంపస్ కన్వీనర్ అనన్ అన్నారు.

ఎప్‌సెట్‌కు 48,158 దరఖాస్తులు

• కన్వీనర్ డీన్‌కుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్ (ఎంసెట్)కు 48,158 మంది దరఖాస్తు చేశారు. ఈ మేరకు ఎప్‌సెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంజినీరింగ్ విభాగానికి 31,805 మంది, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగానికి 16,317 మంది రెండింటికీ 36 మంది కలిపి మొత్తం 48,158 మంది దరఖాస్తు చేశారని వివరించారు. ఆలస్య రుసుం లేకుండా వచ్చేనెల నాలుగో తేదీ వరకు దరఖాస్తుల సమర్పణకు అవకాశముందని తెలిపారు. ఆలస్య రుసుంతో అదేనెల 24 వరకు దరఖాస్తులను సమర్పించొచ్చని సూచించారు. ఏప్రిల్ 29 నుంచి మే ఐదో తేదీ వరకు ఆన్‌లైన్‌లో ఎప్‌సెట్ రాతపరీక్షలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఏప్రిల్ 29,30 తేదీల్లో ఎప్‌సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం పరీక్షలు, మే రెండు నుంచి ఐదో తేదీ వరకు ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు జరుగుతాయని వివరించారు. ఇతర వివరాల కోసం **https://eapcet.tgche.ac.in** వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

రవాణా రంగాన్ని రక్షించుకుందాం

24న చలో పార్లమెంట్‌ను జయప్రదం చేయండి : సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రవాణా రంగాన్ని రక్షించుకునేందుకు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24న తలపెట్టిన చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని సీఐటీయూ కార్యాలయంలో తెలంగాణ పబ్లిక్, ప్రయివేటు రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌టీడబ్ల్యూ- సీఐటీయూ) సమావేశం ఆ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అజయ్‌బాబు అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వ విధానాలతో రవాణా రంగంలోని ఈ రిక్షా మొదలుకొని ఆటో, టాక్సీ, లారీ, ప్రయివేటు బస్సు, ఆర్టీసీ వగైరాలన్నీ తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడ్డాయని వాపోయారు. వాహనాలనే నమ్ముకుని 24 గంటలూ రోడ్లపైనే జీవితాన్ని వెళ్లదీస్తున్న డ్రైవర్లకు కనీస వేతనాలు, చట్టబద్ధ సౌకర్యాలు, సామాజిక సంక్షేమ పథకాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

సంఘ విద్రోహశక్తుల దాడులు ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగాయనీ, దీంతో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థకే వెన్నెముకగా ఉన్న రవాణారంగ కార్మికులకు సామాజిక సంక్షేమ చట్టం ఇంతవరకూ లేదని వాపోయారు. పుండు మీద కారం చల్లిన చందంగా మోటారు వాహనాల చట్ట సవరణలో భారీగా పెంచిన పెనాల్టీల వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, దీనికి తోడు పోలీసుల వేధింపులు తప్పడం లేదనీ చెప్పారు.



అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు గణనీయంగా తగ్గినా మనదేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా పెంచిందనీ, ఇన్సూరెన్స్ ప్రీమియం, టోల్ చార్జీలు, విడిభాగాలు తదితర ఖర్చులన్నీ తడిసి మోపెడవుతున్న తీరును వివరించారు. అప్పోసప్పో చేసి ఆటో, ట్యాక్సీ, లారీ లాంటి వాహనాలు కొనుక్కొని బతుకుతున్న వారిని గెంటివేసి ఊబర్, ఓలా, రాపిడో, పోర్టర్ లాంటి కార్పొరేట్ సంస్థలకు రవాణా రంగాన్ని అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహనాల చట్టంలో అగ్రిగేటర్ అనే కొత్త సెక్షన్-93ను చేర్చిందని విమర్శించారు. దీంతో రవాణా రంగం తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోయిందని చెప్పారు. డ్రైవర్లు, క్లీనర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తనకేం పట్టనట్టు వ్యవహరిస్తున్నదని విమర్శించారు.

సమావేశంలో ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జాతీయ కార్యదర్శి వీఎస్. రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. రవీందర్ రెడ్డి, రాంబాబు, రాందాస్, కోశాధికారి కొడ సతీష్, నాయకులు వెంకటేశ్వర్లు, రాములు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

గాజాలో క్షీణించిన పరిస్థితులు

సహాయానికి ఇజ్రాయిల్ అడ్డు

పెరుగుతున్న ధరలు

గాజా : గాజాలోకి నిత్యావసరాలైన ఆహార పదార్థాలు, ఇంధనం, ఔషధాలు, ఇతర సరఫరాలను రాకుండా ఇజ్రాయిల్ అడ్డుకోవడంతో అక్కడ పరిస్థితులు దారుణంగా మారాయి. ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పాటూ మానవతా సంక్షోభం నెలకొంది. ఫలితంగా నానాటికి తరిగిపోతున్న నిల్వలను అత్యంత అవసరంలో వున్నవారికి పంచిపెట్టడానికి మానవతా గ్రూపులు తీవ్రంగా పాట్లు పడుతున్నాయి. కాల్పుల విరమణ ఒప్పందం మొదటి దశలో భాగంగా గత ఆరువారాలుగా తాము కొద్దో గొప్పో సాధించిన పురోగతి అంతా కూడా ఈ సహాయ ప్రతిష్టంభనతో మరింత ప్రమాదంలో పడిందని సహాయ కార్యకర్తలు పేర్కొంటున్నారు. 16మాసాలకు పైగా కొనసాగిన దాడులతో గాజాలోని జనాభా అంతా పూర్తిగా ట్రక్కుల ద్వారా వచ్చే ఆహారం, ఇతర సాయంపైనే ఆధారపడ్డారు. వీరిలో చాలామంది నిర్వాసితులే. వారందరికీ ఆశ్రయం కావాల్సి వుంది. ఆస్పత్రులు, నీటి సరఫరా, బేకరీలు, టెలికమ్యూనికేషన్స్ పనిచేయడాలంటే ఇంధనం కావాలి. ట్రక్కులు ఆహార సరఫరాలను చేరవేయాలన్నా కూడా ఇంధనం కావాల్సిందే, అటువంటి ఇందన సరఫరాలు నిలిచిపోవడంతో పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైంది. గాజాలో శిబిరాలు తగినన్ని లేవు, దీంతో శీతల పరిస్థితులను ఎదుర్కొనడం ప్రజలకు దుర్భరంగా మారింది. తమ కాల్పుల విరమణ ప్రతిపాదనలను ఆమోదించేలా హమాస్‌పై ఒత్తిడి తీసుకువచ్చేందుకే తాము సహాయాన్ని నిలిపివేసినట్లు ఇజ్రాయిల్ ప్రకటించింది. అవసరమైతే గాజా మొత్తానికి విద్యుత్‌ను నిలిపివేసే అవకాశాన్నికూడా తోసిపుచ్చలేమని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు చెప్పారు. కాగా ఇదంతా కరువును సృష్టించే చర్యలని మానవ హక్కుల గ్రూపులు విమర్శిస్తున్నాయి.

మొదటి దశ కాల్పుల విరమణ సమయంలో వచ్చిన సాయం అందరి అవసరాలను తీర్చలేదని, కేవలం శిబిరాలు లేక, వెచ్చగా కప్పుకునే దుస్తులు, దుప్పట్లు లేక నవజాత శిశువులు చనిపోతున్నారని నార్వే శరణార్థ కౌన్సిల్ సలహాదారు షైనా లో చెప్పారు. వారికి చికిత్స అందించడానికి అవసరమైన పరికరాలు కూడా లేవన్నారు. వున్నవాటిని ఎంత మెరుగ్గా ఉపయోగించగలమో సమీక్షిస్తున్నామని యునిసెఫ్ ప్రతినిధి జోనాథన్ వ్యాఖ్యానించారు. గాజాలోకి ప్రవేశించడానికి అంతర్జాతీయ రెస్క్యూ కమిషన్ పంపిన 6.7టన్నుల మందులు, వైద్య సరఫరాలు గాజా వెలుపల వేచి వున్నాయి. అవి ఎప్పుడు అవసరమైనవారికి చేరతాయో ఒక సందిగ్ధ పరిస్థితి నెలకొందని అత్యవసర, మానవతా సహాయ విభాగ ఉపాధ్యక్షుడు బిబ్ కిచెన్ వ్యాఖ్యానించారు. ధరలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. చక్కెర ధర ఉదయం 5 షెకెల్స్ వుండగా, సాయంత్రానికి దాని ధర 10షెకెల్స్‌గా పెరిగిపోయింది. కిలో చికెన్ ధర 2.2 పౌండ్ల నుండి 5.76పౌండ్లకు పెరిగిపోయింది. కాల్పుల విరమణ ఒప్పందం కుదరకపోవడం, సహాయం నిలిచిపోవడంతో మళ్ళీ దాడులు మొదలవుతాయేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

భారత్‌లో 85వేల మంది సంపన్నులు

గతేడాది 6 శాతం పెరుగుదల | 2028 నాటికి 94 వేల మందికి చేరొచ్చు | కుబేరులు 191 మందికి చేరే అవకాశం

హైదరాబాద్ : అధిక ధరలతో దేశంలో సామాన్యుల ఆదాయాలు తరిగిపోతుంటే.. ధనిక వర్గం సంపాదనలో రికార్డ్‌లను సృష్టిస్తోంది. ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ నైట్‌ఫ్రాంక్ ఇండియా విడుదల చేసిన 'ది వెల్త్ రిపోర్ట్ 2025 రిపోర్ట్ ప్రకారం.. గతేడాది 2024లో దేశంలో సంపన్నుల సంఖ్య 6 శాతం పెరిగి 85,698కి చేరింది. ఇందులో 10 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.86 కోట్లు) ఆదాయం కలిగిన వారిని పరిగణలోకి తీసుకుంది. 2028 నాటికి ఈ సంఖ్య 93,753కు చేరొచ్చని అంచనా. మరోవైపు ఒకప్పుడు ఒక్క అంకెకు పరిమితమైన కుబేరుల సంఖ్య సైతం 191కి చేరింది. ఈ జాబితాలో గడిచిన ఏడాదిలో 12 శాతం పెరుగుదలతో కొత్తగా 26 మంది చేరారు. 2019లో ఈ సంఖ్య 7గా ఉంది. ఒక బిలియన్ డాలర్ల (దాదాపు రూ.8600 కోట్లు) కంటే ఎక్కువ సంపద కలిగిన వారిని బిలియనీర్లుగా వ్యవహరిస్తారు. భారత్‌లోని బిలియనీర్ల సంపద మొత్తం విలువ 950 బిలియన్ డాలర్లతో (దాదాపు రూ.82 లక్షల కోట్లు) సమానమని నైట్‌ఫ్రాంక్ అంచనా వేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియనీర్ల ర్యాంకుల్లో చూస్తే అమెరికా (5.7 ట్రిలియన్లు), మెయిన్‌ల్యాండ్ చైనా (1.34 ట్రిలియన్ డాలర్లు) తర్వాత భారత్ మూడో స్థానంలో ఉంది.

అమెరికాలో అత్యధికంగా 9,05,413 మంది, చైనాలో 471,634 మంది, జపాన్‌లో 1,22,118 మంది, జర్మనీలో 69,798 చొప్పున ధనవంతులు ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ధనవంతుల జాబితాలో భారత్ నాలుగో స్థానంలో ఉంది. అధిక జనాభా పెరుగుదల దేశం దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధి, పెరుగుతున్న పెట్టుబడి అవకాశాలు ప్రధానంగా వృద్ధి చెందుతున్న లగ్జరీ మార్కెట్‌ను ప్రతిబింబిస్తోందని నైట్ ఫ్రాంక్ ఇండియా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శిశిర్ బైజల్ పేర్కొన్నారు. గడిచిన దశాబ్ద కాలంలో ప్రపంచ సంపదలో భారత్ కీలకంగా పెరిగిందన్నారు.



దేశంలోని సంపన్నులు ఎక్కువగా లగ్జరీ కార్లపైనే వ్యయాలు చేస్తున్నారని నైట్‌ఫ్రాంక్ ఇండియా రిపోర్ట్‌లో తేలింది. అందులోనూ 18-35 ఏళ్ల లోపు వారు 1,25,000 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.1 కోటి పైగా విలువ) చేసే కార్లను 46.5 శాతం మంది సంపన్నులు కలిగి ఉన్నారు. ఆ తర్వాత అత్యధికంగా నివాసాలపై ఖర్చు చేస్తున్నారు. ప్రయివేటు విమానాల కొనుగోళ్లపై 15.1 శాతం మంది ఆసక్తి కలిగి ఉన్నారు.



భ్రమల ప్రపంచంలో మోడీ సర్కారు

- దేశ ఆర్థిక వ్యవస్థపై అతిగా ప్రచారం
- ప్రధాని మాటలని నమ్మని పెట్టుబడిదారులు
- వారిలో అనేక సందేహాలు : ఆర్థిక నిపుణులు, విశ్లేషకులు

న్యూఢిల్లీ : దేశ ఆర్థిక వ్యవస్థపై మోడీ సర్కారు గతంలో ఎన్నడూ లేని హైప్‌ను సృష్టిస్తున్నది. తమ పాలనలో భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిం దని చెప్పుకుంటున్నది. ఇదంతా తమ పాలనలో తీసుకున్న విధాన నిర్ణయాల కారణంగానేనని ప్రచారం చేసుకుంటున్నది. ఎన్నికల ప్రచార సభల్లో మోడీ నుంచి ఆ పార్టీ కీలక నాయకుల వరకు ఇదే మాటలు చెప్తున్నారు. టీవీ డిబేట్లలో, సోషల్ మీడియాలో తమ, తమ అనుబంధ ఖాతాల ద్వారా ఆర్థిక వ్యవస్థపై హైప్‌ను బీజేపీ ఊదరగొడుతున్నది.

అయితే, పెట్టుబడిదారుల్లో మాత్రం ఈ వాదనపై నమ్మకం కుదరటం లేదని ఆర్థిక విశ్లేషకులు కొందరు చెప్తున్నారు. ప్రపంచ వేదికపై భారత్ బలమైన, ఆశాజనకమైన ఆర్థిక వ్యవస్థ అని మోడీ చేసిన వాదనలను వారు విశ్వసించటం లేదని అంటున్నారు.

వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారతదేశ స్థానం.. దానంతట అదే నిరంతర పెట్టుబడులు, వేగవంతమైన వృద్ధిని సాధిస్తుందని కేంద్రం భావిస్తున్నది. న్యూటన్ మొదటి చలన నియమం బాహ్య, అసమతుల్య శక్తి చర్య లేనంతవరకు ఒక వస్తువు స్థిరమైన వేగంతో కదలికలో ఉంటుందని వివరిస్తుంది. అయితే, మోడీ సర్కారు కూడా ఇదే సూత్రాన్ని ఆర్థిక వ్యవస్థకు వర్తింపజేయాలనుకుంటున్నది. అయితే, ప్రభుత్వ చర్య ద్వారా సమతుల్యం చేయబడకపోతే.. అనేక శక్తులు వృద్ధి నిమందగించేలా చేస్తాయని ఆర్థిక విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

విశ్వాసం కోల్పోతున్న ఇన్వెస్టర్లు

కేంద్రంలోని మోడీ సర్కారు దేశ ఆర్థిక వ్యవస్థ గురించి అసలు వాస్తవాలను బయట పెట్టటం లేదని విశ్లేషకులు చెప్తున్నారు. కేవలం భ్రమల ప్రపంచాన్ని సృష్టించి, పెట్టుబడులను ఆశించాలని చూస్తున్నదని వారు అంటున్నారు. కేంద్రం వ్యవహరిస్తున్న ఈ తీరుతోనే పెట్టుబడిదారులలో విశ్వాసం సన్నగిల్లుతున్నదని చెప్తున్నారు. మోడీ సర్కారు చెప్తున్న మాటలనూ వారు అంగీకరించటంలేదని అంటున్నారు.

భారతదేశ ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందాలు (బిట్‌లు), వాటిని పునరుద్ధరించాల్సిన అవసరం గురించి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల చేసిన ప్రకటనలను నిపుణులు గుర్తు చేస్తున్నారు. 2015 నుంచి ప్రభుత్వం దాని ప్రస్తుత 'బిట్'లను క్రమపద్ధతిలో రద్దు చేసింది. కొన్నింటిపై జాగ్రత్తగా సంతకం చేసింది. "ప్రభుత్వం మరింత 'పెట్టుబడిదారులకు అను కూలంగా' మారటానికి దాని 'బిట్' నమూ నాను పునరుద్ధరిస్తుంది. కానీ, బిట్ రద్దు తర్వాత అంతర్జా తీయ వ్యాపారాలు చెప్తున్నదానితో ప్రభుత్వం అంగీకరించకపోతే, ఈ స్నేహపూర్వకత అస్ప ష్టంగానే ఉంటుంది" అని బడ్జెట్ ప్రసంగం సమయంలో నిర్మలా అన్నారు.

ప్రభుత్వంతో ఏవైనా వివాదాలుంటే మూడో దేశంలో మధ్యవర్తిత్వం ఉంటుందని పాత 'బిట్'లువిదేశీ కంపెనీలకు హామీ ఇచ్చాయి. అయితే, ప్రస్తుతం ఆ బిట్‌లు లేకపోవటంతో.. కంపెనీలు భారత్‌లో పెట్టుబడి పెట్టడానికి వెనుకాడాయి.

భారతీయ కోర్టులు న్యాయంగా తీర్పు ఇస్తాయని వారికి ఏ హామీ ఉన్నది? కేసులు పరిష్కారం త్వరగా జరుగుతుందా? అనేవి సదరు కంపెనీలకు కలుగుతున్న అనుమానాలను నిపుణులు చెప్తున్నారు. కొత్త మోడల్ 'బిట్'లు ఈ కీలక సమస్యను పరిష్కరించకపోతే ఎన్ని ఇతర మార్పులుచేసినా పెట్టుబడిదారులకు అనుకూల మైనవిగా భావించబడవని వాదిస్తున్నారు. భారత్‌లో న్యాయ సంస్కరణల వేగం, మూడోపక్ష

ఎగుమతుల విషయంలోనూ..

ప్రభుత్వం పూర్తిగా భ్రమలోఉన్నట్టు కనిపించే మరొక విషయం భారత ఎగుమతుల పోటీతత్వం. భారత్ ప్రపంచంలోని ప్రముఖ ఎగుమతి కేంద్రంగా ఉన్నదని కేంద్రం చెప్తున్నది. అయితే, ప్రపంచ వస్తువుల ఎగుమతుల్లో మన వాటా మూడు శాతం కంటే తక్కువగా ఉన్నది. అది కూడా తగిపోతుండటం గమనార్హం. ఉత్పత్తుల వాణిజ్యంలో మనం ఆధిపత్యం చెలాయించాల నుకుంటే, మనం చైనా వంటి దేశాలతో పోటీ పడవలసి ఉంటుందని నిపుణులు చెప్తున్నారు. ఇందుకు కావాల్సిన కార్మిక సంస్కరణల అవసరాన్ని కూడా వారు నొక్కి చెప్తున్నారు.

సమగ్ర విచారణ జరిపించాలి

- దోషులను కఠినంగా శిక్షించాలి
- ఒక్కో కార్మికుని కుటుంబానికి రూ.కోటి పరిహారమివ్వాలి : ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ఘటనపై సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌పై సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలనీ, ఒక్కో కార్మికుని కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. అదే సమయంలో బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ప్రమాదంలో గాయపడిన కార్మికులకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. 1979 అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం ప్రకారం కార్మికుల పేర్లు రిజిస్టర్ చేయడం, చట్టబద్ధ హక్కులు పీఎఫ్, ఈఎస్‌ఐ, కనీస వేతనాలు అమలు చేయని కాంట్రాక్టర్లు, ఏజెంట్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని కార్మిక శాఖ సంక్షేమ భవన్ ఎదుట భవన, ఇతర నిర్మాణ కార్మిక ఫెడరేషన్(సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డీసీఎల్ అడ్మిన్ ఎం.శీలమ్మకు వినతిపత్రాన్ని సమర్పిం చారు.

ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో ఉత్తరప్రదేశ్, పంజాబ్, జార్ఖండ్, జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులతో పనులు చేయిస్తున్న సందర్భంలో ఒక్కసారిగా నీటితో కూడిన మట్టి దిమ్మెలు పడి ఎనిమిది మంది గల్లంతైన విషయాన్ని గుర్తుచేశారు. ఘటన జరిగి పది రోజులు పూర్తయినా నేటికీ వారి ఆచూకీ కనిపెట్టకపోవడం బాధ్యతారాహిత్యమే అవుతుందని తెలిపారు. పనులు చేయించడంలో సరైన పర్యవేక్షణ, రక్షణ చర్యలు తీసుకోకపోవడమే ఈ ప్రమాదానికి కారణమని చెప్పారు. గల్లంతైన కార్మికులు బతికున్నారా? చనిపోయారా? అని టన్నెల్ బయట నిద్రాహారాలు మాని వారి కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు వర్ణనాతీతమన్నారు. రాష్ట్ర మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి కార్మికుల కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చి ఆదుకుంటామని చెప్పడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యులైన దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆగిపోయిన పనులను ప్రారంభించే ముందు అన్ని విభాగాల అధికారులను సంప్రదించి అంతర్జాతీయ సాంకేతికతను ఉపయోగించాలనీ, కార్మికుల ప్రాణాలకు ప్రమాదం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, మిగిలిన 14 కిలోమీటర్ల సొరంగ మార్గాన్ని పూర్తిచేయాలని సూచించారు. పని ప్రదేశంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి ఘటనకు కారణమైన కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాల్‌తో పాటు బీసీడబ్ల్యూయూ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వంగూరు రాములు, అధ్యక్షులు ఎం.రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి ఆర్.కోటంరాజు కార్యదర్శి జె.వెంకన్న, ఉపాధ్యక్షులు ఎ.రాజు, కె.జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.





మంత్రి కొండా సురేఖకు సోనియాగాంధీ ప్రశంసలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో కాళేశ్వర ముక్తీశ్వర స్వామి మహాకుంబాభిషేకాన్ని ఘనంగా నిర్వహించినందుకుగానూ రాష్ట్ర దేవాదాయ మంత్రి కొండాసురేఖను ప్రశంసిస్తూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ బుధవారం లేఖ రాశారు. 42 ఏండ్ల తర్వాత ప్రత్యేక చొరవ తీసుకొని మహా కుంబాభిషేకం నిర్వహించడం హర్షణీయమని పేర్కొన్నారు. త్రివేణి సంగమం జలాలకి ఎంతో ప్రత్యేకత ఉందని ప్రస్తావించారు. తనకు ప్రసాదాన్ని, త్రివేణి సంగమం పవిత్ర జలాలను పంపించిందుకు కొండా సురేఖకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కాళేశ్వర, ముక్తీశ్వర స్వామి స్థల విశిష్టతను, ప్రశస్థను తెలిపినందుకు కొండా సురేఖను అభినందించారు.

సంపాదకీయం

గురి తప్పకూడదు...

విలు విద్య పరీక్షకు సంబంధించి 'నీకేం కనబడుతోంది నాయనా...' అని ద్రోణాచార్యుడు అడగ్గా... 'నాకు చెట్టు కాదు.. దాని కొమ్మలు కాదు, పిట్ట కూడా కాదు.. పిట్టకన్ను మాత్రమే కనబడుతోంది గురు వర్యా...' అని బదులిచ్చాడట అర్జునుడు. ఇప్పుడీ భారత కథకు, ప్రస్తుత రాజకీయాలకు ఎంతో సంబంధముంది. రాష్ట్రంలో తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక పట్టభద్రుల నియోజకవర్గం, మరో ఉపాధ్యాయ నియోజకవర్గంలో బీజేపీ, దాని మద్దతుదారులు గెలిచారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది ఎమ్మెల్యే స్థానాలను గెలుచుకున్న ఆ పార్టీ, ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎనిమిది ఎంపీ స్థానాలను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఎంపీ ఎన్నికలకు ముందు బీజేపీని నిలువరించేందుకోసం ఏర్పడ్డ ఇండియా బ్లాక్... కాషాయ పార్టీ సీట్లను తగ్గించగలిగినా, అధికారంలోకి రావటాన్ని మాత్రం అడ్డుకోలేక పోయింది. ఆ తర్వాత వివిధ రాష్ట్రాల్లో ముఖ్యంగా ఢిల్లీలో జరిగిన ఎన్నికల ఫలితాలను చూశాం. ఆప్, కాంగ్రెస్‌లే ఆయా ఫలితాలకు పూర్తి బాధ్యత వహించాలనే విమర్శలు వెల్లువెత్తిన సంగతి విదితమే.

> మోడీ మంచోడే అయితే, ఇక బీజేపీని వ్యతిరేకించాల్సిన పనేముంది? సీఎం చెప్పినట్టు రాష్ట్రానికి మంచి చేయాలనే తలంపే మోడీకి ఉంటే, విభజన హామీలు ఎందుకు అటకెక్కినట్టు? పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర బడ్జెట్‌లో రూ.15 వేల కోట్ల నిధులిచ్చిన మోడీ...తెలంగాణకు చిల్లిగవ్వ కూడా ఎందుకివ్వనట్టు? ఒకవేళ నిజంగా రాష్ట్రానికి మంచి చేయాలని మోడీ తలిస్తే... కిషన్‌రెడ్డి అడ్డుకోగ లరా? ఆపగలరా? అనే సూటి ప్రశ్నలకు సీఎం సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

ఈ నేపథ్యంలో ఇటీవల తెలంగాణలోని రాజకీయ పరిస్థితులను సైతం నిశితంగా పరిశీలిస్తే...'ఉత్తరాదిన తలెత్తిన వైఫల్య'మే ఇక్కడా స్పష్టమవుతోంది. కొద్ది నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్... ప్రధాని మోడీని 'బడే భాయ్' అని పొగడటాన్ని పలువురు ఆక్షేపించారు. 'రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్రానికి అనేక విషయాల్లో సంబంధాలుంటాయి, తెలంగాణకు సంబంధించిన ప్రాజెక్టులు, నిధుల గురించే నేను మోడీని అలా పొగడాల్సి వచ్చింది...' అంటూ సీఎం సమర్థించుకోజూసినా ఆయనపై విమర్శలు ఆగలేదు. ఇటీవల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పర్యటన సందర్భంగా మరోసారి అలాంటి వ్యాఖ్యలనే చేసిన రేవంత్ వ్యవహారశైలిపై ఇప్పుడు చర్చోపచర్చలు కొనసాగుతున్నాయి. 'మోడీ మంచోడే, ఆయన రాష్ట్రానికి మంచే చేయాలని చూస్తున్నారు, కానీ



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు...' అంటూ వ్యాఖ్యానించటం ద్వారా మాజీ పీసీసీ అధ్యక్షుడైన ముఖ్యమంత్రి మరోసారి చర్చకు తెరలేపారు. దేశానికి ప్రమాదకరంగా పరిణమించిన బీజేపీని నిలువరించేందుకు, దాన్ని ఓడించేందుకు జాతీయ స్థాయిలో ఇండియా బ్లాక్, దాని భాగస్వామ్య పక్షాలు కృషిచేస్తున్న క్రమంలో... ఆ బ్లాక్‌కు పెద్దన్న అయిన కాంగ్రెస్ సీఎంగా ఉన్న రేవంత్... ఇలాంటి కామెంట్లు చేయటం విస్మయాన్ని కలిగిస్తోంది. మోడీ మంచోడే అయితే, ఇక బీజేపీని వ్యతిరేకించాల్సిన పనేముంది? సీఎం చెప్పినట్టు రాష్ట్రానికి మంచి చేయాలనే తలంపే మోడీకి ఉంటే, విభజన హామీలు ఎందుకు అటకెక్కినట్టు? పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర బడ్జెట్‌లో రూ.15 వేల కోట్ల నిధులిచ్చిన మోడీ... తెలంగాణకు చిల్లిగవ్వ కూడా ఎందుకివ్వనట్టు? ఒకవేళ నిజంగా రాష్ట్రానికి మంచి చేయాలని మోడీ తలిస్తే... కిషన్‌రెడ్డి అడ్డుకోగలరా? ఆపగలరా? అనే సూటి ప్రశ్నలకు సీఎం సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

గత లోక్‌సభ ఎన్నికల్లోగాని, ఇప్పటి ఎమ్మెల్సీ ఎన్నికల్లోగానీ ప్రతిపక్ష 'బీఆర్ఎస్ కోరుకున్నదే' జరిగిందనే విశ్లేషణలూ వచ్చాయి. కాంగ్రెస్‌పై కోపంతో ఎంపీ ఎన్నికల్లో అనేక సీట్లలో తన ఓటు బ్యాంకునంతటినీ గంపగుత్తగా 'కమలానికి' తాకట్టు పెట్టిందనే ఆరోపణలను కారు పార్టీ ఎదుర్కొన్నది. ఫలితాలు చూస్తే ఇది నిజమేననే సందేహాలు రాకమానవు. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఇదే వ్యూహాన్ని అనుసరించిన 'గులాబీ దళపతి' మూడు స్థానాల్లోనూ తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టకుండా 'కాషాయ పార్టీకి' ఎర్రతివాచీ పరిచారనే అభిప్రాయం నెలకొంది. రాష్ట్ర ప్రయోజనాలకు గోతులు తీస్తున్న బీజేపీ పట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు అనుసరిస్తున్న ఈ రకమైన రాజకీయ విధానాలు తెలంగాణకు, ఇక్కడి ప్రజానీకానికి తీవ్ర ప్రమాదమని అభ్యుదయవాదులు, సామాజికవేత్తలు నెత్తీనోరు బాదుకుంటున్నారు. అయినా 'నేనోడినా ఫరవాలేదు, వాడు మాత్రం గెలవొద్దు...' అనే పద్ధతుల్లో బీఆర్ఎస్ వ్యవహరిస్తుండటం శోచనీయం. రాష్ట్రంలో పరిస్థితులు ఇంత సంక్లిష్టంగా ఉన్న సమయంలో ముఖ్యమంత్రి హోదాలో తెలంగాణ కాంగ్రెస్‌ను ముందుండి నడిపిస్తున్న సీఎం చూపు... 'మిగతా అంశాల చుట్టూ కాకుండా' పిట్ట కన్నులాంటి 'బీజేపీ'పైన్నే ఉండాలి. అలా లేకపోవటం వల్లే గులాబీ పార్టీ ఇక్కడ చతికిలబడిందనే నగ్నసత్యాన్ని ఆయన మరువరాదు. అందు వల్ల రాష్ట్రాల హక్కులు, నిధులు, విధుల విషయంలో బీజేపీతోపాటు దానికి నేతృత్వం వహిస్తున్న 'బడే భాయ్'తో నిక్కచ్చిగా పోరాడితేనే ప్రజలకూ, ఆ పార్టీలకూ ప్రయోజనం తప్పితే ఇలా సన్నాయి నొక్కులతో ఫలితముండబోదని గుర్తించాలి.

ఆధునిక మహిళ - సాధికారత

స్వాతంత్ర్యానంతరం స్త్రీలకు పురుషులతో సమాన హోదా కల్పించే లక్ష్యంతో దేశంలో వివిధ ప్రణాళికలు రూపొందించబడ్డాయి. వాటిని అందిపుచ్చుకుంటూ ఆధునిక స్త్రీ కొంత పురోగతి సాధించింది, కాని గతకాలపు పితృస్వామ్య వ్యవస్థ ఆధిపత్య ధోరణి నుంచి పూర్తిగా విముక్తి పొందలేదు. స్త్రీలకు పురుషులతో సమానంగా హోదా కల్పిస్తూ భారత రాజ్యాంగం ప్రసాదిం చిన ప్రత్యేక హక్కులు ఆచరణలో అంతగా సఫలం కాకపోవటం ఇందుకు కారణం. స్త్రీలు లేకుండా పురుషుల పురోగతి సాధ్యం కాదు. ఆమెది అతని కుటుంబ నిర్మాణంలో ప్రధాన పాత్ర. కుటుంబాన్ని ఇల్లుగా, ఇంటిని సమాజంగా, సమాజాన్ని దేశంగా మార్చే సామర్థ్యం స్త్రీకి మాత్రమే సొంతం. "స్త్రీల పరిస్థితి మెరుగుపడకపోతే లోక క్షేమం గురించి ఆలోచించడం అసాధ్యం." అని అన్నారు వివేకానంద.

పదిహేనవ శతాబ్ద ప్రథమార్థంలో సాగిన మొఘలుల పాలనలో స్త్రీ జీవితం చాలా దయనీయంగా ఉండేది. వారి తర్వాత ప్రాభవం చూపించిన తెల్లదొరల పాలనలో సంఘ సంస్కర్తల



ఉద్యమాలతో స్త్రీ జీవన నాణ్యత గణనీయంగా పెరిగింది. బాల్యవివాహాలు, సతీసహగమనం, దేవదాసి వ్యవస్థల నిషేధం, పరదా ఆచారం, వితంతు పునర్వివాహాలు వంటి సంస్కరణల ప్రభావంతో మహిళకు కొద్దిపాటి స్వాతంత్ర్యం లభించింది. డాక్టర్ అనిబిసెంట్, విజయలక్ష్మి పండిట్, సుచేతా కృపాలనీ వంటి మహిళలు భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖపాత్ర పోషించారు. వివిధ రంగాల్లో మహిళలకు మునుపటికన్నా మెరుగైన అవకాశాలు దక్కాయి. పురుషులతో సమంగా వారు తమ ప్రతిభను నిరూపించుకున్నారు కూడా! ప్రధానమంత్రిగా, ముఖ్యమంత్రులుగా కూడా సమర్థవంతంగా పనిచేశారు. మణిపూర్ ఉక్కు మహిళ ఇరోం షర్మిల, కార్గిల్ యుద్ధం గురించి కవరేజ్ చేసిన ప్రసిద్ధ టెలివిజన్ జర్నలిస్ట్ బర్ఖాదత్, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, ప్రముఖ సమాజ సేవకురాలు సుధామూర్తి, ఒలింపిక్ కాంస్య పతక విజేత బాక్సర్ మేరీకోమ్ స్త్రీ అభివృద్ధికి నిలువెత్తు సాక్ష్యాలుగా నిలుస్తున్నారు.

ఆధునిక భారతదేశంలోని మహిళలు భార్యలుగా, తల్లులుగా తమ పాత్రలను బాధ్యతగా నిర్వర్తిస్తున్నారు. కుటుంబంలో పురుషుడితో సమానంగా ఆర్థిక పాత్ర పోషిస్తున్నారు. సాంప్రదాయకంగా మగవారికి కేటాయించిన విధులను ఆధునిక మహిళలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఎన్నోరకాలుగా హింసకు గురవుతున్న మహిళలు అడుగడుగునా ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇదో మంచి పరిణామం. అయితే మహిళలకు ఇంకా పూర్తిస్థాయిలో స్వేచ్ఛ అందడం లేదు. దానికోసం గళం విప్పుతూనే వున్నారు. మహిళల్లో పెరుగుతున్న చైతన్యాన్ని చూసిన భారత ప్రభుత్వం 2001ని సాధికారత సంవత్సరంగా ప్రకటించింది. ఫలితంగా అనైతిక ట్రాఫిక్ (నివారణ) చట్టం, 1956; వరకట్న నిషేధ చట్టం, 1961 (1986లో సవరణ); సతి కమిషన్ (నివారణ)చట్టం, 1987 (1988లో సవరణ); గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం, 2005 ;పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు (నివారణ, నిషేధం, తగ్గింపు) చట్టం, 2013; క్రిమినల్ లా (సవరణ) చట్టం, 2013 ;మహిళల అసభ్య ప్రాతినిధ్యం (నిషేధం) చట్టం, 1986.. ఇత్యాది కొన్ని ప్రత్యేక చట్టాలు రూపొందాయి.

మహిళా సాధికారత లక్ష్యంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా ప్రజాస్వామ్య ప్రక్రియ, ఎన్నికల్లో చురుగ్గా పాల్గొనే అవకాశం నేటి మహిళలకు అందివచ్చింది. రాజకీయ రంగంలో ఆమెకు ప్రాధాన్యత పెరిగింది. ఆధునిక మహిళ విద్యాధికురాలుగా ఉన్నత స్థానాల్లో పురుషులకు నీటుగా రాణించడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఇది నాణేనికి ఒక పార్శ్వం మాత్రమే. కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ విధులు రెండూ నిర్వహించే క్రమంలో స్త్రీ వివిధ హింసలకు గురవుతున్నది. చేదు అనుభవాలను చవిచూస్తున్నది. నిత్య నైమిత్తకాలాల్లో పురుషుడు స్త్రీ సేవలను ఎన్నో రూపాల్లో అనుభవిస్తాడు. మనుస్మృతి నిర్దేశించిన దాసి, మంత్రి, మాత, సహచరి పాత్రలను ఆమె నిబద్ధతతో నిర్వహిస్తుంది. అయినా ఆమెకు జీవితంలో అడుగడుగునా అవమానాలే! ఆధునిక మహిళ తన సామాజిక, భావోద్వేగ, సాంస్కృతిక, మత, ఆర్థిక అవసరాలను సంతృప్తి పరుచుకొనేం దుకు స్వాధికార దృక్పథంతో మరింత చురుగ్గా ముందుకు సాగాలి. స్త్రీ పట్ల పురుషుడి దృక్పథం లోనూ మేలు మార్పురావాలి.

(మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం)

- గుడ్లదొన సరోజినీదేవి, 8142283676

ఎర్రబంగారం రైతులంటే ఎందుకింత చిన్నచూపు?



సారంపల్లి మల్లారెడ్డి
9490098666

ప్రపంచ మార్కెట్‌లో మిర్చికి భారతదేశం పెట్టింది పేరు. అందులో ఆంధ్రా, తెలంగాణది ప్రత్యేక స్థానం. మిరప ఉత్పత్తిలో అగ్రభాగం సాగయ్యేది తెలుగు రాష్ట్రాల్లోనే. విదేశాలకు ఎక్కువగా ఎగుమతి అయ్యేది కూడా ఇక్కడి నుంచే. అల్లం, వెల్లుల్లి, పసుపు వంటి సుగంధ ద్రవ్యాల్లో మిరప కూడా ఒకటి. ఇంతటి డిమాండ్ కలిగిన మిర్చికి దాన్ని పండించే రైతులకు లేదు. అమ్మితే చరాణా, కొంటే బారాణా అన్న చందంగా మన రాష్ట్రంలో మిర్చి ధర పలుకుతున్నది. మిర్చికి బోర్డు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధర నిర్ణయించాలని కోరుతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు పట్టించుకోవడం లేదు. దీంతో వ్యాపారులు, దళారులు పంట మార్కెట్‌కు రాగానే అందినకాడికి దండు కుంటున్నారు. కోల్డ్‌స్టోరేజీల్లో పెట్టుకుని రేటు పెరిగాక లక్షల రూపాయల లాభాలకు అమ్ముకుంటున్నారు.

దేశంలో 24.50లక్షల ఎకరాల్లో మిరప పంట వేయగా 32లక్షల టన్నులు ఉత్పత్తి అవుతుంది. దేశ ఉత్పాదకత హెక్టారుకు 3,240 కిలోలు మాత్రమే. దేశ ఉత్పత్తిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కలిసి డెబ్బయి శాతం ఉత్పత్తి చేస్తున్నది. దేశంలో తెలుగు రాష్ట్రాలతో పాటు మధ్యప్రదేశ్, కర్నాటక, పశ్చిమబెంగాల్, ఒరిస్సా, గుజరాత్, అస్సాం, రాజస్థాన్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, నాగాలాండ్ రాష్ట్రాల్లో ప్రధానంగా మిర్చి పంటను పండిస్తున్నారు. మొత్తం దేశంలోని ఉత్పత్తిలో ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలు 66 శాతం ఉత్పత్తి చేస్తున్నాయి. ప్రపంచ ఎగుమతుల్లో భారతదేశం యాభై శాతం ఎగుమతి చేస్తున్నది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి ఆసియా దేశాలకు, చైనా, శ్రీలంక, మలేషియా, బంగ్లాదేశ్, సింగపూర్, థాయిలాండ్ దేశాలకు, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు మిరప ఎగుమతులు చేస్తున్నారు. దేశం నుండి ఐదు లక్షల టన్నులు ఎగుమతి అవుతున్నది. వాస్తవానికి మిరపకు గిరాకీ ఎక్కువ.సహజంగా మిరపలో సి విటమిన్ బాగా ఉంటుంది. మిరపతో అనేక ఉప ఉత్పత్తులు కూడా తయారు చేస్తారు. రంగులకు కూడా ఉపయోగ పడటమే కాక దీనితో తయారు చేసిన పేస్ట్‌ను ఓడలకు తుప్పుపట్టకుండా అడుగు భాగంలో పూస్తారు. హోమియోపతి మందుల్లో వాడడమే కాక క్యాన్సర్ నిరోధకంగా కూడా మిరప పనిచేస్తుంది.

దేశంలో సంవత్సర వినియోగం 13నుంచి 15 లక్షల టన్నుల వరకు ఉంటుంది. తలసరి వార్షిక వినియోగం 3.44 కిలోలు. వాస్తవానికి కనీసం ఆరు కిలోలు వినియోగించాలి. కొనుగోలు శక్తిలేని పేదలు మిరపను తక్కువ వినియోగిస్తున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ గిరిజనులు, దళితులు, గూడాల్లోని పేదలు అత్యధిక ధర వెచ్చించి మిరపను కొనుగోలు చేయలేని పరిస్థితి ఉంది.అందువల్ల మిరపను చౌక డిపోల ద్వారా సరఫరా చేయడం ద్వారా పేదలకు ప్రయోజనం చేకూరుతుంది. ఈరోజు మార్కెట్‌లో ఎక్కువ భాగం కల్తీ మిరపపొడినే అమ్ముతున్నారు. ఇది ఆరోగ్యానికి హానికరమేకాక ఆర్థికంగా నష్టదాయకం.

పెట్టుబడులైనా రాక రైతుల దిగాలు

2023-24లో తెలంగాణ రాష్ట్రంలో 3.92 లక్షల ఎకరాల్లో మిరప పంట సాగుచేశారు. ఎనిమిది లక్షల టన్నులు ఉత్పత్తి అవుతుంది. హెక్టారుకు 5,842 కిలోలు సగటున ఉత్పాదకత ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో ఆరు లక్షల ఎకరాల్లో మిరప పంట వేయగా 14.50 లక్షల టన్నులు ఉత్పత్తి అవుతుంది. ఎకరా ఉత్పత్తికి రూ.2 లక్షలు పెట్టుబడి అవసరమవ్వగా 20నుంచి 30 క్వింటాల దిగుబడి వస్తుంది. గతేడాది, ఈయేడూ తామర, ముడత పచ్చపురుగు తదితర క్రిమికీటకాల దాడుల వల్ల ఎకరా ఉత్పత్తి పది క్వింటాల్లోపు వస్తున్నది. ప్రస్తుత ధరల ప్రకారం ఎకరాకు పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదు. దేశంలో ప్రాసెసింగ్ యూనిట్లు లేకపోవడం వల్ల ముడి మిరపను ఇతర దేశాలకు ఎగుమతి చేయాల్సి వస్తున్నది.మన రాష్ట్రంలో గోదావరి ఒడ్డున మిరప పంట బాగావేస్తారు. కొత్తగూడెం, భద్రాచలం, ఏటూరునాగారం ప్రాంతాల్లో ఎకరా మిరప కౌలు రూ.50వేల వరకు ఉంటుంది. దీనికి తోడు రూ.2లక్షలు పెట్టుబడి పెట్టాలి. 30 క్వింటాల దిగుబడి వస్తే, క్వింటాలుకు రూ. 20వేలకు పైన ధర ఉంటే పెట్టిన పెట్టుబడికి రెట్టింపు వస్తుంది. ఆ ఆశతో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టి రైతులు నష్టపోతున్నారు. అందువల్ల ఖమ్మం జిల్లాలో ప్రత్యేకంగా "మిరప బోర్డు" ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



ప్రాసెసింగ్ యూనిట్లు లేక నష్టం

మిరప సుగంధ ద్రవ్యాల్లో ఒకటిగా ఉంది. దీనికి ప్రధాన బోర్డు కేరళలోని ఎర్నాకుళం. సబ్- ఉపబోర్డు గుంటూరులో పనిచేస్తున్నది. ఆ బోర్డు మిరప కొనుగోలుతో పాటు ఎగుమతులు చూస్తున్నది. 2024-25లో గుం టూరులో తేజా రకం (ఎస్ 17) రూ.16,వేలలకు క్వింటాల్ అమ్మకాలు సాగుతున్నాయి. డిలాక్స్ వెరైటీలు రూ.13వేల నుంచి 15 వేల మధ్య మార్కెటింగ్ సాగుతున్నది. కానీ ఖమ్మం మార్కెట్‌లో 'జెండాపాట' ఒకరిద్దరూ రైతులకు రూ.16 నుంచి 18వేలు క్వింటాలు ధర నిర్ణయించి మిగతా 95శాతం మందికి క్వింటాల్‌కు రూ.10వేల లోపు ధర నిర్ణయించి దోపిడీ

భారతదేశంలో ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాలు

రాష్ట్రం	ఉత్పత్తి (టన్నుల్లో)
ఆంధ్రప్రదేశ్	14,44,000
తెలంగాణ	6,54,,800
కర్నాటక	2,60,140
మధ్యప్రదేశ్	2,44,550
పశ్చిమ బెంగాల్	1,10,000
ఒరిస్సా	69,170
మహారాష్ట్ర	36,000
గుజరాత్	22,070
తమిళనాడు	22,000
అస్సాం	19,000
పంజాబ్	14,080

కిలోకు రూ.3,4 లక్షలకు అమ్మి రైతులను మోసగిస్తున్నారు. ఢిల్లీహట్, తేజా పేర్లతో ఈ వ్యాపారం సాగిస్తున్నారు. వంద గ్రాముల విత్తనాలను రూ.50 వేల వరకు అమ్ముతున్నారు. మిరప విత్తనాల్లో పెద్ద ఎత్తున జరుగుచున్న దోపిడీని నివారించాల్సి ఉన్నా ఇంతవరకు ఆ వైపు సర్కార్ దృష్టి సారించడం లేదు.

నాఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి

కేంద్ర ప్రభుత్వం మిరపకు కనీస మద్దతు ధర నిర్ణయించలేదు. దీన్ని అవకాశంగా తీసుకొని మధ్య దళారీలు, ఎగుమతి దారులు పెద్ద ఎత్తున ధరలు తగ్గించి లాభాలు సంపాదిస్తున్నారు. మార్కెట్ దోపిడీని అరికట్టడానికి రైతులు ఖమ్మంలో మిరపబోర్డును ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. తక్కువ రేటు క్వింటాలుకు రూ.6వేలు కాగా ఎక్కువ రేటు రూ.16,218వరకు ఉంది. ఎక్కువ రేటు ఐదుశాతం మందికి కూడా ఇవ్వరు. అందువల్ల

> కేంద్ర ప్రభుత్వం మిరపకు కనీస మద్దతు ధర నిర్ణయించలేదు. దీన్ని అవకాశంగా తీసుకొని మధ్య దళారీలు, ఎగుమతి దారులు పెద్ద ఎత్తున ధరలు తగ్గించి లాభాలు సంపాదిస్తున్నారు. మార్కెట్ దోపిడీని అరికట్టడానికి రైతులు ఖమ్మంలో మిరపబోర్డును ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. తక్కువ రేటు క్వింటాలుకు రూ.6వేలు కాగా ఎక్కువ రేటు రూ.16,218వరకు ఉంది. ఎక్కువ రేటు ఐదుశాతం మందికి కూడా ఇవ్వరు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం సంస్థ "నాఫెడ్" (జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థ) ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. దీనికి రాష్ట్ర మార్క్‌ఫెడ్ సంస్థ సహకరించాలి. ఈ రెండు సంస్థలు కలిసి ధరల స్థిరీకరణను అమలు జరపాలి. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో క్వింటాలుకు రూ.15వేలు ఇస్తామని 2023లో ప్రకటించింది. అధికారంలోకి వచ్చింది అదే పార్టీ గనుక మారిన పరిస్థితుల్లో పెట్టుబడులు పెరగడం వల్ల క్వింటాలుకు రూ.25వేలివ్వాలని రైతులు కోరుతున్నారు.

కేంద్ర ప్రభుత్వం సంస్థ "నాఫెడ్" (జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థ) ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. దీనికి రాష్ట్ర మార్క్‌ఫెడ్ సంస్థ సహకరించాలి. ఈ రెండు సంస్థలు కలిసి ధరల స్థిరీకరణను అమలు జరపాలి. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో క్వింటాలుకు రూ.15వేలు ఇస్తామని 2023లో ప్రకటించింది. అధికారంలోకి వచ్చింది అదే పార్టీ గనుక మారిన పరిస్థితుల్లో పెట్టుబడులు పెరగడం వల్ల క్వింటాలుకు రూ.25వేలివ్వాలని రైతులు కోరుతున్నారు. నాఫెడ్ కొనుగోలు చేసి, ప్రాసెస్ చేసి చౌకడిపోలద్వారా అమ్మడం వల్ల ఆ సంస్థకు ఎలాంటి నష్టమూ రాదు. మధ్య దళారీల దోపిడీ నుండి రైతులను రక్షించాలి.1998లో ధరలు తగ్గినప్పుడు నాఫెడ్ కొనుగోలు చేసింది. కార్పొరేట్లకు దాసోహమంటున్న కేంద్రం రైతులకు కనీస ఉత్పత్తి ధర రాకుండా నష్టం కలిగిస్తున్నది.

మిర్చిబోర్డు,ప్రయోజనాలు

మిరప బోర్డును ఏర్పాటు చేసి కనీస మద్దతు ధర నిర్ణయించాలి. అధిక ఉత్పత్తి కోసం పరిశోధనలు జరగాలి.విత్తనాలను రైతులకు నాణ్యమైనవి సరఫరా చేయాలి.పంటను ప్రాసెస్ చేయడానికి తగిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. ఎగుమతులకు గల అవకాశాలను పరిశీలించి, ఎగుమతి సబ్సిడీలిచ్చి కొనుగోలు చేయాలి.పంటలకు వచ్చు తెగుళ్లను నివారించడానికి శాస్త్రవేత్తలను వినియోగించాలి. ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటుచేసి అదనపు ఆదాయాన్ని రైతులకు ఇప్పించాలి.ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా పంటల బీమా పథకాన్ని అమలు చేయాలి.మధ్య దళారీల దోపిడీని నివారించాలి.మిరప విస్తీర్ణాన్ని పెంచడమే కాక ఉత్పాదకతను పెంచాలి. ఈ ప్రయోజనాల కోసం బోర్డును ఏర్పాటు తక్షణ అవసరం. మిరపవల్ల గల ఉపయోగాలను పరిశీలించి స్థానికంగా వినియోగం పెంచాలి. ప్రపంచ మార్కెట్‌లో యాభై శాతం ఉత్పత్తి చేస్తున్న దేశంగా కేంద్ర ప్రభుత్వం మిరప బోర్డును ప్రత్యేకంగా ఏర్పాటుచేసి రైతులకు గిట్టుబాటుధర కల్పించాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాపై మోడీ క్వింటాలుకు రూ.11వేలా500 నిర్ణయించడం అత్యంత దుర్మార్గం. దీన్ని రైతులంతా వ్యతిరేకించాలి. కనీస మద్దతు ధర కోసం ఉద్యమించాలి. ■

అమెరికా సాయంపై దాగుడు మూతలు

అంతర్జాతీయ అభివృద్ధికి సహాయం అందించేందుకు సంబంధించిన తమ సంస్థ (యు.ఎస్.ఎయిడ్)ను మూసేయాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. దేశంలోని రెండు ప్రధాన పాలక పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య ఇది ఒక ముష్టి యుద్ధానికి దారితీసింది. ఈ మూసివేత నిర్ణయంతో పాటు యు.ఎస్.ఎయిడ్ నిధుల గ్రహీతలుగా వున్న వారి జాబితా కూడా ప్రకటితమైంది. ఈ జాబితా ఆధారంగా భారతదేశంలో ఓటింగ్ శాతం పెంపుదల కోసం 2.1 కోట్ల డాలర్ల నిధులు అందినట్టు ట్రంప్ చెబుతున్నారు. ఆయన ఎవరో ఒకరిని ఎన్నికయ్యేలా చేసేందుకోసం ఈ నిధులు ఉద్దేశించాయంటూ ట్రంప్ ఈ వాదనను మరింత ముందుకు తీసుకువెళ్లారు. దీని కొనసాగింపుగా మరో ముఖాముఖిలో 'ఓటింగ్ శాతం పెంపుదల కోసం ఈ నిధి భారతదేశంలోని తన స్నేహితుడు మోడీకి చేరింద'ని ఆయన వ్యాఖ్యానించారు.ఈ ప్రకటనలను తీవ్రంగా పరిశీలించవలసిన అవసరముంది. వీటిపై లోతుగా దర్యాప్తు చేయాలి. నిజమని తేలేట్టయితే గనక ఇది మన దేశ ప్రజాస్వామ్య ప్రక్రియలో విదేశీ శక్తుల ప్రత్యక్ష జోక్యం తప్ప మరొకటి కాబోదు. కనుక ఈ డబ్బు నిజంగా ఏ ప్రయోజనాల కోసం ఎవరికి చేరింది, తెలుసుకునే హక్కు మనకుంది.

లోతైన కారణాలివే

యు.ఎస్.ఎయిడ్ అనేది ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా అవసరమైన దేశాలకు, సమాజాలకు సహాయం అందజేసే అమాయకమైన సంస్థ ఏమీ కాదు. అమెరికా విదేశాంగ శాఖ వ్యవహారాల కొనసాగింపుగానే అది పనిచేస్తుంది. దాని దుందుడుకు విదేశాంగ విధాన ప్రయోజ నాలను ముందుకు తీసుకుపోవడానికే పనిచేస్తుంది. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో నాటి సోవియట్ యూనియన్ ప్రభావాన్ని వెనక్కు కొట్టడానికే జాన్ ఎఫ్ కెనడీ యు.ఎస్.ఎయిడ్ నెలకొల్పారు. అప్పటి నుంచి ఆయా దేశాలలో ప్రభుత్వాల మార్పులోనూ అమెరికా కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడి సోషలిస్టు ఉద్యమాలను అణచివేయడంలోనూ అది ముఖ్య పాత్ర వహించింది. ఇటీవల అంటే 2023లో కూడా మెక్సికో మాజీ అధ్యక్షుడు ఆంద్రూ మాన్యుయేల్ లోపెజ్ ఒబ్రడార్ తన దేశ అంతర్గత వ్యవహారాలలో అమెరికా జోక్యాన్ని ఖండించారు. తన ప్రభుత్వానికి వ్యతిరేకమై గ్రూపులకు యు.ఎస్.ఎయిడ్ నిధులు నిలిపేయాలని డిమాండ్ చేశారు. 2014లో యు.ఎస్.ఎయిడ్ క్యూబన్ ట్విటర్ వేదికగా జున్‌జునే అన్న ప్లాట్‌ఫాంను ఏర్పాటు చేసి సోషలిస్టు క్యూబాలో అశాంతి, అస్థిరత సృష్టించేందుకు ప్రయత్నించింది. అమెరికా ప్రయోజనలకు ముప్పుగా పరిగణించే ప్రభుత్వాలను మార్చివేయడానికి తామిచ్చే సహాయాన్ని సాధనంగా వాడటమనేది కొత్త లక్షణమేమీ కాదు. భారత దేశానికి ఈ విషయంలో మినహాయింపు కూడా లేదు. కేరళలో ఎన్నికైన తొలి కమ్యూనిస్టు ప్రభు త్వాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ పార్టీ ఈ సహాయాన్ని ఎలా వినియోగించిందో సాక్ష్యాధారాలతో సహా బయటపడింది.

కమ్యూనిస్టులపై రెండుసార్లు కుట్ర!

1957-59 మధ్య అంటే కేరళలో ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ నాయకత్వాన కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిన సమయంలో భారతదేశంలో పనిచేసిన అమెరికా మాజీ రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్ ఒక ఇంటర్వ్యూలో ఆ విషయాన్ని కుండబద్దలు కొట్టినట్టుగా చెప్పారు."మేము కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక సహాయం చేశామన్నది వాస్తవం' అని ఆయన చెప్పారు. ఆ ప్రభుత్వాన్ని తర్వాత రద్దు చేసిన సంగతి కూడా తెలిసిందే. బంకర్ వాస్తవాలు బయటపెట్టిన సంచలన ఈ ఇంటర్వ్యూ పాఠం



PEOPLE'S DEMOCRACY

రికార్డులు కొలంబియా విశ్వవిద్యాలయం మౌఖిక చరిత్ర విభాగం ఆర్కైవ్స్‌లో అందుబాటులో వున్నాయి.అదే విధంగా 1973-75 మధ్య భారత దేశంలో పనిచేసిన అమెరికా రాయబారి డేనియల్ పాట్రిక్ మొయిన్‌హాన్ ఇలాంటి మరో ఒప్పుకోలు ప్రకటన చేశారు. ప్రమాదకర శాంతి (డేంజరస్ పీస్) అనే తన పుస్తకంలో మోయిన్‌హాన్ కమ్యూనిస్టుల పట్టును ఎదుర్కోవడం కోసం కాంగ్రెస్ పార్టీకి అమెరికా రెండు సందర్భాల్లో ఒకసారి కేరళలో మరోసారి పశ్చిమ బెంగాల్‌లో నిధులు సమకూర్చిందని వెల్లడించారు. భారత దేశ అంతర్గత రాజకీయ వ్యవహారాల్లో అమెరికా చాలా చురుకైన పాత్ర పోషించిందనీ, గట్టిగా జోక్యం చేసుకుందనీ అమె రికా రాయబారులు స్వయంగా ఒప్పుకున్న ఈ రెండు సందర్భాలు సుస్పష్టం చేస్తున్నాయి. ప్రజాస్వామికంగా ఎన్నికైన కమ్యూనిస్టు ప్రభుత్వాలను కూలదోసేందుకు ఆ విధంగా అమెరికా జోక్యం చేసుకుందని అర్థమవుతుంది.

రెండు పార్టీలకూ ఆమోదమే!

కనుక కాంగ్రెస్, బీజేపీ (లేదా దాని పూర్వ రూపమైన జనసంఘ్)లకు విదేశీ జోక్యాన్ని ఆహ్వానించే విషయంలో ఎలాంటి అభ్యంతరం లేదనే వాస్తవాన్ని బట్టి చూస్తే దేశ సార్వభౌమత్వం పట్ల ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల వారి నిబద్ధత ఏపాటిదో లేక నిబద్ధతా లేమి ఎంతటిదో కళ్లకు కడుతుంది.ఈ నేపథ్యంలో చూసినప్పుడు భారత దేశంలో ఓటింగు శాతం పెంపు కోసం 2.1 కోట్ల డాలర్ల చెల్లింపులు చేసినట్టు అమెరికా అధ్యక్షుడు వెల్లడించిన అంశం చాలా తీవ్రంగా తీసుకోవలసి వుంటుంది. దీన్ని విస్మరించడం లేదా తోసిపారేయడం కుదిరేది కాదు. అసలు అది దేనిగురించోనన్నట్లు మాట్లాడుతూ బీజేపీ లేదా కాంగ్రెస్‌లు దాన్ని కప్పిపుచ్చడం జరగనివ్వకూడదు. ట్రంప్ ప్రభుత్వ వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయనీ ప్రభుత్వం దానిపై పరిశీలన జరుపుతున్నదనీ విదేశాంగ మంత్రి ప్రకటించారు. అంతకు మించి అసలు ఈ చెబుతున్న వాటిలో ఏమైనా నిజముందా లేదా అనేదానిపై మంత్రి పూర్తి మౌనమే వహించారు. కొన్ని మీడియా సంస్థలైతే ఈ నిధులు ఇండియా కోసం కాదనీ బంగ్లాదేశ్ కోసం ఉద్దేశించినవనీ వార్తలు ఇచ్చాయి. ట్రంప్ ఢాకాను ఢిల్లీ అని పొరబడి వుం డొచ్చని చెప్పాయి. ఈ రకమైన వివరణ ఆశ్చర్యకరంగా వుండొచ్చు. ఏమైనా భారత దేశ వ్యవహారాల్లో యు.ఎస్.ఎయిడ్ జోక్యందారీ కార్యకలా పాలేమిటన్న దానిపై స్పష్టమైన పారదర్శకమైన వివరాలు సమకూర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపైనే వుంటుంది.

ఆర్థికశాఖ మౌనముద్ర

ట్రంప్ చెప్పిన విషయాలపై ఆర్థిక శాఖ కూడా మౌన ముద్ర దాల్చింది. 2023-24లో ఏడు ప్రాజెక్టులకు గాను యు.ఎస్.ఎయిడ్ ద్వారా 75 కోట్ల డాలర్లు (సుమారు 6,501 కోట్ల రూపాయలు) చేరినట్టు ఆ శాఖ వార్షిక నివేదిక పేర్కొంది. నీటి సరఫరా, పారిశుధ్యం వంటి పథకాలు వీటిలో వున్నాయి. అయితే ఈ 2.1 కోట్ల డాలర్ల గురించి మాత్రం ఆ నివేదిక ప్రస్తావించలేదు. ప్రభుత్వ నివేదికలు చెప్పే ప్రకారం యు.ఎస్.ఎయిడ్ ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకూ భారత దేశంలోని వివిధ రంగాల్లో 555 ప్రాజెక్టులకు లక్షన్నర కోట్ల రూపాయల నిధులు సమకూర్చింది. వరసుగా వచ్చిన అన్ని ప్రభుత్వాలు ఏ పార్టీకి చెందినవనే దాంతో నిమిత్తం లేకుండా యు.ఎస్.ఎయిడ్ నిధులను ఉపయోగించుకున్నాయి.

అన్నీ తేల్చాల్సిందే

ఇదిలా వుంటే బీజేపీ ప్రభుత్వం విదేశీ నిధుల (నియంత్రణ) చట్టాన్ని ఆయుధంగా మార్చుకుని వివిధ పరిశోధనా సంస్థలకూ, స్వచ్ఛ ంద సంస్థలు (ఎన్‌జివో)లకూ నిధులు రాకుండా అడ్డుకున్నది. అదే సమయంలో ఆరెస్సెస్ దాని భావజాలంతో ముడిపడిన ఇతర సంస్థలు మాత్రం నిరాటంకంగా నిధులు తెచ్చుకోవడానికి అనుమతినిచ్చింది. ఈ పచ్చి ద్వంద్వ ప్రమాణాలు బీజేపీ బూటకత్వాన్ని బట్టబయలు చేశాయి.మెజారిటీ మతతత్వ భావజాల ఎజెండాను ముందకు తీసుకుపోవడానికి గాను విదేశీ నిధులు వినియోగించే విషయంలో దానికి పెద్ద పట్టింపు లేదని కూడా తేటతెల్లం చేస్తున్నాయి. యు.ఎస్.ఎయిడ్ నిధుల పూర్తి వివరాలు, ఆ ప్రాజెక్టుల స్వభావం, భారతదేశ అంత ర్గత వ్యవహారాల్లో దాని చొరబాటు తప్పక బయటికి తేవాలి. తన వ్యాపార ప్రయోజనాలు నెరవేర్చు కోవడం కోసం ప్రభుత్వ విధానాలను అమెరికా ఏ విధంగా ప్రభావితం చేసిందో తెలుసుకోవలసిన హక్కు భారతీయులకు ఉంది. అంతకన్నా ముఖ్యంగా యు.ఎస్.ఎయిడ్ ద్వారా అమెరికా రాజకీయ ప్రభావం ఏ మేరకు నడించిందో తెలుసుకోవలసిన హక్కు మనకుంది. దేశ సమైక్యత, సార్వభౌమత్వాల పరిరక్షణకు సంబంధించి ప్రభుత్వం తన స్వచ్ఛతను నిరూపించుకోవడం అవసరం.

('పీపుల్స్ డెమోక్రసీ' ఫిబ్రవరి 26 సంపాదకీయం) ■

పుస్తకం చరిత్రకు ప్రామాణికం

- నాగర్‌కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాస్‌యాదవ్
- నవతెలంగాణ పుస్తక ప్రదర్శనశాల ప్రారంభం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎంత ఆధునిక టెక్నాలజీ వచ్చినా సోషల్ మీడియా ఎంత ప్రభావితం చేసినా చరిత్రలో ప్రామాణికంగా నిలిచేది పుస్తకమే అని నాగర్‌కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం దగ్గర బుధవారం 'నవతెలంగాణ' పబ్లిషింగ్ హౌస్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుస్తక పఠనంపై స్పందించాలి.. చరిత్ర, దాని అవశేషాలు మానవ సంస్కృతి వంటివి తెలుసుకోవాలంటే పుస్తక పఠనం అత్యంత ప్రామాణికం అని చెప్పారు. భారతదేశం లిఖిత రాజ్యాంగం ప్రపంచంలోనే ఉన్నతమైనదని అనేకమంది ప్రశంసించారని అన్నారు. శాసనాలు, నిబంధనలు, చట్టాలు తదితర అంశాలను తెలుసుకోవాలంటే పుస్తకమే పూర్తి సమాచారాన్ని చేకూర్చి పెడుతుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా కాళోజి రాసిన 'నా గొడవ' పుస్తకం తెలంగాణ ఉద్యమాన్ని ప్రజలకు మరింత చేరువ చేసిందన్నారు. పుస్తక పఠనం ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దడమే కాక.. అనేక పోటీ పరీక్షలకు సమాయత్తం అయ్యేలా ఉపయోగపడుతుందని తెలిపారు. పుస్తకంపై ప్రజల ఆదరణ కోల్పోతున్న సమయంలో నవతెలంగాణ పబ్లిసింగ్ వారు ప్రదర్శనశాల ఏర్పాటు చేయడం స్వాగతించాల్సిన విషయం అన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ.. జీవిత సమస్యలకు పరిష్కారం చూపేది పుస్తకం అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే విధానాలు, వాటి వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడానికి పుస్తకాలు ఉపయోగపడతాయన్నారు. ముఖ్యంగా భావజాల వ్యాప్తి పెంపుదల కోసం, కార్మికుల చైతన్యం కోసం.. మేధావులు, రచయితలు రాసే పుస్తకాలు జీవిత ప్రామాణికంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ జనరల్ మేనేజర్ వాసు, మహబూబ్‌నగర్ రీజియన్ మేనేజర్ కార్తీక్, ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత, రచయితలు వనపట్ల సుబ్బయ్య, ముచ్చర్ల దినకర్, కాశన్న, వహీద్ ఖాన్, నాయకులు యాదయ్య, అశోక్, నవతెలంగాణ డెస్క్ ఇన్‌చార్జి భాస్కర్, ఉమ్మడి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏ.పరిపూర్ణం, బుక్‌హౌజ్ బాధ్యులు సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వీరేశంకు సైబర్ నేరగాళ్ల బెదిరింపు

- పోలీసులకు ఫిర్యాదు

నవ తెలంగాణ -నకిరేకల్

నల్లగొండ జిల్లా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు సైబర్ నేరగాళ్లు న్యూడ్ వీడియో కాల్ చేసి డబ్బులు ఇవ్వాలని బెదిరించడం కలకలం సృష్టించింది. మంగళవారం రాత్రి క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే తన అనుచరులతో మాట్లాడుతుండగా సైబర్ నేరగాళ్లు వీడియో కాల్ చేశారు. దీంతో ఆయన కాల్ లిఫ్ట్ చేయడంతో అవతలి వ్యక్తి నగ్నంగా కనిపిస్తూ కాల్ మాట్లాడాడు. ఈ క్రమంలో కేటుగాళ్లు ఫోన్ స్క్రీన్ రికార్డు చేశారు. అనంతరం ఆ వీడియోను ఆయనకే పంపించారు. వీడియో విషయమై బెదిరింపులకు గురిచేస్తూ డబ్బులు డిమాండ్ చేశారు. ఆయన స్పందించకపోవడంతో ఆ వీడియోను కొందరు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు పంపారు. అభిమానులంతా ఎమ్మెల్యే వీరేశంకు ఫోన్ చేయడంతో అప్రమత్తమైన ఎమ్మెల్యే బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫోన్ కాల్ వచ్చిన నెంబర్‌ను బ్లాక్ చేయించారు. మధ్యప్రదేశ్ నుంచి ఈ వీడియో కాల్ వచ్చినట్టుగా పోలీసులు గుర్తించారు.

ఇంద్ర లగ్జరీ బస్సు పల్టీ | తప్పిన పెనుప్రమాదం

నవతెలంగాణ-కొణిజర్ల

ఆర్టీసీ ఇంద్ర లగ్జరీ బస్సు బుధవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ఘటన ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం తనికెళ్ల సమీపంలో రాష్ట్రీయ ప్రధాన రహదారి పక్కన జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సత్తుపల్లి డిపోకు చెందిన ఇంద్ర సూపర్ లగ్జరీ బస్సు హైదరాబాద్ నుంచి వస్తుండగా.. ముందుగా వెళ్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. బస్సులో మొత్తం 12 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. 108 ద్వారా ఖమ్మం తరలించి చికిత్స అందించారు. బస్సు ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ట్రంప్‌నకు సుప్రీంకోర్టు షాక్

- యూఎస్‌ఎయిడ్ ఆదేశాలపై స్టే
- ట్రయల్ కోర్టు తీర్పును సమర్థించిన ఆ దేశ సర్వోన్నత న్యాయస్థానం

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌నకు ఆ దేశ సుప్రీంకోర్టు నుంచి షాక్ తగిలింది. అంతర్జాతీయ అభివృద్ధి కార్యక్రమాలకు యూఎస్‌ఎయిడ్ సంస్థ ద్వారా అందుతున్న నిధులను అమెరికా ప్రభుత్వం స్తంభింపజేసిన విషయం విదితమే. తాజాగా ఈ కేసులో ట్రంప్ ఇచ్చిన ఆదేశాలపై స్టే విధిస్తూ ఇటీవల ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. అయితే, దీనిపై ఎటువంటి తుది తీర్పు ఇవ్వనప్పటికీ.. నిధుల విడుదల అంశానికి సంబంధించి ట్రయల్ కోర్టులోనే తేల్చుకోవాలని వైట్‌హౌస్‌కు సూచించింది.యూఎస్‌ఎయిడ్ నిధులను స్తంభింపజేసే ఆదేశంపై ఫెడరల్ జడ్జి అమీర్ అలీ ఇటీవల తాత్కాలికంగా స్టే ఇచ్చారు. తన ఉత్తర్వును అమలు చేస్తున్నదీ లేనిదీ ఐదు రోజుల్లో తెలపాలని ట్రంప్ సర్కారును ఆదేశించారు. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ ట్రంప్ యంత్రాంగం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. విచారించిన సుప్రీం ధర్మాసనం.. జడ్జి అమీర్ అలీ ఇచ్చిన ఉత్తర్వులను 5-4 మెజార్టీతో సమర్థించింది.యూఎస్‌ఎయిడ్ సంస్థ ద్వారా అందుతున్న నిధులకు అమెరికా కాంగ్రెస్ ఆమోదం తెలిపినప్పుడు ప్రభుత్వం దాన్ని ఎలా నిలిపేయగలదని ఫెడరల్ జడ్జి అమీర్ అలీ ప్రశ్నించారు. యూఎస్‌ఎయిడ్ కింద విదేశాలకు ఆహారాన్ని పంపే అమెరికన్ రైతులు, సంస్థ తరఫున సరకులు సేకరించి, రవాణా చేసి, బట్వాడా చేసే కాంట్రాక్టర్లు, యూఎస్‌ఎయిడ్ సిబ్బంది సహా అందరూ నష్టపోతున్నారని వ్యాఖ్యానించారు. తాను ఇచ్చిన స్టే ఉత్తర్వులు అమలు చేసినట్టు ఆధారాలు చూపించేందుకు ఒక గడువు విధించినప్పటికీ.. అది ఇప్పటికే ముగిసిపోయింది. తాజాగా సుప్రీంకోర్టు నిర్ణయంతో ఈ వ్యవహారం మళ్లీ దిగువ కోర్టులకు రానున్నది. దీంతో ట్రంప్ సర్కారు నిర్ణయంపై అమెరికాలోనే గాక అంతర్జాతీయంగానూ ఆసక్తి నెలకొన్నది.

జనాభా ప్రాతిపదికన లోక్‌సభ స్థానాల డీలిమిటేషన్‌తో

దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం

- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జనాభా ప్రాతిపదికన ఎంపీ స్థానాల నిర్ణయం తీసుకుంటే దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరగడం ఖాయమని మాజీ ఎంపీ, బీఆర్ఎస్ నేత బోయినపల్లి వినోద్ కుమార్ విమర్శించారు. ఇలా చేస్తే కేవలం జనాభా నియంత్రణ పాటించని ఉత్తరాది రాష్ట్రాలు లాభపడతాయని చెప్పారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న ఎంపీ స్థానాల విధానాన్నే కొనసాగించాలని వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనల మేరకు కుటుంబ నియంత్రణ పాటించినందునే దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా సంఖ్య తక్కువగా ఉందని వినోద్ కుమార్ తెలిపారు. 1971 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకుని లోక్‌సభ స్థానాలను నిర్ణయించారనీ, ఇక ముందు కూడా ఇదే పద్ధతి కొనసాగించాలనీ, అవసరమైతే అందుకు రాజ్యాంగాన్ని సవరించాలని వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.

ఇష్టారాజ్యం

విధుల్లో నుంచి మీ సేవా డీఎంల తొలగింపు, బదిలీలు

చక్రం తిప్పిన టీజీటీఎస్, టీఎస్ ఆన్‌లైన్ కీలక బాధ్యులు

నచ్చిన వాళ్లను ఇష్టమున్న చోటికి.. నచ్చని వాళ్లని దూరంగా బదిలీ

సిద్దిపేట జిల్లా లో ప్రతిపక్ష నేత సిఫారసు

తొలగించిన వారిలో 40 ఏండ్ల వయస్సు పైబడిన వారే

జిల్లా మేనేజర్ల తొలగింపు, బదిలీలపై విచారణ జరపాలి : డీవైఎఫ్ఐ



సాంకేతికత ద్వారా సులభతరం చేయ బడిన స్మార్ట్ పౌర-కేంద్రీకృత, నైతిక, సమర్థవంతమైన పాలనను అందించడమే మీసేవా లక్ష్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2011 నవంబర్4న చిత్తూరు జిల్లాలో ప్రారంభించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా కేంద్ర, రాష్ట్ర సేవలతో పాటు ప్రజా ప్రయోజన పత్రాల జారీ వంటి సేవల్ని మీసేవా కేంద్రాల ద్వారా అందిస్తు న్నారు. ఈ కేంద్రాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సేవలతో పాటు ప్రజలకు అనేక పౌర సేవలందుతున్నాయి. వీటి నిర్వహణ ను పర్యవేక్షించేందుకు ఈడీఎం (ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్) డీఎం (డిస్ట్రిక్ట్ మేనేజర్)ను నియమించారు. విద్యార్హతలు, అను భవాన్ని బట్టి కాంట్రాక్టు పద్ధతిలో నియామకాలు జరిగాయి. అయితే ఇటీవల రాష్ట్రంలో 12 జిల్లాల్లో పని చేస్తున్న డీఎంలను విధుల్లోంచి తొలగిం చారు. మిగతా వాళ్లను సైతం ఇష్టానుసారంగా బదిలీ చేయడంతో తీవ్రంగా నష్టపోయారు. టీజీటీఎస్, టీఎస్ ఆన్‌లైన్‌లో కీలకమైన బాధ్యులు తమకు నచ్చినట్టుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఇన్నాండ్లు సేవ చేసినోళ్లను రోడ్డున పడేసిన టీజీటీఎస్

రాష్ట్రంలో ప్రజలకు ఆన్‌లైన్ పద్ధతిలో వివిధ రకాల పౌర సేవల్ని అందించేందుకు మీ సేవా కేంద్రాలు పనిచేస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 4758 మీ సేవా ఫ్రాంచైజీ కేంద్రాలు పనిచేస్తున్నాయి. వీటి ద్వారా 33 జిల్లాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సేవలతో పాటు ఇతర పౌర సేవలందుతున్నాయి. వ్యవసాయానికి సంబంధించి రుణాలు, రైతు బంధు, భరోసా, భూ క్రయవిక్రయాల దరఖాస్తులు, భర్త్, డెత్, నివాస, కుల, ఆదాయ, గ్యాప్ సర్టిఫికెట్స్, వివిధ సంక్షేమ పథకాలకు దరఖాస్తులు, చాలన్లు, బిల్లుల చెల్లింపు వంటి అనేక రకాల సేవలందిస్తున్నారు. మీ సేవా కేంద్రాల నిర్వహణలో తలెత్తే సాంకేతిక సమస్యలు, మరమ్మతులు, అధిక ధరల వసూళ్లను అరికట్టడం కోసం మీసేవా కేంద్రాల పర్యవేక్షణ కోసం డిస్ట్రిక్ట్ మేనేజర్లను నియమించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లోనూ ఒక్కో జిల్లాకు ఒక డీఎం పనిచేస్తున్నారు. 2017, 2018లో రాష్ట్రంలో పలువురు విద్యార్హతలు, అనుభవం, ఇంటర్వ్యూలో సాధించిన మార్కుల ఆధారంగా డిస్ట్రిక్ట్ మేనేజర్లను టీజీటీఎస్ ద్వారా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించారు.

ఖర్చు పేర 12 మంది డీఎంల తొలగింపు

మీ సేవా కేంద్రాల నిర్వహణ, పర్యవేక్షణ కోసం టీజీటీఎస్ డిస్ట్రిక్ట్ మేనేజర్లను అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించింది. వారిని టీఎస్ ఆన్‌లైన్‌కు అప్పజెప్పింది. టీఎస్ ఆన్‌లైన్ సంస్థ రాష్ట్రంలోని డిస్ట్రిక్ట్ మేనేజర్లను కోర్ ఇంటిగ్రా, క్యూస్ అనే ఏజెన్సీలకు అప్పజెప్పి పని చేయిస్తోంది. మీసేవా కేంద్రాల పర్యవేక్షణలో డీఎంల పాత్ర ఎంతో కీలకంగా ఉంది. ఒక్కో జిల్లా మేనేజర్‌కు నెలకు రూ.3500 వేతనాన్ని ప్రభుత్వం చెల్లిస్తుంది. అయితే అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ మాత్రం డీఎంలకు కేవలం రూ.20 వేలు మాత్రమే చెల్లిస్తుంది. రాష్ట్రంలో ఉన్న డిస్ట్రిక్ట్ మేనేజర్లకు ఖర్చు అధికంగా అవుతుందన్న నెపంతో టీజీటీఎస్ పలువురు డీఎంలను తొలగించాలని నిర్ణయించింది. రాష్ట్రంలో ఉన్న 33 జిల్లాల్లో 33 మంది డీఎంలు పనిచేస్తున్నారు. వీరిలో 12 మందిని తొలగించి ఆయా జిల్లాలను పక్క జిల్లాలకు అటాచ్ చేశారు. రాష్ట్రంలో 21 జిల్లాలకే మేనేజర్లు మిగలడంతో మీ సేవా కేంద్రాలు తక్కువగా ఉన్న జిల్లాలను వారికి కేటాయించారు. అందులో కరీంనగర్, మెదక్, రంగారెడ్డి, వనపర్తి, భద్రాద్రి కొత్తగూడెం, ఆసిఫాబాద్, హైదరాబాద్, జనగాం, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల్, ములుగు, ఆదిలాబాద్ జిల్లాల్ని పక్క జిల్లాలకు అలాట్ చేసి అక్కడ పనిచేస్తున్న కొందర్ని ఇతర జిల్లాలకు కేటాయించారు. రాష్ట్రంలో 12 మంది డీఎంలను టీజీటీఎస్ తొలగించడంతో వారంతా వీధిన పడ్డారు. 40 ఏండ్ల వయసు పైబడిన వారు కావడంతో మరో ఉపాధి లభించే పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బదిలీల్లోనూ ఇష్టానుసారం

మీ సేవా డిస్ట్రిక్ట్ మేనేజర్ల బదిలీ ప్రక్రియలో నిబంధనలు పాటించలేదన్న ఆరోపణలున్నాయి. డిస్ట్రిక్ట్ మేనేజర్ల అనుభవం, సీనియార్టీ, అతను పనిచేస్తున్న జిల్లాల్లోని మీసేవా కేంద్రాల సంఖ్యను బట్టి బదిలీ చేయాలి. అయితే ఇటీవల జరిగిన బదిలీల్లో మాత్రం నిబంధనలన్నీ పక్కన బెట్టినట్టు చెబుతున్నారు. టీజీటీఎస్ మీసేవా ప్రాజెక్టులోని ఇద్దరు ఉద్యోగులు, టీఎస్ ఆన్‌లైన్‌కి సంబంధించిన ఒక టీం లీడర్ తమకు నచ్చిన వాళ్లకు మంచి ప్రాంతాలకు బదిలీ చేసినట్టు విమర్శలున్నాయి. ఉదాహరణకు సిద్దిపేట జిల్లాలో పని చేస్తున్న జిల్లా మేనేజర్ పరిధిలో 192 మీసేవా కేంద్రాలున్నాయి. అనుభవం, సీనియార్టీ ఉంది. పక్కనే ఉన్న మెదక్ జిల్లాలో కేవలం 54 మీ సేవా కేంద్రాలే ఉన్నాయి. అందులో అక్కడ పనిచేసిన మేనేజర్ జూనియర్‌గా ఉన్నాడు. అయినా అనుభవం, సీనియార్టీ, మీ సేవా కేంద్రాలు ఎక్కువ ఉన్న సిద్దిపేట మేనేజర్‌ను మాత్రం అక్కడి నుంచి రంగారెడ్డి జిల్లాకు బదిలీ చేశారు. మీ సేవా కేంద్రాలు తక్కువ ఉన్నా జూనియర్ అయినా సరే మెదక్ మేనేజర్‌కు మాత్రం సిద్దిపేట మేనేజర్‌గా బదిలీ చేశారు. మెదక్ జిల్లాను సిరిసిల్ల మేనేజర్‌కు కేటాయించారు. అదే విధంగా ఇతర మేనేజర్ల విషయంలోనూ ఇష్టానుసారంగా బదిలీ చేసినట్టు ఆరోపణలున్నాయి. సిద్దిపేట విషయంలో ప్రతిపక్ష నాయకుని సిఫారసు మేరకు టీజీటీఎస్‌లో ఉన్న వాళ్లు తమకు నచ్చిన వాళ్లకు అనుకూలంగా బదిలీ చేసినట్టు విమర్శలున్నాయి.

మీసేవా మేనేజర్ల బదిలీలపై విచారణ జరపాలి

మీ సేవా కేంద్రాల పర్యవేక్షణలో విధులు నిర్వహిస్తున్న ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్లు, డిస్ట్రిక్ట్ మేనేజర్ల బదిలీలు, తొలగింపులో అవినీతి జరిగినట్టు ఆరోపణలున్నాయి. వీరిలో కొందరు ఉద్యోగులు, రాజకీయ నాయకులు చక్రం తిప్పినట్టు తెలుస్తోంది. ఇష్టానుసారంగా బదిలీ చేయడం, తొలగించడం వల్ల అనేక కుటుంబాలు వీధిన పడతాయి. వీటిపై ప్రభుత్వం జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరపాలి. అన్యాయానికి గురైన వాళ్లకు ప్రభుత్వం న్యాయం చేకూర్చాలి. తప్పిదాలు జరిగినట్టు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

- అనిల్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, సంగారెడ్డి

అగ్గి పెట్టెలో చీర

- అబ్బురపడిన రాష్ట్రపతి ముర్ము
- సిరిసిల్ల నేతన్న వెల్ది హరిప్రసాద్ ప్రతిభకు ప్రశంస
- "వివిధతా కా అమృత్ మహోత్సవ్" ప్రారంభం
- విరిసిన తెలంగాణ సంస్కృతీ శోభ
- పాల్గొన్న ఏపీ, తెలంగాణ గవర్నర్లు, తెలంగాణ డిప్యూటీ సీఎం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

'అగ్గిపెట్టెలో అమరే చీరను తయారు చేసిన తెలంగాణ చేనేత కార్మికుడి ప్రతిభను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసించారు. చేనేత మగ్గంపై సిరిసిల్ల నేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ సృష్టించిన ఈ అద్భుతాన్ని చూసి ఆమె అభినందించారు. అదే విధంగా చిన్న చేనేత మగ్గంపై ముర్ము చిత్రాన్ని నేసిన అతడి ప్రతిభను మెచ్చుకున్నారు. దక్షిణాది రాష్ట్రాల కళలు, చేనేత-హస్తకళలు, ఆహార పదార్థాలు, సంస్కృతిని చాటేలా ఎంజాయ్ ది బెస్ట్ ఆఫ్ సౌతిండియా పేరిట రాష్ట్రపతి భవన్ "వివిధతా కా అమృత్ మహోత్సవ్" కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. రాష్ట్రపతి భవన్‌లోని అమృత్ ఉద్యాన్‌లో నేటి నుంచి నాలుగు రోజుల పాటు (6వ తేదీ నుంచి 9 వరకు) జరగనున్న ఈ సాంస్కృతిక ఉత్సవాన్ని బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎంలు మల్లు భట్టి విక్రమార్క, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌లు పాల్గొన్నారు. అలాగే దక్షిణాది రాష్ట్రాల గవర్నర్లు, సంబంధిత మంత్రులు హాజరయ్యారు. ఈ



సందర్భంగా తెలంగాణ పెవిలియన్‌కు విచ్చేసిన రాష్ట్రపతిని గవర్నర్, డిప్యూటీ సీఎం సాదరంగా ఆహ్వానించి తెలంగాణ చేనేత కళాకారుల నైపుణ్యాన్ని, చేతివృత్తుల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ప్రదర్శించిన "గుస్సాడి" నృత్యం చూపరులను ఆకట్టుకుంటోంది.

దేశంలోని సాంస్కృతిక , భాషా, సంప్రదాయ వైవిధ్యాన్ని తెలిపే "భిన్నత్వంలో ఏకత్వం" అనే స్ఫూర్తిని చాటి చెప్పటమే లక్ష్యంగా, దక్షిణాది రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలను చాటే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సాంస్కృతిక ఉత్సవంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు పెవిలియన్ ఏర్పాటు చేశాయి. ఇందులో రాష్ట్రానికి చెందిన పద్మశ్రీ పురస్కార గ్రహీతలు గజం అంజయ్య, గజం గోవర్ధన్‌లతో సహా 20 మంది వివిధ ప్రాంతాల ప్రముఖ చేనేత కార్మికులు, 20 మంది హస్తకళా నిపుణులు స్టాల్స్ ఏర్పాటు చేశారు. అలాగే ముగ్గురు హస్తకళా నిపుణులు స్వయంగా ఆయా వస్తువుల తయారీ పద్ధతిని అతిథులకు చూపించనున్నారు. మరోవైపు తెలంగాణ రుచులతో కూడిన ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. అదే విధంగా అతిథులను అలరించడానికి రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ కళా రూపాలైన ఒగ్గు డోలు, పేరిణి, గుస్సాడీ ప్రదర్శనలు నిర్వహించనున్నారు.

క్యాంటిన్ లక్ష్మికి జర్నలిస్టుల ఆర్థిక సాయం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని సచివాలయ క్యాంటిన్‌లో పని చేస్తున్న లక్ష్మి భర్త ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆ నిరుపేద కుటుంబానికి సెక్రటేరియట్ బీట్ రిపోర్టర్లు బాసటగా నిలిచారు. బుధవారం అక్కడి మీడియా సెంటర్‌లో ఆమెకు వారు రూ.41వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. జర్నలిస్టులతోపాటు మరికొంత మంది కూడా తమ సాయాన్ని ప్రకటించారు. జర్నలిస్టులు రవి, సత్యనారాయణ, కొండల్ గౌడ్, కలుకూరి రాములు, సూర్యప్రకాశ్, నర్సింగరావు, యాకస్వామి, శేఖర్ తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

స్థానిక సంస్థల్లో వికలాంగుల ప్రాతినిధ్యం కోసం చట్టం చేయాలి

- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అడివయ్య
- లక్ష సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభం

నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అడివయ్య డిమాండ్ చేశారు. దశలవారీ ఉద్యమంలో భాగంగా బుధవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో లక్ష సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, మండల, జిలా పరిషత్‌లలో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి వీలుగా ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకుగాను మార్చి 1 నుంచి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపట్టినట్టు తెలిపారు. రాష్ట్రంలో 23.02 శాతంగా 43.02 లక్షల మంది వికలాంగులున్నారని చెప్పారు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి ప్రత్యేక చట్టాలు చేసి అమలు చేస్తున్నాయని గుర్తు చేశారు. స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేస్తే గ్రామ పంచాయతీలలో



25,538 మందికి, మున్సిపాలిటీలలో 260 మందికి, మున్సిపల్ కార్పొరేషన్లలో 26 మందికి, మండల ప్రజా పరిషత్‌లలో 1080 మందికి, జిల్లా పరిషత్‌లలో 64 మందికి రాజకీయ అవకాశాలు లభిస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల్లో వికలాంగులకు (నామినేట్) ప్రాతినిధ్యం కల్పిస్తూ అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేసి అమలు చేయాలని కోరారు. సంతకాల సేకరణ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ సాయమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు జయలక్ష్మి, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యం.బస్వరాజు, కార్యదర్శి కె..నర్సింహులు, నాయకులు రాజ్ కుమార్, రాంచందర్, సత్యనారాయణ, శంకర్, కృపవరం, శోభమ్మా, బిస్మిల్లా తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో అందని ద్రాక్షలా సీపీఎస్

- రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎస్.. ఓయూలో మాత్రం ఎల్ఐసీ లింక్డ్ పింఛన్
- ఆదిలోనే నూతన జేఏల ఆశలపై నీళ్లు
- సీపీఎస్ అమలుకు నూతన జూనియర్ అసిస్టెంట్ల పట్టు
- కొన్నేండ్ల నుంచి పోరాడుతున్న ఓయూ బోధన, బోధనేతర ఉద్యోగులు

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులకు సీపీఎస్ పద్ధతిలో పింఛన్ స్కీమ్ అమల్లో ఉంటే.. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో మాత్రం ఎల్ఐసీ లింకుడ్ పింఛన్ అమల్లో ఉంది. దీనిపై ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. తమతోపాటు వివిధ శాఖల్లో పని చేస్తున్న వారికి సీపీఎస్.. వర్సిటీలో తమకేమో ఎల్ఐసీ లింకుడ్ పింఛన్ ఇవ్వడమేంటని



ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత డిసెంబర్ మాసంలో వర్సిటీలో నూతనంగా సుమారు 330 మందికిపైగా జూనియర్ అసిస్టెంట్లు విధుల్లో చేరారు. అయితే, వీరు ఎన్నో ఆశలు, ఆశయాలతో యూనివర్సిటీలోకి అడుగు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎస్ అమలైనా ఓయూలో మాత్రం ఎల్ఐసీ లింకుడ్ పింఛన్ ఉండటంతో వారి ఆశలపై నీళ్లు చల్లినట్టయ్యింది.

రాష్ట్ర ప్రభుత్వం సుమారు 8 వేల మంది ఉద్యోగులను టీజీపీఎస్సీ గ్రూప్ 4 ద్వారా ఎంపిక చేసింది. వీరిలో కొందరు ఓయూలో జాబ్ చేసేందుకు ఆప్షన్ ఎంచుకున్నారు. మరికొందరు రాష్ట్ర ప్రభుత్వంలోని పలు శాఖల్లో విధుల్లో చేరారు. అయితే, ఓయూలో విధుల్లోకి చేరిన జూనియర్ అసిస్టెంట్స్‌కు మాత్రం యూనివర్సిటీలో అమల్లో ఉన్న ఎల్ఐసీ లింకుడ్ పింఛన్ ఇవ్వనున్నట్టు అపాయింట్‌మెంట్ ఆర్డర్లలో జత పరిచారు. ఇది నూతనంగా జాయిన్ అయిన ఉద్యోగులకు తీవ్రంగా నిరాశ కలిగించింది. అందరూ ఒకేసారి టీజీపీఎస్సీ ద్వారా ఎంపికైనా కొందరికి సీపీఎస్.. ఇంకొందరికి ఎల్ఐసీ లింకుడ్ పింఛన్ రావడం విచిత్రంగా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తమతో పాటు నియమితులై వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల మాదిరిగా తమకూ సీపీఎస్ అమలు చేయాలని ఓయూ జూనియర్ అసిస్టెంట్స్ ఇప్పటికే యూనివర్సిటీ ఉన్నతాధికారులు, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ, ఫైనాన్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

వేచి చూస్తున్న ఓయూ ప్రొఫెసర్లు, ఉద్యోగులు..

2001 ఏప్రిల్ నుంచి ఓయూలో నియామకమైన బోధన, బోధనేతర ఉద్యోగులకు ఎల్ఐసీ లింకుడ్ పింఛన్ ఇస్తున్నారు. 2004 సెప్టెంబర్ 1న అప్పటి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ అమలు చేసింది. కానీ ఓయూలో అది అమలుకు నోచుకోలేదు. ఓయూలో ఉద్యోగులు కూడా సీపీఎస్ అమలు చేయాలని కొన్నేండ్లుగా ఉద్యమిస్తూ వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీల్లో సీపీఎస్ అమలు చేస్తూ ఒక్క ఓయూలోనే ఇలా ఉండటంపై ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. పలుమార్లు యూనివర్సిటీ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వానికి సీపీఎస్ అనుమతి కోసం లేఖలు రాసినా ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో వారు నిరాశతో ఉన్నారు.

తెలంగాణ ప్రాజెక్టులకు అనుకూలమని లేఖలు రాయాలి

- రెండు కండ్ల సిద్ధాంతం అని చంద్రబాబు ఏపీ వైపే చూస్తున్నారు
- విశాఖ ఉక్కుకు కేసీఆర్ మద్దతిచ్చారు.
- ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీకి మద్దతివ్వండి : సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-సిద్దిపేట



తెలంగాణ ప్రాజెక్టులను తాను ఎప్పుడూ అడ్డుకోలేదని చెబుతున్న ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు.. గోదావరి జలాలపై తెలంగాణ నిర్మిస్తున్న ప్రాజెక్టులకు అనుకూలమని కేంద్రానికి, సీడబ్ల్యూసీకి లేఖలు రాయాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. గోదావరి జలాలపై నిర్మిస్తున్న సమ్మక్క సాగర్, సీతమ్మ సాగర్, వార్ధా ప్రాజెక్టు, కాళేశ్వరం మూడో టీఎంసీ నిర్మాణాలకు తాము అనుకూలంగా ఉన్నామని, పాలమూరు -ఎత్తిపోతలు, దిండి ఎత్తిపోతలకు, కల్వకుర్తికి 40 టీఎంసీల నీటి కేటాయింపునకు అనుకూలమని చెప్పాలని చంద్రబాబును కోరారు. కానీ, 2018 జూన్ 13న అప్పుడు ఏపీ సీఎంగా ఉన్న చంద్రబాబు నాయుడు కాళేశ్వరం ప్రాజెక్టును ఆపాలని, అనుమతులు నిలిపివేయాలని కేంద్రానికి లేఖ రాసినట్టు గుర్తు చేశారు. 2016 ఏప్రిల్ 24న పాలమూరు, దిండి ఎత్తిపోతల పథకాన్ని నిరసిస్తూ అప్పటి కేంద్ర మంత్రి ఉమాభారతికి స్వయంగా లేఖ రాశారని, అదే సంవత్సరం ఫిబ్రవరి 8న కూడా పాలమూరు, దిండి, కల్వకుర్తి ఎత్తిపోతలకు నిరసనగా లేఖలు రాశారని తెలిపారు. తెలంగాణ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా డజన్ల కొద్దీ లేఖలను చంద్రబాబు నాయుడు కేంద్రానికి పంపించారన్నారు.

బీజేపీ అండతో నీటి దోపిడీ

ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీల నీటిని తీసుకోవాల్సి ఉండగా ఇప్పటివరకు 657 టీఎంసీల నీటిని తీసుకుపోయారని, తెలంగాణకు 314 టీఎంసీల నీటి కేటాయింపులు ఉన్నప్పటికీ 220 టీఎంసీలు మాత్రమే వాడుకున్నట్టు హరీశ్‌రావు తెలిపారు. అక్రమంగా నీటిని తరలించుకు పోవడం వల్ల తెలంగాణలో సాగు, తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత అనేక డీపీఆర్‌ఆర్‌లు వాపస్ వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మన సీఎం రేవంత్ రెడ్డికి వీటి మీద మోడీతో మాట్లాడే దమ్ము, తన గురువు చంద్రబాబుతో మాట్లాడే ధైర్యం లేదన్నారు.

రెండు కండ్ల సిద్ధాంతం ఎక్కడ..?

కేంద్ర ప్రభుత్వం చంద్రబాబు చేతుల్లో ఉండటంతో ఏపీకి బడ్జెట్లో నిధులు తెచ్చుకున్నారని, తెలంగాణకు గుండు సున్నా వచ్చిందని, రెండు కండ్ల సిద్ధాంతం అంటున్న చంద్రబాబు తెలంగాణ కోసం ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు ఉద్యమానికి కేసీఆర్ మద్దతు ఇచ్చారని, ఆదిలాబాద్ సిమెంట్ ఫ్యాక్టరీని తుక్కు కింద అమ్ముతున్నారని, దానిని తెరిపించడానికి చంద్రబాబు మద్దతు ఇవ్వాలని కోరారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే మాట్లాడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు, రైతన్నల కోసం తాము గొంతెత్తి మాట్లాడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

కానరాని కార్మికుల ఆచూకీ



(మొదటిపేజీ తరువాయి)

కదులుతున్నాయి. ఈ సమయంలో రోబోతో పనులు చేయించాలన్న కారణంతో అధికారులు నిపుణులను పిలిపించారు. రోబోలతో సహాయక చర్యల సాధ్యా సాధ్యాలపై సమీక్ష నిర్వహించారు. రెండ్రోజులుగా సొరంగం దగ్గర మంత్రులు కనిపించడం లేదు. మరోవైపు కార్మికుల ఆచూకీ తెలియక తల్లిదండ్రులు, భార్యాపిల్లలు కన్నీరు మున్నీరవుతున్నారు.

బుధవారం ఎస్ఎల్బీసీ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో సహాయక చర్యలను సమీక్షించేందుకు డిజాస్టర్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సహాయక బృందాల పనులను విభాగాల వారీగా విశ్లేషించారు. బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ కల్నల్ పరీక్షిత్ మెహర టన్నెల్ బోరింగ్ మెషిన్ నమూనాతో అధికారులకు టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తూ టన్నెల్ బోరింగ్ మిషన్ చివరి భాగంలోని శిథిలాలను తొలగిస్తున్నాయని, గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ గుర్తించిన సర్ఫేస్ డిస్టర్బెన్స్ ప్రాంతాలలో మట్టితీత పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ఎడమవైపు నుంచి వాటర్ జెట్‌ల ద్వారా బురదను తొలగించే పనులు ముమ్మరంగా జరుగుతున్నా యని తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొంటున్న సహాయక బందాలతోపాటు ఢిల్లీ నుంచి వచ్చిన నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రతినిధుల బృందం, రోబోటిక్ సేవల కోసం హైదరాబాద్‌కు చెందిన ఎన్వీ రోబోటిక్స్ ప్రతినిధుల బృందం టన్నెల్లోకి వెళ్లినట్టు తెలిపారు. టన్నెల్ బోరింగ్ మిషన్‌పై పేరుకుపోయిన మట్టిని తొలగించేం దుకు వాటర్ జెట్‌లను ఉపయోగించుకున్నట్టు.. వాటి పని తీరును అధికారులకు డెమో ద్వారా వివరించారు. కన్వేయర్ బెల్టును పునరుద్ధరిం చామని దానికి సంబంధించిన కమీషనింగ్ పని పూర్తి చేస్తున్నట్టు.. ఆటంకాలను అధిగమిస్తూ సహాయక చర్య లను వేగవంతం చేసినట్టు వివరించారు. టన్నెల్ లోపల వెంటిలేషన్, లైటింగ్ సదుపాయాలను ముందుకు పొడిగించినట్టు తెలిపారు. ముఖ్యంగా అంతర్జాతీయ సాంకేతిక వనరులను ఉపయోగించి కార్మికులను వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నారు.

రెండ్రోజుల్లో సమస్య కొలిక్కి..

కన్వేయర్ బెల్టు సరిగ్గా పని చేస్తే రెండ్రోజుల్లో మట్టిని పూర్తిగా తొలగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. టీబీఎం మిషన్ చివరి వరకు మట్టిని తొలగిస్తే కార్మికుల ఆచూకీ కనిపించే అవకాశం ఉంది. ఇప్పటికే జీపీఆర్ స్కాన్ ద్వారా గుర్తించిన ఆనవాళ్ల వద్ద అతి కష్టం మీద మట్టిని తొలగించి ఆ ప్రాంతాలకు రెస్క్యూ టీమ్‌లు చేరుకున్నాయి. సొరంగం అంతా మట్టిని తొలగించడమేగాక టీబీఎం మిషన్ కింది భాగాన గ్యాస్ కటింగ్‌తో ముక్కలు చేస్తే తప్ప కార్మికుల ఆచూకీ గుర్తించడం కష్టమని తెలుస్తోంది.

అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ మాత్రం ఘటనా స్థలానికి వచ్చి పర్యవేక్షిస్తున్నారు.

ఈ సమావేశంలో ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్డీఆర్ఎఫ్ అధికారి ప్రసన్న, హైడ్రా, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎస్డీఆర్ఎఫ్ అధికారి, ఫైర్ సర్వీసెస్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా లక్నో డైరెక్టర్ అయోధ్య ప్రసాద్ తప్లియాల్, హైదరాబాద్ డైరెక్టర్ శైలేంద్ర కుమార్, దక్షిణ మధ్య రైల్వే డివిజన్ మెకానికల్ ఇంజినీర్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల రోదన..

సొరంగంలో ఇరుక్కున్న కార్మికుల కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారింది. రోజులు గడిచిన కొద్దీ వారి ఆచూకీ తెలియక విలవిల్లాడుతున్నాయి. మాకు తిండి అవసరం లేదు.. మా బిడ్డలను చూపించాలని వేడుకుంటున్నారు. అధికారులు ఎంత వారించే ప్రయత్నం చేసినా వారు వినడం లేదు.

మెడికల్ కాలేజీల నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేయాలి
మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీల నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఉన్నతాధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ కార్యాలయంలో నూతన మెడికల్ కాలేజీల నిర్మాణ పనుల పురోగతిపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.



వచ్చే విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభమయ్యేలా నూతన మెడికల్ కాలేజీలు సిద్ధం కావాలని ఆదేశించారు. మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. ఈ సమావేశంలో వైద్యారోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టీనా, కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆర్వీ కర్ణన్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్, డీఎంఈ డాక్టర్ నరేందర్ కుమార్, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

సీఎంగా రేవంత్‌రెడ్డిని తొలగిస్తే బీజేపీలోకి ఆహ్వానిస్తా
బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఎం పదవి నుంచి తొలగిస్తే రేవంత్‌రెడ్డి చూస్తూ ఊరుకుంటాడా? నిజంగా అదే జరిగితే వ్యక్తిగతంగా కలిసి బీజేపీలోకి ఆహ్వానిస్తానని ఎంపీ ధర్మపురి అర్వింద్ చెప్పారు. కిషన్‌రెడ్డిని తిట్టాడు కాబట్టి పార్టీలోకి తీసుకుంటారా? లేదా? అనే దాన్ని చూడాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నేతలు తనకు మిత్రులేనని చెప్పారు. ఫ్యూచర్ సిటీకి లోటస్ అని పేరు పెడతాడేమో.. అందుకే మోడీని మంచోడని సీఎం పొగుడుతున్నట్టున్నాడన్నారు. అలా పెట్టుకుంటామంటే తప్పకుండా అనుమతిస్తామని చెప్పారు. పసుపుబోర్డుపై విమర్శలు చేస్తున్న కవిత లాంటి అవుట్‌డేటెడ్ నేతల గురించి మాట్లాడనన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రం ఇచ్చేందుకు సిద్ధపడుతున్నా కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నాడని రేవంత్‌రెడ్డి మాట్లాడటాన్ని తప్పుబట్టారు. తెలంగాణకు మోడీ ప్రభుత్వం ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలను ఇచ్చిందని గుర్తుచేశారు. పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలతో మాట్లాడి తన నియోజకవర్గ పరిధిలో జగిత్యాల, నిజామాబాద్‌లలో రెండు నవోదయ విద్యాలయాలు పెట్టించామని నిర్ణయించగా..నిజామాబాద్‌లో ప్రారంభమైందని తెలిపారు. ఆర్మూర్‌లో పెట్టాలని బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి ఒత్తిడి చేస్తే మాట్లాడి ఒప్పించాననీ, అన్నీ ఒకే అనుకున్నాక బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నిజాం షుగర్ ఫ్యాక్టరీ ల్యాండ్ ఇచ్చారని తెలిపారు. ఆ ల్యాండ్ ఇవ్వడాన్ని బట్టి చూస్తే నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరవనట్టేనా? అని ప్రశ్నించారు. సుదర్శన్‌రెడ్డి ఇంతవరకూ లెటర్ హెడ్ కొట్టించుకోలేదనీ, మంత్రి పదవి వచ్చాకే లెటర్ హెడ్ సిద్ధం చేసుకుంటాడంట అని దెప్పిపొడిచారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనా లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నదనీ, దానికి ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనమని విమర్శించారు. రాహుల్ గాంధీ గ్రహాంతర వాసి అని దెప్పిపొడిచారు.



స్త్రీలు అడ్డంకులను తొలగించుకోవాలి

- ఆప్ మహిళా శక్తి విభాగం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహిళలు తమ ఎదుగుదలకున్న అడ్డంకులను తొలగించుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) మహిళా శక్తి విభాగం పిలుపునిచ్చింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని (మార్చి 8) పురస్కరించుకుని బుధవారం ఆప్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆ విభాగం నాయకురాళ్లు అడ్వొకేట్ యమునా గౌడ్, సుధారాణి, డాక్టర్ లక్ష్మా నాయుడు, గాజుల మౌనిక పాల్గొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. అక్కడ అధికార పార్టీల నాయకులు, ప్రతినిధులే కీచకులుగా మారుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి బాలికకు, మహిళకు హక్కులు, సమానత్వం, సాధికారత నేపథ్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకోవాలని సూచించారు.

మతిస్థిమితం లేని యువతిపై లైంగిక దాడి

నవతెలంగాణ- జోగిపేట

సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం నేరేడుగుంట గ్రామంలో మతిస్థిమితం లేని ఓ యువతి(24)పై లైంగికదాడి విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలికి చిన్నప్పటి నుంచే మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో పగలంతా గ్రామంలో తిరుగుతుంది. రాత్రి ఇంటికి చేరుకుంటుంది. గ్రామానికి చెందిన మన్నె శంకర్ మద్యం మత్తులో ఆ యువతిని ఈ నెల రెండో తేదీన మధ్యాహ్నం తన పొలం పక్కకు తీసుకెళ్లి లైంగికదాడి చేశాడు. ఈ విషయంపై బాధితురాలి తల్లి మంగళవారం జోగిపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. జోగిపేట సీఐ డి.అనీల్‌కుమార్ బుధవారం నేరడిగుంట గ్రామానికి వెళ్లి విచారణ జరిపారు. బాధితురాలిని వైద్య పరీక్షల నిమిత్తం జోగిపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నారు.

10 నుంచి ఇంటర్ మూల్యాంకనం

- 19 కేంద్రాల్లో నిర్వహణ
- కొత్తగా మెదక్, వరంగల్‌లో ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఈనెల పదో తేదీ నుంచి ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈనెల 29 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య బుధవారం షెడ్యూల్‌ను విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 19 కేంద్రాల్లో మూల్యాంకనం ప్రక్రియ జరుగుతుందని వివరించారు. ఈ ఏడాది కొత్తగా మెదక్, వరంగల్‌లో మూల్యాంకనం కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈనెల 25వ తేదీ వరకు జరగనున్నాయి. రాష్ట్రంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం నుంచి 4,88,448 మంది, ద్వితీయ సంవత్సరం నుంచి 5,08,523 మంది కలిపి మొత్తం 9,96,971 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని వివరించారు. వారి కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,532 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈనెల పది నుంచి సంస్కృతం పేపర్-1, పేపర్-2 జవాబుపత్రాల మూల్యాంకనం జరుగుతుందని వివరించారు. ఈనెల 22 నుంచి మొదటి విడతలో ఇంగ్లీష్, తెలుగు, హిందీ, మ్యాథ్స్, పొలిటికల్ సైన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం ఉంటుందని తెలిపారు. ఈనెల 24 నుంచి రెండోవిడతలో ఫిజిక్స్, ఎకనామిక్స్ జవాబుపత్రాల మూల్యాంకనం జరుగుతుందనీ, 26 నుంచి మూడో విడతలో కెమిస్ట్రీ, కామర్స్ జవాబు పత్రాలను మూల్యాంకనం చేస్తారని వివరించారు. ఈనెల 28 నుంచి నాలుగో విడతలో హిస్టరీ, బాటనీ, జువాలజీ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రక్రియను చేపడతామని తెలిపారు. వచ్చేనెల రెండో వారంలో ఇంటర్ ఫలితాలు విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నట్టు తెలిసింది.

నేటి నుంచి టెన్త్ ప్రీఫైనల్ పరీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పదో తరగతి విద్యార్థులకు ప్రీఫైనల్ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈనెల 15వ తేదీ వరకు జరుగుతాయి. ఇందుకోసం ప్రభుత్వ పరీక్షల విభాగం, ఎస్సీఈఆర్టీ ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రతిరోజూ మధ్యాహ్నం 12.15 నుంచి 3.15 గంటల వరకు నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. గురువారం ఫస్ట్ లాంగ్వేజ్, శుక్రవారం సెకండ్ లాంగ్వేజ్, ఈనెల పదిన ఇంగ్లీష్, 11న మ్యాథమెటిక్స్, 12న ఫిజికల్ సైన్స్, 14న బయలాజికల్ సైన్స్, 15న సోషల్ స్టడీస్ పరీక్షలను నిర్వహిస్తారు.

ఫీజుల మోత

(మొదటిపేజీ తరువాయి)

రూ.30 వేల నుంచి రూ.రెండు లక్షల వరకు తీసుకుంటున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రయివేటు బడుల్లో రూ.20 వేల నుంచి హైదరాబాద్ మహానగరంతోపాటు వరంగల్, కరీంనగర్ లాంటి పట్టణాల్లో రూ.ఐదు లక్షల వరకు ఫీజులను వసూలు చేస్తున్నాయి. రాష్ట్రంలో యథేచ్ఛగా విద్యావ్యాపారం సాగుతున్నది. ఫలితంగా చదువు ఖరీదైన సరుకై పోయింది. రాష్ట్రంలో ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు ఫీజుల మోత మోగిస్తున్నాయి. యాజమాన్యాలు ఉన్న ఫీజులను ఏటా 10 నుంచి 30 శాతం వరకు పెంచుతున్నాయి. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఒక ప్రయివేటు పాఠశాలలో రూ.80 వేల ఫీజు ఉంటే వచ్చే విద్యాసంవత్సరానికి దాన్ని పది శాతం చొప్పున రూ.88 వేలకు పెంచుతున్నట్టు సర్క్యులర్ జారీ చేసింది. మరో స్కూల్ యాజమాన్యం ప్రస్తుతం రూ.1.40 లక్షల ఫీజుంటే వచ్చే విద్యాసంవత్సరానికి 30 శాతం చొప్పున రూ.1.82 లక్షలకు పెంచుతున్నట్టు తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చింది. ఇలా రాష్ట్రంలో ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు నిలువు దోపిడీ చేస్తున్నాయి. ఇంకోవైపు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, స్టేషనరీ, యూనిఫారాల పేరుతో అదనపు వడ్డింపులు కూడా భారీగానే వేస్తున్నాయి. రవాణా చార్జీల పేర మరింత పిండుకుంటున్నాయి. ఇలా చదువు పేరుతో వ్యాపారం చేస్తూ అడ్డూఅదుపు లేకుండా ఫీజులను పెంచుతూ తల్లిదండ్రులపై మోయలేని భారం మోపుతున్నాయి.

నిబంధనలకు తిలోదకాలు

రాష్ట్రంలో 11,454 ప్రయివేటు పాఠశాలలున్నాయి. వాటిలో 34.83 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. కాగా ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు తిలోదకాలిస్తున్నాయి. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. జీవో నెంబర్ 1 ప్రకారం ప్రతి ప్రయివేటు పాఠశాలలోనూ గవర్నింగ్ బాడీ ఉండాలి. ఫీజుల వివరాలను పాఠశాలల నోటీసు బోర్డులో ప్రదర్శించాలి. వచ్చిన ఫీజుల్లో ఐదు శాతం మాత్రమే లాభాలు పొందాలి. ఫీజుల పేరుతో వచ్చే ఆదాయంలో 15 శాతం నిర్వహణ ఖర్చులు, 15 శాతం నిర్మాణాలు, స్థలం, ఫర్నీచర్, 50 శాతం వేతనాలు, 15 శాతం ఉపాధ్యాయుల గ్రాట్యూటీ, పీఎఫ్, బీమా తదితర వాటికి ఖర్చు చేయాలి. ఇన్ని నిబంధనలున్నా ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు అమలు చేయడంలేదు. ఇంకోవైపు పుస్తకాల బరువుపైనా ఆంక్షలు విధిస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 22ను జారీ చేసింది. అదీ అమలుకు నోచుకోవడం లేదు. ఇలా ప్రయివేటు, కార్పొరేట్ యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలను యదేచ్ఛగా తుంగలో తొక్కుతున్నాయి. ఫీజుల నియంత్రణకు జిల్లా ఫీ రెగ్యులేటరీ కమిటీ (డీఎఫ్ఆర్సీ)ని ఏర్పాటు చేస్తూ 91 జీవోను 2009, ఆగస్టు 6న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసింది. దీనిపై తల్లిదండ్రులు, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత వచ్చింది. దీంతో 91 జీవోకు సడలింపునిస్తూ జీవో 3ని నాటి ప్రభుత్వం జారీ చేసింది. ప్రయివేటు పాఠశాలలు ఫీజు నియంత్రించాలనీ, క్యాపిటేషన్ ఫీజును రద్దు చేయాలనీ, కనీస ఫీజులను వసూలు చేయాలని అప్పటి ప్రభుత్వం 42 జీవోను 2010, జూలై 30న విడుదల చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు కోర్టును ఆశ్రయించాయి. ఆ జీవోను హైకోర్టు కొట్టేసింది. దీంతో ప్రయివేటు, కార్పొరేట్ యాజమాన్యాలకు అవకాశం దొరికింది. ఫీజుల నియంత్రణకు సరైన ఉత్తర్వులు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి.

ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి : టి నాగరాజు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి

రాష్ట్రంలో ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు యథేచ్ఛగా అధిక ఫీజులను వసూలు చేస్తున్నాయి. ఏటా ఫీజులను పెంచుతూ భారాలు మోపుతున్నాయి. ఫీజులపై ప్రభుత్వ నియంత్రణ లేదు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో ఫీజులను నియంత్రించడానికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయాలి. ఇంటర్నేషనల్, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ వంటి సిలబస్ పేరుతో ఫీజులను దండుకోవడంపై చర్యలు తీసుకోవాలి.

ఫీజుల నియంత్రణ చట్టం వచ్చేనా?

(మొదటిపేజీ తరువాయి)

సమర్పించే అవకాశమున్నది. దానిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తర్వాతే ఫీజుల నియంత్రణపై స్పష్టత రానుంది. చట్టం వస్తుందా? లేదా?అనేది అప్పుడు తేలనుంది.

గాయని కల్పనది ఆత్మహత్యాయత్నం కాదు

అధిక మొత్తంలో నిద్ర మాత్రలు మింగడం వల్లే..: పోలీసులు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



ప్రముఖ గాయని కల్పన ఆత్మహత్యాయత్నం కాదని, నిద్రమాత్రలు అధిక మోతాదులో వేసుకోవడం వల్ల అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారని పోలీసులు తెలిపారు. పూర్తి వివరాల్లోకెళ్తే.. గాయని కల్పన తన భర్తతో కలిసి నిజాంపేట్ రోడ్డులో గల వర్టెక్స్‌లోని విల్లాలో ఐదేండ్ల నుంచి నివసిస్తున్నారు. అయితే, తన కుమార్తెను హైదరాబాద్‌లో చదువుకోవాలని కల్పన చెప్పగా.. ఆమె అందుకు నిరాకరిస్తుండటంతో ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. ఈ క్రమంలో కల్పన ఈ నెల 4న కేరళ నుంచి హైదరాబాద్‌కు వచ్చారు. ఎంత ప్రయత్నించినా ఆమెకు నిద్ర రాకపోవడంతో (08) జోల్ ఫ్రెష్ నిద్ర మాత్రలు వేసుకున్నారు. అయినా నిద్ర పట్టకపోవడంతో మరికొన్ని నిద్రమాత్రలు వేసుకున్నారు. దాంతో ఆమె అపస్మారక స్థితికి వెళ్లింది. భర్త ప్రసాద్ ఆమెకు ఫోన్ చేసినా లేపకపోవడంతో విషయాన్ని కాలనీ వెల్ఫేర్ మెంబర్స్‌కు తెలిపారు. వారు పోలీసులకు సమాచారం అందించగా.. పోలీసులు వచ్చి కాలనీ వెల్ఫేర్ మెంబర్స్ సహాయంతో కల్పన ఇంటి తలుపులు తట్టినా ఎంతకూ తీయలేదు. దాంతో వెనుకవైపు నుంచి లోపలికి వెళ్లగా బెడ్ రూమ్‌లో కల్పన అపస్మారక స్థితిలో ఉన్నారు. వెంటనే ఆమెను హోలిస్టిక్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. ఆమెకు లంగ్స్‌లో నీరు చేరడంతో వెంటిలేటర్ పెట్టినట్టు చెప్పారు. కొంత సమయం తరువాత వెంటిలేటర్లు తీసేసి 2 గంటలు ఆక్సిజన్‌పై ఉంచామన్నారు. విషయం తెలిసిన పలువురు గాయనీగాయకులు ఆస్పత్రికి వచ్చి ఆమెను పరామర్శించారు.

కుటుంబంలో ఎలాంటి గొడవలూ లేవు : కల్పన కూతురు

కల్పన ఆస్పత్రిలో చికిత్స పొందుతుందన్న విషయం తెలుసుకున్న ఆమె కూతురు దయా ప్రసాద్ ప్రభాకర్ వెంటనే కేరళ నుంచి హైదరాబాద్ వచ్చారు. హోలిస్టిక్ ఆస్పత్రిలో తల్లిని పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. తన తల్లి ఆత్మహత్యాయత్నం చేసుకోలేదని చెప్పారు. తను ఇన్సోమియా పేషెంట్ కావడంతో డాక్టర్ల సూచనల మేరకు కొన్ని టాబ్లెట్లు తీసుకుంటోందని తెలిపారు. అయితే, వాటి డోస్ పెరగడంతో తన తల్లి అపస్మారక స్థితిలోకి వెళ్లిందన్నారు. తమ కుటుంబంలో ఎలాంటి గొడవలూ లేవని, అంతా సంతోషంగానే ఉన్నట్టు వెల్లడించారు. ఈ విషయంలో తప్పుడు ప్రచారం చేయొద్దని కోరారు. త్వరలోనే ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అవుతుందన్నారు.

బీఆర్ఎస్‌పై కోపంతోనే రైతులకు అన్యాయం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు
- రంగనాయక సాగర్ ప్రాజెక్టు సందర్శన



నవతెలంగాణ-సిద్దిపేట

కేసీఆర్, బీఆర్ఎస్ మీద కోపంతో రైతులకు సాగునీటి విషయంలో అన్యాయం చేయకూడదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం చంద్లపూర్‌లోని రంగనాయక సాగర్ ప్రాజెక్టును ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో మేడిగడ్డలో కుంగిన పిల్లర్లను బాగు చేసే తీరిక ప్రభుత్వానికి లేదని విమర్శించారు. సిద్దిపేట నియోజకవర్గంలో 50 వేల ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయని, పంట చేతికొచ్చే సమయంలో నీళ్ల లేకపోతే రైతులు ఇబ్బంది పడతారన్న విజ్ఞప్తి మేరకు.. అంతగిరి నుంచి 1 టిఎంసి నీళ్లను రంగనాయక సాగర్‌కు విడుదల చేసినందుకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచిపెట్టాలని చూస్తోందని ఆరోపించారు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట, భూపాలపల్లి ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఎస్సారెస్పీ నీరు తగ్గినప్పటికీ బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ద్వారా రెండు పంటలకు సాగునీరు విడుదల చేశామన్నారు. మేడిగడ్డలో ఏడు బ్లాకులు ఉంటే, అందులో ఒక్క బ్లాక్‌లో ఒక్క పిల్లర్ మాత్రమే కుంగిపోయిందని, గోరంతను కొండంత చేసి బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం చేశారన్నారు. రంగనాయక సాగర్, అనంతసాగర్, మల్లన్న సాగర్ కింద పండే పంట కాళేశ్వరం పంట కాదా? అని ప్రశ్నించారు. పంటలతోపాటు మత్స్య సంపద కూడా పెరిగి, మత్స్యకారులకు ఆదాయం వస్తోందని, అన్ని వర్గాలకు మంచిచేసే ఇలాంటి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయొద్దని కోరారు. ఈ పర్యటనలో ఆయన వెంట నాయకులు మాణిక్యరెడ్డి, రాజనర్సు, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, సంపత్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ నినాదమే గెలిచింది

- బీసీ మేధావుల ఫోరం సమావేశంలో నేతలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తాజా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ నినాదమే గెలిచిందని పలు బీసీ సంఘాల నేతలు అభిప్రాయపడ్డారు. ఈ పరిణామాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. బీసీ మేధావుల ఫోరం చైర్మెన్, మాజీ ఐఏఎస్ అధికారి టీ చిరంజీవులు అధ్యక్షతన బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో బీసీ కమిషన్ మాజీ చైర్మెన్ వకుళాభరణం కృష్ణమోహన్, బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్‌గౌడ్, దాసు సురేష్, గుజ్జ సత్యం, చామకూర రాజు తదితరులు మాట్లాడారు. రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీ సంఘాలన్నీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)గా ఏర్పడాల్సిన సమయం ఆసన్నమైందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ శకం ఆరంభానికి ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికలు నాంది పలికాయని చెప్పారు. బీసీ సంఘాలు మద్దతిచ్చిన అభ్యర్థులే విజయం సాధించారనీ, కొన్ని చోట్ల బీసీ అభ్యర్థులు ఓటమిపాలైనా, గణనీయమైన ఓట్లు సాధించారని తెలిపారు. ముఖ్యమంత్రి స్వయంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారం చేసినా, తన అభ్యర్థుల్ని గెలిపించుకోలేకపోయారని విమర్శించారు. క్షేత్రస్థాయిలో బీసీలు ఐక్యం అవుతున్నారనీ, ఈ చైతన్యాన్ని కొనసాగించేందుకు సంఘాలు కృషి చేస్తాయని చెప్పారు.

ఎల్ఆర్ఎస్ వేగవంతం చేయండి

25 శాతం రాయితీ ఇవ్వండి : హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్) దరఖాస్తుల పరిష్కారాలను వేగవంతం చేయాలని హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ అధికారుల్ని ఆదేశించారు. బుధవారంనాడిక్కడి బూర్గుల రామకృష్ణారావు భవన్‌లో లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ (ఎల్‌టీపీ), ఆర్కిటెక్ట్‌లతో జీవో ఎమ్ఎస్ నెంబర్ 28పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జీవో ప్రకారం నిబంధనలు పాటించిన వారికి 25 శాతం రాయితీ ఇవ్వాలని ఆదేశించారు. నిషేధిత భూములు, చెరువులు, ఎఫ్‌టీఎల్ నుంచి 200 మీటర్ల పరిధిలోని ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు ఫీజు నోటీసు ఆటోమేటిక్‌గా జనరేట్ అవుతుందని వివరించారు. ఫీజు మొత్తాన్ని ఈ నెలాఖరు లోపు చెల్లిస్తేనే 25 శాతం రాయితీ వర్తిస్తుందని స్పష్టం చేశారు. దరఖాస్తును తిరస్కరిస్తే 10 శాతం ప్రాసెసింగ్ ఫీజును మినహాయించుకొని, 90 శాతం రిఫండ్ చేస్తామని తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సందేహాల నివృత్తి కోసం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటలలోపు కాల్ సెంటర్ నెంబర్ 1800 599 8838 లో సంప్రదించవచ్చని చెప్పారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి కరీంనగర్- ఆదిలాబాద్- నిజామాబాద్- మెదక్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధించారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులోనే బీజేపీ అంజిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ పోటాపోటీగా ఓట్లు రాబట్టుకున్నా.. చివరకు మేజిక్ ఫిగర్‌ను ఎవరూ దాటకపోవడంతో ఎలిమినేషన్ ప్రక్రియ ఉత్కంఠభరితంగా సాగింది. అంచనాలకు అందని ఫలితాలతో నరేందర్‌రెడ్డి ఊహించని ఓటమితో కలత చెందగా.. చివరకు అంజిరెడ్డి గెలుపు సంబురాల్లో మునిగిపోయారు. బీసీ నినాదంతో గట్టిపోటీనిచ్చిన ప్రసన్న హరికృష్ణ.. 'బీసీల అణచివేత కోసమే కాంగ్రెస్, బీజేపీ కష్టపడ్డాయి' అని భావోద్వేగానికి గురయ్యారు. 50మంది స్వతంత్రులు బరిలో ఉన్నా.. వారందరికీ వచ్చిన ఓట్లు చెల్లని ఓట్ల కంటే తక్కువే ఉండటంతో వారి పోటీ ఏమాత్రమూ ప్రభావం చూపలేకపోయింది.

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఈసారి ఊహించని రీతిలో సుమారు ఐదాగురు బలమైన అభ్యర్థులే బరిలో నిలిచారు. ప్రధానంగా కాంగ్రెస్ నుంచి అల్ఫోర్స్ అధినేత వి.నరేందర్‌రెడ్డి, బీజేపీ నుంచి అంజిరెడ్డి, బీఎస్పీ నుంచి విన్నర్ పబ్లికేషన్స్ అధినేత ప్రసన్న హరికృష్ణ నడుమే త్రిముఖ పోటీ సాగింది. మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఎవరికీ నిర్ధారిత ఓట్ల సంఖ్యకు చేరుకోలేకపోయారు. మొత్తం 3,55,159 ఓటర్లకుగాను 2,52,029 ఓట్లు మాత్రమే పోలవగా.. ఇందులో 28,686 చెల్లని ఓట్లుగా గుర్తించారు. చివరకు 2,23,343 వాల్యూడ్ ఓట్లు గుర్తించిన అధికారులు మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో మేజిక్ ఫిగర్ 1,11,672 ఓట్లుగా నిర్ధారించారు. 11 రౌండ్లలో ఏ ఒక్కరికీ ఆ ఫిగర్ దరిదాపుల్లో కూడా ఓట్లు సంపాదించలేకపోయారు. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి 75,675, కాంగ్రెస్ అభ్యర్థి వూట్కూరి నరేందర్‌రెడ్డికి 70,565, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 60419 మొదటి ప్రాధాన్యత ఓట్లు పోలయ్యాయి. మొత్తం ఓట్లలో 2లక్షల ఓట్లూ ఈ ముగ్గురికే 5వేలు, 10వేల తేడాతో రావడంతో ఎలిమినేషన్ ప్రక్రియకు వెళ్లాల్సి వచ్చింది.

ఉత్కంఠ భరితంగా ఎలిమినేషన్ ప్రక్రియ

రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో భాగంగా పోటీ ఉన్న మొత్తం 54 మంది అభ్యర్థుల్లో తొలుత అత్యల్ప ఓట్లు సాధించిన అభ్యర్థిని ఎలిమినేట్ చేస్తూ వచ్చారు. ఆయా అభ్యర్థులకు వచ్చిన ఓట్లలో రెండో ప్రాధాన్యత ఓట్లు ఏయే అభ్యర్థులకైతే వచ్చాయో వారికి కలుపుతూ వచ్చారు. ఇలా అవరోహణ క్రమంలో తక్కువ ఓట్లు ఉన్న అభ్యర్థులందరినీ ఎలిమినేషన్ చేసుకుంటూ 47మందిని ఎలిమినేట్ చేశారు. కొంత మెరుగ్గా ఓట్లు సంపాదించిన ట్రస్మా నేత యాదగిరి శేఖర్‌రావు ఓట్లలో రెండో ప్రాధాన్యత ఓట్లనూ లెక్కించారు. అప్పటికీ బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల నడుమే సుమారు 4వేల ఓట్లు తేడా కొనసాగింది. ఇక మూడో అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ దగ్గరికి వచ్చే సరికి ఆయనకు పోలైన 63679 ఓట్లపైనే కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఎవరికి వారే లెక్కలుగట్టుకున్నారు. సుమారు నాలుగు గంటలకుపైగా ఆ ఓట్లను ఒక్కొక్కటిగా లెక్కిస్తూ వస్తుండగా.. ఓసారి బీజేపీకి, మరోసారి కాంగ్రెస్‌కు మెజార్టీ హెచ్చుతగ్గులు కనిపించాయి. చివరకు బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి 5వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

ఓటమితో నరేందర్‌రెడ్డి కలత

తుదకు బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధించినట్టుగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు నుంచీ గట్టిపోటీనిస్తూ చివరి ఎలిమినేషన్ ప్రక్రియవరకూ అంచనాలకు అందని ఓటమితో కాంగ్రెస్ అభ్యర్థి వుట్కూరి నరేందర్‌రెడ్డి ఒకింత షాక్‌కు గురయ్యారు. ఓటమితో కలత చెందిన ఆయన కౌంటింగ్ కేంద్రం నుంచి బయటకొస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. ట్యూషన్‌మాస్టర్ నుంచి అల్ఫోర్స్ విద్యాసంస్థలను స్థాపించి ఉత్తర తెలంగాణలోనే తిరుగులేని విద్యాధినేతగా ఎదిగిన నరేందర్‌రెడ్డి రాజకీయాల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో నిలిచారు. విస్తృతమైన పరిచయాలు, ప్రజల్లో సుపరిచితుడైన ఈయన అధికార కాంగ్రెస్ టిక్కెట్ పొంది బలమైన అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఆయన పోటీ చేస్తున్నట్టుగా ప్రకటించిన నాటి నుంచి ప్రత్యర్థులు కాంగ్రెస్‌పై విమర్శలకంటే ఆయనపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ విద్యాసంస్థలను నిర్వహించే క్రమంలో ఆయన వ్యవహార శైలిని ఎత్తిచూపుతూ సోషల్‌మీడియాలో బలమైన ప్రచారమే చేశారు. అవన్నీ దాటుకుని, వాటన్నింటికీ సమాధానం చెబుతూ అధికారపార్టీ నేతలను సమన్వయం చేసుకుంటూ దీటుగానే ప్రచారాన్ని నిర్వహించారు. బీజేపీ నుంచి అంజిరెడ్డి, బీఎస్పీ నుంచి ప్రసన్న హరికృష్ణకు సమానంగా ఓట్లు రాబట్టగలిగినా చివరకు అంజిరెడ్డితో కేవలం 5వేల ఓట్ల తేడాతో ఓటమిని చవి చూశారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుస్తారని ఆశించిన ఆయన మూడో స్థానంలో ఉన్న ప్రసన్న హరికృష్ణ ఎలిమినేషన్ తరువాత కూడా గట్టి పోటీ ఇచ్చి ఓటమి చెందారు.



నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-చంపాపేట్

రంజాన్ మాసం సందర్భంగా చంద్రాయణగుట్ట హుడా కాలనీలోని హిందూ, ముస్లిం నిరుపేదలకు 150 కిలోల రేషన్, నిత్యావసర సరుకులతో పాటు నగదును బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా అల్ ఖురేషి వెల్ఫేర్ సొసైటీ చైర్మెన్ అదిల్ ఖురేషి, అధ్యక్షులు అబ్దుల్ ఎల ఖురేషిలు మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని అందరూ కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరారు. తమవంతుగా షహీన్ నగర్, వాడి -ఈ -ముస్తఫా కాలనీలో నిత్యావసర సరుకులతో పాటు నగదును అందజేసినట్టు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ఖలుద్, ఆల్ ఖురేషి, వాలంటీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిబ్బందికి మజ్జిగ ప్యాకెట్లు..

నవతెలంగాణ-హయత్‌నగర్



ట్రాఫిక్‌లో పనిచేసే ప్రతి ఒక్కరికీ రోజు డ్యూటీకి వచ్చిన వెంటనే రెండు మజ్జిగ ప్యాకెట్లు ఇచ్చే విధంగా రాచకొండ పోలీస్ కమిషనర్ డాక్టర్ సుధీర్ బాబు చొరవ చూపుతున్నారని వనస్థలి పురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ గట్టు మల్లు తెలిపారు. మార్చి నెల లోనే ఎండలు విపరీతంగా ఉన్నందున సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరికీ డ్యూటీకి వచ్చిన వెంటనే రెండు మజ్జిగ ప్యాకెట్లను బుధవారం అందజేసినట్లు ఆయన తెలిపారు.

ఇంటర్మీడియెట్

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి





అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

ఈ నెలలో జరిగే ఇంటర్మీడియెట్ పరీక్షలను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న ఓ.ఎస్.డిగ్రీ కళాశాల, గ్లోరి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ పరీక్షల కోసం చేస్తున్న ఏర్పాట్లను రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి. వెంకట్రామ్‌తో కలిసి పరిశీలించారు.

మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం..

అనంతరం జల్‌పల్లి పురపాలక సంఘం కార్యాలయంలో ఎల్ఆర్ఎస్, 2025-26 బడ్జెట్, ఆస్తి పన్నుల వసూలపైన మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఇంటర్మీడియెట్ పరీక్షల సమయంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విద్య, పోలీస్ అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు మున్సిపల్‌లో నివాసం ఉండే ప్రజలు ఎల్ఆర్ఎస్ పథకాన్ని సద్వినియోగ చేసుకోవాలన్నారు. అదే విధంగా ప్రజలు అన్ని రకాల పన్నులు (బకాయిలు) సకాలంలో చెల్లించి.. మున్సిపల్ అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. మున్సిపల్ సిబ్బంది మార్చి 31వరకు మున్సిపల్ టార్గెట్ పూర్తి చేసి ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలన్నారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి ప్రజల సంక్షేమానికి ఉపయోగించే రూ.36కోట్ల బడ్జెట్ కేటాయింపులకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రామ్, రెవెన్యూ అధికారి జ్యోతి, అకౌంటెంట్ సంధ్యారాణి, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సాయంకాలం వైద్యం..

ఆగిన వేతనం..



నవతెలంగాణ-హయత్ నగర్

గత ప్రభుత్వ హయాంలో సాయంత్రం పూట అన్ని రకాల వైద్య సేవలు ప్రభుత్వ హాస్పిటల్‌లో ఉండే విధంగా కొందరు ప్రభుత్వ, ప్రయివేటు వైద్యులతో చికిత్స అందించేవారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఖర్చుల భారమో మరే ఇతర కారణాలో తెలియదు గానీ.. 2022లో ఆ సేవలు అర్ధాంతరంగా ముగించింది అప్పటి ప్రభుత్వం. కేవలం సాయంత్రం పూట స్పెషలిస్టులను ఏర్పాటు చేసి చిన్న పిల్లలకు సైతం వైద్యాన్ని అందించేవారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మొత్తం నలుగురు ప్రభుత్వ, నలుగురు ప్రయివేటు వైద్యులు సుమారు రెండున్నర సంవత్సరాలు సేవలందించారు. ప్రభుత్వం నుండి వారికి సరిగా వేతనాలు రాకపోవడంతో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం అయిన హైకోర్టును ఆశ్రయించారు. అందులో కొందరికి సగం వేతనం చెల్లించగా, మిగతా ఒక్కొక్కరికి సుమారు లక్షన్నర చొప్పున జీతాలు రావాలని పూర్వ వైద్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సిబ్బందికి సైతం అందని వేతనాలు..

వైద్యులతో పాటు పని చేసిన స్టాఫ్ నర్స్, అటెండర్స్‌కు కూడా రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సుమారు 16 నుంచి 20 మంది సిబ్బందికి వేతనాలు సైతం రావడం రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో వైద్య సిబ్బందికి రూ.30 వేల నుండి రూ.40,000 వరకు బకాయి పెండింగ్ ఉందని వెంటనే ఆ బకాయిలను ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేసి తమ కుటుంబాలు గడిచేలా చూడాలని స్టాఫ్ నర్సులు కోరుతున్నారు.

వేతనాల గురించి ప్రభుత్వానికి నివేదిక అందజేశా..

గతంలో సాయంకాలం పూట ప్రభుత్వ హాస్పిటల్‌లో ప్రత్యేక క్లినిక్‌లు ఏర్పాటు చేసిన విషయం విధితమే. గత ప్రభుత్వం కొందరికి మాత్రమే వాటి నిధులను విడుదల చేసింది. మరి కొందరికి ఆ నిధులు రాకపోవడంతో కొత్త ప్రభుత్వం ఏర్పడడంతో అట్టి బకాయి విడుదల ఆలస్యమైన మాట వాస్తవమే. పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందజేశాం.

- రంగారెడ్డి డీఎంహెచ్ఓ వెంకటేశ్వరరావు

పోస్టల్ కాలనీ

అసోసియేషన్ అధ్యక్షుడిగా నర్సింగ్‌రావు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్ పోస్టల్ కాలనీ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా డి.నర్సింగ్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం కాలనీ వాసులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా డి.నర్సింగ్ రావు, ఉపాధ్యక్షులుగా వి.పర్వతాలు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎం.చంద్రయ్య గౌడ్, సహాయ కార్యదర్శిగా శత్రుఘ్న రాజు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి. శివ శంకర్ నాయక్, కోశాధికారిగా వి.మాల్యాద్రి, సహాయ కోశాధికారిగా సంతోష్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా టి.విష్ణువర్ధన్ రెడ్డి, కే.దినేష్, కే.గోపినాథ్, కే.పి.వి.వి.శర్మలను కాలనీ వాసులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ కాలనీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రజలకు అందుబాటులో ఉంటామని, మాపై పెట్టిన బాధ్యతలు తుచా తప్పకుండా నిర్వర్తిస్తామన్నారు.

అల్మాస్‌గూడ శ్రీశ్రీ హెూమ్స్ కాలనీలో

బిల్డర్లు చేస్తున్న అక్రమాలపై చర్యలు తీసుకోండి



కాలనీ వాసులతో కేఎల్ఆర్‌ను కలిసిన మల్లారెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

అల్మాస్‌గూడ శ్రీశ్రీ హెూమ్స్ కాలనీలో బిల్డర్లు చేస్తున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లా రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం కాలనీవాసులతో కలిసి మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్‌గూడలోని శ్రీ శ్రీ హెూమ్స్ కాలనీలో గతంలో చేసిన లే అవుట్ ప్రకారం ఉన్న పబ్లిక్ పార్క్, స్విమ్మింగ్ పూల్ , సంప్ హౌస్, స్కూల్ స్థలం కోసం అంతా కలసి 5400 చదరపు అడుగులు గజాల స్థలం వదిలివేశామని, అందులో దాదాపు 1200 గజాల స్విమ్మింగ్ పూల్, క్లబ్ హౌస్, సంప్ హౌస్ స్థలాలను శ్రీశ్రీ హెూమ్స్ బిల్డర్లు ఆక్రమించటానికి ప్రయత్నిస్తున్న విషయాన్ని కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. పార్క్ కాలనీలో ఉన్న స్విమ్మింగ్ పూల్, స్కూల్ సంబంధిత స్థలాలని కాపాడి.. అభివృద్ధి చేయించే బాధ్యత నాదేనని, ఈ విషయం కమిషనర్‌తో మాట్లాడి కాలనీకి సంబంధించిన స్థలాలను తక్షణం మున్సిపాలిటీ స్వాధీనం చేసుకొని పార్క్ స్థలాలు అభివృద్ధి అయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామని కేఎల్ఆర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. శ్రీశ్రీ హెూమ్స్ కాలనీ అన్ని విధాలుగా అభివృద్ధి అయ్యేందుకు తన వంతు కృషి చేస్తానని కాలనీ వాసులకు హామీ కూడా ఇచ్చారని తెలిపారు. కేఎల్ఆర్‌ను కలిసిన వారిలో వేణుగోపాల్ రెడ్డి, శ్రీశ్రీ హెూమ్స్ కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మి నరసింహ్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సర్వేశ్వర్ రావు, యాదయ్య సుఖేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అర్జున్, శేఖర్ రెడ్డి, వెంకటేశం, తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

చంపాపేట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ-చంపాపేట్

చంపాపేట్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్, డిప్యూటీ కమిషనర్ సేవాలాల్, ఈఈ కార్తీక్, ట్రాఫిక్ సీఐ నర్సింగ్ రావు, ఏఎమ్‌హెచ్ఓ నాగేష్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ ప్రతాప్, టిఎస్ఎస్‌పిడిసిఎల్ ఏఈ శ్రీనివాస్, జీహెచ్ఎంసీ ఏఈ సురేష్, పలు శాఖల అధికారులతో కలిసి బుధవారం చంపాపేట్ చౌరస్తాలో పర్యటించారు.



ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పాశం శ్రీశైలం, శ్రీనివాస్ నాయుడు, యోగిరాజ్, అనీల్, రంపురం శ్రీనివాస్, అంజి, కళ్యాణ్, బిహారీ ప్రసాద్, బస్తీ వాసులు బి.రవీందర్, రాము, యాదగిరి, ఈశ్వర్, జగన్, శంకర్, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

మిసెస్ ఇండియా పోటీలకు తెలుగు ఎన్ఆర్ఐ





జాతీయ వేదికపై తెలంగాణకు బింధు ప్రియ ప్రాతినిధ్యం

నవతెలంగాణ-సిటీబ్యూరో

లండన్ వేదికగా ప్రముఖ బహుళ జాతి సంస్థలో కార్పొరేట్ లీడ్ రోల్ నిర్వహిస్తున్న తెలుగు వనిత బింధు ప్రియ.. త్వరలో జరగనున్న మిసెస్ ఇండియా-2025 పోటీల్లో ఎన్ఆర్ఐ విభాగంలో తెలంగాణకు ప్రాతినిధ్యం వహించనున్నారు. జాతీయ వేదికపై తెలంగాణకు ప్రాతినిధ్యం వహించడం సంతోషంగా ఉందని నిజామాబాద్ జిల్లాకు చెందిన బింధు ప్రియ తెలిపారు. 2025 ప్రారంభంలో ఎన్ఆర్ఐ విభాగంలో మిసెస్ ఇండియా తెలంగాణ-2025 కిరీటాన్ని గెలుచుకుని త్వరలో జరగనున్న మిసెస్ ఇండియా పోటీల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. గిటార్, పియానో వంటి సంగీత వాయిద్యాల్లో బింధుకు ప్రావీణ్యంతో పాటు యూకేలోని ప్రసిద్ధ వేదికలపైన నృత్య ప్రదర్శనలివ్వడం విశేషం. బింధు తన భర్త సిసి ధయెరాజ్ జస్వాల్, కుమారులు అర్నవ్, రేయానష్, ఆమె తల్లి, ఆమె సోదరీమణులు తన బలం. సేవా (ఎస్ఈడబ్ల్యూఏ) సభ్యురాలిగా నిరుపేద విద్యార్థుల విద్య, మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్నారు.

వాల్ పోస్టర్‌ను

ఆవిష్కరించిన సీఐ రాఘవేందర్



నవతెలంగాణ-చంపాపేట్

ఈ నెల 23న షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ 94వ వర్ధంతి సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు యువత దూరం ఉండాలని, ప్రభుత్వం, సంబంధిత అధికారులు మత్తు పదార్థాలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం సైదాబాద్ పోలీసు ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్రతో గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమాఖ్య హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, యువజన నాయకులు దశరథ్ నాయక్, దేసు నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతి



నవతెలంగాణ-నాగోల్

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని ఓ మహిళ మృతి చెందిన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. నాగోల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శివనాగ ప్రసాద్ అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. బుధవారం ఉదయం 6:30గంటల ప్రాంతంలో గుర్తు తెలియని మహిళ నాగోల్ ఫ్లైఓవర్ ప్రారంభం దగ్గర రోడ్డు దాటుతుండగా ఉప్పల్ నుండి ఎల్బీనగర్ వైపు వెళ్లే ఓ కారు ఢీ కొట్టింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలు వయస్సు సుమారు 45 సంవత్సరాలు ఉండవచ్చునని ఎస్ఐ తెలిపారు. పింక్ కలర్ జాకెట్, గ్రీన్ కలర్ లైన్స్ కలిగిన వైట్ కలర్ చీర ధరించిందని తెలిపారు. మృతురాలి వివరాలు తెలిసినవారు నాగోల్ పోలీస్ స్టేషన్‌లోని 8712662751 మరియు 9490120092 మొబైల్ ఫోన్ల ద్వారా నాగోల్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను, కారును అదుపులోకి తీసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ శివ నాగ ప్రసాద్ తెలిపారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

నవతెలంగాణ-హయత్‌నగర్

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. చిరు దుకాణంలో మొన్న రాత్రి షార్ట్ సర్క్యూట్ వలన అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ విషయాన్ని తెలుసుకున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బుధవారం ఘటనా స్థలాన్ని చేరుకున్నాడు. తర్వాత ఆ ప్రాంతాన్ని పరిశీలించి.. అగ్ని ప్రమాదం గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హయత్‌నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో పొట్టకూటి కోసం రోడ్డు పక్కనే పండ్లు అమ్ముకునే నాలుగు తోపుడు బండ్లలో ఉన్నటువంటి పండ్లు పూర్తిగా కాలిపోవడంతో పాటు, పక్కనే ఉన్నటువంటి దుప్పట్ల షాప్ కూడా పూర్తిగా కాలిపోవడం జరిగిందనే విషయాన్ని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి

రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు

నవతెలంగాణ-బడంగ్‌పేట్

శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు, సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు బుధవారం పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. స్టేషన్ పరిసరాలను, స్టేషన్ రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుస్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకెళ్లి.. సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సిబందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ గురువా రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆస్తి పన్ను చెల్లించని ఇండ్లకు డ్రయినేజీ తొలగింపు

● పీర్జాదిగూడ కమిషనర్ త్రిలేశ్వర్ రావు



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రజలు చెల్లించే ఆస్తి పన్నులతోనే కార్పొరేషన్ అభివృద్ధి సాధ్యమవుతుందని, కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన పన్నును సకాలంలో చెల్లించని ఇండ్లకు డ్రయినేజీ తొలగిస్తామని పీర్జాదిగూడ కమిషనర్ త్రిలేశ్వర్ రావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ అభివృద్ధి చెందాలంటే ప్రజలు చెల్లించే వివిధ రకాల పన్నులే మూలాధారమని తెలిపారు. ప్రతి ఏడాది కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన పన్నులు సకాలంలో చెల్లించాలని పదే పదే చెప్తున్నా కొందరు పెడచెవిన పెడుతున్నారని అన్నారు. ఇప్పటికే అస్తి పన్ను చెల్లింపు చేయని ఇండ్లకు పలు కాలనీల్లో డ్రయినేజీ వ్యవస్థను తొలగించామన్నారు. ఇప్పటికై సకాలంలో అస్తి పన్ను చెల్లించి కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, వజ్రేష్ యాదవ్‌లను కలిసిన మమిండ్ల రాహుల్ యాదవ్





నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని రావల్ కోల్ గ్రామానికి చెందిన మామిండ్ల రాహుల్ యాదవ్ ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమకమయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రెష్ యాదవ్‌లను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మామిండ్ల రాహుల్ యాదవ్‌కు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పిట్ల నాగరాజు,కుమ్మరి భాస్కర్, ఎన్నబోయిన రమేష్,బాబు ముదిరాజ్ పాల్గొన్నారు.

జోసెఫ్ స్టాలిన్ 72వ వర్ధంతి



నవతెలంగాణ-కాప్రా

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో కమలానగర్ పార్టీ ఆఫీసులో మార్క్సిస్టు మహోపాధ్యాయులు జోసెఫ్ స్టాలిన్ 72వ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గొడుగు యాదగిరి రావు అధ్యక్షత వహించారు. జోసెఫ్ స్టాలిన్ చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చంద్రశేఖర రావు, అశోక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖరరావు మాట్లాడుతూ.. సోషలిజం ఏర్పాటు చేయడంలో లెనిన్ కు అండగా నిలిచి విప్లవం జయప్రదం చేశారని తెలిపారు. లెనిన్ అనంతరం రష్యాలో సోషలిస్టు విప్లవం జయప్రదం కావడానికి మొక్కవోని దీక్షతో నిలబడ్డారని అన్నారు. సోషలిజాన్ని సుస్థిర పరుస్తూనే సామ్రాజ్యవాదంపై పోరాడి సోవియట్ యూనియన్‌ను నిలదొక్కుకోవడానికి కృషి చేశారని చెప్పారు. రెండో ప్రపంచ యుద్ధంలో మిత్ర దేశాలు చేతులెత్తేసిన తర్వాత స్టాలిన్ నాయకత్వంలో హిట్లర్ ఓడించారని చెప్పారు. అన్యవర్గ ధోరణులకు వ్యతిరేకంగా అకుంఠిత దీక్షతో పోరాడారని చెప్పారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ స్టాలిన్‌పై అనేక అభండాలతో సామ్రాజ్యవాద దేశాలు కుట్రలు చేశాయన్నారు. స్టాలిన్ మరణానంతరం వచ్చిన కృశ్చేవ్ అదే పనిగా స్టాలిన్‌ను దుర్మార్గుడుగా చిత్రీకరించారని అన్నారు. అయినప్పటికీ ఆయన త్యాగం ప్రపంచానికి అర్థమయ్యే రీతిలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కృషి చేసిందని చెప్పారు. శారద మాట్లాడుతూ..నాజీజానికి వ్యతిరేకంగా నిలబడి తన కుమారుడిని సైతం ఆహుతి ఇచ్చిన గొప్ప నాయకుడన్నారు. హిట్లర్ తన సైనిక అధికారిని విడిపించుకోవడం కోసం, స్టాలిన్ కుమారుడిని వదిలిపెడతానని బేరమాడాడని గుర్తు చేశారు. కానీ స్టాలిన్ తన కుమారుడు ఒక సైనికుడు మాత్రమేనని, నీవు కోరుతున్నది సైనిక అధికారిని ఇది సరైనది కాదని బదులు ఇచ్చారని చెప్పారు. అధ్యక్షుడు యాదగిరిరావు మాట్లాడుతూ.. స్టాలిన్ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీకి ఎల్లప్పుడూ అండదండలుగా ఉండేవారని అన్నారు. అనంతరం సభ్యులందరూ స్టాలిన్ చిత్రపటానికి పూలను వేసి రెడ్ సెల్యూట్ చేసి కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమంలో గొడుగు యాదగిరిరావు, చంద్రశేఖర్, అశోక్, శ్రీమన్నారాయణ, వెంకటేశ్వరరావు, శివరామకృష్ణ, గౌసియా, రమేష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల కుటుంబాలను ఆదుకోవాలి

● కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు

మోహన్ బైరాగి, వెంకటాచారి



నవతెలంగాణ - జవహర్‌నగర్

తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన కళాకారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మోహన్ బైరాగి, వెంకటాచారి డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన తెలంగాణ కళాకారుల వేదిక రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో గత 30 ఏండ్లుగా ప్రజా ఉద్యమాలలో, ప్రజా సాంస్కృతిక రంగంలో, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక భూమిక పోషించిన మోహన్ బైరాగిని రాష్ట్ర అధ్యక్షులుగా, వెంకటాచారిని ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ పున:నిర్మాణం, కళాకారుల సమస్యలపై న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో శ్రమశక్తి అవార్డు గ్రహీత కామల్ల ఐలన్న, కవి గాయకుడు ఓయూ జేఏసీ నాయకులు నలిగంటి శరత్, కవులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇండో-అమెరికన్ స్కూల్ వార్షికోత్సవం




● హాజరైన మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య

నవతెలంగాణ-కాప్రా

మౌలాలి ఏఎంఆర్ ప్లానెట్‌లో జరిగిన ఇండో అమెరికన్ స్కూల్ 25వ వార్షికోత్సవం వేడుకల్లో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొల్లూరి అంజయ్య మాట్లాడుతూ.. విద్యార్థినీ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. ప్రతీ ఏడాది పాఠశాలల్లో నిర్వహించే వార్షికోత్సవాలు బడి పట్ల విద్యార్థుల్లో నమ్మకం, విశ్వాసాన్ని నింపుతాయన్నారు. ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల తోడ్పాటు ఉంటే విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తారన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ప్రతీరోజు కొంత సమయం కేటాయించి వారితో విద్యాపరమైన సామాజిక అంశాలపై చర్చిస్తే వారిలో భయం పోతుందన్నారు. స్కూల్ యాజమాన్యం ఇలాంటి వేడుకలు నిర్వహించడం ద్వారా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎంపీ ఈటల రాజేందర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్Josphine Mekala కరస్పాండెంట్ మనోహర్ మేకల, స్కూలు యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మల్లికార్జున నగర్‌లో సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని సింగారం గ్రామంలోని మల్లికార్జున నగర్ కాలనీ సమస్యలు పరిష్కరిం చాలని సీపీఐ(ఎం) నాయకులు చింతల యాదయ్య, ఎస్. సబిత ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. మల్లికార్జున నగర్‌లో నీరు, డ్రయినేజీ, వీధిలైట్లు, రోడ్లు, దోమలు సమస్యలను ఎవరూ పట్టించుకోవడంలేదని తెలిపారు. తమ కాలనీ హెచ్ఎండీఏ లేని కారణంగా పట్టించుకోవడం లేదని కమిషనర్‌కు తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ హెచ్ఎండీఏ అధికారులు మున్సిపాలిటీకి అప్పజెప్పిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తాత్కాలికంగా శానిటైషన్ డ్రయినేజీ, సమస్యను వెంటనే పరిష్కరిస్తామన్నారు. కొంతమంది ఆకతాయి మద్యం సేవించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని కాలనీవాసులు కమిషనర్‌కు మొరపెట్టుకున్నారు. కార్యక్రమంలో చింతల యాదయ్య, మండల కార్యదర్శి ఎస్. సబిత, కాలనీ ప్రెసిడెంట్ ఆనంద్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ సూరజ్, జనరల్ సెక్రటరీ కే.రవీంద్ర, జాయింట్ సెక్రటరీ ఫణీంద్ర, ట్రెజరర్ చందు గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శ్యాంసుందర్, బాలరాజ్ నాగేంద్ర, హరిప్రసాద్, కేశవ్ రాకేష్, జావేద్, సోమిరెడ్డి పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు చేపడతాం

● ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ బన్నాల



నవతెలంగాణ-ఉప్పల్

దోమల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. బుధవారం ఉప్పల్ డివిజన్‌లోని హైకోర్టు కాలనీలో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ చెరువులో వేసే కార్యక్రమం, డ్రోన్‌తో చెరువులో దోమల నివారణకు స్ప్రే చేయించే కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గుర్రపు డెక్క, చెత్త కారణంగా పెరిగిన దోమలతో బస్తీ, కాలనీవాసులు ఇబ్బందులు పడుతుండడంతో ఎంటమాలజీ అధికారులతో పర్యవేక్షించి, గుర్రపు డెక్క తొలగింపు, ఆయిల్ బాల్స్, దోమల నివారణకు రసాయనాల పిచికారి చేస్తున్నామని చెప్పారు. లార్వా పెరుగుదల, దోమల నివారణకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని చెరువులలో గుర్రపు డెక్క తొలగించాలని, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడిన ప్రతిఫలమే నేడు ప్రతి చెరువులో గుర్రపు డెక్క తొలగింపు ప్రక్రియ సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఎల్బీనగర్ జోన్ ఎంటమాలజిస్ట్ రజనీ, ఏఈ నరేష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల్ల కొండల్ రెడ్డి, నరసింహ ,కోకొండ జగన్, చేర్యాల శ్రీనివాస్, ఎండీ మహమ్మద్, మాస శేఖర్, అలిబిలి మహేందర్, సకినాల ప్రసాద్, ముధం శ్రీనివాస్ యాదవ్, ఫోటో బాలు, షఫీ, బాలేందర్, సుందర్, నర్సింగ్ నేత ,శ్యామ్ , తదితరులున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం



నవతెలంగాణ-ఘట్కేసర్

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ, ఘనాపూర్, పీకర్లెక్య, లింగాపూర్ తండాలలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం స్థాపించడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్లలో చేయలేనిది తాము 14 నెలలో చేశామన్నారు. ఘనాపూర్‌కు70 ఇండ్లను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోని బుధ వారం 27 ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్రెడ్డి, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, ఇన్‌చార్జి మేనేజర్ కవిత, బీ-బ్లాక్ అధ్యక్షుడు వేమల మహేష్ గౌడ్, మాజీ చైర్పర్సన్ ముల్లి పావని, మాజీ సర్పంచ్‌లు వేముల మమతమహేష్ గౌడ్, బద్దం గోపా ల్రెడ్డి, ఉదయ్ బ్రమార్రెడ్డి, మశ్చేందర్రెడ్డి, మామిండ్ల ముత్యాలదవ్, సామల అమరేందర్, పరమేష్ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



నవతెలంగాణ - చర్లపల్లి

బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని సోనియా గాంధీ నగర్ ఫేజ్-3 కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కనకయ్య ఆధ్వర్యంలో కృష్ణారెడ్డి నగర్ కమాన్, కుషాయిగూడలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని నిత్యం పరిసర ప్రాంతాలనుంచి నుంచి వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఉపయోగపడతాయన్నారు. బాటసారులు దాహార్తిని తీర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహేష్ కుమార్,సీసీఎస్ ప్రతినిధులు పద్మారెడ్డి, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాల్ నగర్‌లో కార్పొరేటర్ శాంతి పర్యటన



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్‌లోని 134వ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి బుధవారం వేణుగోపాల్ నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో మురుగునీటి సమస్య పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు, పారిశుధ్య వ్యవస్థ మెరుగుదల వంటి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరారు. ఈ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. అల్వాల్ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దే బాధ్యత తనపై ఉందని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కాలనీవాసులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ పి. సాహు, రాధాకృష్ణ, ప్రభ, సరిత, రవి, డాక్టర్ మిట్టల్, ప్రేమ్ కుమార్, అధికారులు డీఈ ప్రశాంతి, ఏఈ వరుణ్, జలమండలి అధికారులు రమేష్, సతీష్, రామారావు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సైరెడ్డి నరసింహ రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

సామాన్య ప్రజలకు సరైన సమయంలో ప్రథమ చికిత్స అందించడంలో అర్ఎంపీ, పీఎంపీల పాత్ర చాల కీలకమని అర్ఎంపీ, పీఎంపీల అధ్యక్షుడు సైరెడ్డి నరసింహ రెడ్డి అన్నారు. బుధవారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన అర్ఎంపీ, పీఎంపీల సమావేశంలో నూతన అధ్యక్షుడిగా సైరెడ్డి నరసింహరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీ, పీఎంపీలు ఎదుర్కొంటున్న సమస్యల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగాఎ. శ్రీనివాస్,మహేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా కొత్తపల్లి రాజేందర్ రావు, సంయుక్త కార్యదర్శిగా భాసాని విద్యాసాగర్,వెంకట్ రెడ్డి. కోశాధికారిగా ఎ.కుమార్, గౌరవ అధ్యక్షులుగా వి.చంద్రమౌళి, ముఖ్య సలహాదారుగా ఎం.ఆనంద రాజ్,డి సంజీవ, కార్యవర్గ సభ్యులుగా రచ్చ వాసుదేవ్ ,ఎం వి గౌడ్,శ్యాంసుందర్ లను ఎన్నుకున్నారు.

మచ్చ బొల్లారం డంపింగ్ యార్డ్‌ను తరలించాలి



నవతెలంగాణ-అల్వాల్

మచ్చ బొల్లారం డివిజన్‌లోని డంపింగ్ యార్డ్ కారణంగా 50 కాలనీల వరకు తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయని స్థానికులు బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. దుర్గంధం, దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. సాయంత్రం కాగానే డంపింగ్ యార్డ్ నుండి వచ్చే దుర్గంధంతో చుట్టుపక్కల కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దోమల బెడద ఎక్కువైందని వాపోయారు. ఆరోగ్యకరమైన జీవనం సాగించాలంటే డంపింగ్ యార్డ్‌ను వేరే చోటుకు తరలించాలని డిమాండ్ చేశారు. దాదాపు పదేండ్లుగా ఈ సమస్యలతో బాధపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ వాసులకు అండగా ఉంటానని మచ్చ బొల్లారం డివిజన్ నాయకులు డోలి రమేష్ హామీ ఇచ్చారు. డంపింగ్ యార్డ్‌ను తరలించకపోతే నిరసన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పవన్, రాజు, ప్రశాంత్ రెడ్డి, సాయి రెడ్డి నగర్ కాలనీ ప్రెసిడెంట్ దిలీప్, విజయ్, శ్రీధర్ రెడ్డి, రాజేశ్వరి, దాక్షాయణి, అనిత, అర్చన, నవ్యశ్రీ, పద్మ, లక్ష్మి పాల్గొన్నారు.



స్నేహ మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ - చర్లపల్లి

స్త్రీ తన ఇంటితో పాటు సమాజాన్ని అభివృద్ధి చేస్తుందని స్త్రీలు ప్రతి రంగంలో అగ్రస్థానంలో నిలిచి పేరు ప్రతిష్టలు తెచ్చుకుంటున్నారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఉప్పల్ నియోజకవర్గం జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్‌పరిధిలోని మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్‌లో స్నేహ మహిళా మండలి ఆధ్వర్యంలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరై, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, సాయిజెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, శ్రీశైలం యాదవ్, బోదాసు నరేష్, చంద్రశేఖర్, మురళి, రణమ, చంద్రం, మహిళ మండలి అధ్యక్షురాలు మదన, సుజాత, భారతి తదితరులున్నారు.

వీకర్ సెక్షన్ కాలనీలో అభివృద్ధి పనుల ప్రారంభం

నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని వీకర్ సెక్షన్ కాలనీలోని సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం అభినందనీయమని ఐఎన్టీయూసీ నాయకుడు ఎర్ర విజయరావు అన్నారు. బుధవారం వికస్ సెక్షన్ కాలనీలో రూ.20లక్షల నిధుల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం పట్ల వర్షం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలోని సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న మున్సిపల్ కమిషనర్ బట్టు నాగిరెడ్డి, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలో పారిశుధ్య పనుల కోసం రాత్రి పగలు తేడా లేకుండా నిరంతరం కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు

ఒలంపియాడ్‌లో విజయరత్న విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-బోడుప్పల్

ఎలాంటి పోటీ పరీక్షల్లోనైనా విజయరత్న స్కూల్ విద్యార్థులు సత్తాచాటుతున్నారని డైరెక్టర్లు విజయసేనా రెడ్డి, నరేంద్రనాథ్, నరసింహ, శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ నిర్వహించిన పోటీ పరీక్షలలో విజయరత్న విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్25 మెడల్స్, అంతర్జాతీయ జనరల్ ఒలంపియాడ్‌లో 22 మెడల్స్ సాధించి మరోమారు తమ సత్తా చాటారు. గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు ప్రశంసించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఈ ఘనత సాధించినందుకు తమకు గర్వకారణంగా ఉందని వారి పట్టుదల, కృషి విజయానికి కారణమని కొనియాడారు. ఇది మా ఉపాధ్యాయ బృందం నిర్విరామ శిక్షణ, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల నిరంతర కృషికి అద్దం పడుతోందన్నారు. తమ విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఘన విజయాలను సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి స్కూల్ దశ నుండే ఒక లక్ష్యాన్ని పెట్టుకుని దానికి తగినట్లుగా పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. పేదరికాన్ని జయించాలంటే చదువు ఒక్కటే మార్గమని తెలిపారు. మెడల్స్ పొందిన ప్రతి విద్యార్థికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ఇంకా ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు.

భవన నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ - చర్లపల్లి

మల్లాపూర్ వార్డు కార్యాలయంపై రూ.33లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అదనపు భవన నిర్మాణ పనులను బుధవారం మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. గది నిర్మాణంలో డోర్లు, కిటికీలు, ఎక్కడెక్కడ నిర్మించాలనే దానిపైన అధికారులకు పలు సూచనలు చేశారు. భవన నిర్మాణం పూర్తయితే కాలనీ సంక్షేమ సంఘాలకు, కుల సంఘాలకు, సమావేశాలు ఏర్పాటు కు ఉపయోగపడుతుందన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత పాటిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రవంతి, బీఆర్ఎస్ నేత సాయిజెన్ శేఖర్, శ్యాంసుందర్, శీను తదితరులున్నారు.

భర్త వేధింపులు తట్టుకోలేక భార్య ఆత్మహత్య



నవతెలంగాణ - జవహర్ నగర్

భర్త వేధింపులు తట్టుకోలేక భార్య ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని చనిపోయిన సంఘట న జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలాజీ నగర్, ముత్తుస్వామి కాలనీలో నివాసం ఉంటున్న దాసరి మహేష్(22), ఓనిగార్ల రమ్య (23) ఏడాది క్రితం ప్రేమ వివాహం చేసుకొని అదే కాలనీలో నివాసముంటున్నారు. మహేష్ పెళ్లి తరువాత ఎటువంటి పని లేకుండా జులాయిగా తిరుగుతూ తాగుడుకు బానిసై రమ్యను తాగడానికి డబ్బు కావాలని రోజూ వేధించేవాడు. మంగళవారం రాత్రి 8 గంటలకు మహేష్ తన భార్యతో గొడవపడి ఇంట్లో నుండి బయటకు వెళ్లి పోయాడు. దీంతో మనస్థాపానికి గురైన రమ్య బుధవారం తెల్లవారుజామున ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు బెడ్ షీట్‌తో ఉరి వేసుకున్నది. బయటకు వెళ్లిన మహేష్ తిరిగి వచ్చి డోర్ కొట్టగా రమ్య ఎంతకీ డోర్ తీయకపోవడంతో చుట్టుపక్కల వారి సహాయంతో తలుపు బద్దలు కొట్టి లోపలికి వెళ్లి చూడగా ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరే సుకొని వేలాడుతున్నది. 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయగా వారు పరీక్షించి చనిపోయినదని నిర్ధారించారు. తన కూతురు రమ్యను ఆమె భర్త రమేష్ మానసికంగా, శారీరకంగా వేధించడం వల్లనే ఆత్మహత్య చేసుకున్నదని రమ్య తల్లి ఐలమ్మ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మహేష్ అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించి, దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటి పన్నుపై వేధిస్తున్న బిల్ కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో ఇంటి పన్నుపై ప్రజలను వేధిస్తున్న ప్రజలను బిల్ కలెక్టర్ వినోద్‌పై చర్యలు తీసుకోవాలని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి ఎస్. సబిత అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ.. రాజకీయంగా ఆయనకు వత్తాసుగా ఉన్న వాళ్ళ బిల్లులు అడగట్లేదని ఆరోపించారు. మున్సిపల్‌కు బిల్లు కట్టిన తర్వాత రివ్యూ ఓపెన్ చేయడానికి రూ.300 తీసుకుంటున్నాడని, ఎవరైనా రేపు, మాపో కడతానంటే కొన్ని డబ్బులు ఇస్తే వెళ్ళిపోతున్నాడని చెప్పారు. ఈ విధంగా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే బిల్లు కలెక్టర్‌ను రాజీవ్ గృహకల్ప నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. వసూలు చేసిన ఇంటి పన్ను డబ్బులో అవకతవకలు జరుగుతున్నా యని, అలాట్మెంట్ కానీ ఇండ్ల పన్ను తన అవసరాలకు వాడుకుంటున్నారని ఆరోపించారు. బిల్‌కలెక్టర్ పై కమిషనర్, జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని బుధవారం నిర్వహించిన రాజీవ్ గృహకల్ప శాఖ సమావేశంలో నిర్ణయించారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వజ్రేష్‌యాదవ్ శంకుస్థాపన



నవతెలంగాణ -శామీర్ పేట

పేదలపాలిట సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. బుధవారం మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామంలో కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జి వజ్రెష్ యాదవ్ పార్టీ శ్రేణులతో కలిసి అర్హులైన పేదలకు మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలను నెరవేర్చాలన్నదే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కేశవరం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు రూ.5 లక్షలను మంజూరు చేసిన ఇండ్లకు శంకుస్థాపన చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బండి జగన్నాథం, మాజీ ఎంపీటీసీలు హనుమంత రెడ్డి, అఖిలేష్ రెడ్డి, ఉద్దమర్రి మాజీ సర్పంచ్ వెంకటేష్, పాల్గొన్నారు.

పశాంతంగా ఇంటర్ పరీక్షలు



నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. కొంపల్లిలోని సెయింట్ ఆంథోనీ జూనియర్ కాలేజీ వద్ద విద్యార్థులు పరీక్ష సెంటర్‌కు 30 ని॥ల ముందు హాజరై తమ క్రమ సంఖ్య చూసుకోవడం జరిగింది. విద్యార్థులు ప్రశాంతంగాపరీక్షలు రాశారు.

గాయని కల్పనను పరామర్శించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రముఖ గాయని కల్పన ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో విషయం తెలిసిన హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు బుధవారం హెూలిస్టిక్ హాస్పిటల్‌లో సీఈఓ డాక్టర్ సుబ్బారావుతో కలిసి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గాయని కల్పన ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకో వడం బాధాకరమన్నారు. ఆమె త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆమెకు ప్రభుత్వం తరఫున, నా తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కల్పన ప్రస్తుతం వైద్యుల సమాచారం ప్రకారం ఆమె ఆరోగ్య పరిస్థితి కుదుట పడుతుందని, రెండు రోజుల్లో ఆమె మరింతగా కోలుకుంటుందన్నారు. ఆమెకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని కార్పొరేటర్ చెప్పారు.



- వంతెన
  రోడ్డుపై వాహనాల అక్రమ పార్కింగ్
- రోడ్డుపై
  పేరుకుపోతున్న నిర్మాణ వ్యర్థాలు
- రోడ్డు
  పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి
- మాధవరం
  కాలనీ సంఘం అధ్యక్షులు ఆకుల వీరాస్వామి

అసంపూర్తిగా వంతెన నిర్మాణం

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి మెట్రో నుంచి పాపారాయుడు నగర్ మీదుగా.. ఆల్విన్ కాలని వరకు ఉన్న,హైటెన్షన్ రోడ్డులో, వడ్డేపల్లి ఎన్క్లేవ్ వద్ద నాలా మీద వంతెన నిర్మాణం ప్రారంభించడంతో, ట్రాఫిక్ సమస్య లేకుండా సాఫీగా ఆల్విన్ కాలని వరకు ప్రయాణించవచ్చు అనుకున్న వాహనదారులకు నిరాశ మిగిలింది.

నాలా వద్ద వంతెన పనులు అసంపూర్తిగా ఉండటం, దాదాపు పనులు పూర్తి చేసి కొద్ది మాత్రం పనులు ఎందుకు ఆపేసారని వాహన దారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నాలా వరకు పూర్తయిన రోడ్డు పూర్తిగా చెత్త, చెదారానికి వాహనాల అక్రమ పార్కింగ్‌కు, రాత్రి సమయాల్లో రోడ్డుపై వాహనాలు నిలిపి మద్యం సేవించే మందుబాబులకు అడ్డాగా మారిపోయింది. నాలా మీది వంతెన మాధవరం నగర్ ప్రవేశించే వద్ద, పనులు పూర్తి చేయకుండా నిలిపివేశారు. రోడ్డు కంకరతో, గతుకులతో ఉండటం వల్ల, అప్పుడప్పుడు వాహనదారులు ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఈ వంతెన పనులు త్వరగా పూర్తి చేసి, వాహనాల అక్రమ పార్కింగ్‌ను నియంత్రించి వాహన దారులు సాఫీగా ప్రయాణించేలా ప్రజలకు పూర్తి స్థాయిలో ఉపయోగపడేలా చేయాలని వాహనదారులు కోరారు.



పెండింగ్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి



వంతెన పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని మాధవరం నగర్ కాలని సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆకుల వీరాస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రయోజనార్థం, దాదాపు కోటి రూపాయల వ రకు ప్రజాధనం వెచ్చించి అధికారులు వంతెన నిర్మాణం పనులు చేపట్టారు. 90 శాతం పనులు పూర్తి చేసి, మిగిలిన ఆ కొద్ది పనులు పూర్తి చేయకుండా ఎందుకు ఆపుతున్నారని ప్రశ్నించారు. పెం డింగ్‌లో ఉన్న పనులకు ఉన్న అడ్డంకులు ఏవైనా ఉంటే త్వరగా పరిష్కరించాలన్నారు. వంతెన రోడ్డు పనులు పూర్తి స్థాయిలో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.

-మాధవరం నగర్ కాలని సంక్షేమ సంఘం అధ్యక్షులుఆకుల వీరాస్వామి

కార్మికులకు 26 వేలు వేతనం ఇవ్వాలి



- సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్

నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మున్సిపల్ కార్మికుల సమస్యలు అపరిస్కృతంగా ఉన్నాయని సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రగతి నగర్‌లోని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.మున్సిపల్ కమిషనర్ ఎండీ సాబీర్ అలీ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారిస్తామన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్, యూనియన్ ఉపాధ్యక్షులు పి. పెంటయ్య మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు నెల మొదటి తేదీ ఇస్తామని అనేకసార్లు వాగ్దానం చేసిన అమలు కావడం లేదు అన్నారు. వేతనాలు పనిచేసిన అన్ని రోజులకు వేతనం పూర్తిగా రావట్లేదు అన్నారు. వేతనంలో కోతలు విధిస్తున్నారని వాటిని తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 26000 నిర్ణయించే వరకు ఆంధ్రప్రదేశ్లోని మున్సిపల్ కార్మికుల వేతనం రూ.21000 నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన వారందరికీ మొదటి ప్రాధాన్యతగా ఇవ్వాలని కోరారు. పని ప్రాధాన్యత, స్వభావాన్ని బట్టి వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లుగా సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు రూ.19500 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రైన్ కోట్లు ,స్వెట్టర్లు, చెప్పులు సబ్బులు చీపుర్లు కొబ్బరి నూనె ఇతర సామాగ్రి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నాగశేషు, సత్యనారాయణ, జైపాల్, చెన్నయ్య, మనీ, వెంకటమ్మ, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

టీడబ్ల్యూజేఎఫ్ పాత్రికేయుల పక్షమే



- రాష్ట్రవ్యాప్తంగా నెంబర్ వన్ స్థానంలో నిలవాలి
- కుత్బుల్లాపూర్‌లో సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

నవతెలంగాణ-దుండిగల్

రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా ఏర్పడిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జర్నలిస్టుల ఆదరణతో నెంబర్ వన్ యూనియన్‌గా బలపడిందని టీడబ్ల్యూజెఎఫ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాష్ట్రం వ్యాప్తంగా జరుగుతున్న ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. బుధవారం మేడ్చల్-మల్కాగిరి జిల్లా లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజుల రామారం సర్కిల్ పరిధి నల్లగుట్ట నరసింహస్వామి ఆలయ ఆవ రణలో నియోజకవర్గ టీడబ్ల్యూజెఎఫ్ అధ్యక్షుడు గడ్డమీది అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తి నైపుణ్యతను, వ్యక్తి వికాసం పెంపొందించుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ..గత బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యా యం చేసిందన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలు పరిష్కరించాల్సి వుందని, హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్.కె సలీమా, తన్నీరు శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గుమ్మడి హరి ప్రసాద్, రోజారాణి, నియోజకవర్గం కార్యదర్శి శంకర్, గోవింద రావు, డప్పు రామస్వామి, తదితరులున్నారు.

అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



- జీడిమెట్ల ఫైర్ స్టేషన్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జీడిమెట్ల అగ్నిమాపక శాఖ అధికారి శేఖర్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని " కృష్ణవేణి టాలెంట్ స్కూల్ " లో బుధవారం అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. విద్యుత్ షార్ట సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగితే.. ఆ మంటలను నీటితో ఆర్పవద్దని తెలిపారు. Co2 , డీసీపీ సిలిండర్లను ఉపయోగించి ఆ మంటలను ఆర్పాలని వివరించారు. గ్యాస్ సిలిండర్ల వల్ల జరిగే అగ్ని ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇటీవల జీడిమెట్లలో అగ్ని ప్రమాదాల సంఖ్య పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా పరిశ్రమలలో , ఫంక్షన్ హాల్స్, సినిమా థియేటర్లు, తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ పరికరాలను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు ఫైర్ సేఫ్టీపై ప్రయోగాత్మక అవగాహన కల్పించారు. Co2 డీసీపీ సిలిండర్లను ఎలా ఉపయోగించాలో విద్యార్థులకు వివరించారు. ఫైర్ ఇంజన్ పనిచేసే విధానం , ఫైర్ ఇంజన్‌లో ఉండే పరికరాలు, వాటర్ ఫోర్స్‌ను పెంచే, తగ్గించే విధానాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, పాఠశాల ప్రిన్సిపల్ , సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం..



- బీఆర్ఎస్ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్
- "కైసర్ నగర్"లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం సేవకుడిలా పని చేస్తానని బీఆర్ఎస్ పార్టీ విప్, స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. బుధవారం గాజులరామారం డివిజన్ పరిధి కైసర్ నగర్ ప్రాంతంలో రూ.22 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 11 ఏండ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మరిన్ని నిధులు వెచ్చించి అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు.

అంతకముందు స్థానికంగా గల హనుమాన్ దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, పి.సమ్మయ్య యాదవ్, చిన్న చౌదరి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



- పరీక్ష కేంద్రాల వద్ద పోలీసుల బందోబస్తు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఇంటర్ ప్రథమ,ద్వితీయ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలోని ఆయా కళాశాలల పరీక్షాల కేంద్రాల వద్దకు చేరుకున్నారు. ఐడీపీఎల్‌లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, చింతల్‌లోని రెయిన్బో జూనియర్ కళాశాల వద్ద ఉదయం 8:45 నిమిషాలకు కేంద్రాల్లోకి అనుమతించగా విద్యార్థులు ఆదరాబాదరాగా పరీక్ష కేంద్రాల్లోకి వెళ్లారు. ప్రధాన రహదారికి ఇరువైపులా ఉండడంతో ఉదయం ట్రాఫిక్ సమస్యతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు హైరానా పడ్డారు. పోలీసుల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఉదయం పరీక్ష సమయంలో ట్రాఫిక్ సిబ్బంది కూడళ్ల వద్ద ఉండాలని పలువురు తల్లిదండ్రులు నవతెలంగాణ దృష్టికి తీసుకురాగా.. అక్కడే ఉన్న ట్రాఫిక్ సిబ్బందికి ఉదయం పూట కళాశాల ముందు, పాపయ్య యాదవ్ నగర్, సూర్యనగర్ కూడళ్ళ వద్ద ఐడీపీఎల్ ప్రధాన రహదారి వద్ద పోలీస్ ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సమస్యను ట్రాఫిక్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే గణనీయమైన అభివృద్ధి



- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాంగ్రెస్ పాలనలోనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గణనీయమైన అభివృద్ధి చెందిందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బుధవారం గాజులరామారం డివిజన్ మహాదేవపురం, కమలమ్మ నగర్ కాలనీవాసుల విన్నపం మేరకు రూ.60 లక్షలతో సీసీ రోడ్లు మంజూరైన సందర్భంగా ఆయా కాలనీలలో పర్యటించారు. ముందుగా కమలమ్మ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కూన శ్రీశైలం గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాదేవపురం కమలమ్మ నగర్ కాలనీ వాసుల కల నెరవేరిందని నియోజకవర్గం అన్ని డివిజన్ల అభివృద్ధి నా లక్ష్యం అన్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించినందుకు మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్,వెంకట్ రెడ్డి, యాదవ రావు, రమణారెడ్డి, శ్రీనివాసరావు, దిలీప్, నారాయణరెడ్డి, విజయ్, రాజిరెడ్డి, రామకృష్ణ, నాగరాజు, సింహాచలం, మల్లేష్, పార్థసారథి, కృష్ణ మహాదేవపురం, కమలమ్మ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



నవతెలంగాణ-నిజాంపేట్

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని పలుబస్తీల నుంచి భారీ సంఖ్యలో బుధవారం కాంగ్రెస్‌లోకి చేరారు. బాచుపల్లిలోని కాంగ్రెస్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలను హనుమంత రెడ్డి నూతనంగా చేరిన వారందరికీ కాంగ్రెస్ కండు వాలు కప్పి అభినందించారు. కార్పొరేషన్‌లోని 1వ డివిజన్ అధ్యక్షులు రాజిరెడ్డి వారి మిత్ర బృందం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా కొలన్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల కు ఆకర్షితులై పలు పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరుగుతు న్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి శరగడం నర్సింగరావు, డివిజన్ యువజన అధ్యక్షులు గంజి ప్రభాకర్ రావు, ఉపాధ్యక్షులు రాజు, సుర నవీన్ కుమార్, కృష్ణ చైతన్య బుగ్గరెడ్డి, సీనియర్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, పద్మారావు తదితరులు ఉన్నారు.

కిషోర్‌బాబుకు సత్కారం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇటీవల పదవీ విరమణ పొందిన సమాచార పౌర సంబంధాల శాఖ ఫోటో గ్రాఫర్ కిషోర్ బాబును మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఐఅండ్‌పీఆర్ శాఖ బుధవారం ఘనంగా సత్కరించింది. ఇన్‌చార్జి జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి స్వర్ణలతతో పాటు ఇంజినీరింగ్ విభాగం అధికారి నాగాంజలి, శాఖ సిబ్బంది కిషోర్ బాబును శాలువాతో సత్కరించారు. అలాగే డీఆర్‌డీవో సాంభశివరావు, కలెక్టరేట్ ఏవో రామ్మోహన్, కలెక్టర్ సీసీ చెందన్, పలువురు రెవెన్యూ సిబ్బంది, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు కిషోర్ బాబుకు శాలువా కప్పి సత్కరించారు. ఫోటో గ్రాఫర్‌గా కిషోర్ బాబు చేసిన సేవలను కొనియాడారు. కిషోర్‌బాబు శేష జీవితం ఆయురారోగ్యంతో సాఫీగా సాగిపోవాలని ఈ సందర్భంగా స్వర్ణలత ఆకాంక్షించారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



- కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

131 డివిజన్ కుత్బుల్లాపూర్ పరిధిలోని బాపునగర్‌లో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో బస్తీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా వారి సమస్యపై స్పందించారు. కొలన్, మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ డెవలప్‌మెట్ ఫండ్ (ఎస్డీఎఫ్) ద్వారా సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.24 లక్షల 50వేలు మంజూరు చేయించారు. శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం బస్తీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కొలన్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తి వచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లోకుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మరిన్ని నిధులు వేచించి అభివృద్ధి చేస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెంటయ్య, గడ్డం రాజేందర్ రెడ్డి, సిద్దయ్య, ఆగమయ్య, జెస్సి, ఈశ్వర్, వీరేష్, మల్లికార్జున్ రావు, కాలనీ వాసులున్నారు.



ఏడుపాయల వన దుర్గమ్మనీ దర్శించుకున్న అంబర్‌పేట బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, సీనియర్ నాయకులు అమూనూరి సతీష్ బాబ్లీ, సీనియర్ జర్నలిస్టు సతీష్ ముదిరాజ్, వర్కాల కృష్ణ తదితరులు నవతెలంగాణ-అంబర్‌పేట

చార్మినార్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్వీ.శేఖర్



నవతెలంగాణ-ధూల్‌పేట్

చార్మినార్ ట్రాఫిక్ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్వీ. శేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సురేందర్‌ను ఉన్నతాధికారులు బోరబండ పోలీసుస్టేషన్‌కు బదిలీ చేశారు. బోరబండ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్వీ.శేఖర్‌ను చార్మినార్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేయడంతో బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలన్నారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్: గురువారం సాయంత్రం :06.29 గం.
సహర్: శుక్రవారం ఉదయం :05.17 గం.

తొలి రోజు ప్రశాంతం

- జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం
- మొదటిరోజు పరీక్షలు రాసిన 87,523 మంది విద్యార్థులు
- 2,828 మంది గైర్హాజరు
- పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నేడు ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు..







నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్ష సమయానికి గంట ముందు నుంచే విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతించారు. విద్యార్థులను పూర్తి స్థాయిలో తనిఖీ చేసిన తర్వాతే కేంద్రాల్లోకి పంపించారు. మొత్తం 244 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించగా 90,351 మంది విద్యార్థులకు గాను, తొలిరోజు 87,523 మంది హాజరవ్వగా.. 2,828 మంది గైర్హాజరయ్యారు. ఇందులో జనరల్ 85,564 ఉండగా.. అందులో 83,017 మంది హాజరు కాగా, 2547 గైర్హాజరయ్యారు. అదేవిధంగా ఒకేషనల్ కోర్సుకు సంబంధించి 4,787 మంది విద్యార్థులకు గాను 4,506 మంది హాజరు కాగా.. 281 మంది గైర్హాజరయ్యారు. పరీక్షల నిర్వహణపై జిల్లా విద్యాశాఖాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. కేంద్రాల వద్ద ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా అన్ని కేంద్రాల్లో ఒక ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు విధులు కేటాయించి వైద్య శిబిరాలను నిర్వహించారు. విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకుని పరీక్ష కేంద్రాలకు చేరుకోవడంతో ఆయా సెంటర్ల వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. విద్యార్థులు కొంత ఇబ్బంది పడ్డారు. అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులను అనుమతించిన ప్పటికీ.. అక్కడక్కడ విద్యార్థులు రోడ్లపై ఉరుకులు పరుగులు తీస్తూ కనిపించారు. పరీక్ష కేంద్రాల వద్ద కొంత హడావుడి కనిపించింది. ఇక నగరంలోని పలు పరీక్ష కేంద్రాలను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో పాటు ఇంటర్మీడియట్, రెవెన్యూ అధికారులతోపాటు ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, సిట్టింగ్ స్క్వాడ్ బందాలను తనిఖీలు నిర్వహించారు. తొలి రోజు ఎలాంటి మాల్ ప్రాక్టీస్, మాస్ కాపియింగ్ వంటి ఘటనలు చోటుచేసుకోలేదని, ప్రశాంతంగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డి.ఒడ్డెన్న తెలిపారు. సెకండ్ ఇయర్ పరీక్షలు ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే జరగనున్నాయని ఆయన వివరించారు.

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

హైదరాబాద్ జిల్లా పరిధిలో నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్, పది సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశారు. వీటితోపాటు హైపర్ కమిటీ, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ ఏర్పాటు చేయగా.. ఆయా బృందాలు పరీక్షల నిర్వహణపై తనిఖీలు చేశారు. అంతేగాక ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారి, 25 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటంను పెట్టారు. ఇదిలావుంటే కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నాంపల్లి మండలంలోని విజయనగర్ జూనియర్ కామర్స్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లే ముందు ఆయన తన సెల్‌ఫోన్‌ను సెక్యూరిటీ పోలీసులకు అందజేశారు. పోలీసులు తనిఖీ చేసిన అనంతరం పరీక్షా కేంద్రంలోనికి వెళ్లి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా తాగునీరు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షా కేంద్రం ముందు భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరినీ తనిఖీ చేసిన తర్వాత లోనికి పంపాలని, సెల్ ఫోన్ ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులనులోనికి అనుమతించవద్దని మహిళాలకు, పురుషులకు వేరు వేరుగా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చూడాలని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు పరిశుభ్రమైన వాటర్ క్యాన్‌లలో ఉండేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట పరీక్ష కేంద్రం ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, డిపార్టుమెంట్ ఆఫీసర్ సరిత తదితరులున్నారు.

భగత్‌సింగ్ నగర్ వాసులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం. వెంకటేష్





నవతెలంగాణ-ముషీరాబాద్

రాంనగర్ బాగ్‌లింగంపల్లి భగత్ సింగ్ నగర్ గుడిసె వాసులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని సీపీఐ (ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం. వెంకటేష్ డిమాండ్ చేశారు. నగరంలోని స్థానిక సమస్యలపై సర్వేలో భాగంగా బుధవారం సీపీఐ(ఎం) ముషీరాబాద్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో రాంనగర్ డివిజన్ బాగ్‌లింగంపల్లి భగత్ సింగ్ నగర్ గుడిసెలలో సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో సీపీఐ (ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్ హాజరై మాట్లాడుతూ భగత్ సింగ్ నగర్ గుడిసె వాసులు అనేక సంవత్సరాలుగా గుడిసెలలో నివసిస్తున్నారని గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తానని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైన భగత్ సింగ్ నగర్ గుడిసే వాసులకు సొంత ఇండ్ల నిర్మాణం కోసం రూ.5 లక్షలు కేటాయించాలని కోరారు. బస్తీలోని ప్రజలకు బాత్రూంల సమస్య చాలా తీవ్రంగా ఉందని బాత్రూంల పైనున్న ట్యాంకులలో గతంలో వాటర్ నింపే వాటర్ అధికారులు ప్రస్తుతం ట్యాంకులో వాటర్ నింపడం లేదని దీంతో బస్తీ వాసులు సులబ్ కాంప్లెక్స్ లకు డబ్బులు చెల్లించి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని, బస్తీలో తాగడానికి సరిపడే నీళ్లు కూడా వాటర్ వర్క్స్ అధికారులు ఇవ్వడం లేదని కేవలం అర్ధగంట మాత్రమే మంచినీరు ఇవ్వడం ద్వారా బస్తీవాసులు రానున్న ఎండాకాలంలో త్రాగడానికి కూడా నీరు సరిపోని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వాటర్ వర్క్స్ అధికారులు బస్తీ వాసులకు సరిపడా నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.దశరథ్, ముషీరాబాద్ జోన్ కార్యదర్శి ఆర్.వెంకటేష్, జోన్ కార్యదర్శి వర్గ సభ్యులు కె.రమేష్, పాషా, మహేందర్ నాయకులు లెనిన్, మల్లయ్య, సంగీత, సంజీవ, శంకరయ్య, శ్రీనివాస్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

ప్రజాసమస్యలపై సీపీఐ(ఎం) పోరుబాట.. సీపీఐ(ఎం) అంబర్‌పేట జోన్ కార్యదర్శి రాములు



నవతెలంగాణ-అంబర్‌పేట

ఎన్నికల ఇచ్చిన హామీలను ప్రభుత్వం నేరవేర్చాలని సీపీఐ(ఎం) అంబర్‌పేట జోన్ కార్యదర్శి రాములు అన్నారు. అమలు కానీ ఆరు గ్యారెంటీలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో సరిపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంపై సీపీఐ(ఎం) అంబర్‌పేట జోన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై వివిధ వీకర్ సెక్షన్ కాలనీ, శాంతినగర్, గంగాబౌలి, మల్లన్న గుడి, బస్తీలో సర్వే చేసి బస్తీ వాసుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) అంబర్‌పేటజోన్ కార్యదర్శి రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తయిన వారు ఇచ్చిన ఆరు గ్యారెంటీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు కాలేదని ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు అమలు చేస్తామని, గ్యాస్ సబ్సిడీతో రూ.500కి, ఆసరా పెన్షన్ రూ.4వేలు, వికలాంగుల పింఛన్లు రూ.6వేలు, మహాలక్ష్మి పథకంలో ప్రతి మహిళకు నెలకు రూ.2500లు ఇస్తామని చెప్పి ప్రతి పథకానికి రేషన్ కార్డు లింక్ పెట్టడంతో చాలామందికి ఈ పథకాల అమలు కాలేదని వారు ప్రభుత్వ విమర్శించారు. రేషన్ కార్డు ఉండి కూడా ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సిడీ అమలు కావడం లేదని వారు సీపీఐ(ఎం) బృందానికి విన్నవించుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఫోటో దింపుకున్న ఇంతవరకు లిస్టు ప్రకటించకపోవడంతో వారు ఇండ్లు వస్తాదా.. రాదా.. అని ఆందోళన చెందుతున్నారని, ఒకవైపు ఇంటి కిరాయిలు పెరిగిపోతున్నాయని నిత్యావసర సరుకులు విపరీతంగా పెరిగి ఆకాశన్నాంటాయి. కానీ ప్రభుత్వాలు మాత్రం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో బస్తీవాసులు ఆందోళన చెందుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేసి పేద ప్రజానీకాన్ని ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) అంబర్‌పేట జోన్ కమిటీ సభ్యులు బి.సుబ్బారావు, బస్తీవాసులు మీనా, రేణుక, ఇందిరా, గట్టమ్మ కవిత తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడాలి

- సీఐటీయు ముషీరాబాద్ జోన్ కార్యదర్శి టి.మహేందర్



నవతెలంగాణ-ముషీరాబాద్

కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడాలని సీఐటీయు ముషీరాబాద్ జోన్ కార్యదర్శి టి.మహేందర్ కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం చిక్కడపల్లిలోని లేబర్ అడ్డా వద్ద కార్మిక నాయకుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 21 మందితో బీసీడబ్ల్యు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయు ముషీరాబాద్ కార్యదర్శి టి.మహేందర్ మాటాడుతూ నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. నూతన కమిటీ అడ్డామీద కార్మికులకు ఎలాంటి సమస్యలు వచ్చిన ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. అడ్డామీద కార్మికులకు వేసవి కాలంలో మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. చిక్కడపల్లి లేబర్ అడ్డామీద అనేక మంది పేద కార్మికులు ఉన్నారని వారికి ఎలాంటి సౌకర్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు పనులు లేక ఉదయం నుండి సాయంత్రం వరకు పనికోసం నిరీక్షిణ చేసే పరిస్థితి ఉందని వీరికి పని దొరకక కార్మికులు దీనస్థితిలోకి వెళ్తుతున్నారన్నారు. వీరికి పట్టణ ఉపాధి హామీ కల్పించి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాల్సిందిగా డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఇన్సూరెన్స్ కార్డులు ఇవ్వాలని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల, ప్రజాకార్మిక వ్యతిరేక పరిపాలన సాగిస్తుందని విమర్శించారు. సీఐటీయు దాదాపు 55 సంవత్సరాలుగా కార్మిక వర్గ ప్రయోజనాల కోసం నిరంతరంగా నిలబడి అనేక పోరాటాలు నిర్వహించి అనేక విజయాలు సాధించిందన్నారు. 4 లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి మళ్ళీ బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించి పోరాటాలు చేయకపోతే పేద ప్రజలకు మరింత పేదలుగా కార్మికవర్గం బానిసత్వంలో వెళ్లేటువంటి ప్రమాదం ఉందని వీటన్నిటిని ప్రతిఘటించేందుకు దేశంలో అతిపెద్ద సంఘమైన సీఐటీయులో సభ్యులుగా చేరి కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు ముషీరాబాద్ జోన్ నాయకులు సి.మల్లయ్య పాల్గొన్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా వెంకటయ్య, కార్యదర్శిగా అంజయ్య, ఉపాధ్యక్షులుగా దానయ్య, రాములు, కుర్మయ్య, మల్లయ్య, సహాయ కార్య దర్శులుగా రమేష్, బంగారయ్య, నాగేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి

- ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ..



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయని చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ పేర్కొన్నారు. బుధవారం బార్కస్ డివిజన్‌లోని బండ్ల గూడ మొహమ్మద్ నగర్‌లో కార్పొరేటర్ హాఫిజ్ పటేల్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో ధనవంతులు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి నిరుపేదలను ఆహ్వానించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వహబ్, అబ్దుల్ రెహ మాన్ షా, ఫాహద్ బిన్ అబ్దాడ్, అజమ్ షరీఫ్, మన్సూర్ అవల్గి, సాలె బాహమేద్, హాజీ తదితరులున్నారు.

'మేయర్ స్థానాన్ని కైవసం చేసుకుంటాం'



నవతెలంగాణ-ముషీరాబాద్

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ మేయర్ స్థానాన్ని కైవసం చేసుకుంటామని బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షులు గుండగోని భారత్ గౌడ్ అన్నారు. బుధవారం గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్, సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్‌తో కలిసి పార్టీ కార్యకలాపాలపై చర్చించారు. ఈ సందర్భంగా భారత్ గౌడ్ మాట్లాడుతూ త్వరలో జీహెచ్ఎంసీ మేయర్ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకోవడం తథ్యమన్నారు. రానున్న కార్పొరేటర్ ఎన్నికలు తరువాత వచ్చే శాసనసభ ఎన్నికల్లో బీజేపీ భారీ మెజారిటతో విజయాన్ని చేజిక్కించుకొని, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్తలు కలిసి కట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో టీ.గోపాల్ శ్రీకాంత్, వీఎస్‌టీ రాజు, పి.నర్సింగ్‌రావు, డి.ఎస్.రెడ్డి, పాల శ్రీను, నర్సింహ, సాయి కుమార్, ఆనంద్ రావు, వి.సాయి కుమార్, హర్షవర్ధన్ యాదవ్, మనీష్, ఉనీత్, సాయి పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించేది లేదని గోషామహల్ జీహెచ్ఎంసీ సర్కిల్-14 డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ దుబ్బాక లావణ్య అన్నారు. బుధవారం అబిడ్స్‌లోని మూడో అంతస్తులో గల ఆమె చాంబర్‌లో మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ సర్కిల్-14 పరిధిలోని మున్సిపల్ ఉద్యోగులు సమయానికి విధులకు హాజరు కావాలని సూచించారు. అధికారులు ప్రజా ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన సహించేది లేదని హెచ్చరించారు. జీహెచ్ఎంసీలోని వివిధ విభాగాల్లో అధికా రులతో పాటు సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావడం లేదని తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇకపై అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సకాలంలో విధులకు హాజరుకాని ఉద్యోగుల పట్ల క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజు సకాలంలో ఉద్యోగులందరూ హాజరుకావాలని సర్క్యులర్ విడుదల చేసామన్నారు.

మెకానిక్ షెడ్‌లో అగ్ని ప్రమాదం..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో ఓ మెకానిక్ షెడ్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకున్న సంఘటన మంగళవారం రాత్రి బేగంబజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సంబంధిత వివరాల ప్రకారం.. నాంపల్లి పటేల్ నగర్‌లోని బాచ్ మోటార్స్ మెకానిక్ షెడ్‌లో మంగళవారం రాత్రి సుమారు 11:22 గంటల సమయంలో మెకానిక్ షెడ్ లో నుంచి దట్టమైన పొగలు బయటికి రావడం స్థానికులు పోలీసులకు, గౌలిగూడ అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. మెకానిక్ షెడ్ మంటలు నిమిషాల వ్యవధిలోని ఉవ్వెత్తిన ఎగిసి దీంతో స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న గౌలిగూడ అగ్నిమాపక ఫైర్ ఆఫీసర్ బి.సుధాకర్, సిబ్బంది అరగంట పాటు శ్రమించి నీళ్లు చల్లి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌలి గూడ ఫైర్ ఆఫీసర్ బి.సుధాకర్, లీడింగ్ ఫైర్ మాన్ ఎ.బాలరాజ్, డీటీపీజే సైదులు, ఫైర్ మాన్‌లు బి.రాజ్ కిరణ్ ఎం.పవిత్రం షేక్ ఎజాజ్, బి.సాగర్ గౌడ్, అంబర్‌పేట ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

పద్మశాలి మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ముషీరాబాద్

హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో 9న జరిగే అఖిల భారత పద్మశాలి సంఘం 17వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం 8వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు, మాజీ అఖిల భారత పద్మశాలి సంఘం సాంస్కృతిక విభాగం కార్యదర్శి డాక్టర్ చిక్కా దేవదాసు బుధవారం రాంనగర్‌లోని తన కార్యాలయంలో మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. దేశం, రాష్ట్రంలో పద్మశాలీలు చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి పద్మశాలీల ఉజ్వల భవిష్యత్తుకై ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పద్మశాలీలు ఐక్యంగా ఉండి ఈ మహాసభ ద్వారా సమస్యల పరిష్కారం సాధించవచ్చునన్నారు. రాష్ట్రంలో పద్మశాలీలు 12 శాతం ఉన్నారని రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా మన వాటా మన హక్కుల అధికారం కోసం మేము ఎంతో మాకు అంతా అన్న నినాదంతో ప్రభుత్వ, పాలకుల దృష్టికి తీసుకుపోయి వాటి పరిష్కారానికి పద్మశాలీల ఉజ్వల భవిష్యత్తుకు ఈ మహాసభలు దోహదపడతాయన్నారు. దేశ రాష్ట్ర నలుమూలల నుండి పద్మశాలీలు చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహా సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్.బాలరాజ్, చంద్రశేఖర్, సుదర్శన్‌రావు, శ్రీకాంత్, శివకుమార్, తదితరులున్నారు.

రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

- అబిడ్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎల్.రవికుమార్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రాంగ్ సైడ్ వాహనదారులు డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని అబిడ్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎల్. రవికుమార్ హెచ్చరించారు. అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాల్లో హైదరాబాద్ ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ జోయల్ డెవిస్ ఆదేశానుసారం గత వారం రోజుల నుండి రాంగ్ సైడ్ డ్రైవింగ్, సక్రమంగా లేని నెంబర్ ప్లేట్లు, నెంబర్ లేని వాహనా లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా బుధవారం అబిడ్స్‌లో జీపీ దగ్గర, యూసఫ్ అండ్ కంపెనీ వద్ద, నాం పల్లి స్టేషన్ రోడ్డులో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసిన వారిపై కేసులు బుక్ చేసామన్నారు. మరికొందరిపై చాలా విధించినట్లు తెలిపారు. ఎవరైనా వాహనాలు ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘిస్తే చాలాన్‌తో పాటు కేసులు నమోదు చేసి జైలుకు తరలి స్తామని వాహన దారులను హెచ్చరించారు.

భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దేందుకు వికసిత్ భారత్



- యువ పార్లమెంట్-2025లో పాల్గొనండి..
- హైదరాబాద్ జిల్లా నోడల్ కేంద్రం సిటీ కాలేజీ

నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రపంచంలోనే భారతదేశాన్ని అత్యంత శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దేందుకు వికసిత్ భారత్ యువ పార్లమెంట్-2025ని భారత యువజన, క్రీడల మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా రూపొందించిందని సిటీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విప్లవ దత్ శుక్లా తెలిపారు. ఈ వేడుకలు హైదరాబాద్ నోడల్ జిల్లాలో సిటీ కాలేజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ పోస్టర్‌ను కళాశాలలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోని యువత ఆలోచన లకు, అభిప్రాయాలకు ప్రాధాన్యతను ఇచ్చి, విధాన నిర్ణయాల రూపకల్పనలో యువ దృక్పథాలకు చోటు కల్పించాలన్నారు. భారత ప్రధాని ఆలోచనలకు రూపమే వికసిత్ భారత్ యువ పార్లమెంట్ అని అన్నారు. యువ పార్లమెంట్‌లో పాల్గొన దలచిన వారు గూగుల్ మై భారత్ పోర్టల్‌లో మెగా ఈవెంట్‌ను క్లిక్ చేసి నమోదు కావచ్చన్నారు. రిజిస్ట్రేషన్ అనంతరం వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌ను ఏమనుకుంటున్నారనే అంశంపై ఒక నిమిషం వీడియో తీసి అప్లోడ్ చేయాల్సింటుందనీ పేర్కొన్నారు. ఈ రిజిస్ట్రేషన్ కార్యక్రమం మార్చి 9వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన వారిని రాష్ట్ర స్థాయికి, రాష్ట్ర స్థాయిలో ఎంపికైన వారిని జాతీయ స్థాయికి (పార్ల మెంట్) పంపించడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు 9494317649, 7618591249 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి ఖుష్బు గుప్తా, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్.డి.నాగరాజు, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్.సుదక్షణ, డాక్టర్. కృష్ణ చంద్ర, డాక్టర్.కె.భాస్కర్, ఐక్యూఏసి కన్వీనర్ డాక్టర్.నీరజ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల యుడీఐడీ కార్డులు జారీ హామీ హర్షణీయం

డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ జాతీయ కన్వీనర్, కో. కన్వీనరులు వల్లభనేని ప్రసాద్, కాటమోని వెంకటేశ్ గౌడ్



నవతెలంగాణ-ముషీరాబాద్

వికలాంగుల యుడీఐడీ కార్డులు జారీ చేస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ హర్షణీయమని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ జాతీయ కన్వీనర్, కో-కన్వీనరులు వల్లభనేని ప్రసాద్, కాటమోని వెంకటేశ్ గౌడ్‌లు బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. కొన్ని రాష్ట్రాలలో వికలాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 20 రకాల పథకాలు రాయితీలలో అమలు చేయకపోవడం వలన డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డెఫ్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో గత జనవరి నెలలో ఢిల్లీలో వికలాంగుల సాధికారత శాఖ కార్యదర్శి డాక్టర్ రాజేష్ అగర్వాల్ కలసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలో యుడీఐడీ కార్డులు జారీ చేసే వికలాంగులకు ఈ కార్డుల ద్వారా అన్ని సంక్షేమ పథకాలు రాయితీలు అమలు చేసి ఇవ్వాలని జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్, ప్రేమ్ కుమార్, అనంతగిరి, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో రాంనగర్ డివిజన్ బాగ్ లింగంపల్లిలోని లంబడి తండా బస్తీలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, అనిల్ కుమార్ యాదవ్, కార్పొరేటర్ రవిచారి, యువ నాయకులు ముఠాజై సింహ, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా మెగా మేళా..



నవతెలంగాణ - చర్లపల్లి

నాచారం డివిజన్ పరిధిలోని బద్ర గ్రాండ్ హెూటల్ లో జరిగిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెగా మేళా లో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ గారితో పాల్గొని ఎంఎస్ఎంఈ బైటేచ్ క్యాంపు ద్వారా లోన్ పొందిన లబ్దిదారులకు లోన్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తన బ్యాంక్ అకౌంట్ కూడా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లోనే ఉందని, ఈ బ్యాంక్ ద్వారా అనేక ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల లోన్ వల్ల పేద విద్యార్థులు కూడా బయటి దేశంలో చదువుకునే అవకాశం ఉంటుందన్నారు. చీఫ్ మేనేజర్ భాస్కర్ రావు, రఘునాథ్, సుధాకర్, పడ్నాయక్, బ్యాంక్ సిబ్బంది బి ఆర్ ఎస్ పార్టీ



ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. పరీక్ష ప్రారంభానికి ముందు ఓ సెంటర్ వద్ద విద్యార్థులు వెయిట్ చేస్తున్న దృశ్యం.



కలెక్టరేట్‌లో చలివేంద్రం ప్రారంభం, క్రీడలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ భవన్‌లో బుధవారం చలి వేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడలు, నత్యం, సాంగ్స్ వంటి కార్యక్రమాలను టీజీవో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డీఆర్‌వో హరిప్రియ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఆర్‌వో మహిళ దైనందిన జీవితంలో మహిళల పాత్ర, మహిళా శక్తి, మహిళల ధైర్య సాహసాలు, ఓర్పు, సహనం గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో టీజీఓ జిల్లా అధ్యక్షులు జి.వినోద్ కుమార్, కార్యదర్శి డాక్టర్ కురుమూర్తి, డీఈఓ ఐ.విజయకుమారి, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ఎ రాధిక, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఝాన్సీ, యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి గోపాల్‌రావు, ఎల్‌డీఎం శివ ప్రసాద్, టీజీవో ఉపాధ్యక్షులు రవీందర్, జిల్లా టీజీవో మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

రోగుల భద్రత, సంరక్షణలో ఉస్మానియా ఆస్పత్రి విజయం



- ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్ సహాయ

నవతెలంగాణ - ధూల్ పేట్

రోగుల భద్రత, సంరక్షణలో ఉస్మానియా ఆస్పత్రి విజయం సాధించిందని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్ సహాయ అన్నారు. ఉస్మానియా జనరల్ హాస్పిటల్ ఇన్ఫెక్షన్ నివారణ నియంత్రణలో ఓ మైలురాయిగా నిలించిందన్నారు. ఉస్మానియా జనరల్ ఆస్పత్రి హాస్పిటల్ ఇన్ఫెక్షన్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ కమిటీ (హెచ్ఐసీసీ) సమావేశాలు 100 సెషన్‌లను విజయవం తంగా పూర్తి చేసింది. ఈ సందర్భంగా ఆస్పత్రి నర్సు లతో సమావేశ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రోగుల భద్రత, సంరక్షణ నాణ్యతను పెంపొం దించడానికి కొనసాగుతున్న ప్రయత్నాలలో గణనీయమైన విజయాన్ని సాధించామన్నారు. ఈ మైలురాయిని గుర్తుచేసుకోవడానికి, ఐపీసీ బృందం వారి అనుభవాలను పంచుకోవడం, కాలక్రమేణా సంభవించిన సానుకూల మార్పులపై అభిప్రాయాన్ని అందించిం దన్నారు. ఇన్ఫెక్షన్ నివారణ ప్రోటోకాల్‌లకు కట్టుబడి ఉండటం, పెరిగిన అవగాహన ప్రభావాన్ని బృందం హైలైట్ చేసిందనీ సూచించారు. ఫలితం మెరుగైన రోగి ఫలితాలు, సురక్షితమైన ఆరోగ్య సంరక్షణ వాతావరణం ఏర్పడిందన్నారు. ఉస్మానియా జనరల్ హాస్పిటల్ అధిక-నాణ్యత, రోగి-కేంద్రీకృత సంరక్షణను అందించడానికి కట్టుబడి ఉందన్నారు. ఇన్‌ఫెక్షన్ నివారణ, నియంత్రణలో శ్రేష్ఠత కు ఆసుపత్రి యంత్రాంగం ప్రయత్నిస్తూనే ఉందన్నారు.

హెచ్ఐసీసీ చేపట్టిన ముఖ్య కార్యక్రమాలు..

- సీఏయుటీఐ, సీఎల్ఏబీఎస్ఐ, వీఏపీ, ఎస్ఎస్ఐ వంటి కీలక పని తీరు, సూచికలను (కేపీఐ లు) లెక్కించేందుకు చెక్‌లిస్ట్‌ల అభివృద్ధి చేశారు.
- రోగి భద్రతను మెరుగుపర చడానికి ప్రత్యేకమైన ఐసీఎన్ నర్సింగ్ అధికారులచే రోజువారీ ఆడిట్‌లు నిర్వహించబడతాయి.
- ప్రిస్క్రిప్షన్ ఆడిట్‌లు, క్లినికల్ ఫార్మకాలజీ తో యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) డేటా సేకరణ.
- అధిక ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో శుభ్రపరచడం, క్రిమిసంహారక తరచుదనం పెరిగింది.
- ఆపరేటింగ్ రూమ్‌లలో పర్యావరణ భద్రతను పర్యవేక్షించడానికి గాలి నమూనా.
- నీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రపరచడం.
- విద్యార్థులతో సహా ఉద్యోగులందరికీ హెచ్ఐసీ కార్యకలాపాలపై వర్క్‌షాప్‌లు అండ్ డిపార్ట్‌మెంటల్ శిక్షణలు.

ఈ హెచ్ఐసీసీ లో మల్టీ డిసిప్లినరీ నిపుణుల బృందం చైర్‌పర్సన్‌గా సూపరింటెండెంట్ డాక్టర్ రాకేష్ కుమార్ సహాయ్, కన్వీనర్‌గా సీఎస్ఏ ఆర్ఎంఓ - 1 డాక్టర్ జయ కృష్ణ, కార్యదర్శిగా డాక్టర్ శంకర్ వెంకటేషన్, సీఏఎస్ ఆర్ఎంఓలు డాక్టర్ సిద్దిక్, డాక్టర్ పద్మజ, మైక్రోబయాలజీ ప్రొఫెసర్ డాక్టర్. సౌమ్యశ్రీ, క్వాలిటీ కోఆర్డినేటర్, హేమలత, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సులుగా సునీతరావు, వివిధ విభాగాల సభ్యులు డాక్టర్ శ్రీనివాస్, క్లినికల్ ఫార్మకాలజీ డాక్టర్ శివ కుమార్, జనరల్ సర్జరీ డాక్టర్ కవిత, సీఏఎస్ ఆర్ఎంఓ, మంగమ్మ సిఎన్ఓ, లింక్ నర్సుల అనుభవాన్ని పంచుకున్నారు.

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE: CITY CIVIL COURT, AT: HYD'BAD
O.P.NO.2013 of 2024

Between:-
Shaik Hubeen ...Petitioner
AND
Md.Imran Khan and others ...Respondents.

To,
Vineeth Dunde S/o.not known, Aged Major, Occ: Insured of the vehicle Br. No. AP-28-DN-0091, R/o.H. No.2-3-64/1/1/1/A/1, Jaiswalgarden, Amberpet, Hyderabad, TG 500013. ...Respondent No.2.

NOTICE

Please take notice that the petitioner here inabove filed the above OP against you and others claiming compensation for the injuries received by him road accident. The above OP is posted to 20-03-2025 for your appearance.
Therefore, you are hereby requested to appear before the above said court on 20-03-2025 at 10.30 a.m., either in person or through an Advocate duly instructed, and file your counter if any. Failing which the above matter will be heard in your absence.

// BY ORDER OF THE COURT //
P.NARASIMHA
Advocate
Hyderabad.
Cell No.9100085959
Counsel for petitioner

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT KALWAKURTHY
O.S. No. 19/2022

BETWEEN:
P. Anjaiah (deceased) represented by legal heirs P. Anjamma and others ....(Plaintiffs)
AND
Narayan Venkat Reddy and others .....(Defendants)

//SUMMONS/NOTICE PUBLICATION//

The plaintiffs have filed a suit for declaration and recovery of possession against the defendants. In the meantime, defendants D4 and D5 have passed away, and their legal heirs intentionally did not receive the summons. An application in IA 61/2025 under Order 22, Rule 4 of C.P.C. has been filed. as per the order vide IA 104/25, the Hon'ble Senior Civil Judge at Kalwakurthy has ordered substitute service through publication in the newspaper.
You, the legal heirs of defendants D4 and D5, namely:
- R13. T. Jyothi (W/o Late T. Sudhakar Reddy), Age: 50 years
- R14. T. Nandini (D/o Late T. Sudhakar Reddy), Age: 26 years
- R15. T. Ramchandra Reddy (S/o Late Lachi Reddy), Age: 60 years
- R16. T. Venkat Reddy (S/o Late Lachi Reddy), Age: 56 years
- R17. G. Vijender Reddy (S/o Late Lachi Reddy), Age: 43 years
- R18. G. Jagath Reddy (S/o Late Lachi Reddy), Age: 40 years
- R19.G.Boji Reddy s/o late Lachi Reddy, age: 38 yrs,
- R20.G.Shekar Reddy s/o late Lachi Reddy, age: 35 yrs,
- R21. G.Nandini d/o late Lachi Reddy, age: 32 yrs,

All are agriculturalists residing at Sirsanagandla village, Charakonda Mandal, Nagarkurnool District. You are hereby summoned to appear before the Hon'ble Senior Civil Judge, Kalwakurthy, on 13-03-2025 at 10:30 AM. You may appear either personally or through your advocate.Failure to appear will result in the matter being decided ex-parte based on the material available on record.

// BY ORDER OF THE COURT//
MOHD.JAMEEL AHMED
Advocate, Kalwakurthy
Nagar kurnool District
Cell No. 9440873749

IN THE COURT OF HON'BLE III ADDL. DISTRICT AND SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR
I.A.NO.541 OF 2019 IN O.S.NO.802 OF 2018

Between:
P.Sathi Reddy and others ...Petitioners/Plaintiffs
And
Ch.Srinivasa Prasad Rao and others ...Respondents/Defendants

To
Ch.Venkataramana Rao, S/o.Ch.SrinivasaPrasada Rao, aged about 48 years, Occ: Business, Ro.Flat No.1, Behind PadmashaliKalyanaMandapam, West Marredpally, Secunderabad ...Proposed Respondent/ Defendant No.5

Take notice that the plaintiff filed the above suit for specific performance of an agreement of sale, dt.14.03.1999 in respect of the suit schedule property therein against the defendants and this Hon'ble Court was pleased to order for steps by way of publication for your appearance before the above Court on 13.03.2025at 10.30 a.m. either in person or through an authorized Advocate and answer the claim of the plaintiff, failing which the matter will be decided as per material available on record.

//BY ORDER//
M.KRISHNA RAO
T.SATYANARAYANA,
Advocates
Plot No.A-34, Sainath Colony, Vanasthalipuram, Hyd- 500 006, Telangana State. (M) 9989894094

IN THE COUT OF THE THE HON'BLE ADDL SENIOR CIVIL JUDGE: R.R.DIST. AT CHEVALLA.
I.A.No. 161 of 2024. IN O.S.No. 298 of 2022.

Between:
Sri.K.Vijaya Bhaskar Reddy ..Petitioner/Plaintiff.
And
Mr.Dadla Sridhar & 2 others. ..Respondents/Defendants.

NOTICE

To.
1. Mr.Dodla Sridhar & others. S/o Late D. Venkat Rao. Aged 52 years, Occ; Business. Rio H.No. 11-2-289, 3rd Floor, Mallargadda. sitaphalmandi. Secunderabad.-500061.
2. Mr.D. Ravi Sanjay. S/o Late D.venkat Rao. Aged Major, Occ; Advocate, Río H.No. 11-2-289, 1st Floor, Mailargadda, sitaphalmandi. Secunderabad.-500061.
3. Mr. Dodla Abhishek. S/o D.Ravi Sanjay. aged Major, Occ;Advocate, R/o H.No. 11-2-289, 1st Floor, Maillargadda. sitaphalmandi. Secunderabad.-500061.

Please take notice that the plaintiff herein filed the above I.A for amendment of pleadings and the said I.A stands posted for your appearance. Hence you are by required to appear in the above said court on the above said court on **20.03.2025,** if you fail to appear on the above said date the matter will be decided exparty.
Hence this notice.

(By order of the court)
Bh.Ravi Kumar.
T.Sailender Singh
Advocate
H.No. 8-1-284/179. O.U.Colony. Shaikpet. Hyderabad. Ph:9848086464,

---

IN COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT MAHABUBNAGAR
I.A.No. 813 of 2014 In O.S.No. 190 of 2014

Between:
Gulam Mazharuddin ...Petitioner/ Plaintiff
And
Syed Javed Ali & Others ...Respondents/ Defendants

To:
Mohd.Iqbal, Merchant S/o Mohd.Ibrahim,R/o H.No.9-4 116/26, Towli Chowki, Hyderabad

WHEREAS the Petitioner has filed above Petition for impleading you as Defendant No.6. The said case stands posted on 18-03-2025 for your appearance. You are hereby directed to appear before the above Court on said date at 10-30 a.m. either in person or through Advo cate, in default the matter will be decided on the material avai lable on record. Date: 04-03-2025

// BY ORDER OF THE COURT //
Counsel for Petitioner/Plaintiff
K.PRATAP KUMAR
Krishna Nivas
H.No. 1-4-130/A/7/B, Kamala Nehru Colony, Bayamma Thota, Mahabubnagar - 509001. Telangana State
(Mobile: 9848069541)

IN THE COURT OF THE HON'BLE MACT CUM XXIV ADDL. CHIEFJUDGE, CITY CIVIL COURT: AT HYDERABAD.
O.P.NO. 917 OF 2022

BETWEEN:-
P. Babu ...Petitioner
AND
Bharadwaj P.V.L. & another ... Respondents

To,
R1. Bharadwaj P.V.L. S/o P.V.S.R.A. Swamy, aged about 41 years, Occ: Driver cum Owner of Mahindra Y Jailo bearing No.AP-10BF-6859, R/o Flat No.G6, Evenue Apartments, Road No.14, Banjara Hills, Hyderabad - 500094.

That the above named petitioner filed the above OP for claiming compensation against you for the injuries sustained by the petitioner in a Motor Accident, occurred on 04-12-2015, under the jurisdiction of P.S. Kothakota, Mahabubnagar District (now Wanaparthy District) and the said OP is now posted to **12-03-2025** for your appearance. Therefore you may appear before the Hon'ble Court on the date mentioned above at 10-30 AM either in person or through an advocate, failing which, the matter will be decided in your absence as per law.

"BY THE ORDER OF THE COURT"
P. GIRIVARDHAN REDDY,
Advocate,
H.No. 4-31, Flat No.201, Hanuman Swathi Plaza, Vikasnagar, Dilsukhnagar, Hyderabad – 500060.

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT; AT :: HYDERABAD
O.S.NO.4045 OF 2024

BETWEEN:
K.Madhu Sudhan Chary .....Plaintiff.
A N D
Kavitha Reddy and others .....Defendants.

To,
(1)Smt. M.Kavitha Reddy, W/o Mamidi Vinod Reddy, Aged bout: 52 years, Occ: House Wife, R/o H.No. 1-8-35/2, Chikkadapally, Hyderabad – 20.
(2)A.Umakanth Yadv, S/o A.Kishan Kumar, Aged bout: 35yrs, Occ: Press Reporter, R/o H.No.1-8-35/2 Chikkadapally, Hyderabad – 20.
(3)Geetha Reddy, W/o not known, Aged bout: 51yrs, Occ: Business, R/o H.No. 1-8-35/2, Chikkadapally, Hyderabad – 20.
(Defendants 1 to 3)

Please take notice that the above named plaintiff has filed the above said suit against you for Perpetual Injunction and the said suit is posted to 20.03.2025 for your appearance. Hence you, the defendants 1 to 3 are hereby requested to appear before the above said court on 20.03.2025 at 10.30 a.m either in person or through an advocate, otherwise, the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
Madhu Sudhan Chary,
S/o Late K.Laxminarayana
R/o H.No. 1-8-747/3, Baghlingampally, Nallakunta, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT : MAHABUBNAGAR
I.A.No. 210 OF 2023 IN O.S.No. 48 OF 2014

Between:
P.Bharathamma (died per LRs) and others ...Petitioners/Plaintiffs
And
Smt.Chittemma and others ...Respondents/Defendants

To,
Gorla Uma Devi W/o V.V.Bhaskar Chowdary, R/o H.No.1-95/B/15/2/P, PETUNIA-2,NECTR Gardens, Madhapur, Serilingampally, Ranga Reddy District - 500081.

Take notice that the above named Petitioners/Plaintiffs filed above application under Order I Rule 10(2) of CPC to implead you as defendant no.4 in the above suit. You are hereby directed to appear before the Hon'ble Additional Senior Civil Judge, at Mahabub nagar on **12/03/2025** at 10-30 A.M. in respect of the above case, failing which the matter will be decided in your absence.

//By order of the Court//
P.Ranjith Kumar Reddy
Advocate
H.No.8-2-402/A/1/2, Road No.5, Banjara Hills, Hyderabad-500034.

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL DISTRICT JUDGE AT SANGAREDDY
I.A.NO. 995 OF 2024 IN O.S.No 37 OF 2019

Between:
Smt Ashanagari @ Navari Shankaramma @ Poshamma ...Petitioner/Plaintiff

To,
Manne Achyuth Reddy S/o. Dr. Sathyanarayana Reddy Aged about 22 years, Occ: Agriculture, R/o. H. No. 8-3-167/D/16 Kalyan Nagar, Phase-I, near A.G Colony, S.R Nagar, Ameerpet Hyderabad. ...Respondent No.8

WHEREAS the petitioner/plaintiffs have filed restoration petition the vide I.A No. 995 of 2024 in O.S No. 37 of 2019. The said petition is posted on 18-03-2025 for your appearance. You are hereby required to appear on that day at 10.30 a.m. either in person or through pleader, failing which the matter will be decided as per law.

//BY ORDER OF THE COURT//
A.M. JANARADHAN GOUD
Advocates, Sangareddy.
Cell No. 9985659482

కోర్ట్ నోటీసు
గౌరవ ఐదవ అదనపు జిల్లా జడ్జి గారి కోర్ట్, మిర్యాలగూడ
A.S.NO. 42 OF 2024

మధ్యన :
పగిళ్ళ వెంకటరమణా రెడ్డి, సేల్స్ మేనేజర్ RKS సాబు మోటార్స్ ప్రైవేటు లిమిటెడ్, సోమాజిగూడ, హైదరాబాద్. ... అప్పీలెంట్
మరియు
1) మెసర్స్ శ్రీసాయి వైష్ణవి ఆటో మరియు జనరల్ ఫైనాన్సు, ఆఫీస్ డోర్ నెంబర్. 14-698, శాంతినగర్ కాలనీ, మిర్యాలగూడ పట్టణం, నల్లగొండ జిల్లా, Rep by మేనేజింగ్ పార్ట్ నర్ గడ్డం రవీందర్ రెడ్డి
2) టి. వెంకట అమిత్ ప్రకాష్ @ అమిత్ కుమార్ తండ్రి రాం కిషోర్, వయస్సు: 50 సంవత్సరములు, వృత్తి: వ్యాపారము, నివాసము: ఇంటి నెంబర్. 2-1076/5/abcd, శ్రీ విద్యా స్కూల్ దగ్గర, తిలక్ నగర్, హైదరాబాద్. ... ప్రతివాదులు

To
టి. వెంకట అమిత్ ప్రకాష్ @ అమిత్ కుమార్ తండ్రి రాం కిషోర్, వయస్సు: 50 సంవత్సరములు వృత్తి: వ్యాపారము, నివాసం: ఇంటి నెంబర్. 2-1076/5/ abcd, శ్రీ విద్యా స్కూల్ దగ్గర, తిలక్ నగర్, హైదరాబాద్.

పై అప్పీల్ కేసులో టి. వెంకట అమిత్ ప్రకాష్ @ అమిత్ కుమార్ అనబడే నీవు రెండవ ప్రతివాదిగా ఉన్నావు. ఇట్టి పై అప్పీల్ కేసులో నీకు కోర్ట్ వారి ద్వారా అప్పీల్ నోటీసులు పంపినప్పటికి నీకు ముట్టనందున సదరు ఈ పత్రికా ప్రకటన ద్వారా రెండవ ప్రతివాది అయిన నీకు తెలుపుట ఏమనగా ! సదరు పై అప్పీలు నెంబర్. 42 OF 2024 నీ హాజరు నిమిత్తం తేది: 11-03-2025 నాటికి వాయిదా ఉన్నది.

కావున సదరు తేది 11-03-2025 నాడు ఉదయం 10.30 గంటలకు పైన తెలిపిన గౌరవ కోర్ట్ వారి ముందు మీరు స్వయంగా కాని, మీ తరపు న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఇట్టి పై అప్పీలు లో నీకు ఏమైనా ఆక్షేపణలు ఉంటే తెలుపుకోగలవు. లేని యెడల పై అప్పీలు నీ పరోక్ష మందు తీర్మానించబడునని నీకు ఇందుమూలముగా తెలపడమైనది.

//కోర్ట్ వారి అనుమతితో//
ఇట్లు
సుదర్శనం రాంబాబు,
న్యాయవాది, మిర్యాలగూడ
సెల్: 9948166139

IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT, AT: KUKATPALLY
O.S.No.11 OF 2025

BETWEEN:
1.Smt.Degaonkar Vandana
2.Sri.Degaonkar Akshay Prakash @ Akshay Prakash Degaonkar ..Plaintiff/s
AND
1.The Mandal Revenue Officer, Serilingampally Mandal
2. All concerned ...Defendant/s

To,
All Concerned,
Please take notice that the above suit is filed for declaration of legal heir and declaration of title to declare the plaintiffs as the legal heirs to the deceased Late Prakash Degaonkar, who died intestate on 19.11.2017 and to declare the plaintiffs as the successor and possessor of the suit schedule property and the same is posted to 07.04.2025 for appearance in the above said court at 10:30AM. If anyone wants to defend the said suit shall attend the Court in person or through counsel. Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined exparte.

SUIT SCHEDULE PROPERTY

All that the open plot bearing No. 64, in Survey Nos.38, 39 & 42 admeasuring 378 Sq. Yards or 316 Sq. metres, situated at rest of the area of Madeenaguda Village, Serilingampally Mandal & Municipality, Ranga Reddy District and bounded by:
NORTH : 40 Feet Wide Road
SOUTH : Plot No. 73
EAST : Plot No. 63
WEST : Plot No. 65

(BY ORDER OF COURT)
Smt.Gayathri,
AOR Supreme Court of India
Sri. B. Balaji Sukumar
Sri. Sunil, Advocates
Flat-103, 1-10-186, Rajeswari Castle Apartments, Street No. 7, Ashok Nagar, Hyderabad – 500020.
Ph: 9391327107
Counsel for Plaintiffs

IN THE COURT OF THE HON'BLE IX ADDL.JUNIOR CIVIL JUDGE, AT:HYDERABAD
O.S.No.5034 OF 2024

BETWEEN:-
1.EARNEST BENJAMIN BADDIPUDDI S/o: Late B.Samuel Benjamin, Aged about 75 yrs, Occ: Retd. Permanent R/o: H.No. 71/2RT H.No.10-3-396 Vijayanagar colony, Hyderabad.
2.BADDIPUDDI LEENA W/o: Baburao Aged about 75yrs, Occ: Retd.R/o: L.B.Nagar, R.R.Dist. Permanent R/o: H.No.71/2RT H.No.10-3-396 Vijayanagar colony, Hyderabad. Rep by GPA Holder Earnest Benjamin Baddipuddi
3.SAMUEL DAVID BENJAMIN S/o: Late B.Samuel Benjamin, Aged about 65 yrs, Occ:Retd. Employee Presently R/o: U.S.A, Permanent R/o: H.No.71/2RT H.No.10-3-396 Vijayanagar colony, Hyderabad. Rep by GPA Holder Earnest Benjamin Baddipuddi
4.SOBHA RACHEL W/o.Erampalli Ramesh Babu Aged about 45 yrs, Occ:Household R/o:Flat.No.301, Block-A, 3 rd Floor, Marvel Medows, New Friends Colony, Upperpallym R.R.Dist. R/o: H.No .71/2RT H.No.10-3-396 Vijayanagar colony, Hyderabad.
5.DINAH GRACE W/o.Isac Prabhakar. Aged about 48 yrs, Occ: House hold Permanent R/o: H.No.71/2RT H.No.10-3-396 Vijayanagar colony, Hyderabad
6.DEBORRA BENJAMIN W/o: Late.Julian Benjamin. Aged about 73 yrs, Occ:Retd. R/o. 71/2RT H.No.10-3-396 Vijayanagar colony, Hyderabad. Rep by GPA Holder Earnest Benjamin Baddipuddi
7.MARY SARITHA W/o.Nolin Kumar Aged about 49 yrs, Occ: Pvt. Service R/o:United Kingdom. Permanent R/o: H.No.71/2RT H.No.10-3-396 Vijayanagar colony, Hyderabad Email.id : marysaritha @rediffmail.com Rep by GPA Holder Earnest Benjamin addipuddi
8.SALOME KUCHIPUDI W/o. Nithin Aged about 46 yrs, Occ:Pvt. Service R/o. United Kingdom Emai.id:salomepeters2000@Yahoo.com Permanent R/o: H.No.71/2RT H.No.10-3-396 Vijayanagar colony, Hyderabad Rep by GPA Holder Earnest Benjamin Baddipuddi
9.VIJAYA VICTOR W/o.Late. B.Victor Samson Aged about 68yrs Occ: Retd. R/o:2-2/79, Jaihind Residency,Manchirevula, R.R.Dist. Permanent R/o: H.No.71/2RT H.No.10-3-396 Vijayanagar colony, Hyderabad
10.VINAY VICTOR S/o.Late. B.Victor Samson Aged about 46yrs Occ:Private Service R/o. United Kingdom. Permanent R/o:H.No. 71 /2RT H.No.10-3-396 Vijayanagar colony, Hyderabad
11.VIVEK VICTOR S/o. Late. B.Victor Samson Aged about47yrs, Occ: Pvt.Service. Presently R/o. United Kingdom. Permanent R/o: H.No.71/2RT H.No.10-3-396 Vijayanagar colony, Hyderabad Rep by GPA Holder Vijaya Victor. ...PLAINTIFF
A N D
1. The MRO, ASIFNAGAR HYDERABAD
2. ALL CONCERNED ...DEFENDANTS

Whereas the above named Plaintiff has filed above Suit against you for Declaration as Legal Heir. You are hereby summoned to appear in this Court in person or by a pleader on 07-03-2025 at 10:30 A.M, failing which the matter will be heard and decided in your absence as exparte.

(BY ORDER OF THE COURT)
A.CHETAN
Advocate
18, II Floor, Hardy Complex
12 4, M.G.Road, Secunderabad.3

IN THE COURT OF HON'BLE VIII ADDL. DISTRICT JUDGE: R.R.DISTRICT, AT: LB NAGAR
A.S.NO. 37 OF 2024

BETWEEN:
Jj.Joseph & another ...Appellants
AND
Ram Prakash Nagori & others ...Respondents

TO,
Smt.Shobha Devi, W/o.Ram Prakash Nagori, Aged 45 years, Occ: Home Maker R/o 8-2-628/G/6, Plot No.11 Banjara Hills, Hyderabad ...Respondent No.2.

NOTICE

Take notice that the Appellants preferred the above appeal against you and other Respondents and the same is posted to 25/03/2025 for your appearance. Make it convenient to appear on 25/03/2025 at 10.30 AM either in person or through your advocate, otherwise, the matter will be decided in your absence

// By order of the Court//
M. NAGESHWARA RAO
K.BHOOPATHI RAO
ADVOCATES
Flat No. 201, II Floor, Archies Metro, Shiva Ganga Colony, LB Nagar, Hyderabad
COUNSEL FOR APPELLANTS

Hon"ble Iind Additional Junior Civil Judge cum XIII Addl Judicial Magistrate of First Class, At: Rajendranagar
O.S.No. 640 of 2024

Between:
1.Nishtala Subhadra W/o.Late. N.Sridhar Aged :65 years, Occupation: Household, R/o.Plat No.52, NFC colony, Bandlaguda Jagir Village, Chitrapuri colony, Bandlaguda, Hyderabad-500008.
2.N.Balasavithamani, D/o.Late. N.Sridhar, Aged:45Years, Occupation: Employee, R/o.Flat No.52, NFC Colony, Rajendranagar, Hyd-500 008.
3.N.Sasibala D/o.Late.N/Sridhar, Aged:43 years, Occupation: Employee, R/o.Flat No.52, H.No. 4-2-107, Bandlagida, Bandlaguda Jagir village, Rajendranagar Mandal, Hyderabad-500 008. ...PLAINTIFFS
AND
1.The Mandal Revenue Officer/ The Tahsildar Rajendra Nagar Mandal, Hyderabad.
2.All Concerned. ...DEFENDANTS

WHOM SO EVER ALL CONCERNED.

Please take notice that the above named Petitioners filled the above Petition seeking Declaration in favour of them as they are only the legal heirs of Late. Nistala Sridhar S/o.Late, N.Narasimham, who died on 28.04.2016. The above Petition is posted on 21.03.2025 at 10.30 AM in the above said Court, if any body having any claim or objection may approach this Hon'ble Court with valid documents either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

// BY ORDER OF THE COURT//
Y.V.S.S.SIVA SARMA,
Y.HARIKA, Advocates
12-1-331/35, ASIF NAGAR, DATTATREYA COLONY, HYDERABAD-500 028.
Mobile No.9347537455.

IN THE COURT OF THE HON'BLE VI ADDL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT LB NAGAR
O.S. NO. 101 OF 2025

Between:
1) Nuhe Faheem Alias Nuhie Amena Faheem D/o. MOHD FAHEEM, aged about 32 year, Occupation: Service, Presently Residing at 24118, Cedar Creek Lane, Plainfield,illinois 60586, USA, Passport No.A20449222, Rep by her GPA Holder Hamed Ali Tanveer S/o. Mahmood Ali aged about 61 years, Occ: Business, R/o. H.No.16-11-17/10/2/A, Flat No.403, Dream House Projects Apartments, Malakpet, Hyderabad, T.G
2) Mohammed Faheem S/o. Mohd Habeebuddin, aged about 68 year, Occupation: Service, Presently Residing at 24118, Cedar Creek Lane, Plainfield, illinois 60586, USA, Passport No.A24541621 Rep by her GPA Holder Hamed Ali Tanveer S/o. Mahmood Ali aged about 61 years,Occ: Business, R/o. H.No.16-11-17/10/2/A, Flat No.403, Dream House Projects Apartments, Malakpet, Hyderabad, T.G. ...Plaintiffs
AND
1) Tahsildar, Saidabad Mandal, Hyderabad, T.G.
2)Sub-Registrar Registration Office L.B Nagar, Ranga Reddy District, T.G
3) All Concerned ...Defendants
To
All Concerned ...Defendant No.3

Please take notice that the above named Plaintiffs has filed the above suit for declaration of the legal heirs of the deceased the above suit is posed on 13.03.2025 at10:30 AM in the above mentioned court, you have to appear in person or through an advocate on that day, otherwise you will be set exparte.

//BY THE ORDER OF THE COURT//
T.ALI MIRZA
MOHD RIYAZATH ALI
Advocate
22-8-362, Darulshifa, Hyderabad, T.S.
Cell No.9849097653

PUBLIC NOTICE

The General public is hereby Informed that my client **RAMAVATH MOHAN SINGH S/o.RAMAVATH SOMLA NAYAK,** aged about 33Yrs., Occ: Farmer R/o.H.No.3-15, Turkaplly Thanda, Nizamsagar Mandal, Mohammad Nagar, Tunkepalle, Nizamabad Dist. Telangana state. had lost his below mentioned Sale Deed Document bearing No.1599/2000, Regd at SRO, Kukatpally of House No. 5-25/1 new house No.8-7-28/6/4/1 on part of Plot No.1 in Sy. No.10, 11 & 12 admeasuring 200 Sq. Yds or 167.20 Sq. Mtrs situated at Rajarajeshwari Nagar, Old Bowenpally Village, Kukatpally Municipality, Balanagar Mandal, Medchal-Malkajgiri Dist. Telangana.
The General public is hereby cautioned not to deal with said lost document in any manner, and any transaction in respect of said lost document is void and shall not bind on our client and the finder, if any may handover the said document to the undersigned.

J. ASHOK KUMAR,
ADVOCATES
Gandimaisamma X-Roads, Dundigal Municipality, Cell: 988-512-0647.

PUBLIC NOTICE

It is informed to the General Public that, **Tella Koteshwar Reddy S/o. T. Bal Reddy** intends to avail loan from Jana Small Finance Bank Limited, Hyderabad Branch by mortgaging all that the residential house bearing No: 1-1-248/1, on plot bearing No: 226, in survey Nos:470,471 & 472 admeasuring 133.00 Sq. yards or 111.18 Sq. meters with built up area of 1200 Sq. feet (consisting of ground floor 600 Sq. feet + first floor 600 Sq. feet) Situated at Srinivasa Nagar Housing Colony, Kapra Mandal, Medchal Malkajgiri District towards security and the said property is standing in the name of Smt. Mittapally Sumalatha W/o. M. Chandu &Sri.Mittapally Chandu S/o. M. Yadagiri claiming that they have purchased the above said property from legal heir of B. Vijaya Kumari i.e., B. Sudhakar through registered sale deed document No:2848/2014. If any one is having anu objection relating to the right, title and possession on the above said property, they may approach the undersigned along with necessary proofs and documents within one week from the date of this public notice. If no objection are received within the said period, the bank will proceed further and no objections will be entertained thereafter.

K.P.SARADHI
ADVOCATE

THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, YADADRI-BHONGIR: AT BHONGIR
I.A.NO.619 OF 2024 IN ARB OP NO.06 OF 2022

BETWEEN:
M/s. Jain Irrigation Systems Ltd. ...Petitioner/ Petitioner
AND
The Competent Authority/ Revenue Divisional Officer, Bhongir and others ...Respondents/ Respondents

To
R2. Project Director, N.H.A.I, Project Implementation Unit, Door No. 331/2RT, 2nd Floor, R.S. Nagar, Masab Tank, Hyderabad-57.
R3. The Sole Arbitrator cum Addl. Joint Collector, Nalgonda

NOTICE

That the above case is filed by the petition to set aside the Arbitration Award No.G2/16925/2010, dated 06-02-2014 passed by the Arbitrator-cum-Addl. Joint Collector , Nalgonda and further enhance the compensation to the petitioner @ Rs.8,000/- per sq yards along with all statutory benefits and said matter is posted on 21-03-2025 for your appearance. If you fail to appear on 21-03-2025 at 10.30AM before the above said Hon'ble Court either in person or through advocate, the matter will be decided exparte as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)
VALLAMDASU
VENKATAIAH GOUD
ADVOCATE: BHONGIR

IN THE COURT OF THE HON'BLE ADDL DISTRICT & SESSIONS JUDGE COURT , R. R. DISTRICT, AT: LB. NAGAR
O. S. NO. 441 OF 2019

BETWEEN:
Darnamomi sathyamma Plaintiff
V/S
P. Ravindar and another ....Defendents

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా నా క్లైంటు ధర్నా మోని సత్యమ్మ పిడుగు రవీందర్ మరియు పిడిగు వెంకటేష్ D1 మరియు D2 ల పైన రంగారెడ్డి జిల్లా గౌరవ ఐదవ డిస్ట్రిక్ కోర్టులో పార్టిషన్ దావా వేసినారు కానీ కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిన అవి తీసుకోవడం లేదు కావున కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా తెలియ చేయాలనీ ఆర్డర్ వేసినారు కోర్ట్ ఆర్డర్ ప్రకారముగా బహిరంగ ప్రకటన ద్వారా తెలియడం ఏమనగా 1.పిడుగు రవీందర్ 2.పిడుగు వెంకటేష్ ఇద్దరి ఇంటి నెంబర్ 4-1-170 అనుమాగల్ హయత్ నగర్ గ్రామం మరియు మండలము రంగారెడ్డి జిల్లా గారాల మీద ఉన్న కేసు కు కింద చూపిన డేట్ రోజున మీరు గాని మీ తరఫున లాయర్ ద్వారా గాని తేదీ 10/03/2025 రోజున ఉదయం10 గంటల 30 నిముషములకు గౌరవ ఐదవ డిస్ట్రిక్ కోర్టునందు హాజరు కావలెను లేనిచో మీ కేసును ఏకపక్షంగా మీకు వ్యతిరేకంగా ఆర్డర్ ఇవ్వడం జరుగుతుంది కావున కోర్ట్ ఆర్డర్ ప్రకారం బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుంది.

ఇట్లు
కె అరుణ్ కుమార్
న్యాయవాది
ఇంటి నెంబర్ 2-46/1 శ్రీ శ్రీ నగర్ కాలనీ, కమ్మగూడ, తుర్కయంజాల్ మున్సిపాలిటీ, అబ్దుల్లాపూర్మెట్ మండల్ రంగారెడ్డి డిస్ట్రిక్ 501510
PH:9912118569

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

- కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆదేశాల మేరకు రూ.50 లక్షల నిధులతో సీసీ రోడ్ల పనులను నియోజకవర్గం పరిధిలోని సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ బుధవారం ప్రారంభించారు. వీటితోపాటు డివిజన్ పరిధిలో సుమారు రూ.2 కోట్ల నిధులతో ఏర్పాటు చేసినటువంటి అభివృద్ధి పనులు పూర్తయిన వెంటనే కాలనీవాసులు అభీష్టం మేరకు ఎమ్మెల్యే దానం ప్రారంభిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్గు రమేష్ శ్రీనివాస్, నందు, నాగరాజు, సరిత, భాను ప్రకాష్, రాములన్న, తౌఫెల్, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.



టీడీపీ ఎఎస్‌రావ్‌నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు, బాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు నీరుకొండ సతీష్ కుమార్ వెరికోస్ వెన్ కి సర్జరీ చేయించుకొని ఇంటివద్ద రెస్ట్ తీసుకుంటున్నాడు. అతనిని బీఆర్ఎస్ యువజన నాయకుడు కనకరాజు గౌడ్, బీజేపీ నాయకుడు ఏనుగు సీతారాం రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు గోబేరు రమేష్ కలసి పరమార్శించారు. నవతెలంగాణ-కాప్రా

ప్రమాదపు లోగిళ్లు.. వ్యాపార కేంద్రాలు

- ట్రేడ్ లైసెన్సులు లేకుండానే షాపుల నిర్వహణ..
- ఫైర్ సేఫ్టీ నిబంధనలకు నీళ్లు..
- గోదాముల్లో పేలుడు స్వభావమున్న వస్తువులు నిలువ
- తరచూ ప్రాణనష్టం.. ఆస్తి నష్టం జరిగినా మారని అధికారులతీరు..



సికింద్రాబాద్ స్వప్నలో కాంప్లెక్స్‌లో అగ్ని ప్రమాదం



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో రూబీ లాడ్జ్ కింద సెల్లార్లో ఎలక్ట్రిక్ బైక్ లో మంటలు

నవతెలంగాణ-బేగంపేట్

అనునిత్యం రద్దీగా ఉండే సికింద్రాబాద్ ప్రాంతానికి అగ్ని ప్రమాదాల ముప్పు పొంచి ఉంది. సాధారణంగా వేసవి కాలంలో మాత్రమే జరిగే అగ్ని ప్రమాదాలు సికింద్రాబాద్ ప్రాంతంలో మాత్రం కాలంతో సంబంధం లేకుండా జరుగుతూనే ఉంటాయి. ఈ అగ్ని ప్రమాదాల వల్ల తీవ్ర స్థాయిలో ప్రాణ నష్టం జరుగుతుంది. ఫైర్ సేఫ్టీ అధికారులు, ఇతర అధికారయంత్రాంగం అగ్ని ప్రమాదం జరిగి ప్రాణనష్టం అయితే తప్ప స్పందించిన దాఖలాలు లేవనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఫైర్ ఇంజన్ దూరని ప్రాంతాలు..

రాష్ట్రంలోనే పేరున్న వ్యాపార కేంద్రాలు.. నిత్యం వందలాది మంది వినియోగదారులతో రద్దీగా ఉండే ప్రాంతాలు. రోజు కోట్ల రూపాయల టర్నోవర్.. కానీ అవి ప్రమాదాపు లోగిళ్లుగా మారాయి. సికింద్రాబాద్‌లో ముఖ్యమైన వ్యాపార కేంద్రాలుగా ఉన్న రాణిగంజ్, జనరల్‌బజార్, టోబాకోబజార్, బట్టల బజార్ తదితర ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు తరుచుగా సంభవిస్తున్నాయి. ఇటీవల రాణిగంజ్‌లో అగ్ని ప్రమాదం జరిగి ఆస్తి, ప్రాణానష్టం అయింది. మరలా అలాంటివి జరిగితే ఆస్తి, ప్రాణానష్టం ఎక్కువగా జరిగే అవకాశాలున్నాయి. వ్యాపారుల అత్యాశ, అధికారుల నిర్లక్ష్యం వల్ల వీటి గురించి పట్టించుకున్న వారే కరువయ్యారు.

నిబంధనలన్ని హుష్ కాకీ..

రాణిగంజ్ ఐరన్, శానిటరీ, మోటార్, భారీ యంత్ర పరికరాలకు ఇది ముఖ్యమైన ప్రాంతం. రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా కర్ణాటక, మహారాష్ట్రల్లోని కొన్ని ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి వినియోగదారులు తమకు కావాల్సిన వస్తువులు కొనుగోలు చేస్తుంటారు. జనరల్‌బజార్, బట్టల బజార్, టోబాకోబజార్ లాంటివి హోల్‌సేల్స్ బట్టల వ్యాపారానికి పేరుగాంచినవి. కళాసీగూడ, జనరల్ బజార్ లాంటి చోట వందలాది గోల్డ్‌స్మిత్‌లుగా పనిచేస్తుండగా పెద్ద సంఖ్యలో బంగారు నగల విక్రయ దుఖాణాలు ఉన్నాయి. కానీ ఆ ప్రాంతంలో 80 శాతం భవనాలు 20 నుంచి 100లోపు గజాల విస్తీర్ణంలో నిర్మితమైనవే ఉన్నాయి. 30 గజాల స్థలంలో కూడా నాలుగు, ఐదు అంతస్తుల భవనాలు ఉన్నాయి. సెట్‌బ్యాక్‌లు వదలకుండా ఉన్న రోడ్లు ఆక్రమించి నిర్మాణాలు చేసుకున్నారు. దీంతో కనీసం ఆటో కూడా వెళ్లలేనటువంటి ఇరుకైన గల్లీలుగా మారాయి. ఆ ఇరుకైన గల్లీలు నిత్యం పాదాచారులతోనే కిటకిటలాడుతూ ఉంటాయి. ఇటీవల రాణిగంజ్ పెయింట్స్ దుకాణంలో జరిగినటువంటి అగ్ని ప్రమాదం వల్ల అక్కడ ఒక్క షాపు కూడా మిగలలేదు. ఆ ప్రాతంలో అధికంగా దుకాణాలు ఉండటంతో చుట్టు కొన్ని వందల మీటర్ల దూరం వరకు ఫైర్ ఇంజన్ లోపలికి వెళ్లే పరిస్థితి లేదు. రైలు పెట్టేల్లా, ఆకాశాన్ని తలదన్నేలా నిర్మించిన భవనాల్లో ఎవరైనా చిక్కుకునిపోతే వారిని భయటకు తీయడం కష్టం. రాణిగంజ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో వెనుకవైపుతో పాటు డిస్టలరీ రోడ్ నుంచి ఫైర్ ఇంజన్ వెళ్లే అవకాశం ఉండటంతో మంటలు పక్కకు వ్యాపించకుండా నిలువరించగలిగారు. కానీ అక్కడ కనీసం ఆటో కూడా లోపలకు వెళ్లదు. వీటితో పాటు కళాసీగూడ, జనరల్‌బజార్ లాంటి ప్రాంతాల్లో బంగారు ఆభరణాలు చేసే వందల వ్యాపార సంస్థలున్నాయి. చిన్నచిన్న ఇరుకైన ఇండ్లలో పదుల సంఖ్యలో బెంగాళీ కార్మికులు పనిచేస్తుంటారు. బంగారు ఆభరణాల తయారీ సంస్థల నుంచి వెలువడే రసాయనాలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతుంటారు. రాణిగంజ్‌లో పెద్ద సంఖ్యలో గోదాములు ఉన్నాయి. అలాగే ఐరన్ వ్యాపారులు ఎలాంటి నిబంధనలు పట్టించుకోకుండా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. చాలా సంస్థలకు కనీసం జీహెచ్ఎంసీ నుంచి ఒక్క ట్రేడ్ లైసెన్సులు కూడా ఉండవంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వీటితో పాటు ప్రేలుడు స్వభావాలున్న పెయింట్స్ గోదాములు, కెమికల్ గోదాములు ఉన్నాయి. వీటిలో పెద్ద ఎత్తున వాటిని నిలివ ఉంచుతున్నారు. కొన్ని రకాల భారీ యంత్రాలు వినియోగించే యజమానులు పెద్ద పెద్ద, పెయింట్, ఆయిల్ డ్రమ్ములు నిలువ ఉంచుకుంటున్నారు. ఐరన్ వ్యాపారులు రోడ్లు ఆక్రమించి ఐరన్ షీట్లు వేస్తున్నారు. వాటిని కట్ చేయడానికి పెద్ద పెద్ద గ్యాస్ సిలిండర్లు వినియోగిస్తున్నారు.



బోయిగూడలోని స్రాలోప్ దుకారణంలో మంటలు

గత కొంత కాలంగా జరిగిన అగ్ని ప్రమాదాలు..

రాణిగంజ్‌లో ఏషియన్ పెయింట్స్ గోదాములో అగ్ని ప్రమాం జరిగి కోట్ల ఆస్తి నష్టం వాటిల్లింది. ఈ ప్రమాదంలో ఆరు ఫైర్ ఇంజన్లు 108 ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి దాదాపు 10గంటల పాటు శ్రమించి మంటలు ఆర్పివేశారు. బోయిగూడలోని స్రాలోప్ దుకారణంలో మంటలు అంటుకుని 13 మంది అగ్నికి ఆహుతి అయ్యారు. మినిస్టర్స్ రోడ్‌లో బట్టల గోదాములో అగ్ని ప్రమాదం సంభవించి ఐదుగురు మృతిచెందారు. ఆ భవనాన్ని దాదాపు వారం రోజులు పాటు మంటలు ఆర్పివేసిన తరువాత కూల్చివేశారు. ఆ ప్రమాదంలో మృతులు కాలి బూడిద అయ్యారే తప్ప వారి డెడ్ బాడీలు లభించలేదు. కుటుంబ సభ్యులకు వారి ఎముకలు ఏరి ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఆ సంఘటన మరువక ముందే మినర్వా కాంప్లెక్స్‌లోఅగ్ని ప్రమాదం జరిగి ఏడుగురు మృతి చెందారు. అంతకు ముందు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలోని రూబీ లాడ్జి సెల్లార్లో ఎలక్ట్రిక్వాహనాలు జార్జింగ్ సమయంలో మంటలు అంటుకుని దట్టమైన పొగలు వెలువడంతో ఊపిరి ఆడక ఏడుగురు మృతి చెందారు. ప్రమాదం నుంచి బయట పడేందుకు లాడ్జ్‌పై నుంచి కిందకి దూకుతూ గాయాలపాలయ్యారు.

అధికారులందరిదీ నిర్లక్ష్య వైఖరే..

అన్ని రకాల నిబంధనలు కాలరాసి కొనసాగుతున్న వ్యాపార సంస్థల పట్ల అన్ని విభాగాల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ట్రేడ్ లైసెన్సుల నుంచి ఎక్కడ ఏవి నిలువ ఉంచుతున్నారనేది తెలియదు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు అమలు చేయాల్సిన జీహెచ్ఎంసీ కండ్లు మూసుకుని ఉంది. అగ్నిమాపక శాఖ కూడా తనకు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తుంది.

ఇప్పటికైనా అధికారులు కండ్లు తెరిచి ఆ ప్రాంతాల్లో కొనసాగుతున్న వ్యాపార సంస్థలు నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అధికారి వివరణ ..

సికింద్రాబాద్ ఫైర్ స్టేషన్ అధికారి శ్రీ దాస్ వివరణ అడగగా వేసవి కాలంలో అగ్నిప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. గతంలో అగ్ని ప్రమాదాలు జరిగాయి కాబట్టి వాటిని దృష్టిలో పెట్టుకొని అధికారులు ఎప్పటికప్పుడు అలర్ట్‌గానే ఉన్నామన్నారు. అటువంటి అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఎప్పటికప్పుడు అవేర్నెస్ ప్రోగ్రాములు చేస్తున్నామని అలాగే ప్రజలకు, దుకాణదారులకు షాపింగ్ కాంప్లెక్స్‌లలో ఎప్పటికప్పుడు తనిఖీలు, నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

నీట్ పరీక్ష నిర్వహణకు పరీక్షా కేంద్రాలను గుర్తించండి



- పరీక్షా కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ఉండేలా చూడాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

మే 4న జరిగే నీట్ యూజీ పరీక్ష నిర్వహణ కోసం హైదరాబాద్ జిల్లాలో పరీక్షా కేంద్రాలను గుర్తించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నీట్ యూజీ పరీక్ష నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. నీట్ అర్హత పరీక్ష కోసం పరీక్ష కేంద్రాలను జిల్లాలో గల కేంద్రీయ విద్యాలయాలు,ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, రైల్వే స్కూల్స్, ఆర్మీ స్కూల్స్, ఇంజినీరింగ్ కళాశాలలు, సెంట్రల్ యూనివర్సిటీలు, సీబీఎస్ఈ పాఠశాలలు, జవహర్ నవోదయ విద్యాలయాలు అలాగే ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి అందులో ఉన్న మౌలిక వసతులు, అలాగే చేపట్టావాల్సిన చర్యలపై సత్వరమే నివేదిక అందించాలని తహసీల్దార్లను ఆదేశించారు. నీట్ పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాల ఎంపికకు నియమ నిబంధనల ప్రకారం అందులో ఉండాల్సిన మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. జిల్లాలో దాదాపు 35 వేల మంది అభ్యర్థులు పరీక్ష రాసే వీలున్నందున పరీక్ష నిర్వహణ రోజున అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా పరీక్ష రాసేందుకు వీలుగా బెంచీలు, కుర్చీలు, తాగునీరు, మూత్రశాలలు, సీసీ కెమెరాల పనితీరు, తరగతి గదులు, లైటింగ్, ఫ్యాన్లు, భద్రత దష్ట్యా ప్రహరి గోడ, విద్యుత్ సరఫరా, తదితరాల వంటి సౌకర్యాలను పర్యవేక్షించి డివిజన్ల వారీగా తహసీల్దార్లు కేంద్రాలలో మౌలిక సదుపాయాలపై నివేదిక అందించాలన్నారు. ఆ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందని, అలాగే ప్రతి గదికి 24 మంది అభ్యర్థులు పరీక్ష రాసేలా గదులు ఉండాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్ఓ ఈ. వెంకటాచారి, డీఈఓ ఆర్.రోహిణి, డీఐఈఓ ఒడ్డెన్న, అదనపు డీసీపీ నర్సింహారావ్, కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ బి శైలజ, ప్రిన్సిపాల్ కేంద్రీయ విద్యాలయాలు సవిత రాణి, రూపెందర్ సింగ్, సురేష్ కటోచ్, ఆర్డిఓలు రామకష్ణ, సాయిరాం, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో అవగాహన సదస్సు

- పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్, బోర్డు సీఈవో మధుకర్



నవతెలంగాణ-కంటోన్మెంట్

దివ్య దిశ సంస్థ ఆధ్వర్యంలో గురువారం కంటోన్మెంట్ బోర్డ్ కార్యాలయంలో మానవ అక్రమరవాణా, వెట్టిచాకిరి నివారణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ సిఇవోతో పాటు ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్కరి స్వేచ్ఛగా, గౌరవంగా బతికే హక్కు రాజ్యాంగం కల్పించిందని, వెట్టి చాకిరి, మానవ అక్రమ రవాణా చట్టరీత్యానేరం అని, ఇలాంటి నేరాలను ఎట్టి పరిస్థితులలోనూ క్షమించకూడదని కఠినమైన శిక్షలు ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. అలాంటి నేరాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని, సమాజంలో ఇలాంటి విషయాలు ఎవరి దృష్టికి వచ్చినా వదిలేయకుండా వెంటనే దాని పైన స్పందించాలని తెలిపారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్తే అలాంటి నేరాలను తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ అవగాహన కార్యక్రమాలలో పోలీస్ లేబర్ డిపార్ట్‌మెంట్ వారిని కూడా భాగస్వామ్యం చేస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. భాధితులు ఇలాంటి నేరస్తుల బారిన పడటానికి ప్రధాన కారణం పేదరికం, సామాజిక వెనకబాటు అని, చిన్న పిల్లలను బిక్షాటన వైపు మళ్లించడంలో కూడా అక్రమరవాణా కూడా ఓ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. ఇలాంటివి అరికట్టాలంటే ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉందని, అవగాహన కార్యక్రమాలు భవిష్యత్‌లో ఏర్పాటుచేసినా వ్యక్తిగతం తన సహకారంతో పాటు ఎమ్మెల్యేగా ప్రభుత్వం తరపున కూడా పూర్తి సహాయం అందచేస్తామని హామి ఇచ్చారు. కంటోన్మెంట్ బోర్డ్ ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల కూడా ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ ఉద్యోగులు తమ రోజు వారి విధి నిర్వహణలో భాగంగా కంటోన్మెంట్ ప్రజలతో కలిసి ఉంటారు. కాబట్టి వారికి అవగాహన కల్పించడం వల్ల సమాజంలో ఎంతో మార్పు వస్తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

సీఎంను విమర్శించే స్థాయి తీన్మార్ మల్లన్నకు లేదు

- గజ్జలకాంతం



నవతెలంగాణ-బంజారాహిల్స్

రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి తీన్మార్ మల్లన్నకు లేదని ప్రజా సంఘాల జేఏసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నేత గజ్జల కాంతం అన్నారు. బుదవారం బంజారా హిల్స్‌లోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్లన్న తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అనాదిగా బీసీలకు న్యాయం చేసింది కేవలం కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అండ దండలతోనే మల్లన్న రెచ్చిపోతున్నారని విమర్శించారు. భవిష్యత్తులో బీసీ నాయకున్ని ముఖ్యమంత్రిని చేసేది కూడా కాంగ్రెస్ పార్టీనే అన్న విషయాన్ని మరవ వద్దన్నారు. ఐదేండ్లు రేవంత్ రెడ్డినే సీఎంగా కొనసాగుతారని చెప్పారు. తీన్మార్ మల్లన్న ఆయన స్థాయిని అతిగా ఊహించుకొని మాట్లాడు తున్నారని మండిపడ్డారు. పద్ధతి మార్చుకోకపోతే ప్రజలే మల్లన్నకు బుద్ధి చెప్తారని హెచ్చరించారు. బీసీ ఉద్యమాలు మల్లన్న పుట్టకముందు నుంచి జరుగుతూనే ఉన్నాయని ఈయన కొత్తగా చేసేది ఏమీ లేదని అన్నారు. మల్లన్నకు చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్సీ రాజీనామా చేసి తిరిగి గెలవాలని సవాలు విసిరారు. తీన్మార్ మల్లన్న సోషల్ మీడియా పెట్టి బ్లాక్ మెయిల్ చేసిన చిట్టా మొత్తం తన వద్ద ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో ఆయనతోపాటు కోలా శ్రీనివాస్ పాల్గొన్నారు.



పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థుల అడవుడి

మూడో రోజు బస్తీలలో పర్యటించిన సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు బస్తీల్లో ఇంటింటి సర్వే నిర్వహించి, ప్రజా సమస్యలు పరిశీలిస్తున్నారు. బుధవారం జూబ్లీహిల్స్ రహమత్ నగర్ డివిజన్, మహాత్మా నగర్ బస్తీలో సీపీఐ(ఎం) బృందం పర్యటించి, ప్రజలను వారి సమస్యలను అడిగి తెలుసుకుం టున్నారు. ప్రధానంగా మంచినీటి సమస్య, ఈ మధ్యకాల ంలో రోజు మార్చి రోజు మంచినీరు వస్తున్నప్పటికీ తక్కువ సమయం వదులుతున్నారు. దాంతోపాటులో ప్రెజర్‌గా వస్తుంది అని బృందం దృష్టికి తీసుకువచ్చారు. అనేకచోట్ల వీధిలైట్లు వెలగటం లేదు కరెంటు తీగలు ఇండ్లకు ఆనుకొని ఉండటంవల్ల షార్ట్ సర్క్యూట్ వచ్చే ప్రమాదం ఉందని డివిజన్ వాసులు పేర్కొన్నారు. ఒకచోట కరెంటు స్తంభం వంగిపోయి ప్రమాదకరంగా ఉన్నని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలు ఇచ్చిన దాంట్లో చాలామంది ప్రజలకు ఉచిత కరెంటు, మహాలక్ష్మి పథకం కింద రూ.2500, ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తులు పెట్టుకున్నారని, ఇప్పటి వరకు ఎంక్వయిరీ చేయలేదని చెప్పారు. వృద్ధాప్య పెన్షన్స్ అప్లై చేసుకొని మూడేండ్లు అయిన పెన్షన్స్ రాలేదని తెలిపారు. కొత్త రేషన్ కార్డ్స్ సమస్యలు, ఇలా అనేక సమస్యలు ప్రజల నుంచి రావడం జరిగిందని సీపీఐ(ఎం) బృందం తెలిపింది. వీటన్నిటిని కూడా సీపీఐ(ఎం) సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేంత వరకు సీపీఐ(ఎం) కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రహమత్ నగర్ డివిజన్ కార్యదర్శి జాకటి స్వామి, జోన్ నాయకులు టి సాయి శేషగిరిరావు, డివిజన్ నాయకులు బి దేవదాస్, బి బాలయ్య, టి భాగ్యరాజ్, పార్వతమ్మ, ఏ ఆర్ నరసింహ, బి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

- నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట మహిళా అధ్యక్షురాలు ప్రసన్న బోల్లు



నవతెలంగాణ-ఓయూ

నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్టు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ప్రసన్న బోల్లు, ప్రధాన కార్యదర్శి అనంతోజు రక్షిత తెలియజేశారు. బుధవారం తార్నాకలోని ఐనోస్ చర్చి హాల్లో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 8న, మల్కాజిగిరి జ్యోతినగర్ కమ్యునిటీ హాల్లో నిర్వహించనున్న మహిళా దినోత్సవ ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహిళా నాయకురాళ్లు మాట్లాడారు. తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి మహిళా ప్రతినిధులు హాజరై అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. క్రిస్టియానిటీలో మహిళకు సముచితమైన గౌరవం ప్రాధాన్యత ఇవ్వబడిందనే సత్యాన్ని ప్రజలందరూ గ్రహించాలనీ కోరారు. అందుకే ఎన్‌సీసీలో మహిళా ప్రాతినిధ్యం 33 శాతం కల్పించినట్టు పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు జరిగే మహిళా దినోత్సవ కార్యక్రమంలో ప్రతిభావంతులైన మహిళామణులకు ఆవార్డులను అందజేస్తామన్నారు. క్రైస్తవులపై పెరుగుతున్న దాడుల సంస్కృతిని అడ్డుకునేందుకు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ చేస్తున్న కృషిని ఈ సందర్భంగా వివరించారు. అభివృద్ధిని కోరుకునే వారంగా సమాజంలో వినూత్నమైన మార్పు కోసం ఎన్‌సీసీ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసీ తెలంగాణ రీజినల్ కోఆర్డినేటర్ టి. ప్రియా తిమోతి, బి, కుమారి, మంజులత, రిబ్కా శ్యామ్ నథాని, ఎస్తేర్ రాణి, ఎలిజబెత్ దార్ల, జె ఫ్లోరెన్స్, ప్రేయర్ వింగ్ వైస్ ప్రసిడెంట్ మిర్యామ్, లావణ్య ప్రేయర్ వింగ్ వర్కింగ్ ప్రసిడెంట్ పి రోజమ్మ ప్రేయర్ వింగ్ ప్రసిడెంట్ వి మేరీ గ్రేస్, యూత్ ప్రసిడెంట్ పద్మా, పల్లవి పాల్గొన్నారు.

ముగిసిన మూడు రోజుల వర్క్ షాప్

- న్యాక్ సాధనకు పలు అంశాలపై నిపుణుల ప్రసంగాలు
- ఓయూ వీసీకి పలువురు ప్రశంసలు



నవతెలంగాణ-ఓయూ

న్యాక్ గుర్తింపు ప్రక్రియ కోసం అధ్యాపకులను సన్నద్ధం చేసేందుకు 'న్యాక్ అక్రిడిటేషన్, అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ త్రూ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పవర్డ్ డిజిటల్ లెర్నింగ్' అనే అంశంపై ఠాగూర్ ఆడిటోరియంలో డీన్ యూజీసీ ఐక్యూఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన మూడు రోజుల వర్క్ షాప్ బుధవారం సాయంత్రం విజయవంతంగా ముగిసింది. న్యాక్ గుర్తింపు ప్రక్రియ, మూల్యాంకనం, ఉన్నత విద్యారంగంలో వస్తున్న మార్పులు, అధ్యాపకుల సన్నద్ధత, ప్రపంచ విద్యారంగ భవిష్యత్తు ముఖచిత్రం, పర్యవసానాలు, పరిమితులు, అనుకూలతలు, ప్రతికూలతలపై ఆయా రంగాల్లో నిష్ణాతులు ప్రసంగించారు. నిత్య విద్యార్థిగా అధ్యాపకులు కాలానుగుణంగా ఆధునికతను అందిపుచ్చుకోవాలని విద్యారంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న పలువురు విద్యావేత్తలు సూచించారు. దాదాపు 1300 పైగా అధ్యాపకులు పాల్గొన్నారు. సంప్రదాయ విద్యావిధానాల నుంచి ఆధునిక, డిజిటల్ విద్యా విధానానికి మారే క్రమంలో ఎదురవుతున్న సవాళ్లపై పలువురు విద్యావేత్తలు తమ ఆలోచనలను పంచుకున్నారు. కృత్రిమమేధ, మెషిన్ లెర్నింగ్, డాటా అనలిటిక్స్ సహా ఆయా రంగాల్లో నైపుణ్యాధారిత విద్య, ఇంటర్న్ షిప్స్, అంకురాల ఏర్పాటు, పరిశ్రమలతో కలిసి పనిచేయటం, ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ దృక్పథాన్ని కొనసాగిస్తూనే అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా పనిచేయాలని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. న్యాక్ సహా ఎన్ఐఆర్ఎఫ్, అంతర్జాతీయస్థాయిలో ఓయూ ఉత్తమ విద్యా సంస్థగా గుర్తింపు సాధించాలని ఆకాంక్షించారు. కార్యశాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత ఐఏఎస్, పథకాలు విధానాల పరిశోధనా కేంద్రం ముఖ్య కార్య నిర్వహణాధికారి ఆర్. సుబ్రహ్మణ్యం విద్యారంగంలో సంస్కరణల అవశ్యకత, అంతర్గత దృక్కోణాలను వివరించారు. ఆధునిక డిజిటల్ సాంకేతికత ద్వారా బోధన, అధ్యయనంలో నాణ్యత సాధించవచ్చని గుర్తు చేశారు. న్యాక్ అక్రిడిటేషన్ నాలుగో సైకిల్ కోసం ఓయూ సన్నద్ధమవుతోందని, రానున్న కాలంలో ఓయూకు జాతీయ, అంతర్జా తీయ స్థాయిలో ఉత్తమ గుర్తింపు సాధించే ందుకు కృషి చేస్తున్నామని వీసీ ప్రొ. కుమార్ మొలుగరం అన్నారు. ఉత్తమ విధానాలను అమలు చేయటం ద్వారా ఉత్తమ గుర్తింపు సాధిస్తామని, ఫలితంగా విద్యాసంస్థ విశ్వసనీయత, శ్రేష్ఠతను సాధిస్తుందని రిజిస్ట్రార్ ప్రొ. జి. నరేష్ రెడ్డి అన్నారు. బోధన, అధ్యయన ప్రక్రియలో ఓయూ ఎప్పటికప్పుడు కొత్త నైపుణ్యాలను అందిపుచ్చు కుంటుందని ఓఎస్డీ ప్రొ. ఎస్. జితెందర్ కుమార్ నాయక్ అభిప్రాయపడ్డారు. యూనివర్శిటీ చరిత్రలో మూడు రోజుల పాటు అధ్యాపకులందరినీ ఒకే చోట సమావేశపరిచి, నిష్ణాతులైన ఫ్యాకల్టీతో కార్యశాల ఏర్పాటు చేసిన వీసీ ప్రొ. కుమార్ విజన్ ను పలువురు అధ్యాపకులు ప్రశంసించారు. పన్నెండు సెషన్స్‌గా జరిగిన మూడు రోజల కార్యశాల న్యాక్, ఎన్ఐఆర్ఎఫ్ గుర్తింపు, అధ్యాపకుల సన్నద్ధత, కృత్రిమ మేధ సహిత డిజిటల్ లెర్నింగ్, జాతీయ విద్యావిధానం అమలు, నాణ్యత మూల్యాంక విధానాలు, ప్రక్రియపై చర్చించింది. ప్రొఫెసర్ ఉర్మిళ ఎ. పాటిల్, యూపీఎస్సీ పూర్వ అధ్యక్షులు ప్రొ. డి. పి. ఆగర్వాల్, ప్రొ. కె. రమ, ప్రొ. ఎ. కె. భక్షి, ప్రొ. బి. రాజశేఖర్, డాక్టర్ టి. రవిందర్ రెడ్డి, ప్రొఫెసర్ స్రామాట్ ఎల్ సబత్, ప్రొఫెసర్ ఎస్ భాస్కర్ ఆయా అంశాలపై బోధించారు. మూడు రోజుల పాటు విజయవంతంగా సాగిన ఈ కార్యశా లను ఓయూ అంతర్గత నాణ్యత, మూ ల్యాంకన విభాగం.. ఐక్యూఏసీ, యూజీసీ వ్యవహారాల కార్యాలయం సమన్వయం చేశాయి. మూడు రోజుల కార్యశాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కార్యశాల కన్వీనర్లు, డీన్ యూజీసీ ఆచార్య బి. లావణ్య, డైరెక్టర్ ఆచార్య బి. శిరీష కృతజ్ఞతలు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగిన కార్యశాల సమగ్ర నివేదికను ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ రామకృష్ణ కంచ ప్రవేశపెట్టారు. ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ హరీశ్ గుప్త ధన్యవాద ప్రసంగంతో కార్యక్రమం ముగిసింది.

ఆర్ఎస్ బ్రదర్స్ 13వ షోరూం ప్రారంభం

- ప్రారంభించిన సినీనటి నిధి అగర్వాల్



నవతెలంగాణ-బేగంపేట్

ఆర్.ఎస్. బ్రదర్స్ వారు బుధవారం అత్తాపూర్‌లో 13వ షోరూము ప్రారంభించారు. వర్తక, వాణిజ్యాలలో సుదూర దృష్టి కలిగిన పి. వెంకటేశ్వర్లు, ఎస్. రాజమౌళి, టి.ప్రసాదరావు దివంగత పి. సత్యనారాయణ ఆర్.ఎస్. బ్రదర్స్ స్థాపించి, సంప్రదాయాన్ని ఆధునిక ఫ్యాషన్‌తో మిళితం చేస్తూ ఏండ్లుగా పేరొంది నిలిచారు. 13వ షోరూము ప్రారంభానికి సినీనటి నిధి అగర్వాల్ విచ్చేసి ప్రారంభించారు. ఆమె ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆర్.ఎస్. బ్రదర్స్ నాణ్యత, వైవిధ్యాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆర్.ఎస్. బ్రదర్స్ ఎల్లప్పుడూ ఫ్యాషన్‌లో విశ్వసనీయత కలిగి, అత్యుత్తమ ధరలకు వైవిధ్యభరితమైన వస్త్రాలను అందిస్తోంది. దానికి చాలా సంతోషిస్తున్నాను అన్నారు. ముఖ్యంగా వివాహ వేడుకలు, రంజాన్ కలెక్షన్‌లపై ఆకర్షణీయమైన ప్రారంభ ఆఫర్లను కోల్పోకండని వినియోగదారులను కోరారు. ఆర్.ఎస్. బ్రదర్స్ రిటైల్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ డైరెక్టర్‌లు పి. వెంకటేశ్వర్లు, ఎస్. రాజమౌళి, టి.ప్రసాదరావు తమ బ్రాండ్ భవిష్యత్తు మార్గదర్శకత్వాన్ని, అభివృద్ధి పట్ల తమ నిబద్ధతను నొక్కి చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ షాపింగ్ మాల్‌గా, వారు తమ ఉనికి పట్ల ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. సంస్థ మరింత విస్తరణకు తమ ప్రణాళికలను వెల్లడించారు. నూతనంగా ప్రారంభించిన అత్తాపూర్ షోరూంలో పురుషులు, మహిళలు, పిల్లల దుస్తులలో 4 లక్షలకు పైగా విస్తృతమైన కలెక్షన్లను అందిస్తోందని, ధరలు కేవలం రూ.150 నుండి ప్రారంభమౌతాయన్నారు. రంజాన్ సీజన్ కోసం పండుగ దుస్తులు, ఫ్యూజన్ ఫ్యాషన్ మరియు సాంప్రదాయ / ఎత్నిక్ దుస్తులలో కొత్త మోడళ్ళను కూడా ఆయన పరిచయం చేశారు. ప్రతి ఇంటిలో జరిగే వేడుకలకు ఆర్.ఎస్. బ్రదర్స్ ఇష్టమైన బ్రాండ్‌గా మార్చిన తమ కస్టమర్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అత్తాపూర్ షోరూంను సందర్శించి అద్భుతమైన చీరలు, పండుగ డిజైనర్ దుస్తులను ఈ వివాహ, రంజాన్ వేళ సరికొత్త కలెక్షన్‌లతో సాటిలేని ధరలకే సొంతం చేసుకోమని ఆర్.ఎస్ బ్రదర్స్ బృందం ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తున్నారు.

సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

1978 నుంచి ప్రపంచ వ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి చొరవతో మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రపంచ జనాభాలో దాదాపు సగం మంది మహిళలు ఉన్నారు అనే వాస్తవాన్ని మరువరాదు. అయితే నేటికీ అనేక దేశాల్లో మగవారితో సమానంగా మహిళలకు సమాన అవకాశాలు లేవు, సరికదా అనేక విధాలుగా వివక్ష, అణిచివేతకు గురవుతున్నారు. వెనుకబడిన దేశాల్లోనే కాకుండా అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా మహిళలపై వివక్షత, అణిచివేత ధోరణులు ఉండుట గమనార్హం. మరో రెండు రోజుల్లో మహిళా దినోత్సవం జరుపుకోబోతున్న నేపథ్యంలో మహిళల స్థితిగతులను ఓ సారి పరిశీలిద్దాం...





2024 'వరల్డ్ ఎకనామిక్ ఫోరం' రిపోర్ట్ ప్రకారం లింగ సమానత్వంలో ఐస్ లాండ్, ఫిన్లాండ్, న్యూజిలాండ్, స్వీడన్, జర్మనీ వంటి దేశాలు ప్రపంచంలోనే ముందు వరుసలో ఉండుట అభినందనీయం. ఇక మనదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు పోతున్నాం అని, త్వరలోనే ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా, ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందుతున్నది అని చెబుతున్న నేటి పాలకుల పాలనలో మాత్రం మన భారత్ లింగ సమానత్వంలో 129 స్థానంలో ఉండుట అత్యంత బాధాకరమైన విషయం. ప్రతీ రోజూ దేశంలో మహిళలు లైంగిక దాడులు, రకరకాల వివక్షకు, అణిచివేతకు గురవుతున్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీ అత్యాచారాల రాజధానిగా వార్తల్లో నిలుస్తోంది. మహిళలపై జరుగుతున్న జాతీయ క్రైం రేట్ సగటు కంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువగా దేశ రాజధాని ఢిల్లీలో, ఉత్తర ప్రదేశ్‌లో నమోదు కావడం ద్వారా మనదేశంలో మహిళల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

'వర్క్ ఫోర్స్'లో...

ఇక మనదేశంలో దాదాపు సగం మంది మహిళలు ఉన్నా విద్యా, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో వెనుకబడి ఉన్నారు. దాదాపు 40 శాతం మంది మహిళలకు చదువు లేదు. కేవలం 17.8 శాతం మంది ప్రాథమిక విద్య అభ్యసించారు అని నివేదికలు చెబుతున్నాయి. నేటికీ 'వర్క్ ఫోర్స్'లో 32.8 శాతం మంది మహిళలు పాల్గొంటున్నారు. నేటికీ 34.7 శాతం మహిళలు ఇంటి పనుల్లో నిమగ్నమై ఉన్నారు. 2023 మహిళా వర్క్‌ఫోర్స్ నివేదికను పరిశీలించగా మనదేశం 32.7 శాతంతో ప్రపంచంలో 165వ స్థానంలో ఉండుట అత్యంత బాధాకరమైన విషయం.

వేతన వ్యత్యాసాల్లో

మనదేశంలో మగవారి కంటే 64.24 శాతం వేతన వ్యత్యాసంతో మహిళలు వెనుకబడి ఉన్నారు అని వివిధ సర్వేలు చెబుతున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లో 15 నుంచి 59 ఏండ్ల మధ్య వయసు మహిళల్లో 76.6 శాతం మహిళలు వర్క్ ఫోర్స్‌లో ముందు వరుసలో ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో 51.5 శాతం మంది, తెలంగాణలో 50.4 శాతం మంది మహిళలు పనిలో నిమగ్నమయ్యారు. మొత్తం దేశంలో వర్క్ ఫోర్స్‌లో మగవారు 61 శాతం ఉండగా, మహిళలు 39 శాతం ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. పట్టణ మహిళల కంటే గ్రామీణ ప్రాంతాల మహిళలు వర్క్ ఫోర్స్‌లో అధికంగా ఉన్నారు. అలాగే అసంఘటిత రంగంలో ఎక్కువగా పని చేస్తున్నారు. వీరంతా తీవ్రశ్రమ దోపిడీకి గురవుతున్నారు. మహిళా భద్రతా చట్టాలు నామ మాత్రంగా అమలు జరుగుతున్నాయి.

ఈ ఏడాది థీమ్

2025కు గాను 'ఎంపొరింగ్ ఎన్విర్మెంట్, ఉమెన్ లీడింగ్ చేంజ్ ఇన్ అవర్ కమ్యూనిటీస్' అనే థీమ్‌తో మహిళా దినోత్సవం జరుపుకుంటున్న సమయంలో, ప్రపంచ మహిళల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలి. అంతర్జాతీయ సంస్థలు, అభివృద్ధి చెందిన దేశాలు ఆర్థికంగా, సామాజికంగా మహిళా అభివృద్ధికి కృషి చేయాలి. యుద్ధ సమయంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు దాడుల నుంచి రక్షించేందుకు చర్యలు చేపట్టాలి. వెనుకబడిన దేశాల్లోనే కాకుండా గిరిజన, మైనారిటీ మహిళల రక్షణకు, అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా మన దేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై కఠిన చర్యలు చేపట్టాలి. దోషులను త్వరగా పట్టుకోవాలి. చట్టాలు కపడ్బందిగా అమలు చేయాలి. ఫోక్సో, నిర్భయ చట్టాలు, గృహ హింస నిరోధక చట్టం తదితర చట్టాలు సక్రమంగా అమలు చేయాలి. మహిళలకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలి. టోల్ ఫ్రీ నెంబర్, దిశ యాప్, మహిళా పోలీస్ స్టేషన్, మహిళా చట్టాలపై తరచూ ప్రభుత్వాలు, న్యాయ స్థానాలు, పోలీస్ శాఖ, సామాజిక మాధ్యమాలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, ఉపాధ్యాయులు, అంగన్వాడీ కేంద్రాలు, స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలి.

స్త్రీల అభివృద్ధితోనే...

సమాజ మనుగడ, పురోగతి స్త్రీల అభివృద్ధితోనే ముడిపడి ఉంది అనే వాస్తవాన్ని మరువరాదు. అందుచేతనే మన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 'దేశ అభివృద్ధి మహిళల అభివృద్ధి'పై ఆధారపడి ఉంటుంది అని ఆనాడే చెప్పారు. ఆ మాటకు వస్తే ప్రపంచ అభివృద్ధి కూడా మహిళల అభివృద్ధితోనే ముడిపడి ఉంది. మహిళా సాధికారత అంటే మహిళలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవడం ద్వారా అభివృద్ధిలో ముందుకు సాగటం అని గ్రహించాలి. క్లారా జెట్కిన్, సావిత్రి బాయ్ పూలే, సరోజినీ నాయుడు, దుర్గాబాయి దేశముఖ్, శ్రీమతి ఇందిరాగాంధీ, అరుణా అసఫ్ అలీ, కెప్టెన్ లక్ష్మీ సెహగల్ వంటి ఎందరో మహిళలు అనేక రంగాల్లో రాణించి ఆదర్శంగా నిలిచారు. క్రీడల్లో వారిపై జరుగుతున్న అఘాయిత్యాలు అమానుష ఘటనలపై అనేక మంది క్రీడాకారిణులు ఇటీవల న్యూఢిల్లీలో అవిశ్రాంత పోరాటం చేసిన సంగతి మరువరాదు. హక్కుల కోసం, సమానత్వం కోసం మహిళలు ఉద్యమాల్లో పాల్గొనాలి. ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడాలి. అభ్యుదయ భావాలు కలిగిన వారు, ప్రజాస్వామ్య వాదులు సహాయ, సహకారాలు అందించాలి. మహిళల అభివృద్ధితోనే మానవాళి అభివృద్ధి ఆధారపడి ఉంది అనే విషయాన్ని అందరూ గ్రహించాలి. మహిళా అభ్యున్నతికి కుటుంబ స్థాయి నుంచి అందరూ సహకరించాలి అని కోరుకుందాం...

- ఐ.ప్రసాదరావు, 6305682733

ఓ మగువ నీకు వందనం

మహిళా అంటే ఒక శక్తి
సృష్టికి మూలం మహిళ
మహిళతోనే మనుగడ
మరువలేము నీ త్యాగం!!

ఆమె సహనానికి మారుపేరు
అక్క చెల్లి అమ్మగా



తనదైన పాత్ర
మహిళా నీకు
శతకోటి వందనాలు
ఆత్మగాళ్ళు
మనసుకలిగిన మహిళ!!

ఆమె ఒక అమ్మ ఒక నాన్న
ఆమె పొద్దుతో పోటీ పడుతుంది
కాలంతో పోటీ పడుతుంది ఆమె
ఈ జగతిన
సరిలేరు నీకెవ్వరు!!

అలుపెరుగని ఓర్పు ఆమెది
నిరంతర శ్రమజీవి ఆమె
ఓ మగువా నీకు వందనం
ఆమెతోనే మన జీవన ప్రయాణం!!

- దేవులపల్లి రమేశ్, 9963701294

పెరుగుతున్న దాడులు



మహిళలపై అధిక సంఖ్యలో దాడులు జరుగుతున్నాయని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో చెబుతుంది. ప్రతీ ఏడాది సగటున దాదాపు ఐదు లక్షల కేసులు నమోదు అవుతున్నాయి. మహిళలపై దాడులు, హింస ఎక్కువగా భర్త, వారి కుటుంబ సభ్యులపై నమోదు అవుతున్నాయి. వరకట్నం వేధింపులు తాళలేక అనేక మంది మహిళలు తనువు చాలిస్తున్నారు. అఘాయిత్యాలు రోజురోజుకి పెచ్చరిల్లిపోతున్నాయి. కుల, మత వివక్షత అణిచివేత ధోరణులు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. కోవిడ్ అనంతరం అనేక మంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయారు. అంతే కాకుండా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం మహిళల్లో చాలామంది పౌష్టికాహారం లోపంతో బాధపడుతున్నారు. శారీరక మానసిక అనారోగ్యాలతో సతమతం అవుతున్నారు. పేదరికం, నిరుద్యోగం పెరుగుతుంది. ఇలా అనేక రుగ్మతలతో మన దేశంలో మహిళలు సతమతం అవుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. చట్టాలు సక్రమంగా అమలు చేయాలి. విద్యా, ఆరోగ్యానికి పెద్ద పీట వేయాలి.

చట్టసభల్లో స్థానం...



దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 ఏండ్లు పూర్తి అవుతున్నా, ఏ రంగంలో కూడా మహిళలు ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదు అనే విషయాన్ని గ్రహించాలి. ముఖ్యంగా చట్ట సభల్లో ప్రాతినిధ్యం కూడా అతి తక్కువగా ఉంటుంది. తాజాగా 2024లో జరిగిన భారత పార్లమెంటు ఎన్నికల్లో లోక్‌సభకు ఎన్నికైన మహిళా పార్లమెంటు సభ్యులు కేవలం 74 మంది అనగా 13.63 శాతంగా నమోదైంది.. అంటే 33 శాతం కేటాయించినా, దీంట్లో కనీసం సగ శాతం కూడా లేకపోవడం గమనార్హం. ఆర్జేడీ నుంచి ఒకే ఒక మహిళ ఎం.పి ఎన్నికైనారు. కొన్ని పార్టీలు మహిళలకు టికెట్లు కూడా ఇవ్వడం లేదు. ప్రస్తుతం దేశంలో దాదాపు 20 రాష్ట్రాల్లో బిజెపి, ఈ కూటమి పార్టీలు అధికారంలో ఉన్నా ఒకే ఒక మహిళ సి.యమ్ (ఢిల్లీ ముఖ్యమంత్రి) మినహా మరి ఏ రాష్ట్రంలో కూడా మహిళా ముఖ్యమంత్రులు లేరు. మహిళా రిజర్వేషన్ చట్టం పార్లమెంటు ఆమోదం పొందినా, అమలు మాత్రం వచ్చే లోక్ సభ ఎన్నికలు 2029 నుంచి మాత్రమే అని తెలుపుటలోనే నేటి పాలకులకు మహిళలపై చిత్తశుద్ధి ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు.

హిందీకే జై.. మరో భాషకు నై

(మొదటిపేజీ తరువాయి)

భాషలు కూడా నేర్చుకోవడం మొదలు పెట్టారు. అయితే దీనికి భిన్నంగా హిందీ రాష్ట్రాల్లో హిందీ భాషే ఫస్ట్ లాంగ్వేజ్‌గా కొనసాగుతోంది. కొన్ని రాష్ట్రాల్లో హిందీ మాత్రమే మాట్లాడేవారి సంఖ్య గతంలో కంటే పెరగడం గమనార్హం. 1991లో అవిభక్త బీహార్‌లో 90.2 శాతం మంది హిందీ మాత్రమే మాట్లాడే వారు. 2011లో విభజిత బీహార్‌లో ఆ సంఖ్య 95.2 శాతానికి పెరిగింది. అదే విధంగా రాజస్థాన్‌లో హిందీ మాట్లాడే వారి సంఖ్య 93 శాతం నుంచి 94.3 శాతానికి పెరిగింది. ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్ వంటి హిందీ రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి కన్పించింది. దీనిని బట్టి అర్థమవుతోంది ఏమిటంటే హిందీయేతర భాషలు మాట్లాడే వారు హిందీ నేర్చుకోవడానికి ఆసక్తి ప్రదర్శిస్తుంటే కేవలం హిందీలో మాత్రమే మాట్లాడేవారు ఇతర భాషల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు.అయితే దక్షిణాది రాష్ట్రాలపై హిందీని బలవంతంగా రుద్దేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై తమిళనాడు తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. హిందీ పేరెత్తితేనే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ద్విభాషా సూత్రానికే తాము కట్టుబడి ఉన్నామని ఆయన పదే పదే స్పష్టం చేస్తున్నారు. అయితే తమిళనాడు అనుమానాలను కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కొట్టిపారేస్తున్నారు. 'భారతీయ నాగరికతలోని అత్యంత ప్రాచీనమైన భాషల్లో తమిళం ఒకటి. అయితే తమిళ విద్యార్థి వేరే భాషలు నేర్చుకుంటే తప్పేమిటి? అది తమిళం కావచ్చు. ఆంగ్లం కావచ్చు. ఇతర భారతీయ భాష కావచ్చు. వారిపై హిందీ లేదా ఏ ఇతర భాషనూ రుద్దే ప్రసక్తే లేదు. తమిళనాడుకు చెందిన కొందరు స్నేహితులు రాజకీయాలు చేస్తున్నారు' అని ఆయన అన్నారు.

ఇండియాను హిందియా గా మార్చే యత్నం

(మొదటిపేజీ తరువాయి)

విమర్శలు గుప్పించారు. అన్ని రాష్ట్రాలు హిందీలో మాట్లాడేలా చేసి, ఎన్నికల్లో మెజారిటీ సాధించాలని కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మనందరం ఇండియా గురించి ఆలోచిస్తుంటే వారు మాత్రం హిందియా గురించి ఆలోచిస్తున్నారని కేంద్రంలోని బీజేపీ నేతలను ఉద్దేశించి అన్నారు. డీలిమిటేషన్, భాషా అంశాలపై బుధవారం తమిళ పార్టీలు సమావేశమయ్యాయి. ఈ సందర్భంగా ఆమోదించిన తీర్మానాన్ని కేంద్రానికి పంపాయి. 1971 జనాభా లెక్కల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం స్టాలిన్ అభ్యర్థించారు. ఈ సమావేశంలోనే కమల్ హాసన్ మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు.

టూ వీలర్లు కొనట్లే..

(మొదటిపేజీ తరువాయి)

లేదు. ఆర్థిక వ్యవస్థ ప్రగతికి అద్దం పట్టే వాహన పరిశ్రమలు అమ్మకాలేక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేసే ప్రాథమిక స్థాయి ద్విచక్ర వాహన పరిశ్రమలు మరింత ఇబ్బందులు పడుతున్నాయి. దీంతో ద్విచక్ర వాహన రంగ రుణాలు మందగిస్తున్నాయని విత్త సంస్థల వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు రుణాలపై కొనుగోలు చేసిన వారు చెల్లింపులు చేయలేక విఫలమవుతున్నారు. అయితే ఆదాయాలు సన్నగిల్లడమే ఇందుకు ప్రధాన కారణమని తెలుస్తోంది. దాదాపు 75 శాతం ద్విచక్ర వాహనాలు రుణాలపైనే విక్రయించబడుతున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో ద్విచక్ర వాహన అమ్మకాలు 6 శాతం తగ్గి 13.5లక్షల యూనిట్లకు పరిమితమయ్యాయి. తీసుకున్న రుణాలు చెల్లించ లేకపోవడం, కొత్త అమ్మకాలు లేకపోవడం ఫైనాన్స్ రంగంలోని విత్త సంస్థలను బెంబేలెత్తిస్తు న్నాయి. గతేడాది సెప్టెంబర్ చివరి నాటికి 1.50 లక్షల కోట్ల ద్విచక్ర వాహన రుణ బకాయిలు పేరుకుపోయాయి. ఇంతక్రితం ఏడాది నాటికి ఈ సంఖ్య 1.19 లక్షల కోట్లుగా ఉంది. పెరుగు తున్న లోన్ డిఫాల్ట్‌లను అరికట్టడానికి 2019 తర్వాత మొదటిసారిగా రుణం ఇవ్వడంపై ద్విచక్ర వాహన ఫైనాన్షియర్లు వెనక్కి తగ్గుతున్నారు. ఇచ్చినప్పటికీ రుణ కాలపరిమితిని తగ్గిస్తున్నాయని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. మొత్తం ద్విచక్ర వాహన పరిశ్రమ రుణాల చెల్లింపులు వైఫల్యాలు 150 బేసిస్ పాయింట్లు పెరిగాయని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అఖిలేష్ రాయ్ పేర్కొన్నారు. తమ బ్యాంక్‌లో డిఫాల్ట్‌లు తులనాత్మకంగా 10-15 బేసిస్ పాయింట్లు పెరిగాయన్నారు. ద్విచక్ర వాహన ఫైనాన్సింగ్ విభాగంలో పెరుగుతున్న ఒత్తిడిని గమనిస్తున్నామని మరో బ్యాంక్ అధికారి పేర్కొన్నారు.

బీజేపీ విధానాలు ఎండగట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్.., కాంగ్రెస్ బీజేపీ రెండూ ఒకటేనని బీఆర్ఎస్.. ఇలా పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి తప్ప బీజేపీని సైద్ధాంతిక, రాజకీయంగా నిలదీయడం లేదన్నారు. ఇదే విధంగా కొనసాగితే తెలంగాణకు బీజేపీ ప్రమాదం పొంచి ఉంటుందని, ప్రధాన రాజకీయ పార్టీలు బీజేపీని అడ్డుకునేందుకు ప్రయత్నించాలని సూచించారు. భవిష్యత్‌లో బీజేపీ విధానాలపై పొలిటికల్ ఫైట్ పెరగాల్సిన అవసరం ఉందని చెప్పారు. బీజేపీ ప్రమాదాన్ని తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. రాజస్థాన్‌లో ఓ చిన్న కేసు విషయంలో పోలీసులు అర్ధరాత్రి ఇంట్లో చొరబడి ఆరు నెలల చిన్నారి చావుకు కారణమయ్యారని, ముస్లిం వ్యతిరేకంగా పాలన చేయడమే ఆ పార్టీ లక్ష్యమని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం ఫాసిస్టు లక్షణాలు కలిగి ఉందని చెప్పారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణపైనే ఏదో గొప్పలు చేసినట్టు చెప్పుకుంటోందని విమర్శించారు. 50శాతం రిజర్వేషన్ దాటొద్దన్న సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో.. ఎలాగూ పార్లమెంట్లో బీసీ కులగణన బిల్లు ఆమోదం పొందదనే దృష్టితోనే బీసీ కులగణన చేసినట్టు ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. ఇదంతా రాష్ట్ర ప్రభుత్వ నాటకమని విమర్శించారు.

ప్రభుత్వ వైఫల్యమే ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి కారణం

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటన దురదృష్టకరమని తమ్మినేని అన్నారు. ప్రభుత్వ వైఫల్యమే ప్రమాదానికి కారణమని భావిస్తున్నామన్నారు. సొరంగ మార్గం తవ్వేటప్పుడు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోలేదన్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ప్రభుత్వ తీరు ఉన్నదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సొరంగం పనులు పూర్తి చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఒరగబెట్టిందేమీ లేదన్నారు. ప్రధాన పార్టీలు పరస్పర విమర్శలు మాని ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) ఖమ్మం, నల్లగొండ జిల్లాల కార్యదర్శులు నున్నా నాగేశ్వర్‌రావు, తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాషం, వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, ఎండి సలీం, నాయకులు డా.మల్లు గౌతమ్‌రెడ్డి, భవాండ్ల పాండు, కోడి రెక్క మల్లయ్య, అరుణ, పల్లా బిక్షం పాల్గొన్నారు.

మద్యంపైనే భారం

(మొదటిపేజీ తరువాయి)

పెంపుపై గత రెండు నెలలుగా కసరత్తు చేసిన అధికారులు ధరలతో పాటు వైన్స్, బార్ల సంఖ్యను పెంచడం, కొత్త కంపెనీలకు అనుమతులివ్వాలనే మూడు ప్రతిపాదనలను సర్కార్ ముందుచ్చారు. ధరల నిర్ణయ కమిటీ సిఫారసులను పరిగణంలోకి తీసుకుని గత నెలలో బీర్లపై 15 శాతం ధరలను అబ్కారీ శాఖ పెంచింది. 5 శాతం పన్నులతో కలుపుకుని 19 శాతం వరకు బీర్లపై అదనపు ఆదాయం రానుంది. అలాగే లిక్కర్‌పై 20 నుంచి 25 శాతం పెంచాలని ప్రతిపాదించినప్పటికీ సర్కార్ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. కొత్త కంపెనీల అనుమతికి సంబంధించి అచి తూచి అడుగేయాలని ప్రభుత్వం భావిస్తోంది. గత ఏడాది ఆక్టోబర్‌లో సోమ్ డిస్టలరీకి అనుమతిచ్చినట్టు ప్రచారం జరిగింది. అయితే ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా ఎలా అనుమతిస్తారని ప్రతిపక్షాలతో పాటు స్వపక్షం నుంచి విమర్శలు రావడంతో సర్కార్ వెనుకడుగు వేసింది. ఈ క్రమంలో గత నెలలో తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్(టీజీబీసీఎల్) కొత్త లిక్కర్ బ్రాండ్లకు నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలో ఉన్న 2,620 మద్యం దుకాణాలు, వెయ్యికి పైగా బార్ల సంఖ్యను 25 శాతం వరకు పెంచాలని ప్రతిపాదించారు. అలాగే గుడుంబా, గంజాయి నియంత్రణను పకడ్బందిగా అమలు చేయాలని అధికారులు సర్కార్‌కు నివేదించారు. వీటిని అరికడితే గ్రామీణ ప్రాంతాల్లో చీఫ్ లిక్కర్ అమ్మకాలు భారీగా పెరుగుతాయని భావిస్తున్నారు. ఇందుకు సంబంధించి జిల్లాల వారీగా అబ్కారీ శాఖ అధికారులకు ప్రతి నెలా నిర్ణయించిన టార్గెట్లను చేరుకునేలా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని ప్రతిపాదించారు. ఈ ఏడాది ఎలాగైనా మద్యం ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.60 వేల కోట్లు సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

సర్కార్ తీరుపై విమర్శలు

దక్షిణ భారతదేశంలో మద్యం విక్రయాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది.

ఢిల్లీలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ పాలసీ (ఎన్ఐపీఎఫ్పీ) ప్రకారం రాష్ట్రంలో గతేడాది ఒక్కో వ్యక్తి సగటున మద్యం కోసం రూ.1,623 ఖర్చు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ పరిస్థితిని మార్చుతామని ఎన్నికల ముందు ఆ పార్టీ నేతలు అనేక సభల్లో చెప్పారు. 15 నెలల పాలనలో రాష్ట్రంలో లిక్కర్ అమ్మకాలు పెరిగాయే తప్ప తగ్గలేదు. పైగా రాష్ట్ర వ్యాప్తంగా బెల్ట్ షాపుల సంఖ్య కూడా పెరిగిందని చెబుతున్నారు. ప్రభుత్వం ఆదాయాన్ని ఆశిస్తున్నదే తప్ప ప్రజల ఆరోగ్యాన్ని, వారి ఆర్థిక స్థితిగతులను చూడడం లేదనే విమర్శలు ఇప్పుడు వెల్లువెత్తుతున్నాయి. ఒక వైపు మద్యం తీసుకోవద్దనీ, ఆరోగ్యాలు కాపాడుకోవాలని అడ్వర్టైజ్మెంట్ల ద్వారా ప్రచారం చేస్తూ మరో వైపున దాని వినియోగాన్ని పెంచుతుండటం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ ద్వంద విధానం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

తొలిరోజు 96.58 శాతం హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఒక ప్రకటన విడుదల చేశారు. తొలిరోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సెకండ్ లాంగ్వేజ్ పరీక్షను నిర్వహిస్తామని తెలిపారు. 5,14,184 మంది దరఖాస్తు చేయగా, 4,96,899 (96.58 శాతం) మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 17,010 (3.42 శాతం) మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. హన్మకొండ, వరంగల్‌లో రెండు మాల్‌ప్రాక్టీస్ కేసులను నమోదు చేశామని తెలిపారు. ఇంటర్ బోర్డు నుంచి పరిశీలకులు సిద్దిపేట, పెద్దపల్లి, మహబూబాబాద్, వనపర్తి, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో పర్యటించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారని పేర్కొన్నారు. ఈ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయనీ, ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని నారాయణగూడలో పరీక్షా కేంద్రాలను ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య సందర్శించి తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. తనిఖీలో భాగంగా హైదరాబాద్‌లోని నారాయణగూడలో ఉన్న రత్న జూనియర్ కాలేజీ, జాహ్నవి జూనియర్ కాలేజీ, శ్రీచైతన్య జూనియర్ కాలేజీని ఆయన సందర్శించారు. భద్రతా ఏర్పాట్లు, విద్యార్థుల సీట్ల కేటాయింపు, పరీక్ష ప్రోటోకాల్ సమ్మతిని సమీక్షించారు. విద్యార్థులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తూ పరీక్షలను నిష్పాక్షికంగా, సజావుగా నిర్వహించాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు. అధికారులు, కళాశాల యాజమాన్యం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలనీ, ఏదైనా అక్రమాలను నివారించడానికి అవసరమైన అన్ని చర్యలనూ తీసుకోవాలని కోరారు. పరీక్షా ప్రక్రియ సమగ్రత, పారదర్శకత నిర్వహించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా పరీక్షలు సజావుగా ప్రశాంతంగా జరిగాయని పేర్కొన్నారు. గురువారం నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈనెల 25 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి.

ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై సుంకాలు

(మొదటిపేజీ తరువాయి)

అమెరికాపై ఏ మేరకు సుంకాలు విధిస్తున్నాయో తాము కూడా అదే స్థాయిలో వసూలు చేస్తామని చెప్పారు. 'మేము వసూలు చేస్తున్న సుంకాలతో పోలిస్తే చైనా మా ఉత్పత్తులపై సగటున రెట్టింపు వసూలు చేస్తోంది. దక్షిణ కొరియా సగటు సుంకం నాలుగు రెట్లు అధికంగా ఉంది. మేము సైనిక పరంగా, ఇతరత్రా ఆ దేశానికి ఎంతో సాయం చేశాము. కానీ జరిగిందేమిటి?' అని నిలదీశారు.

అమెరికాపై పన్నులు విధిస్తున్న దేశాలపై తాము కూడా పన్నులు వేస్తామని ట్రంప్ ఈ సందర్భంగా చెప్పారు. ఆయా దేశాలు తమ మార్కెట్ల నుండి అమెరికాను తరిమేసేందుకు ద్రవ్యేతర సుంకాలు విధిస్తున్నాయని అంటూ అమెరికా మార్కెట్‌లో ఆ దేశాలు కన్పించకుండా తాము కూడా ద్రవ్యేతర అడ్డంకులు సృష్టిస్తామని చెప్పారు. అమెరికాపై అధిక సుంకాలు విధిస్తూ సమస్యలు సృష్టించిన దేశాలపై బైడెన్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.

సుంకాల తగ్గింపుపై అధికారుల చర్చలు

ఇదిలావుండగా ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో భారత అధికారులు నష్ట నివారణ చర్యలకు ఉపక్రమించారు. కార్లు, రసాయనాలు సహా అనేక దిగుమతులపై సుంకాలను తగ్గించేందుకు మార్గాలను అన్వేషిస్తున్నారు. ఆటోమొబైల్స్, కొన్ని వ్యవసాయ ఉత్పత్తులు, రసాయనాలు, ముఖ్యమైన మందులు, వైద్య పరికరాలు, ఎలక్ట్రానిక్స్‌పై సుంకాలను తగ్గించే విషయంపై అధికారులు చర్చలు జరుపుతున్నారు. మరోవైపు వాణిజ్య మంత్రి పీయుష్ గోయల్ సోమవారం అమెరికా పర్యటనకు వెళ్లారు. అమెరికా విధించబోయే సుంకాలపై ఈ సందర్భంగా ఆయన స్పష్టత కోరే అవకాశం ఉంది.

అమెరికాపై డబ్ల్యూటీఓలో కెనడా ఫిర్యాదు

టొరంటో : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విపరీతంగా టారిఫ్‌లను పెంచేయడంపై కెనడా ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ)లో ఫిర్యాదు చేసింది.డబ్ల్యూటీఓ బుధవారం ఆ విషయాన్ని ధ్రువీకరించింది. అమెరికా తీసుకున్న నిర్ణయంతో ఫిర్యాదు చేయడం మినహా తమకు మరో అవకాశం లేకుండా పోయిందని డబ్ల్యుటిఓలో కెనడా రాయబారి నదియా థియోడర్ పేర్కొన్నారు. ఈ మేరకు లింక్డిన్‌లో పోస్టు పెట్టారు. అదనపు టారిఫ్‌ల విషయమై డబ్ల్యుటిఓలో అమెరికాపై కెనడా వివాద పరిష్కార చర్యలు చేపట్టినట్లు డబ్ల్యుటిఓ అధికారి ఒకరు మీడియాకు ధ్రువీకరించారు. చైనా కూడా ఇదే రీతిలో అమెరికాపై ఫిర్యాదు నమోదు చేసింది. అక్రమ వలసలను, డ్రగ్ రవాణాను నిరోధించడంలో విఫలమయ్యారంటూ కెనడా, మెక్సికోల దిగుమతులపై ట్రంప్ 25శాతం టారిఫ్‌లు విధించారు. ఆ తర్వాత వాటి అమలును తాత్కాలికంగా నిలిపివేశారు. ఆ రెండు అంశాల్లో ఎలాంటి పురోగతి లేదని పేర్కొంటూ తిరిగి మంగళవారం ఆ టారిఫ్‌లు అమలవుతాయని ట్రంప్ ప్రకటించారు. కెనడా, మెక్సికోల విషయంలో ట్రంప్ ఏదో ఒక చర్య తీసుకుంటారని భావిస్తున్నట్లు అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హొవార్డ్ లుట్నిక్ వ్యాఖ్యానించారు. కెనడా దిగుమతులపై టారిఫ్‌లు అమల్లోకి వచ్చిన వెంటనే కెనడా ప్రధాని ట్రూడే స్పందిస్తూ, వాషింగ్టన్ వాణిజ్య యుద్ధానికి దిగుతోందని విమర్శించారు. కెనడా ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చాలని ట్రంప్ భావిస్తున్నారని, అప్పుడు అమెరికాలో కలిపేసుకోవడానికి సులభం అవుతుందని భావిస్తున్నారని వ్యాఖ్యానించారు.

ఏం చేద్దాం...

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ భేటీ అయ్యారు. బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ తదితరులు ఆమెతోపాటు సీఎంను కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్సీ అభ్యర్థులపై సుదీర్ఘంగా చర్చించినట్టు తెలిసింది. ప్రస్తుతం మండలిలోని ఐదు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అయ్యాయి. వాటిని భర్తీ చేసేందుకు ఇప్పటికే ఎన్నికల సంఘం నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. ఈ నెల 10న వరకు నామినేషన్‌లు దాఖలు చేసుకునేందుకు గడువు విధించింది. ఈ స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేసేందుకు టీపీసీసీ కోర్ కమిటీ కసరత్తు చేస్తున్నది. ఎమ్మెల్సీ పదవుల కోసం టీపీసీసీకి భారీ సంఖ్యలో దరఖాస్తులు అందినట్టు తెలిసింది. ఒక సీటు బీఆర్ఎస్‌కు వచ్చే అవకాశం ఉన్నది.

బోనస్ ఎప్పుడూ..?

రెండు, మూడు నెలలుగా రైతుల నిరీక్షణ

- సన్నాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లింపులో జాప్యం
- ఒక్కో జిల్లాల్లో రూ.10 కోట్లకు పైగా పెండింగ్
- ఖమ్మం జిల్లాలోనే 40వేల మంది రైతుల ఎదురుచూపు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

చెత్తాచెదారం లేకుండా తూర్పారబట్టి.. నిబంధనల మేరకు వడ్లు ఆరబెట్టి అమ్మితే తూకం పరంగా లాసైనా.. బోనసైనా వస్తుందనుకుంటే నెలల తరబడి జాప్యం అవుతోంది.. మద్దతు ధర లేకున్నా క్వింటాకు రూ.500 బోనస్ దక్కుతుందని భావించి కొనుగోలు కేంద్రాలో ధాన్యం విక్రయించిన రైతుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్నరకాలు అమ్మిన రైతులకు రూ.500 బోనస్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ రెండు, మూడు నెలలుగా చాలా మందికి ఈ బోనస్ జమ కాకపోవడంతో ఇస్తారా? లేదా? అనే అనుమానాలు నెలకొన్నాయి. ప్రతిరోజూ వందలాది మంది రైతులు బోనస్ జమ అయిందేమోనని బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. ఒక్కో జిల్లాలో రూ.10 కోట్లకు పైగా బోనస్ పెండింగ్‌లో ఉంది. ఒక్క ఖమ్మం జిల్లాలోనే 40వేల మందికి పైగా రైతులకు రావాల్సిన సుమారు రూ.పది కోట్లకు పైగా బోనస్ పెండింగ్‌లో ఉండటం గమనార్హం.

రైతుల ఎదురుచూపులు..

సన్నవడ్లకు ప్రభుత్వం ఇచ్చే బోనస్ డబ్బుల కోసం రైతులు నెలలుగా ఎదురు చూస్తున్నారు. బోనస్ రాకున్నా మంచిదేనని తూర్పారబట్టని పచ్చివడ్లను ప్రయివేటు కొనుగోలు కేంద్రాలకు అమ్మిన రైతులు తూకం పరంగా లబ్దిపొంది సంతోషంగా ఉన్నారు. నిబంధనల మేరకు ఆరబెట్టి, గ్రేడింగ్ చేసిన నాణ్యమైన ధాన్యాన్ని బోనస్ కోసమని కొనుగోలు కేంద్రాలకు విక్రయించిన రైతులకు మాత్రం ఎదురుచూపులు తప్పడం లేదు. మొదట్లో ఒకటి, రెండ్రోజుల్లోనే బోనస్ జమ కాగా.. ఇప్పుడు రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తుండటంపై రైతులు అసహనానికి లోనవుతున్నారు. రోజు కొందరికీ బోనస్ డబ్బులు జమ అవుతున్నాయని పౌరసరఫరాల శాఖ అధికారులు చెబుతున్నా రాష్ట్రవ్యాప్తంగా ఇంకా రూ.వందల కోట్లలో పెండింగ్‌లో ఉంది.

బోనస్ కోసమనే సన్నాల సేద్యం..

ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు సమృద్ధిగా కురవడానికి తోడు రాష్ట్ర ప్రభుత్వం సన్నాలకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించడంతో రైతులు ఎక్కువగా ఈ రకాలనే సేద్యం చేశారు. గత ఖరీఫ్ సీజన్‌తో పోలిస్తే ఈసారి 61శాతం వరి సాగు పెరిగింది. పోయినేడు వానాకాలంలో వరి సాగు విస్తీర్ణంలో సన్నాల వాటా 25.05 లక్షల ఎకరాలు (38 శాతం) కాగా, ఈసారి అది 40.44 లక్షల ఎకరాలకు (61 శాతానికి) పెరిగింది. గతేడాది వానాకాలం 40.89 లక్షల ఎకరాల్లో దొడ్డు వడ్లు సాగైతే.. ఈసారి అది 26.33 లక్షల ఎకరాలకు తగ్గింది. ఖమ్మం జిల్లాలో 2,81,991 ఎకరాల్లో వరి వేయగా, సన్నరకాలను 2,62,230 ఎకరాల్లో సేద్యం చేయటం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం సాధారణ వరి రకాలు క్వింటాకు రూ.2,300 చొప్పున మద్దతు ధర ప్రకటించింది. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ చెల్లిస్తామంది. దీంతో ఎక్కువ మంది రైతులు సన్నాల వైపు మొగ్గు చూపారు. జిల్లాలోని 344 కేంద్రాల ద్వారా ధాన్యం సేకరించారు. డీఆర్‌డీఏ, పీఏసీఎస్, డీసీఎంఎస్, మెప్మా ద్వారా ఈ కేంద్రాలు ఏర్పాటయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 47,494 మంది రైతుల నుంచి 27,26,660 క్వింటాళ్ల సన్నరకం ధాన్యం సేకరించారు. ప్రస్తుతం యాసంగి పంటల సీజన్ కావడంతో పంట పెట్టుబడులకైనా బోనస్ డబ్బులు ఉపయోగపడతాయని రైతులు భావిస్తున్నారు. చాలా చోట్ల రైతుభరోసా కూడా సక్రమంగా అందకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు బోనసైనా ఆసరా అవుతుందనుకుంటే.. అవి కూడా రావట్లేదని వాపోతున్నారు.

మూడు నెలలైనా బోనస్ రావట్లేదు



దమ్మాయిగూడెంలోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో డిసెంబర్‌లో వడ్లు అమ్మాం. మూడు నెలలవుతున్నా బోనస్ రాలేదు. మా తర్వాత అమ్మిన వాళ్లకు మొన్న వచ్చాయి. ఏపీజీవీబీ బ్యాంక్ ఐఎఫ్ఎస్‌సీ కోడ్ మార్పిడి దృష్ట్యా పెండింగ్‌లో పెట్టారు అని చెప్పారు. అది పూర్తయ్యి కూడా నెలవుతున్నా ఇంత వరకు ఇవ్వలేదు. నాకు 108 క్వింటాళ్లకు సంబంధించి రూ.54వేల దాకా రావాలి. ఎప్పుడు పడతాయని సీసీని అడిగితే పై అధికారులను అడగమని చెబుతున్నారు. మెసేజ్ వస్తుందేమోనని రోజూ సెల్‌ఫోన్ చెక్ చేసుకోవడమే సరిపోతుంది.

- నంద్యాల శ్రీనివాసరెడ్డి, ఏలువారిగూడెం, ఖమ్మం జిల్లా



వన్డేలకు స్టీవ్ స్మిత్ గుడ్‌బై

దుబాయ్: ఆస్ట్రేలియా వన్డే కెప్టెన్ స్టీవ్ స్మిత్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. వన్డే క్రికెట్‌కు గుడ్‌బై చెబుతున్నట్లు బుధవారం ప్రకటించాడు. ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్లో భారత్ చేతిలో ఓటమి అనంతరం స్మిత్ తన నిర్ణయాన్ని వెల్లడించాడు. టెస్టు క్రికెట్‌కు ప్రాధాన్యత ఇచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్మిత్ తెలిపాడు. "వన్డేల్లో నా ప్రయాణాన్ని ముగించాలని నిర్ణయించుకున్నాను. నా ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలు ఉన్నాయి. రెండు ప్రపంచకప్‌లు గెలిచిన జట్టులో ఉన్నాను. ఎంతోమంది సహచరలతో కలిసి నా క్రికెట్ ప్రయాణాన్ని కొనసాగించాను. 2027 వన్డే ప్రపంచకప్‌కు యువ ఆటగాళ్లను సిద్ధం చేసేందుకు ఇదే సరైన సమయమని భావిస్తున్నాను. అందుకే వన్డే క్రికెట్‌కు వీడ్కోలు పలికేందుకు సిద్ధమయ్యాను. ముఖ్యంగా అత్యున్నతస్థాయిలో క్రికెట్ ఆస్ట్రేలియాకు ప్రాతినిథ్యం వహించడం ఎల్లప్పుడూ గర్వకారణమే. ఎల్లో జెర్సీ ధరిస్తే కలిగే ఆ అనుభూతిని వర్ణించలేను. నా ఈ ప్రయాణంలో మద్దతుగా నిలిచిన క్రికెట్ ఆస్ట్రేలియాకు, సహచరులు, అభిమానులకు ధన్యవాదాలు. ఇకపై టెస్టు క్రికెట్‌కు ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటున్నాను. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్, వెస్టిండీస్, ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌ల కోసం ఎదురు చూస్తున్నాను" అంటూ స్మిత్ ఆ ప్రకటనలో పేర్కొన్నాడు. కాగా 2015, 2023 వన్డే ప్రపంచకప్ గెలిచిన ఆసీస్ జట్టులో స్మిత్ సభ్యునిగా ఉన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా మంగళవారం భారత్‌తో జరిగిన తొలి సెమీఫైనల్లో ఆస్ట్రేలియా జట్టు 4 వికెట్ల తేడాతో ఓటమి పాలైన సంగతి తెలిసిందే.

ఫైనల్‌కు న్యూజిలాండ్

- భారీ ఛేదనలో సఫారీలు కుదేల్
- రవీంద్ర, విలియమ్సన్ శతకాలు
- 9న టైటిల్‌కై భారత్‌తో ఢీ



లాహోర్: ఐసిసి చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లోకి న్యూజిలాండ్ జట్టు దూసుకెళ్లింది. లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో జరిగిన రెండో సెమీఫైనల్లో న్యూజిలాండ్ జట్టు 50 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన కివీస్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 362పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేయగా.. భారీ లక్ష్య ఛేదనలో దక్షిణాఫ్రికా జట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 9వికెట్ల నష్టానికి 312పరుగులు చేసింది. చివర్లో డేవిడ్ మిల్లర్(100నాటౌట్; 67బంతుల్లో 10ఫోర్లు, 4సిక్సర్లు) పోరాటం వృధా అయ్యింది. అంతకుముందు న్యూజిలాండ్ జట్టులో కేన్ విలియమ్సన్, రచిన్ రవీంద్ర సెంచరీలతో రాణించగా.. బౌలింగ్‌లో కెప్టెన్ సాంట్నర్ మెరిసాడు. దీంతో ఆదివారం జరిగే ఫైనల్లో న్యూజిలాండ్ జట్టు టైటిల్‌కై టీమిండియాతో తలపడనుంది. లీగ్ దశలో న్యూజిలాండ్ జట్టు టీమిండియా చేతిలో పరాజయం పాలైన సంగతి తెలిసిందే. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ 48 పరుగుల వద్ద తొలి షాక్ తగిలింది. 21 పరుగులు చేసి విల్ యంగ్ ఔటయ్యాడు. ఆ తర్వాత రచిన్ రవీంద్ర(108), కేన్ విలియమ్సన్(102) రెండో వికెట్‌కు 164 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. రచిన్‌కి వన్డేల్లో ఇది ఐదో సెంచరీ. 101 బంతుల్లో 13 ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 108 పరుగులు చేశాడు. విలియమ్సన్‌కి ఇది వన్డేల్లో 15వ సెంచరీ. అతడు 94 బంతుల్లో 10 ఫోర్లు, రెండు సిక్సర్ల సాయంతో 102 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ఆ వీరిద్దరు ఔటయ్యాక టామ్ లాథమ్ నాలుగు పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. అయితే, డారిల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్ స్కోరుబోర్డును 300 దాటించారు. మిచెల్ తృటిలో అర్ధ సెంచరీకి దూరమ్యాడు. కేవలం 37 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఓ సిక్సర్ సాయంతో 49 పరుగులు చేసి ఔటయ్యాడు. మైఖేల్ బ్రేస్‌వెల్(16) నిరాశపరిచినా.. ఫిలిప్స్ చివరి వరకు క్రీజ్‌లో నిలిచి 27 బంతుల్లో ఆరు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 49 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. కెప్టెన్ మిచెల్ సాంట్నర్ రెండు పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో లుంగీ ఎన్గిడికి మూడు, కగిసో రబాడా రెండు, వియాన్ ముల్డర్‌కు ఒక వికెట్ దక్కాయి. చాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో న్యూజిలాండ్ చేసిన 362పరుగులే అత్యధిక స్కోర్. ఈ టోర్నీలోనే ఇంగ్లండ్‌పై ఐదు వికెట్ల నష్టానికి 356 పరుగులు చేసిన ఆస్ట్రేలియా రికార్డును న్యూజిలాండ్ అధిగమించింది.

స్కోర్‌బోర్డు...

న్యూజిలాండ్ ఇన్నింగ్స్: యంగ్ (సి)మార్‌క్రమ్ (బి)ఎన్గిడి 21, రచిన్ రవీంద్ర (సి)క్లాసెన్ (బి)రబడా 108, విలియమ్సన్ (సి)ఎన్గిడి (బి)ముల్డర్ 102, మిఛెల్ (సి)రబడా (బి)ఎన్గిడి 49, లాథమ్ (బి)రబడా 4, ఫిలిప్స్ (నాటౌట్) 49, బ్రాస్‌వెల్ (సి)రికెల్టన్ (బి)ఎన్గిడి 16, సాంట్నర్ (నాటౌట్) 2, అదనం 11. (50ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 362పరుగులు.

వికెట్ల పతనం: 1/48, 2/212, 3/251, 4/257, 5/314, 6/360

బౌలింగ్: జాన్సెన్ 10-0-79-0, ఎన్గిడి 10-0-72-3, రబడా 10-1-70-2, ముల్డర్ 6-0-48-1, మహరాజ్ 10-0-65-0, మార్‌క్రమ్ 4-0-23-0

సమయపాలన పాటించాల్సిందే

- మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డాక్టర్లు, వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాల్సిందేననీ, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. ఆశ వర్కర్ల నుంచి టీచింగ్ ఆస్పత్రుల ప్రిన్సిపల్స్ వరకూ ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాల్సిందేనని స్పష్టం చేశారు. డ్యూటీలకు గైర్హాజరైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు, వైద్య సిబ్బంది సమయపాలన, ఆస్పత్రుల్లో ఎక్విప్‌మెంట్ నిర్వాహణ, అవయవదానం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. జూబ్లీహిల్స్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆఫీస్‌లో జరిగిన ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆర్వీ కర్ణన్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, జీవన్‌దాన్ ట్రస్ట్ ఇంచార్జ్, డాక్టర్ భూషణ్ రాజు, గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా, సూపరింటెండెంట్ రాజకుమారి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని మెడికల్ కాలేజీలు, హాస్పిటళ్లలో హాజరు పర్యవేక్షణపై మరింత శ్రద్ధ పెట్టాలని డీఎంఈ నరేంద్ర కుమార్‌ను మంత్రి ఆదేశించారు. అటెండెన్స్ మానిటరింగ్ కోసం ప్రతి కాలేజీలో ఓ సీనియర్ ప్రొఫెసర్‌ను నోడల్ ఆఫీసర్‌గా నియమించాలని సూచించారు. 2022, 2023, 2024లో మూడు దశల్లో ఏర్పాటైన 25 మెడికల్ కాలేజీలు, వాటి అనుబంధ టీచింగ్ హాస్పిటళ్ల నిర్మాణ పనుల పురోగతిని అధికారులు మంత్రికి వివరించారు. వర్షాకాలంలోగా వీలైనంత వేగంగా ముఖ్యమైన పనులన్నీ పూర్తి చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. హాస్పిటళ్లలో డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్ పనితీరుపై సమావేశంలో చర్చించారు. నిపుణులైన బయో మెడికల్ ఇంజనీర్ల కొరత ఉన్నదని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. బయోమెడికల్ ఇంజనీర్లు, టెక్నీషియన్ల నియమాకానికి చర్యలు తీసుకోవాలనీ, వారికి ట్రెనింగ్ ఇప్పించేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. ట్రెనింగ్ బాధ్యతలను నిమ్స్‌లో ఉన్న బయోమెడికల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగించాలని ఆదేశించారు.

నల్లగొండలో క్రికెట్ నాశనం

హెచ్‌సీఏకు మానవ హక్కుల పరిరక్షణ సంస్థ లేఖ

హైదరాబాద్: దశాబ్ద కాలంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో క్రికెటర్ల భవిష్యత్‌ను, క్రికెట్‌ను సయ్యద్ అమీనుద్దీన్ అనే వ్యక్తి నాశనం చేస్తున్నాడని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)కు మానవ హక్కుల పరిరక్షణ సంస్థ (హెచ్ఆర్‌సీసీ) ఫిర్యాదు చేసింది. సొసైటీ నెం 1911/1985 కింద హైదరాబాద్‌లో నమోదైన నల్లగొండ క్రికెట్ సంఘంను సరైన పత్రాలేవి లేకుండా అక్రమంగా నల్లగొండ జిల్లాకు బదిలీ చేసి తన కుటుంబ సభ్యులు, బంధువుల పేర్లతో అనైతికంగా అసోసియేషన్‌ను నడిపిస్తున్నారని లేఖలో ఆరోపించారు. బంధుప్రీతి, లంచగొండితనంతో జిల్లాలో క్రికెట్‌ను భ్రష్టు పట్టిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. హైదరాబాద్‌కు చెందిన క్రికెటర్లను నల్లగొండ తరపున ఆడిస్తుండడం వల్ల జిల్లా క్రికెటర్లకు అవకాశాలు రాకుండా నష్టం జరుగుతోందని వాపోయారు. దాదాపు ఇరవై ఏళ్లగా ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించని ఈ సంఘాన్ని హఠాత్తుగా 2017లో అమీనుద్దీన్ నల్లగొండకు ఏ విధంగా బదలాయించడని లేఖలో ప్రశ్నించారు. హెచ్‌సీఏలోని కొందరు స్వార్థపరుల కుట్ర కూడా ఇందులో దాగి ఉందని లేఖలో ఆరోపించారు.

ఈ అక్రమ సంఘం రిజిస్ట్రేషన్ గురించి నల్లగొండ జిల్లా రిజిష్టరుకు కూడా ఫిర్యాదు చేశామని, నల్లగొండ క్రికెటర్ల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని తక్షణమే అమీనుద్దీన్‌పై చర్యలు తీసుకొని జిల్లాలో క్రికెట్ కార్యకలాపాలు సక్రమంగా జరిగేందుకు అడహక్ కమిటీను వేయాలని హెచ్‌సీఏను హెచ్ఆర్‌సీసీ కోరింది.

అందుకే రీ-రిలీజ్ చేస్తున్నాం



దిల్ రాజు

"సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాని ఈనెల 7న రీ రిలీజ్ చేస్తున్నాం. అప్పుడే పది థియేటర్లు ఫుల్ అయిపోయాయి. మహేష్, వెంకటేష్ అభిమానులు, ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్‌కి వచ్చి మళ్ళీ బ్రదర్స్ మధ్య ఉండే మూమెంట్స్‌ని ఎంజాయ్ చేద్దామని ఇన్ని థియేటర్స్ ఫుల్ చేశారంటే చాలా హ్యాపీగా ఉంది. మంచి సినిమాలు తీస్తే, థియేటర్స్‌కి జనాలు వస్తారని రీ రిలీజ్‌లు ప్రూవ్ చేస్తున్నాయి' అని నిర్మాత దిల్ రాజు అన్నారు.

వెంకటేష్, మహేష్ బాబు నటించిన క్లాసిక్ బ్లాక్‌బస్టర్ 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు'. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మాత దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రం 2013లో విడుదలై ఘన విజయాన్ని సాధించింది. ఈ సినిమాని ఈనెల 7న గ్రాండ్‌గా రీరిలీజ్ చేస్తున్నారు.

ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, "సంక్రాంతి వస్తున్నాం' తర్వాత ప్రేక్షకులని కలవడం ఆనందంగా ఉంది. 'తొలిప్రేమ' డిస్ట్రిబ్యూషన్ చేసినప్పుడు ఐదేళ్ళు సినిమా రైట్స్ మా వద్ద ఉండేవి. మాకు ఎప్పుడు డబ్బులు తక్కువ ఉన్నా సినిమాని రీరిలీజ్ పెడితే ఆ సినిమా ద్వారా మనీ వచ్చేవి. అవన్నీ మిరాకిల్స్ డేస్. అలాగే ఇప్పుడు కూడా రీరిలీజ్ పెడితే ఆడియన్స్ చాలా ఇంట్రస్ట్ చూపిస్తున్నారు. ఈ మూవీ రీరిలీజ్‌కి సంబంధించి అప్పడే పది థియేటర్లు ఫుల్ అయిపోయాయి. ఇది ఆల్రెడీ ఓటీటీలోనూ ఉంది. జనం చుసేశారు. అయినప్పటికీ మళ్ళీ థియేటర్స్‌కి వస్తున్నారంటే.. మంచి కంటెంట్ మళ్ళీ చూద్దామని వస్తున్నారు. ఆంధ్రలో మొదటి రోజే అరవై, డెబ్బై శాతం అడ్వాన్స్ బుకింగ్స్ ఉన్నాయి. ఫ్రైడేకి అవి ఫుల్స్ అయిపోతాయి. సుదర్శన్ 35ఎంఎం సెకండ్ డే కూడా నాలుగు షోలు ఫుల్ అయ్యాయి. రీరిలీజ్ హ్యాపీనెస్ ఈ సినిమా ద్వారా కనిపిస్తోంది. నేనూ వెళ్లి ఈనెల 7న సుదర్శన్ 35ఎంఎంలో మార్నింగ్ ఎనిమిది గంట షో చూస్తాను. 12 ఏళ్ల తర్వాత మళ్ళీ ఈ సినిమాని థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయాలని అనిపిస్తోంది. 12 ఏళ్ల తర్వాత మళ్ళీ ఇద్దరు బ్రదర్స్ వస్తున్నారు కాబట్టి అందరూ థియేటర్స్‌లో ఎంజాయ్ చేయండి' అని అన్నారు.



శివ రాజ్‌కుమార్, బుచ్చిబాబు

రామ్‌చరణ్ సినిమాలో శివ రాజ్‌కుమార్

హీరో రామ్ చరణ్, దర్శకుడు బుచ్చి బాబు కాంబినేషన్‌లో ఓ సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్నారు. ఇక శివ రాజ్‌కుమార్ కీలక పాత్రలో నటించనున్నారు. ఇటీవలే చిత్రబృందం ఆయన లుక్ టెస్ట్‌ని పూర్తి చేసింది. త్వరలోనే ఆయన షూటింగ్‌లో జాయిన్ కానున్నారు. అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్ ఉండే శివరాజ్ కుమార్‌ఈ చిత్రంలో ఓ కీలక పాత్రలో వెండితెరపై సర్‌ప్రైజ్ చేయబోతున్నారు.

నవంబర్‌లో ఫస్ట్ షెడ్యూల్‌ను మైసూర్‌లో పూర్తి చేశారు. ఇక ఈ మధ్యే టీం హైదరాబాద్‌లో కీలక షెడ్యూల్‌ను ఫినిష్ చేసింది. ఈ చిత్రంలో జగపతి బాబు, బాలీవుడ్ నటుడు మీర్జాపూర్ ఫేమ్ దివ్యేందు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజికల్ కంపోజర్ ఏఆర్ రెహమాన్ ఈ సినిమా కోసం సంగీతాన్ని అందిస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రత్నవేలు కెమెరామెన్‌గా పని చేస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లు సంయుక్తంగా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నాయి.

'సంతాన ప్రాప్తిరస్తు'



విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'సంతాన ప్రాప్తిరస్తు'. ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్‌జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు.

యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా టీజర్‌ను డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'టీజర్ ప్రామిసింగ్‌గా ఉంది. మంచి ఎంటర్‌టైనింగ్ మూవీలా అనిపిస్తోంది. అన్ని సీన్స్ నవ్వించాయి. ఈ సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నా. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్' అని అన్నారు. ఫన్, ఎమోషన్‌తో పాటు నేటితరం యూత్ ఎదుర్కొంటున్న 'కన్సీవ్' సమస్యను అన్ని వర్గాల ప్రేక్షకులు చూసేలా కన్విన్సింగ్‌గా ఈ మూవీలో చూపించినట్లు టీజర్‌ని చూస్తే అర్థమవుతోంది.

మహిళలకు అంకితం



కనిక, షెరాజ్ మెహ్దీ

షెరాజ్ మెహ్ది దర్శకత్వంలో రూపొందిన కొత్త సినిమా 'పౌరుషం - ది మ్యాన్‌హుడ్'. యువీటీ హాలీవుడ్ స్టూడియోస్ (యూఎస్‌ఏ), శ్రేయ ప్రొడక్షన్స్ బ్యానర్‌లపై అశోక్ ఖుల్లార్, దేవేంద్ర నేగి నిర్మించారు.

ఈ సినిమాలో సుమన్ తల్వార్, మేకా రామకృష్ణ, షెరాజ్, అశోక్ ఖుల్లార్, జ్యోతి రెడ్డి, శైలజ తివారీ, అనంత్, కనిక, జబర్దస్త్ కెవ్వు కార్తీక్, జబర్దస్త్ హీనా, జబర్దస్త్ కట్టప్ప, బాల గంగాధర్, వైజాగ్ షరీఫ్, లక్ష్మి రవి వర్మ వంటి వారు నటిస్తున్నారు.

ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, సంగీతం షెరాజ్ మెహ్ది అందించారు. డివి ప్రభు ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. ఈ సినిమా ఈనెల 7న రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు.

హీరో, దర్శకుడు, సంగీత దర్శకుడు షెరాజ్ మెహ్ది మాట్లాడుతూ, "ఇది నా మనసులోంచి వచ్చిన కథ. ఒకరి వల్ల మంచి వాళ్ళు ఎలా సఫర్ అవుతారు అనే మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది. అలాగే కమర్షియల్ సినిమా కూడా. సినిమాలో రొమాంటిక్, యాక్షన్, ఫ్యామిలీ డ్రామా అన్ని ఉన్నాయి. హీరోయిన్ కనికా చాలా డిసిప్లీన్ అమ్మాయి. చాలా బాగా నటించింది. నటి మధి చిన్న ఏజ్‌లోనే స్టార్ స్టేటస్ తెచ్చుకుంది. ఈ సినిమా ప్రతి అమ్మాయికి అంకితం. ఈనెల 8 ఉమెన్స్ డే. ఒక రోజు ముందే ఇది రిలీజవుతుంది. ప్రపంచంలో ఆడవాళ్లు లేకుండా మగవాళ్ళు లేరు. వాళ్ళ సపోర్ట్‌తో మనం ముందుకెళ్లాలి అని ఒక బ్యూటిఫుల్ కాన్సెప్టే ఈ సినిమా. ఇంతకు ముందు 8 సినిమాలకు మ్యూజిక్ డైరెక్టర్‌గా చేసాను. ఇది తొమ్మిదో సినిమా. నిర్మాతలు నాకు ఫుల్ సపోర్ట్ ఇచ్చారు. నిర్మాత అశోక్‌కి థ్యాంక్యూ' అని అన్నారు.

సినిమా చాలా బాగా వచ్చింది. మంచి కంటెంట్ ఇస్తున్నాం. అందరూ థియేటర్స్‌కి వచ్చి ఈ సినిమా చూడండి' అని నిర్మాత అశోక్ ఖుల్లార్ చెప్పారు. హీరోయిన్ కనిక మాట్లాడుతూ,'ఈ సినిమాలో ఫ్యామిలీ డ్రామాతో పాటు యాక్షన్ కూడా ఉంది. ఇందులో నా పాత్ర చాలా బాగుంటుంది' అని తెలిపారు.

నవచిత్రం

వెయ్యి మంది డ్యాన్సర్స్‌తో..



సాయి దుర్గ తేజ్

హీరో సాయి దుర్గ తేజ్ నటిస్తున్న కొత్త సినిమా సంబరాల ఏటిగట్టు. ఇందులో కంప్లీట్ న్యూ, యాక్షన్-ప్యాక్డ్ ఇంటెన్స్ రోల్‌లో కనిపించనున్నారు. 'హనుమాన్' వంటి సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

ఇప్పటికే విడుదలైన 'కార్నేజ్' టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. డెబ్యూ డైరెక్టర్ రోహిత్ కెపి గ్రిప్పింగ్ విజన్‌తో సాయి దుర్గ తేజ్ పాత్రను లార్జర్ దెన్ లైఫ్ మేనర్‌లో ప్రజెంట్ చేశారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మూవీ టీం ఇటీవలే రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ కొరియోగ్రఫీ చేసిన ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌ని భారీ సెట్‌లో పూర్తి చేశారు. చాలా రిస్క్‌తో కూడుకున్న ఈ ఫైట్ సీక్వెన్స్‌ని హీరో సాయి దుర్గ తేజ్ చాలా అద్భుతంగా పెర్ఫామ్ చేశారు. ఇది ప్రేక్షకులకు గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తుందని మేకర్స్ తెలిపారు.

ప్రస్తుతం దినేష్ మాస్టర్ కొరియోగ్రఫీలో ఒక లావిష్ సాంగ్‌ని చిత్రీకరిస్తోంది. ఈ పాటలో 1,000 మంది డ్యాన్సర్స్ కనిపించబోతున్నారు. ఇది రీసెంట్ టైమ్స్‌లో షూట్ చేస్తున్న అదిరిపోయే సాంగ్స్‌లో ఒకటిగా నిలుస్తోంది. 125 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమా సాయి దుర్గ తేజ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులలో ఒకటిగా నిలుస్తుంది. ఈ పాన్ ఇండియా మూవీ సెప్టెంబర్ 25న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళంలో విడుదల కానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది.

సరికొత్త సైకో థ్రిల్లర్



సంతోష్ కల్వచెర్ల, క్రిషేక పటేల్

సంతోష్ కల్వచెర్ల, క్రిషేక పటేల్ జంటగా నటిస్తున్న సినిమా 'ఆర్టిస్ట్'. ఈ సినిమాను ఎస్ జేకే ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై జేమ్స్ వాట్ కొమ్ము నిర్మిస్తున్నారు. రతన్ రిషి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. బుధవారం ఈ చిత్ర ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సురేష్ బసంత్ మాట్లాడుతూ, 'ట్రైలర్ చాలా బాగుంది. యూత్ ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌లా మూవీ ఉండబోతోంది. ప్రొడ్యూసర్ జేమ్స్ మంచి మూవీ చేశాడు. సాంగ్స్ హిట్ అయ్యాయి. సినిమా కూడా ప్రేక్షకుల ఆదరణ పొందాలని కోరుకుంటున్నా' అని అన్నారు. 'జాను క్యారెక్టర్‌లో మీ అందరినీ ఆకట్టుకుంటా. మీ అందరికీ నచ్చేలా సినిమా చేశాం' అని హీరోయిన్ క్రిషేక పటేల్ చెప్పారు. ప్రొడ్యూసర్ జేమ్స్ వాట్ కొమ్ము మాట్లాడుతూ, 'ఇది మా సంస్థలో రెండో మూవీ. డైరెక్టర్ రతన్ రిషి ఈ మూవీతో మంచి పేరు తెచ్చుకుంటాడు. మా మూవీ సాంగ్స్ టీ సిరీస్ ద్వారా రిలీజై ఆదరణ పొందుతున్నాయి. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ నెల 21న మా మూవీని రిలీజ్ చేస్తున్నాం' అని తెలిపారు.

'సొసైటీలో ఉన్న ఒక ప్రాబ్లమ్‌ను చూపించాం. ఆ సమస్య పాతదే అయినా కథ, కథనాలు కొత్తగా ఉంటాయి. సినిమా చూశాను. ఆ కాన్ఫిడెన్స్‌తో చెబుతున్నా. ఈ సినిమా చూశాక ఎవరూ రొటీన్‌గా ఉందని అనరు. స్క్రీన్ ప్లే కొత్తగా ఉందని అంటారు' అని హీరో సంతోష్ కల్వచెర్ల చెప్పారు. డైరెక్టర్ రతన్ రిషి మాట్లాడుతూ,'ఇదొక సైకో థ్రిల్లర్ మూవీ. ఇందులో సస్పెన్స్, భయం, కామెడీ, రొమాన్స్ వంటి అన్ని అంశాలుంటాయి. ఒక ఎమోషన్ మీద కథ వెళ్తుంటుంది. సినిమా చివరి 20 నిమిషాలు హై ఉంటుంది. చివరకు ఒక మంచి ఫీల్‌తో ప్రేక్షకులు థియేటర్స్ నుంచి బయటకు వస్తారు. కథలోని ఎమోషన్ కు తగినట్లే సురేష్ బొబ్బిలి ఒక కొత్త బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ చేశారు' అని అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

డీస్నీలో 6 శాతం ఉద్యోగులకు ఎసరు..!



న్యూఢిల్లీ : ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ డీస్నీ తమ ఆరు శాతం ఉద్యోగులపై వేటు వేయనుంది. టీవీ ప్రేక్షకులు తగ్గిపోవడం, ఆన్‌లైన్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లకు ఆదరణ పెరుగుతుండడం సంప్రదాయ ఎంటర్‌టైన్‌మెంట్ నెటవర్క్‌లకు డిమాండ్ తగ్గుతుండటంతో ఈ నిర్ణయం తీసుకుంటుందని సమాచారం. మారుతున్న మీడియా అవకాశాలకు అనుగుణంగా డిస్నీ ఏబీసీ న్యూస్ గ్రూప్, డిస్నీ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్‌ల్లో పని చేస్తున్న దాదాపు 200 మంది ఉద్యోగులను తొలగించనున్నట్టు ఆ కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

రూ.700 కోట్ల పబ్లిక్ ఇష్యూకు ఎక్సెల్‌సాఫ్ట్

సెబీకి డీఆర్‌హెచ్‌పి సమర్పణ

EXCELSOFT
Redefining the way people learn

ముంబయి : టెక్నాలజీ లెర్నింగ్, అసెస్‌మెంట్ సొల్యూషన్స్ సంస్థ ఎక్సెల్‌సాఫ్ట్ టెక్నాలజీస్ కొత్తగా ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు రానుంది. ఇందుకోసం కావాల్సిన ప్రతిపాదిత ముసాయిదా పత్రాల (డిఆర్‌హెచ్‌పి)ను సెబీకి సమర్పించింది. ఈ ఇష్యూ ద్వారా రూ.700 కోట్ల నిధులు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో రూ.210 కోట్ల విలువ చేసే ఫ్రెష్ ఈక్విటీ షేర్లను, ఆఫర్ ఫర్ సేల్ (ఒఎఫ్‌ఎస్) ద్వారా మరో రూ.490 కోట్ల షేర్లను విక్రయించాలని ప్రతిపాదించింది. ఈ నిధులను కొత్త ప్లాంట్ ఏర్పాటుకు కావాల్సిన భూమి కొనుగోలు, ప్రస్తుత మైసూర్ ప్లాంట్‌లోని ఎలక్ట్రికల్ సిస్టమ్‌ను ఆధునీకరించుకోనున్నట్లు తెలిపింది. తమ సంస్థ 17 దేశాల్లోని 71 క్లయింట్లకు సేవలను అందిస్తుందని పేర్కొంది.

ఆర్బీఐ కొత్త ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా అజిత్ రత్నాకర్



న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా డాక్టర్ అజిత్ రత్నాకర్ జోషి నియమితులయ్యారు. అజిత్ నియామకం మార్చి 3 నుంచి అమల్లోకి వచ్చింది. ఇంతక్రితం ఆయన డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపల్ అడ్వైజర్‌గా పని చేశారు. ఇక ఆర్బీఐలో ఫైనాన్సియల్ స్టెబిలిటీ డిపార్ట్‌మెంట్, స్టాటిస్టిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ నిర్వహణ బాధ్యతలను చూడనున్నారు. స్టాటిస్టిక్స్, ఇన్ఫర్మేషన్, టెక్నాలజీలో ఆయనకు 30 ఏళ్ల అనుభవం ఉంది.

గ్యారంటీ ఆదాయంతో ఐసీఐసీఐ ప్రు గిఫ్ట్ సెలక్ట్

ICICI PRUDENTIAL LIFE INSURANCE

ముంబయి : ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగా మార్కెట్ అనిశ్చితులను తట్టుకోవడానికి 'ఐసీఐసీఐ ప్రు గిఫ్ట్ సెలెక్ట్'ను ఆవిష్కరించినట్లు తెలిపింది. ఇది దీర్ఘకాలిక పొదుపు ఉత్పత్తి అని పేర్కొంది. వినియోగదారులకు నగదు లభ్యతను అందిస్తూనే హామీ ఇవ్వబడిన తక్షణ ఆదాయాన్ని అందిస్తుందని ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ ప్రొడక్ట్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అమిత్ పాల్టా తెలిపారు. ఈ పాలసీలో ప్రతీ ఏడాది 5 శాతం వడ్డీ లభిస్తుందన్నారు. 2024-25 తొలి తొమ్మిది మాసాల్లో 99.3 శాతం క్లెయిమ్‌ల పరిష్కార నిష్పత్తిని సాధించినట్టు పేర్కొంది.

త్వరలో గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలు!

- పారదర్శకంగా నియామకాలు చేపడతాం
- అభ్యర్థులు తప్పుడు వార్తలను నమ్మొద్దు : టీజీపీఎస్సీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను త్వరలోనే విడుదల చేస్తామని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) స్పష్టం చేసింది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రూప్-1 నియామకాలకు సంబంధించి కొన్ని సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న తప్పుడు వార్తలను తీవ్రంగా పరిగణించామని తెలిపారు. ప్రచురించిన సమాచారం పూర్తిగా తప్పు, నిరాధారమైందని పేర్కొన్నారు. ఇలాంటి తప్పుదోవ పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేసే సోషల్ మీడియాపై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. తప్పుడు సమాచారాన్ని ప్రచురించి రాజ్యాంగబద్ధ సంస్థ ప్రతిష్టను దిగజార్చే విధంగా ప్రయత్నించడం వల్ల గ్రూప్-1 ఆశావహుల్లో అశాంతిని సృష్టించడానికి ప్రయత్నించినందుకు క్రిమినల్ పరువునష్టం దావా వేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. గ్రూప్-1 ఫలితాలను మెరిట్ ప్రకారం న్యాయమైన, పారదర్శకంగా ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. నియామకాలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడానికి కమిషన్ ఎల్లప్పుడూ ప్రయత్నిస్తుందని వివరించారు. గ్రూప్-1 అభ్యర్థులు ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని కోరారు. గ్రూప్-1 ఎంపిక ప్రక్రియ వేగవంతం చేశామని తెలిపారు. ఏ అభ్యర్థికి కూడా అన్యాయం జరగదనీ, భరోసా ఇస్తున్నామని పేర్కొన్నారు. త్వరలో అభ్యర్థి లాగిన్‌లో పేపర్ వారీగా మార్కులు, ప్రొవిజినల్ మార్కుల జాబితాను కమిషన్ వెబ్‌సైట్‌లో ప్రచురిస్తామని తెలిపారు. గ్రూప్-1 మెయిన్స్‌కు రాష్ట్రవ్యాప్తంగా 31,403 మంది అభ్యర్థులు ఎంపికైన విషయం తెలిసిందే. వారిలో 21,093 మంది మెయిన్స్‌కు హాజరయ్యారు. 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి గతేడాది ఫిబ్రవరి 19న గ్రూప్-1 నోటిఫికేషన్‌ను టీజీపీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే.

ఎయిర్‌పోర్ట్‌లో మాదక పదార్థాలు స్వాధీనం

- వాటి విలువ రూ.5.30 కోట్లు
- ఒక మహిళ అరెస్ట్

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఒక మహిళను అరెస్ట్ చేసిన డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ(డీఆర్ఐ) ఇంటెలిజెన్స్ అధికారులు ఆమె వద్ద నుంచి రూ.5.30 కోట్ల విలువైన మాదక పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. డీఆర్ఐ వివరాల ప్రకారం.. బుధవారం ఎయిర్‌పోర్ట్ లాంజ్‌లోకి వచ్చిన ఒక మహిళ అనుమానాస్పద స్థితిలో కనిపించగా.. డీఆర్ఐ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమె వద్ద ఉన్న ఆధునిక బ్యాగును సోదా చేశారు. ఆ బ్యాగులో హైడ్రోపోనిక్‌వీడ్స్‌కు చెందిన 5432 గ్రాముల మాదక పదార్థాన్ని డీఆర్ఐ అధికారులు కనుగొన్నారు. ఆ మహిళ వాటిని అత్యంత రహస్యంగా బ్యాంకాక్ నుంచి తీసుకొచ్చినట్టుగా గుర్తించారు. కోట్ల రూపాయల విలువైన ఆ మాదక పదార్థాన్ని స్వాధీనం చేసుకొని.. అరెస్ట్ చేసిన మహిళను తమ కార్యాలయానికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలకు అధికారులు పూనుకున్నారు.

భూములు అమ్మితేనే ప్రభుత్వాన్ని నడిపే పరిస్థితి

- రూ.30 వేల కోట్ల విలువైన 400 ఎకరాల ప్రభుత్వ భూముల అమ్మకానికి సర్కారు పన్నాగం
- నాడు భూములు అమ్మొద్దని సుద్దులు, నేడు అమ్మకానికి టెండర్లు
- నిధుల సమీకరణ పేరుతో అడ్డికి పావుశేరుకు భూముల అమ్మకం : కేటీఆర్

కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు అప్పులు, రాష్ట్ర భూముల తాకట్టు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భూములు అమ్మితేనే ప్రభుత్వాన్ని నడిపే స్థితికి తెలంగాణను సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రూ.30 వేల కోట్ల నిధుల సమీకరణ కోసం తాజాగా హైదరాబాద్‌లోని విలువైన భూములను అడ్డికి పావుశేరు లెక్కన అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బ్యాంకులో తనఖా పెట్టిన భూములనే వేలం వేసి అమ్ముకోవడం ప్రభుత్వ దివాళాకోరు తనానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలి పరిధిలో ఉన్న ఈ 400 ఎకరాల భూములను అమ్మడం లేదని అసెంబ్లీ సాక్షిగా సీఎం చెప్పారని గుర్తుచేశారు. ఊసరవెల్లి కంటే వేగంగా మాట మార్చారని కేటీఆర్ మండిపడ్డారు. అసెంబ్లీని మోసం చేసిన రేవంత్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హైడ్రా, మూసీ కూల్చివేతల వంటి తలాతోకలేని విధానాలతో రాష్ట్ర ఆదాయం తగ్గి ప్రభుత్వ భూములను అమ్ముకుంటే కాని ఆదాయం సమకూర్చుకోలేని స్థాయికి రేవంత్ సర్కార్ దిగజారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులతో ఎన్నో సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రైతులు, పేదలను ఆదుకున్నామని కేటీఆర్ చెప్పారు. 70 లక్షల రైతులకు రైతు బంధు కింద రూ.73 వేల కోట్లు, రూ.28 వేల కోట్ల రుణమాఫీ, రూ.6 వేల కోట్లతో రైతు బీమా, లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారాన్ని తమ ప్రభుత్వం అందించిందన్నారు. అలాగే, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, సీతారామసాగర్ వంటి సాగునీటి ప్రాజెక్టులు, 45 వేల చెరువుల పునరుద్ధరణ, 45 లక్షల మందికి ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, వెయ్యికిపైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్ కాలేజీలను ప్రారంభించినట్టు కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేస్తోందని గతంలో అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి అయిన మరుక్షణం నుంచి అప్పు చేయడాన్నే పరమావధిగా పెట్టుకున్నారని కేటీఆర్ విమర్శించారు. కేవలం 15 నెలల పాలనలోనే రూ.లక్షా 65 వేల కోట్ల పైచిలుకు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ ప్రజలకు చేసిన ఒక్క మంచి పనినైనా చూపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ఎగ్గొట్టి, విద్యుత్ కోతలు విధించి, గురుకులాలను నిర్వీర్యం చేసి, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులను పెండింగ్‌లో పెట్టి వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవగాహన రాహిత్యంతో శ్రీశైలం సొరంగాన్ని కుప్పకూల్చి 8 మంది ప్రాణాలు బలి తీసుకున్న బాధ్యతలేని ప్రభుత్వం రేవంత్‌ది అని మండిపడ్డారు.

"లక్షల కోట్ల అప్పు చేసినా కూడా తట్టెడు మట్టి తీసింది లేదు.ఒక్క పథకం అమలు చేసింది లేదు. గల్లీలో గాలి మాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి, ఢిల్లీకి మాత్రం ధనం మూటలు మోయడాన్నే జీవిత లక్ష్యంగా పెట్టుకున్నారు. కేసీఆర్ పాలనలో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిన తెలంగాణ ప్రగతిని కేవలం 15 నెలల కాలంలోనే తిరోగమనం బాట పట్టించిన చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. నాడు అప్పులు తప్పని అడ్డగోలు అభాండాలు వేసి..నేడు అందినకాడికి అప్పులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ దగాకోరు నైజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు... " అని కేటీఆర్ హెచ్చరించారు.

మహిళా సదస్సు ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఈ నెల 8న పరేడ్ గ్రౌండ్‌లో జరుగనున్న మహిళా సదస్సు ఏర్పాట్లపై బుధవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులతో సమావేశమై సమీక్షించారు. 8వ తేదీ సాయంత్రం కార్యక్రమం నిర్వహించనున్నట్టు సీఎస్ తెలిపారు. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సభా వేదికకు వచ్చి వెళ్లే మార్గాలు, ప్రధాన వేదిక వద్ద ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. మహిళా శక్తి పాలసీనిసీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేస్తారనీ, మహిళా సమాఖ్యల బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కల్గకుండా ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాల నుంచి వచ్చే బస్సులకు బైసన్‌పోలో మైదానంలో పార్కింగ్ ఏర్పాటు చేయాలనీ, పార్కింగ్ ఏరియాల్లో లైటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సూచించారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సభకు హాజరయ్యేవారికి సరిపడా తాగునీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలన్నారు. తగినన్ని మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని నిరంతరం పారిశుధ్య ఏర్పాట్లను పర్యవేక్షించాలని మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. స్టేజీల నిర్మాణం, బారికేడింగ్, లైటింగ్, పార్కింగ్, సీటింగ్ తదితర పనులు ఇప్పటికే ప్రారంభమైనట్టు ఆర్‌అండ్‌బీ అధికారులు తెలిపారు. సమీక్షలో ప్రభుత్వ సలహాదారు కె.శ్రీనివాసరాజు, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి డీఎస్.లోకేష్ కుమార్, మహిళా శిశు అభివృద్ధి శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ఎస్.హరీష్, సెర్ప్ సీఈవో దివ్య, అడిషనల్ డీజీపీ (లా అండ్ ఆర్డర్) మహేశ్‌భగవత్ అదనపు సీపీ(లాఅండ్ ఆర్డర్) విక్రమ్‌సింగ్‌మాన్, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ ఇ.వి.నర్సింహారెడ్డి, హెచ్‌ఎమ్‌డబ్ల్యూఎస్‌ఎస్‌బీ ఎమ్‌డీ అశోక్‌రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, హార్టికల్చర్ డైరెక్టర్ షేక్ యాస్మీన్ బాషా, అదనపు సీపీ (క్రైమ్) విశ్వ ప్రసాద్, అదనపు సీపీ (ట్రాఫిక్) జోయల్ డేవిస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అనుబంధ సంఘాల పాత్ర కీలకమైంది

- మీనాక్షి నటరాజన్, మహేష్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీలో అనుబంధ సంఘాల పాత్ర ఎంతో కీలకమైందని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ అనుబంధ సంఘాల చైర్మెన్లు, ఆదిలాబాద్, పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గాలకు చెందిన నాయకులతో వేర్వేరుగా వారు సమావేశమయ్యారు. ఏఐసీసీ కార్యదర్శులు విష్ణునాథ్, విశ్వనాథన్, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము అనుబంధ సంఘాల్లో పని చేసి ఈ స్థాయికి వచ్చామని వివరించారు. ఆ విభాగాల్లో పని చేయడం తమకు రాజకీయంగా ఎంతో సంతృప్తినిస్తుందని చెప్పారు పార్టీలో క్రమశిక్షణ చాలా ముఖ్యమైన అంశమనీ, చిత్తశుద్ధితో పని చేస్తే తప్పకుండా పదవులొస్తాయన్నారు. ప్రభుత్వ పదవులు తీసుకున్న వారు అంత బాధ్యతయూతంగా పని చేయడంలేదని తెలిపారు. ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు అప్రతిష్ఠపాల్జేస్తున్నా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. పార్టీ, ప్రభుత్వ పదవులు అలంకారప్రాయం మారొద్దని హెచ్చరించారు. ఆదిలాబాద్, పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గాల్లో పార్టీకి మంచి బలముందని అందుకే అన్ని స్థానాలను కాంగ్రెస్ గెలుసుకుందని చెప్పారు. ఆదిలాబాద్‌లో అందరం కలిసికట్టుగా పని చేస్తే అద్భుతమైన ఫలితాలు సాధిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చాలా వెనకబడి ఉన్నామని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రభుత్వ, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. డీసీసీలను 'సెలెక్ట్ అండ్ ఎలెక్ట్' పద్ధతిలో నియమించాలని నిర్ణయించినట్టు తెలిపారు.

'ఏపీ కంటే తెలంగాణలో వరి ఎక్కువ పండింది'

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కంటే ఈ వానాకాలంలో తెలంగాణలో వరి ఎక్కువగా పండిందని భారీనీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. యాసంగిలో 56 లక్షల ఎకరాల్లో వరి సాగైందన్నారు. ఇప్పటికే రబీ యాక్షన్ ప్లాన్ ప్రకటన చేశామన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రైతులకు ముందు ఇచ్చిన మాట ప్రకారమే నీటిని ఇస్తున్నామని చెప్పారు. తక్కువ నీటిని కూడా తాము సమర్థవంతంగా వినియోగించుకుంటున్నామని తెలిపారు. కృష్ణా, గోదావరి జలాల్లో బీఆర్ఎస్ చేసిన పొరపాటు వల్ల రైతులకు ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు. ఏపీకి బీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టానుసారంగా నీటిని తరలించిందని విమర్శించారు. కృష్ణానదీ జలాల్లో 512 టీఎంసీలు ఇవ్వాలంటూ బీఆర్ఎస్ ప్రభుత్వం లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ నిబంధనలను మార్చాలంటూ కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు కట్టకపోవడమే అత్యంత నష్టదాయకమని తెలిపారు. గోదావరి బేసిన్‌లో నీటి సంక్షోభానికి బీఆర్ఎస్‌యే కారణమని చెప్పారు. మేడిగడ్డ దగ్గర ప్రమాద రక్షణ చర్యలు చేపట్టకపోతే గ్రామాలు కొట్టుకుపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. తప్పుడు ఆరోపణలు మానుకోవాలని మాజీ మంత్రి హరీశ్‌రావును హెచ్చరించారు.

రాజీవ్ గాంధీపై మణిశంకర్ వ్యాఖ్యలతో కలకలం

న్యూఢిల్లీ: కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ మరోసారి తన వివాదస్పద వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీ కలకలంరేపింది. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీనిఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన రెండు సార్లు పరీక్షల్లో ఫెయిల్ అయ్యారని.. అలాంటి వ్యక్తి దేశ ప్రధాని ఎలా అయ్యారోనంటూ వ్యాఖ్యానించారు. ప్రముఖ మీడియా సంస్థ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

రాహుల్ గాంధీకి రూ.200 జరిమానా..

- విచారణకు గైర్హాజరవుతుండటంతో యూపీకోర్టు నిర్ణయం



లక్నో: ఓ కేసు విషయంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి ఉత్తర్‌ప్రదేశ్‌లోని న్యాయస్థానం రూ.200 జరిమానా విధించింది. పదే పదే విచారణకు గైర్హాజరు అవుతున్న నేపథ్యంలో ఈ నిర?యం తీసుకుంది. ఏప్రిల్ 14న తదుపరి విచారణకు హాజరు కాకుంటే మాత్రం తీవ్ర చర్యలుంటాయని రాహుల్ గాంధీని హెచ్చరించింది.

మహారాష్ట్రలో 2022లో మీడియా సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. వీర్ సావర్కర్ బ్రిటిష్ సేవకుడని, వారి నుంచి పెన్షన్ కూడా తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు స్వాతంత్ర్య సమరయోధుడైన వీర్ సావర్కర్‌ను కించపరిచే విధంగా ఉన్నాయని ఆరోపిస్తూ న పేంద్ర పాండే అనే వ్యక్తి యూపీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేవిధంగా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని అందులో పేర్కొన్నారు.ఈ పిటిషన్‌కు సంబంధించి తాజాగా మరోసారి విచారణ జరిగింది.

రాహుల్ గాంధీ తరపున న్యాయవాది ప్రన్షు అగర్వాల్ హాజరై.. ప్రస్తుతం లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ బిజీగా ఉన్నారని, వ్యక్తిగత హాజరుకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. అయితే, పదే పదే విచారణకు గైర్హాజరవుతున్న నేపథ్యంలో ఆయనకు రూ.200 జరిమానా విధించిన అప్పర్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం.. తదుపరి విచారణకు రాహుల్ తప్పకుండా హాజరు కావాలని ఆదేశించింది. లేని పక్షంలో నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంటు జారీ చేస్తామని హెచ్చరించింది.

రూ.కోట్ల విలువైన బంగారం స్మగ్లింగ్‌లో ఐపీఎస్ కూతురు

బెంగళూరు : కన్నడ నటి, సీనియర్ ఐపీఎస్ కుమార్తె రన్య రావు.. భారీ మొత్తంలో బంగారం స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడిన విషయం తెలిసిందే. దుబాయ్ నుంచి బెంగళూరుకు 14.2 కిలోల బంగారంతో వచ్చిన ఆమెను.. విమానాశ్రయం నుంచి నిష్క్రమించే చివరి నిమిషంలో అధికారులు పట్టుకున్నారు. అనంతరం ఆమె ఇంట్లోనూ సోదాలు చేయగా.. అక్కడా రూ.2కోట్ల విలువైన ఆభరణాలు, మరో రూ.రెండు కోట్లకుపైగా నగదు లభ్యమయ్యాయి. మొత్తంగా ఈ కేసులో రన్య రావు నుంచి రూ.17.29కోట్ల విలువైన బంగారం, నగదు సీజ్ చేసినట్లు డీఆర్ఐ అధికారులు వెల్లడించారు.



ఆమెతో సంబంధాలు లేవు..!

రన్య తండ్రి కే రామచంద్రారావు కర్నాటక డీజీపీ (పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్)గా పనిచేస్తున్నట్టు అధికారులు నిర్ధరించారు. అయితే, రన్యకు ఈయన సవతి తండ్రి అని తెలిసింది. బంగారం స్మగ్లింగ్ చేస్తూ రన్య పట్టుబడిన ఘటనపై సీనియర్ ఐపీఎస్ రామచంద్రారావు ఓ మీడియా సంస్థతో మాట్లాడారు. ఆమె కార్యకలాపాలతో ఎటువంటి సంబంధం లేదని చెప్పారు. నాలుగు నెలల క్రితమే ఆమెకు వివాహం అయ్యిందని, అప్పటి నుంచి తమ ఇంటికి రాలేదన్నారు. భర్తతో పాటు ఆమె ఎటువంటి వ్యాపార లావాదేవీలు చేస్తున్నారనే విషయం తమకు తెలియదన్నారు. తాజా పరిణామంతో షాక్‌కు గురయ్యామని, చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు.

జనాభాను పెంచండి

- యూపీ, బీహార్‌లా ఎక్కువ మంది పిల్లల్ని కనండి
- ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తాం
- ఇలా తల్లిదండ్రుల కోసం పిల్లలే సంపాదిస్తారు
- డిలిమిటేషన్‌పై నో కామెంట్
- త్రిభాషా విధానంలో తప్పేమీ లేదు
- కేంద్ర మంత్రులను కలిసి వివిధ అంశాలపై చర్చించా
- కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో రాజకీయ అంశాలపై చర్చిచా
- ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ బిల్లును ఆమోదించండి
- పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు సహకరించాలని అడిగా : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశం సంక్షోభాన్ని ఎదుర్కొబోతుందని, జనాభాను పెంచాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు అన్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల మాదిరిగా ఎక్కువ మంది పిల్లలను కనాలని సూచించారు. జనభాను పెంచిన ఉత్తరప్రదేశ్, బీహార్‌ను స్వాగతిస్తున్నానని అన్నారు. అందుకే రాష్ట్రంలో ఎంత మంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నామని, ఇలా తల్లిదండ్రులకు పిల్లలే సంపాదించి పెడతారని పేర్కొన్నారు. బుధవారం నాడిక్కడ కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో వేర్వేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్ పత్రాలను అందజేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకున్నారని అన్నారు. "రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలను కైవసం చేసుకున్నాం. ప్రజలు మావైపే ఉన్నారనేందుకు ఈ ఫలితాలే నిదర్శనం. అభివృద్ధి సంక్షేమమే మా ప్రధాన ధ్యేయం. ఏపీ రాజకీయ పరిణామాలపైన, ఎన్‌డీఏ ఎలా ముందుకెళ్లాలనే అంశంపైన అమిత్ షాతో చర్చించాం. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ బిల్లు అంశంపై చర్చ జరిగింది. భూములకు సంబంధించి కంప్యూటరీకరణలో కొన్ని సమస్యలు ఉన్నాయి. గతంలో అధికారులు, నాయకులు కలిసిపోయారు. గతంలో ప్రైవేట్ భూములను బలవంతంగా 22ఏలో చేర్చారు. అటవీ భూములు కూడా ఆక్రమించారు" అని అన్నారు. "గుజరాత్‌లో ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు విజయవంతంగా అమలైంది. ఈ బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలిలో ఆమోదం పొందాయి. ఆ బిల్లును త్వరగా ఆమోదించాలని కోరాం. ఈ బిల్లులో పట్టణ, గ్రామీణ భూములు ఉన్నాయి. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు వచ్చాక నేరాలపై పిడి కేసులు పెట్టనున్నాం" అని అన్నారు. "ఏపీలో గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం. రాష్ట్రంలో గంజాయి అనే మాట వినిపించకుండా చేసి, యువతను సన్మార్గంలో నడిపించేలా చర్యలు తీసుకుంటాం. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు మరో బిల్లు తీసుకొస్తాం" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు."ఏపీలో 12.94 శాతం వృద్ధి రేటు సామర్థ్యం కాగా.. ఈ ఏడాది 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకున్నాం. పోలవరం-బనకచర్ల అనుసంధానంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో చర్చించాం. దానికి కేంద్రం సహాయం అడిగాను. వంశధార, నాగావళి, గోదావరి,కృష్ణా, పెన్నానదుల అనుసంధానం జరగాలి. పోలవరం-బనకచర్ల అనుసంధానంతో రాయలసీమకు ప్రయోజనం చేకూరనుంది. ఈ ప్రాజెక్టు గేట్ వే ఆఫ్ రాయలసీమగా నిలుస్తోంది. గోదావరి నది నుంచి సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వాడుకుంటాం. పోలవరం ప్రాజెక్టుకు నిర్మాణంలో పురోగతి ఉంది. రెండేండ్లలో ఫేజ్-1 పూర్తి చేస్తాం. ఆ తరువాత ఫేజ్-2 ప్రారంభిస్తాం. పోలవరానికి నిధులు ఇవ్వాలని కోరాం" అని సీఎం చంద్రబాబు అన్నారు. "అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు, వినుకొండ-అమరావతి రోడ్డు, విశాఖపట్నం-మూలపేట రోడ్డు, హైదరాబాద్-మచిలీపట్నం రోడ్డు వంటి వాటిపై కేంద్ర జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించా. ఇందులో కొత్త రోడ్లకు సంబంధించి డీపీఆర్ పూర్తి అయిన తరువాత టెండర్లు పిలుస్తాం. కేంద్ర ప్రభుత్వం నుంచి పర్యవరణ వంటి అనేక అనుమతులు రావల్సి ఉంది. అలాగే కొన్ని పాలసీల్లో కొన్ని సమస్యలు ఉన్నాయి. వాటిని కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం కలిసి అధిగమిస్తాం" అని అన్నారు. డీలిమిటేషన్‌పై అడిగిన ప్రశ్నకు ఎటువంటి స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా, అది ఇప్పుడు రాలేదు కదా, వచ్చినప్పుడు చూద్దామని బదులిచ్చారు. అలాగే నూతన విద్యా విధానంలో భాగంగా ఉన్న త్రిభాష సూత్రంలో తప్పేమీ లేదని మరో ప్రశ్నకు బదులిచ్చారు. మంత్రులను కలిసిన వారిలో చంద్రబాబు వెంట రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్ర మంత్రులు కె.రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ, బీజేపీ ఎంపీలు పాల్గొన్నారు.